ఆంధ్రప్రదేశ్ శాసనసభ కార్యకలాపములు

# ANDHRA PRADESH
## LEGISLATIVE ASSEMBLY DEBATES

అధికార నివేదిక

**OFFICIAL REPORT**

సోమవారం, డిసెంబర్ 31, 2001

11శా. స. **VI** స. వాల్యూం -- **IV** సంబరు --5

శకసంవత్సరము - 1923, పుష్యం -10

*MONDAY, THE 31st DECEMBER, 2001*

**11 L.A. VI S. VOL-- IV No.5**

10 - PAUSH , 1923 - S.E.

#

శాసనసభ సచివాలయము

పబ్లిక్ గార్డెన్స్

హైదరాబాదు - 500 004.

LEGISLATURE SECRETARIAT

PUBLIC GARDENS

HYDERABAD

**500 004.**

ఆంధ్రప్రదేశ్ శాసనసభ

ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| సభాపతి | : | శ్రీమతి కె. ప్రతిభా భారతి |
| ఉప సభాపతి | : | శ్రీ కె. హరీశ్వరరెడ్డి |
| అధ్యక్షుల పేర్ల పట్టిక | : | శ్రీ ఎం .వి. కృష్ణారావు |
| | | శ్రీమతి బి. శోభానాగిరెడ్డి |
| | | శ్రీ కె. జయరాం |
| | | శ్రీ సి. ముత్యంరెడ్డి |
| | | శ్రీ డి.ఎస్. రెడ్యానాయక్ |
| | | శ్రీ కె. హరిబాబు |
| కార్యదర్శి | : | శ్రీ కె. తుల్జానంద్ సింగ్ |
| సంయుక్త కార్యదర్శులు | : | శ్రీ ఎస్. వి. రామిరెడ్డి |
| ఉప కార్యదర్శులు | : | శ్రీమతి వి. జయకుమారి |
| | | శ్రీ పి.కాశిరాజు |
| సహాయ కార్యదర్శులు | : | శ్రీ కె. హరినారాయణ రావు |
| | | శ్రీ పి. వెంకటరామారావు |
| | | శ్రీ ఎం .ఎ.సిద్దిఖీ |
| | | శ్రీ ఎస్.ఆర్.సి. నర్సరాజు |
| | | శ్రీ బి. పద్మారెడ్డి |
| | | శ్రీ మహమ్మద్ దావూద్ అలీ |
| | | శ్రీ జి. ఎస్. గోపాలకృష్ణ |
| చీఫ్ రిపోర్టర్ | : | శ్రీ ఎస్. రాజ సదారామ్ |

-----

# ఆంధ్రప్రదేశ్ శాసనసభ చర్చలు
# అధికార నివేదిక

## ( ఆరవ సమావేశము : పదకొండవరోజు )
## సోమవారము, డిసెంబర్ 31, 2001

## సభ ఉ. 8 గం.30 ని. లకు ప్రారంభమైనది
## ( గౌ. సభాపతి అధ్యక్షస్థానములో వున్నారు )

### విషయ సూచిక

1. సభా కార్యక్రమము
2. నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు
3. స్వల్ప వ్యవధి ప్రశ్న
4 . నక్ష త్రపు గుర్తులేని ప్రశ్నలు – వ్రాతపూర్వక సమాధానములు
5. ప్రకటన
   నక్షత్రపు గుర్తుగల మరియు నక్షత్రపు గుర్తులేని ప్రశ్నలకు (అజెండాలో చేర్చబడనివి) సమాధానములు సభా సమక్షంలో ఉంచుట గురించి
6. సభా కార్యక్రమము

7. జీరో అవర్
8. సభా కార్యక్రమము
9. అర్జీల సమర్పణ
10. సభా కార్యక్రమము
11. సభా సమక్షంలో ఉంచిన పత్రములు
    2001 ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర అనుసూచిత జాతులు మరియు అనుసూచిత వర్ణముల కమీషన్ బిల్లు (ప్రవేశపెట్టబడినది)
12. సభా కార్యక్రమము
13. ఉప సభాపతి ఎన్నిక
14. ప్రభుత్వ దృష్టికి తీసుకురాబడిన అత్యవసర ప్రజాప్రాముఖ్యం గల విషయం
    ఇండియా సిమెంట్స్ లిమిటెడ్‌కు అమ్మకపు పన్ను మరియు తదితర మినహాయింపుల గురించి
15. సభాపతి రూలింగ్
16. ఆరవ సమావేశపు గణాంక వివరములు

-------------

## సభా కార్యక్రమము

DR.Y.S.RAJASEKHAR REDDY (Pulivendla) :I have a submission. You are aware that మేము హౌస్‌లో కూడా నిన్న చెబుతూ వున్నాము that we wanted to attend the funeral of our late colleague Sri D.Ragya Naik at Miryalaguda. అధ్యక్షా మేము అంతకు ముందు హౌస్‌లో కూడా చెప్పడం జరిగింది. తీరా హౌస్ అడ్జర్న్ అయ్యేటప్పుడు 12 గంటలకు all of a sudden, like lightning from the blue, an announcement came from the Chair that by 5'0 clock, the nominations for the post of Deputy Speaker are to be received. That is the deadline . ఇంత సడన్‌గా డిప్యూటీ స్పీకర్ ఎలక్షన్ జరిగిన సంగతి ఈ రాష్ట్ర అసెంబ్లీ చరిత్రలో నాకు తెలిసినంతవరకు ఎప్పుడు జరగలేదు. తల్లిదండ్రులకు తెలియకుండా పిల్లలు వెళ్లి దొంగతనంగా పెళ్లి చేసుకుంటారు. సరిగ్గా అలాగే డిప్యూటి స్పీకర్ ఎన్నిక జరిగింది. మాకైతే అనుమానంగా ఉంది. ఎందుకింత అన్యాయంగా సమయం ఇవ్వకుండా కనీసం మేము తిరిగి వచ్చి ఆలోచన చేసుకొని పోటీ పెట్టాలా వద్దా అనే విషయాన్ని కూడా గమనించుకోడానికి అవకాశం లేకుండా ఎందుకిలా చేశారు. పదకొండు గంటలకు మీరు డిప్యూటి స్పీకర్ ఎలక్షన్ అన్నారు. మేమైతే నామినేషన్ వేయలేదు కాబట్టి యునానిమస్‌గా అయిపోయింది. పదకొండు గంటలకు ఎలక్షన్ అయిపోతే ఆయనకు ఫెలిసిటేషన్ అని మరల ఒక రెండు గంటలో , మూడు

గంటలో హౌస్ లాగి ఇండియా సిమెంట్సు మీద ఇచ్చిన కాల్ అటెన్షన్ చర్చకు రాకుండా చేస్తారనే ఈ ప్రభుత్వ చర్యల వల్ల సంపూర్ణమైన అపనమ్మకం మాకున్నది. మీరు పదకొండు గంటలకు డిప్యూటి స్పీకర్ ఎలక్షన్ ఏర్పాటు చేయండి. పదకొండు గంటలకో, పదకొండున్నర గంటలకో ఫెలిసిటేషన్ కార్యక్రమం కూడా పూర్తి చేయండి. పదకొండున్నర గంటలకు ఇండియా సిమెంట్సు కార్యక్రమాన్ని తీసుకోమని సవినయంగా మనవి చేస్తున్నాను. ఒక వేళ ఆ విధంగా చేయలేకపోతే మా అంగీకారం తీసుకోవలసిన అవసరం లేదా?

MADAM SPEAKER: You will get it.

డా. వై.ఎస్. రాజశేఖరరెడ్డి: మాఅంగీకారం చెప్పవలసిన అవసరం లేదా?We are constrained to bring it to your notice.

MADAM SPEAKER: Don't worry. You will get it.

SRI P.ASHOK GAJAPATHI RAJU: I have understood what the Hon'ble Leader of the Opposition has said. ఈ సమావేశంలోనే డిప్యూటీ స్పీకర్ ఎలక్షన్ అయిపోవాలని ఆయనే బిజినెస్ అడ్వయిజరీ కమిటీ మీటింగ్‌లో సలహా ఇచ్చారు. The Government is well prepared. There is no problem in taking up the issue of India Cements if all Members cooperate specially, the Opposition.

MADAM SPEAKER: You will get it. Don't worry.

## నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు

### జిల్లా కేంద్ర ప్రభుత్వ ఆసుపత్రులకు స్థానిక ఎం.ఎల్.ఏ.ను అధ్యక్షులుగా నియమించుట

ప్ర.నెం.81(3810-ఎఫ్)

SRI D.SRINIVAS (Nizamabad) , SRI JALEEL KHAN (Vijayawada-west) , SRI K.VENKATA REDDY (Nalgonda) AND SRI K.R.SURESH REDDY (Balkonda) : Will the Hon'ble Minister for Health, Medical and Family Welfare be pleased to state:

a) Whether there are any proposals to make the local MLA as the Chairman of the District Head Quarter Government Hospital; and
b) If not, the reasons therefor?

MINISTER FOR HEALTH, MEDICAL AND FAMILY WELFARE,(DR.N.JANARDHAN REDDY):

a) No Sir. The District Collector is the Chairman of the Advisory Committee of the District Headquarters Hospital. The local MLA alongwith other MLAs is the Member of the said Committee.

b) Does not arise.

శ్రీ డి. శ్రీనివాస్: అధ్యక్షా, స్థానిక శాసనసభ్యులు వారి నియోజకవర్గ పరిధిలో వున్న హాస్పటల్స్‌కు అడ్వయిజరీ కమిటీ చైర్మెన్‌గా వున్నారు. కానీ డిస్ట్రిక్ట్ హెడ్ క్వార్టర్స్ హాస్పిటల్స్‌లో చైర్మెన్‌గా లేకుండా మెంబర్స్‌గా చేస్తూ, అక్కడ మాత్రం మినహాయించారు. అది జిల్లా మొత్తానికి సంబంధించిన హాస్పిటల్ కనుక, అక్కడ స్థానిక శాసనసభ్యుడు చైర్మన్‌గా సరిపోడా? ఒక నియోజక వర్గం నుండి గెలిచి వచ్చిన శాసనసభ్యుడు ముఖ్యమంత్రి కాగలడు, మంత్రి కాగలడు, రాష్ట్రస్థాయి కార్పొరేషన్ చైర్మన్ కూడా కాగలడు. అటువంటప్పుడు ఒక జిల్లా స్థాయి హాస్పిటల్‌లో చైర్మన్‌గా స్థానిక ఎంఎల్‌ఏను ఎందుకు వేయకూడదు? స్థానిక ఎంఎల్‌ఏను చైర్మన్‌గా వేయవలసిందిగా కోరుతున్నాను. The Advisory Committee is more concerned about the maintenance of hospitals, cleanliness and attendance of doctors. అలాంటప్పుడు స్థానిక శాసనసభ్యుడు చైర్మన్‌గా వుంటే పేషెంట్స్‌కు సరియగు న్యాయం జరుగుతుందని నా అభిప్రాయం . డిస్ట్రిక్ట్ హెడ్ క్వార్టర్స్ హాస్పటల్స్‌కు సంబంధించిన అడ్వయిజరీ కమిటీలో స్థానిక శాసన సభ్యుడిని ఛైర్మన్‌గా పెట్టి ఇంకో ఇద్దరినో, ముగ్గురినో జిల్లాకు సంబంధించిన వారిని ఒక పరిధిలోకి తీసుకువస్తే బాగుంటుంది . కలెక్టర్లు అడ్వయిజరీ కమిటీ మీటింగ్ పెట్టినప్పుడు ఏ శాసన సభ్యుడిని కన్సల్ట్ చేయడం లేదు. వాళ్ల ఇష్టం వచ్చిన డేట్స్‌లో మీటింగ్ పెట్టుకుంటున్నారు. The basic intention of appointing the Advisory Committee is lost. Therefore, I would request the Hon'ble Minister to concede and see that the local Legislator is made the Chairman.

డా. ఎన్. జనార్ధన రెడ్డి:- అధ్యక్షా, డిస్ట్రిక్ట్ హెడ్ క్వార్టర్స్ హాస్పిటల్స్ జిల్లా అంతటికి సంబంధించినవి. కొన్ని, కొన్ని డిస్ట్రిక్ట్స్‌లో టీచింగ్ హాస్పిటల్స్ వున్నాయి. గౌరవనీయ శాసన సభ్యులను కూడా అక్కడ సభ్యులుగా వేయడం జరిగింది. స్థానిక శాసన సభ్యులు ఎప్పుడైనా హాస్పిటల్స్‌ను సందర్శించవచ్చు. ఏ సలహాలనైనా ఇవ్వవచ్చు. స్థానిక శాసన సభ్యులను కన్సల్ట్ చేయకుండా కలెక్టర్స్ మీటింగ్ పెడుతున్నారని చెబుతున్నారు. స్థానిక శాసన సభ్యులను కన్సల్ట్ చేసి డేట్స్ ఫిక్స్ చేసుకుని మీటింగ్స్ కన్‌డక్ట్ చేయమని కలెక్టర్లకు వెంటనే ఆదేశాలు ఇస్తాము.

MADAM SPEAKER: I have to finish the Question Hour by 9.30 a.m.

శ్రీ డి. శ్రీనివాస్: అధ్యక్షా, ఇలాంటి ఆదేశాలు వారి ప్రభుత్వంలోను, మా ప్రభుత్వంల్లో చాలా చూశాము. ఈ కలెక్టర్లు ఎవ్వరి ఆదేశాలను ఖాతరు చేయరు. ఇది అన్ని పార్టీలకు సంబంధించిన ఇష్యూ. శాసన సభ్యుల గౌరవానికి సంబంధించిన ఇష్యూ. కనీసం శాసన సభ్యుల గౌరవాన్ని కాపాడాలి. ఇది సూపర్‌వైజరీ రోల్ మాత్రమే. మెయిన్‌టెనెన్స్ వ్యవహారం చూసేది గనుక స్థానిక శాసన సభ్యుడికి గౌరవం ఇవ్వండి. వారిని ఛైర్మన్‌గా వేసి ఇంకో ముగ్గురినో లేక నలుగురినో అడ్వయిజరీ కమిటీలో సభ్యులుగా చేయండి. దయచేసి మరొకసారి పునరాలోచన చేయండి. They have not bothered to consult a senior Legislator like me.

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి (మలక్‌పేట) : అధ్యక్షా, శాసన సభ్యులు ఏరియా హాస్పటల్స్ అడ్వయిజరీ కమిటీలో ఛైర్మన్‌లుగా వున్నారు. నేను నా నియోజక వర్గంలో రెండు హాస్పటల్స్‌కు మరియు ప్రయిమరీ హెల్త్ సెంటర్స్‌కు ఛైర్మన్‌గా వున్నాను. ఎప్పుడైతే మేము అడ్వయిజరీ కమిటీలో ఛైర్మన్లుగా వుంటామో అప్పుడు బాధ్యతాయుతంగా విజిట్ చేయడం, క్లీన్‌నెస్, మెయిన్‌టెనెన్స్, మరియు రోగుల బాధలు తెలుసుకుంటూ వుంటాము. మాకు సమయం ఎక్కువగా వుంటుంది కాబట్టి మరియు పబ్లిక్‌తో కాంటాక్ట్స్ వుంటాయి కాబట్టి సమస్యలను సాల్వ్ చేయగలుగుతాము. Today, I can confidently say నా దగ్గర వున్న ఏరియా హాస్పటల్స్ ప్రయివేట్ నర్సింగ్ హోమ్స్ కంటే చాలా నీట్‌గా వున్నాయి. సర్వీస్ కూడా బాగుందని నేను గర్వంగా చెబుతున్నాను. కాబట్టి ఈ రోజు డిస్ట్రిక్ట్ హెడ్ క్వార్టర్స్‌లో వున్న హాస్పటల్స్‌కు స్థానిక శాసన సభ్యులను వేయడం వలన ప్రభుత్వానికి వచ్చిన ఇబ్బంది ఏమిటి? మా దగ్గరది వంద పడకల హాస్పటల్. కాకపోతే ఇంకో డిస్ట్రిక్ట్‌లో 200 పడకలు వుంటే వుండవచ్చు. 300ల పడకలు వుంటే వుండవచ్చు. ఇప్పుడు కలెక్టర్స్ వాళ్లకు వున్న సమయంలోనే మీటింగ్స్ కండక్ట్ చేయలేకపోతున్నారు. కాబట్టి శాసన సభ్యులను ఛైర్మన్లుగా వేస్తే హాస్పటల్స్ బాగు పడతాయి. ఒక శాసన సభ్యుడు ఛైర్మన్‌గా

వున్నప్పుడు ఇంకో శాసన సభ్యుడు సభ్యునిగా వుండకూడదనేది ఏమీ లేదు కాబట్టి ప్రభుత్వానికి వచ్చిన ఇబ్బంది ఏమిటి? ఇప్పుడున్న డిస్ట్రిక్ట్ హెడ్ క్వార్టర్స్‌లో కలెక్టర్లు ఎన్ని ప్లేసెస్‌లో మీటింగ్‌లు పెట్టారు, ఎన్ని విజిట్ చేశారనేది చెప్పండి.
ఉ.8.40

SRI K.R.SURESH REDDY: The Hon'ble Minister in his reply has stated that the Collector is the Chairman and the local M.L.A. alongwith other M.L.As. are Members of the District hospital అనే మాట చెప్పారు. గత సంవత్సరం కాలం నుండి డిస్ట్రిక్ట్ హెడ్ క్వార్టర్స్ హాస్పిటల్‌కు సంబంధించిన అడ్వయిజరీ కమిటీ మీటింగ్స్ ఎన్ని జరిగాయి? నేను నిజమాబాద్ జిల్లాకు చెందినవాడిని. గత 12 సంవత్సరాల నుండి ఈ మీటింగ్స్‌కు నాకు ఇంతవరకు ఇన్విటేషన్ రాలేదు. Of course, I reiterate the demand of our colleague Sri D.Srinivas. Due importance has to be given to the local Legislators and they should be made Chairmen of the local hospitals.

MADAM SPEAKER: How much time do you need?

SRI K.R.SURESH REDDY: I am coming to the point. Let me put my questions. I just need two supplementaries. నిజామాబాద్ జిల్లా హెడ్ క్వార్టర్స్ హాస్పిటల్ యొక్క అడ్వయిజరీ మీటింగ్స్ ఎన్ని జరిగాయి? ఈ కమిటీ చేసే రికమెండేషన్స్ పైన ప్రభుత్వం యాక్షన్ తీసుకోవడం లేదు. కాబట్టి అడ్వయిజరీ కమిటీ ఇచ్చే రికమెండేషన్స్ మానిటర్ చేసి చర్య తీసుకోవడానికి ఇక్కడ ప్రత్యేకమైన సెల్‌ను ఏర్పాటు చేసే ఆలోచన ఉందా?

శ్రీ జె.రత్నాకరరావు (బుగ్గారం) : అధ్యక్షా, నాకు నాలుగు పి.హెచ్.సి.లున్నాయి. వాటికి మండలాధ్యక్షులు సభ్యులుగా, ఛైర్మన్లుగా ఉన్నారు. నాకు తాలూకా లేదు. బుగ్గారం జగిత్యాల తాలుకాలో కలిసి ఉంది. కాబట్టి తాలూకా హాస్పిటల్‌లో సభ్యత్వం ఇవ్వమని కోరుతున్నాను.

శ్రీ నోముల నర్సింహయ్య (నక్రేకల్) : అధ్యక్షా, నేను అడిగే దానికి స్ట్రేట్‌గా ఆన్సర్ ఇవ్వమని కోరుతున్నాను. ఇంతకుముందు అయితే అడ్వయిజరీ కమిటీలకు డబ్బు ఉండేది కాదు, కేవలం సలహాలిచ్చేందుకే అవకాశం ఉండేది. కాని ఇప్పుడు గవర్నమెంట్ ప్రవేశపెట్టిన యూజర్స్ ఛార్జీల ద్వారా వచ్చిన డబ్బును హాస్పిటల్‌కే ఇవ్వడం జరుగుతున్నది .యూజర్స్ ఛార్జెస్‌కు సంబంధించి ఎప్పుడైన రెవ్యూ చేశారా? వారేమైనా ఖర్చు పెడుతున్నారా? జిల్లాల వారీగా మీ దగ్గర లెక్క ఉందా? ఎం.ఎల్.ఏ.లకు టైమ్ ఉండదు కాబట్టి, జిల్లా కలెక్టర్లను పెడుతున్నారు. అట్లా కాకుండా, ఎం.ఎల్.ఏ.లను ఛైర్మన్లుగా చేయాలి.

డా. డి. శివరాం (కందుకూరు) : అధ్యక్షా, ఇప్పుడు మంత్రిగారు మాట్లాడుతూ ఎం .ఎల్.ఏ .లు అన్నారు. డిస్ట్రిక్ట్ హెడ్ క్వార్టర్స్ హాస్పిటల్ పరిధిలో ఉండే లోకల్ ఎం .ఎల్.ఏ.నా లేకపోతే జిల్లా లో ఉన్న ఏ ఎం.ఎల్.ఏ. అయినా ఛైర్మన్ కావచ్చా? అదే విధంగా డిస్ట్రిక్ట్ హెడ్ క్వార్టర్స్ హాస్పిటల్ అడ్మినిస్ట్రేషన్‌లో కూడ ఎం .ఎల్.ఏను భాగస్వామిగా చేసే అవకాశం ఇస్తే బాగుంటుంది.

శ్రీ ఎన్. వరదరాజులు రెడ్డి (ప్రొద్దుటూరు) : మేడమ్, జిల్లాల్లో కలెక్టర్లకు పని ఒత్తిడి ఉన్నందువల్ల రెగ్యులర్‌గా మీటింగ్స్ కండక్టు చేయడం లేదు. సంవత్సరానికి రెండు మీటింగ్స్ కూడ జరగడం లేదు. మా హాస్పిటల్‌లో మంత్లీ మీటింగ్స్ రెగ్యులర్‌గా జరుపుకొంటూ, హాస్పిటల్ పరిశుభ్రత గాని రోగుల బాగోగులు చూడటం గాని చేస్తున్నాం . కాబట్టి లోకల్ ఎం.ఎల్.ఏ. అయిత ఇవన్నీ చూడటానికి అవకాశం ఎక్కువుగా ఉంటుంది అమ్మా. కాబట్టి డిస్ట్రిక్ట్ హెడ్ క్వార్టర్స్ హాస్పిటల్‌కు ఎం .ఎల్.ఏ.ను ఛైర్మన్‌గా చేసే దానికి మంత్రిగారు ఒప్పుకోవలసిందిగా కోరుతున్నాను.

డా.ఎన్. జనార్దనరెడ్డి : మేడమ్ స్పీకర్, శ్రీనివాస్ గారు చెప్పారు పునరాలోచించమని . ఇప్పుడు కొంత డబ్బు జిల్లా కలెక్టరు ఆధ్వర్యంలో ఉంది......

శ్రీ ఎన్.ఇంద్రసేనారెడ్డి : శ్రీనివాస్‌గారు చెప్పారు అని చెప్పి, వేరే విషయానికి వెళ్లిపోతున్నారు. మేము వేసిన ప్రశ్నను రిపీట్ చేస్తున్నారు, హి హాజ్ టు రిప్లయ్ .

DR.N.JANARDHAN REDDY: I am replying for that. కొద్దిగా ఓపిక ఉండాలి. I am answering for that..

శ్రీ ఎన్.ఇంద్రసేనారెడ్డి : ఎం .ఎల్.ఏ.ను ఛైర్మన్‌గా వేయడాన్ని ఎగ్జామిన్ చేస్తున్నారా లేదా అది స్ట్రేట్‌గా చెప్పండి.

DR.N.JANARDHAN REDDY: That is the question raised before the House. ఇంద్రసేనారెడ్డిగారు చాల చక్కగా హాస్పిటల్‌ను విజిట్ చేయడం జరుగుతున్నది. అక్కడ వారు చాల ఇంటరెస్టు తీసుకొంటున్నారు. అందుకు వారికి ధన్యవాదాలు తెలియచేస్తున్నాను. అదే విధంగా కలెక్టర్స్ మీటింగ్స్‌ను నిర్వహించడం లేదనే మాట వాస్తవం కాదు. నిజామాబాద్‌లో మొన్న డిసెంబర్ 3వ తేదీన జరిగింది. అదే విధంగా రేపు జనవరి 5వ తేదీన మీటింగ్ ఉందని నేను గౌ.సభ్యులకు తెలియచేస్తున్నాను. అదే విధంగా సురేష్‌రెడ్డిగారు మాట్లాడుతూ, అడ్వయిజరీ కమిటీ ఇచ్చిన రికమెండేషన్స్ మీద చర్య తీసుకోవడం లేదన్నారు. వైద్య విధాన పరిషత్ కమీషనర్‌గారు రెగ్యులర్‌గా అక్కడ నుండి వచ్చే రికమెండేషన్స్‌ను ఎగ్జామిన్ చేసి చర్య తీసుకోవడం జరుగుతున్నదని నేను మనవి చేస్తున్నాను. ప్రతి డిస్ట్రిక్ట్ హెడ్ క్వార్టర్ హాస్పిటల్‌లో ప్రతి బెడ్‌కు నెలకు 100 రూ.ల చొప్పున ఎమర్జన్సీ డ్రగ్స్ కొరకు ఉంటుంది. యూజర్స్ ఛార్జెస్ ద్వారా వచ్చిన డబ్బుని, జిల్లా కలెక్టరు, మిగిలిన గౌరవ సభ్యులు మీటింగ్ పెట్టుకొని, వారి యొక్క అనుమతి తీసుకొని ఖర్చు పెట్టడం జరుగుతున్నది. ఇంద్రసేనారెడ్డిగారు పి.హెచ్.సి.ల గురించి మాట్లాడారు. కొంత డబ్బుని ప్రభుత్వం పి.హెచ్.సి.లకు కూడ ఇస్తున్నది. వాటిని కూడ ఖర్చు పెట్టేటటువంటి అధికారం ఈ అడ్వయిజరీ కమిటీకి ఇవ్వడం జరిగిందని మనవి చేసుకొంటున్నాను. రత్నాకరరావుగారు మాట్లాడుతూ, పి.హెచ్.సి.లు మాత్రమే ఉన్నాయి అన్నారు. ప్రతి నియోజకవర్గంలోనూ రిఫరల్ హాస్పిటల్‌ను కమ్యూనిటీ హాస్పిటల్‌గా చెసి, వాటిలో గౌరవ సభ్యులనే అధ్యక్షులుగా వేయాలనే ఆలోచన ప్రభుత్వానికి ఉంది. శివరాంగారు మాట్లాడుతూ, డిస్ట్రిక్ట్ హెడ్ క్వార్టర్స్ హాస్పిటల్‌కు ఛైర్మన్‌గా స్థానిక ఎం .ఎల్.ఏ.నే వేయాలని చెప్పారు. దానిని పరిశీలించడం జరుగుతుంది. అడ్వయిజరీ మీటింగ్స్‌ను రెగ్యులర్‌గా జరిపే విధంగా జిల్లా కలెక్టర్లకు ఆదేశాలకు ఇచ్చి గౌరవ శాసనసభ్యులకు తెలియచేసి మీటింగ్స్ పెట్టవలసిందిగా ఆదేశాలు ఇవ్వడం జరుగుతుంది.

శ్రీ డి. శ్రీనివాస్ : అధ్యక్షా, ఈ రోజు పరిస్థితి మీరు చూస్తున్నారు కదా! జనవరి 5వ తేదీన నిజమాబాద్ జిల్లా హాస్పిటల్ అడ్వయిజరీ కమిటీ మీటింగ్ వుందని మంత్రిగారి ద్వారా నాకు అసెంబ్లీలో తెలియచేస్తున్నారు. నేను ఒకటే రిక్వెస్టు చేస్తున్నాను. It is the question of the honour of a Legislator. లెజిస్లేటర్స్‌యొక్క గౌరవానికి సంబంధించిన సమస్య వచ్చినపుడు మీరు దయచేసి ఈ బ్యూరోక్రాట్‌కు ఆదేశాలివ్వండి. Please, let us not satisfy ourselves. మన గౌరవాన్ని నిలబెట్టుకునే ప్రయత్నం చేయండి. మాకేదో పవర్స్ ఇచ్చేయమని అడగడం లేదు. This is the question of principle. When a Legislator can lookafter a 200 bedded hospital, why can't he lookafter the 100 bedded hospital?

డా.వై.ఎస్.రాజశేఖర్‌రెడ్డి : ఇప్పుడేమో మంత్రిగారు మాట్లాడుతూ, ఏరియా హాస్పిటల్‌లో 100,150 బెడ్స్ కాబట్టి, ఎం.ఎల్.ఏ. ఛైర్మన్‌గా ఉంటే ఏమి ఇబ్బంది లేదు, కాని 200,300 బెడ్స్ ఉండే డిస్ట్రిక్ట్ హెడ్ క్వార్టర్స్ హాస్పిటల్‌కు ఎం.ఎల్.ఏ. ఛైర్మన్‌గా ఉంటే అది చాల పెద్ద హాస్పిటల్ కాబట్టి ఎం .ఎల్.ఏ. పనిచేయలేడనే ఉద్దేశ్యమో ఏమో నాకు తెలియదు. అధ్యక్షా, ఒక

శాసనసభ్యుడు మొత్తం రాష్ట్రానికి సంబంధించి ఒక డిపార్టుమెంట్ చూసుకొంటున్నాడు మంత్రి అయి, ఒక శాసనసభ్యుడు రాష్ట్రంలోని అన్ని డిపార్టుమెంట్లను చూసుకుంటున్నాడు ముఖ్యమంత్రి అయి. అటువంటప్పుడు అధ్యక్షా, ఇది డిస్‌క్రిమినేషన్ అవుతుంది. తన నియోజకవర్గ సెగ్మెంట్‌లొ ఉన్న చిన్న హాస్పిటల్‌కు, 100 బెడ్స్ ఉన్న హాస్పిటల్‌కు ప్రక్క శాసనసభ్యుడికి అవకాశం ఇస్తున్నారు. 200 బెడెడ్ హాస్పిటల్ అనేసరికి ఇది చాల పెద్ద హాస్పిటల్, శాసనసభ్యుడికి చేత కాదు, కలెక్టరే చేయగల్గుతాడని చెప్పడం ఇది పూర్తిగా డిస్‌క్రిమినేషన్ అవుతుంది. దయచేసి At least, as a uniform policy, this has to got to be reviewed.

డా.ఎన్. జనార్ధనరెడ్డి : అధ్యక్షా, గౌరవ ప్రతిపక్ష నాయకులకు మనవి చేస్తున్నాను. గౌరవ శాసనసభ్యులు పనిచేయలేరనే ఉద్దేశ్యంతో ఆ నిర్ణయం తీసుకోలేదు ప్రభుత్వం . జిల్లాల్లో వివిధ ఆఫీసులు ఉంటాయి. అదే విధంగా జిల్లా పరిషత్, జిల్లా కలెక్టరు ఆఫీసులు, హాస్పిటల్స్, వేర్వేరు ఇన్‌స్టిట్యూషన్స్ ఉంటాయి. వాటన్నింటికి ఆయా హెడ్స్ ఉంటారు. జిల్లాలో ఈ హాస్పిటల్‌కు అవసరమైన నిధులుంటాయి. జిల్లా కలెక్టరు అక్కడ ఎప్పుడూ అందుబాటులో ఉంటారు. డే టు డే మానిటర్ చేయగల్గుతాడనే ఉద్దేశ్యంతో జిల్లా కలెక్టరును వేయడం జరిగింది. ఇప్పుడు శ్రీనివాస్‌గారు చెప్పారు. 5వ తేదీన మీటింగ్ ఉన్న సంగతి తనకు తెలియదని చెప్పారు. ఇక ముందు వెల్ ఇన్‌అడ్వాన్స్ జిల్లా కలెక్టర్లు అడ్వయిజరీ మీటింగ్స్ గురించి గౌరవ సభ్యులకు తెలియచేసి మీటింగ్స్ కండక్టు చేయమని చెపుతాం .

శ్రీ ఎన్.ఇంద్రసేనారెడ్డి : గవర్నమెంట్ ఇష్యూ చేసిన జి.ఓ.లోనే ఉంది ఫలానా ఫలానా రోజున మీటింగ్ పెట్టాలని. ఆ విషయం మంత్రిగారికి తెలుసా?

డా.ఎన్. జనార్ధనరెడ్డి : మీటింగ్స్ జరపడానికి అన్ని చర్యలు చేపట్టడం జరుగుతుంది.
ఉ.8.50

శ్రీ డి. శ్రీనివాస్ : అధ్యక్షా, మేము అడుగుతున్నది చాల సింపుల్ ఇష్యూ గురించి. తాలుకా హాస్పిటల్స్‌లో ఆ విధంగా ఉండగా, డిస్ట్రిక్ట్ హాస్పిటల్స్ విషయం వచ్చేసరికి ఎందుకు ఈ డిస్‌క్రిమినేషన్ అని అడుగుతున్నాం . జిల్లా హెడ్‌క్వార్టర్స్ హాస్పిటల్‌లోని అడ్వయిజరీ కమిటీకి ఛైర్మన్‌గా ఎం.ఎల్.ఏ ను అపాయింట్ చేయడానికి మంత్రిగారు ఎందుకు ఇంత ఆలోచిస్తున్నారో తెలియడం లెదు. ముందు వరుసలో కూర్చొని ప్రతిసారి ఇంటర్‌వీన్ అయ్యే మాట్లాడే మంత్రులు ఎందుకు ఇప్పుడు చెప్పడం లేదు?

డా.ఎన్. జనార్ధనరెడ్డి : జిల్లా అంతటా వున్న జనాభాకు సేవ చేసే హాస్పిటల్ , డిస్ట్రిక్ట్ హెడ్‌క్వార్టర్ హాస్పిటల్. దిస్ ఈజ్ ఏ రిఫరల్ హాస్పిటల్. దానిని దృష్టిలో పెట్టుకొనే, జిల్లా కలెక్టర్లు అయితే ఎప్పుడూ అవేలబుల్‌గా జిల్లాలో ఉంటారు కాబట్టి వారి పర్యవేక్షణలో సరిగ్గా పనులు జరుగుతాయనే ఉద్దేశ్యంతో చెప్పడం జరుగుతుంది. ఎం.ఎల్.ఏ.లు అయితే జిల్లా హెడ్ క్వార్టర్స్‌లోనే ఉండటం వీలు కాని పని. అయితే శ్రీనివాస్‌గారు చెప్పిన దానిని కూడ పరిశీలించడం జరుగుతుంది.

శ్రీ డి. శ్రీనివాస్ : అధ్యక్షా, ఇది న్యాయం కాదు. వారు ఈ రకంగా జవాబు చెపితే ఎట్లా? వీ డోంట్ అగ్రీ విత్ హిమ్. ఒక వైపు మా డిమాండ్‌ను వారు కన్సిడర్ చేయడం లేదు. మరో వైపు జిల్లా కలెక్టర్లు అయితే హెడ్ క్వార్టర్స్‌లో ఎప్పుడూ అవేలబుల్‌గా ఉంటారు, ఎం .ఎల్.ఏ.లు ఉండరని యాస్పరన్స్ పాస్ చేస్తున్నారు. వారు కూడ లెజిస్లేటరే. కాబట్టి నేను చెప్పిన దానిని పరిశీలించి, ఆట రకంగా చేయమని కోరుతున్నాను.

మేడమ్ స్పీకర్ : పరిశీలిస్తానని అన్నారు కదా!

డా.ఎన్. జనార్ధనరెడ్డి : నేను ఎప్పుడూ గౌరవ సభ్యులను వేరే ఉద్దేశ్యంతో మాట్లాడలేదు. ఎందుకంటే జిల్లాలో కలెక్టరు 24 గంటలూ ఉంటారు, వారు ఒక్క రోజు బయటకు వెళ్లాలన్నా చీఫ్ సెక్రటరీ పర్మిషన్ తీసుకొనే వెళ్లతారనే ఉద్దేశ్యంతో చెప్పాను తప్ప ఇంకొక ఉద్దేశ్యంతో అనేలేదు.

## అగ్ని ప్రమాదాల నుండి భద్రతకు సినిమా హాళ్లకు మార్గదర్శక సూత్రాలు

ప్ర. సం. 82(3412)

శ్రీ పల్లె రఘునాథరెడ్డి (నల్లమడ) , శ్రీమతి జి. ఉమ (తెనాలి) , శ్రీ జి. బుచ్చయ్యచౌధరి (రాజమండ్రి) , శ్రీ గద్దె బాబూరావు (చీపురుపల్లి) , శ్రీమతి శోభా హైమావతి దేవి (శృంగవరపుకోట) , – గౌ.హోంశాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియచేస్తారా?

(అ) ఆంధ్రప్రదేశ్‌లోని పెక్కు సినిమా హాళ్లు అగ్నిమాపక సర్వీసు, విద్యుత్ శాఖలు జారీ చేసిన అగ్ని ప్రమాద భద్రత మార్గదర్శక సూత్రాలను పాటించడం లేని మాట వాస్తవమేనా?
(ఆ)ప్రతి సినిమా హాలులోను 50,000 లీటర్ల సామర్థ్యం గల వాటర్ స్టోరేజి ట్యాంకు ఉండాలి. అయితే , అట్టి నీటి సామర్థ్యంలో కనీసం ఐదవ వంతు కూడా లేని నీటి ట్యాంకులు వుంటున్న మాట కూడ వాస్తవమేనా?
(ఇ) మార్గదర్శక సూత్రాలను పాటించని సినిమా హాళ్ల పై ప్రభుత్వం తీసుకోబోయే చర్య ఏమిటి?

**హోంశాఖ మంత్రి (శ్రీ టి.దేవేందర్ గౌడ్):–**

(అ) లేదండి. రాష్ట్రంలోని సినిమా హాళ్లు 1970, ఆంధ్రప్రదేశ్ సినిమాల (క్రమబద్ధం )నియమావళిలో కోరిన ప్రకారం అగ్ని ప్రమాద భద్రత మార్గదర్శక సూత్రాలను పాటిస్తున్నారు.
(ఆ) లేదండి
(ఇ) సంబంధిత తనిఖీ అధికారి నివేదిక ఆధారంగా తగిన చర్య తీసుకొనేందుకు లైసెన్సింగ్ అథారిటీకి అధికారం కల్పించడమయింది.

శ్రీ పల్లె రఘునాథరెడ్డి : మేడమ్ స్పికర్, కనీస మౌళిక సదుపాయాలు కూడ లేని సినిమా హాళ్ల మీద ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలేమిటి? సినిమా హాళ్లకు లైసెన్సులు జారీ చేసేటప్పుడు అగ్ని ప్రమాదాల బారి నుండి సినిమా థియేటర్లను రక్షించేందుకు గాను ఫైర్ స్టేషన్ డిపార్టుమెంట్, ఎలక్ట్రిసిటీ డిపార్టుమెంట్ గాని జారీ చేసిన మార్గదర్శక సూత్రాలను తెలుపవలసిందిగా గౌ.మంత్రిగారిని కోరుతున్నాను.

డా. జి. ఉమ :– అగ్నిప్రమాదాలకు సినిమా థియేటర్లు గురి కాకుండా ఉండాలంటే, ఫైర్ రెసిస్టెన్స్ కోటింగ్, వుడెన్ ప్లాకింగ్ ఏర్పాటు చేయడం కాని, ఎలక్ట్రికల్ ఎక్విప్‌మెంట్ విషయంలో తీసుకోవలసిన తగిన జాగ్రత్తలు తీసుకుంటున్నారా? అలాగే, థియేటర్ల యాజమాన్యం తమ సిబ్బందికి ఫైర్ ఫైటింగ్ చేయడానికి ట్రైనింగ్ ఇవ్వవలసిన అవసరం కూడ ఉంది. ఇటువంటి

జాగ్రత్తలు తీసుకోని సినిమా థియేటర్ల మీద ఎన్ని రోజులకు ఒకసారి చెకింగ్ జరుగుతున్నది? ఒక్కొక్కథియేటర్‌లో ఎన్ని Fire extinguishers ఉండవలసిన అవసరం ఉందో తెలుపవలసిందిగా గౌ.మంత్రిగారిని కోరుతునానను.

శ్రీ టి.దేవేందర్ గౌడ్ : మేడమ్ స్పీకర్, ప్రతి సినిమా హాల్‌లో ఎ.పి. సినిమా రెగ్యులేషన్ యాక్ట్, 1970 ప్రకారం వేయి లీటర్ల నీరు అందుబాటులో ఉండే విధంగా ఒక ట్యాంక్ ఉండాలి. సఫిషియంట్ వాటర్ సప్లయ్ ఉండాలి. ఒక లీటర్ నీటి సామర్థ్యం గల 218 వాటర్ ఫైర్ బకెట్స్ ఉండాలి. అదే విధంగా 2500 నుండి 5000 లీటర్ల నీటి సామర్థ్యం గల , ఫ్లోర్ ఏరియాను బట్టి, వాటర్ ఫెసిలిటీస్ కల్పించాలి. అదే విధంగా సఫిషియంట్ స్పేస్, సఫిషియంట్ బకెట్స్ కాని, పంప్స్ కాని ,Fire extinguishers గాని ఉండాలి. అదే విధంగా ఒక ఎంప్లాయికి కంపల్సరీగా ఫైర్ ఫైటింగ్‌లో ట్రెనింగ్ ఇవ్వాలని కూడ యాక్ట్‌లో ఉంది. ఇవన్నీ ఉన్న వాటికే పర్మిషన్ ఇవ్వడం జరుగుతుంది. వీటన్నింటిని చూసేందుకు రెగ్యులర్‌గా ఇన్‌స్పెక్షన్స్ జరుగుతాయని మీ ద్వారా తెలియచేసుకొంటున్నాను.

## న్యాయస్థానాలు, కారాగారాల మధ్య వీడియో అనుసంధానం

ప్ర. నం. 83 (3200)

సర్వశ్రీ డి. ఉమామహేశ్వరరావు (నందిగామ) , ఆర్.పి. భాంజ్‌దేవ్ (సాలూరు) , గద్దె బాబూరావు – గౌ.హోంశాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియచేస్తారా?

(అ) కోర్టులు, జైళ్ల మధ్య విడియో లింకేజిని ఏర్పాటు చేసిన విషయం వాస్తవమేనా?
(ఆ) అయితే, ఇప్పటి వరకు వీడియో లింకేజి సహాయంతో పరిష్కరించిన కేసుల సంఖ్య ఎంత?
(ఇ) సదరు విధానం ఏ విధంగా పని చేస్తుంది, దాని ప్రయోజనాలేమిటి?

**శ్రీ టి. దేవేందర్ గౌడ్:–**

(అ) అవునండి
(ఆ)ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు
(ఇ)ఒక్కొక్కవైపున 3 ఐ.ఎస్.డి.ఎన్. లైన్లు, ఒక వి.సి.తో వీడియో కాన్ఫరెన్సింగ్ యూనిట్ ద్వారా జైలు, కోర్టుకు మధ్య అనుసంధాన్ని ఏర్పాటు చేయడం పై ఈ విధానం పనిచేస్తుంది. ఈ విధానం వల్ల ఖైదీలను వ్యక్తిగతంగా కోర్టులకు తీసుకు వెళ్లాల్సిన అవసరం ఉండదు. తద్వారా ఖైదీలు పారిపాయే ప్రమాదం , రవాణా ఛార్జీలు తగ్గుతాయి. దీనివల్ల ఎస్కార్టు ఫోర్సును ఈ పని నుండి తప్పించి వారి సేవలను ఇతర విధంగా ఉపయోగించుకోవచ్చును. మేజిస్ట్రేట్ తో పరస్పరం సంభాషించిన తృప్తిని ఖైదీ పొందుతారు.

శ్రీ డి. ఉమామహేశ్వరరావు : అధ్యక్షా, న్యాయస్థానాలు, కారాగారాల మధ్య వీడియో లింకేజ్ సౌకర్యం ఏర్పాటు చేయడం వల్ల ఎంత మంది అండర్ ట్రయల్ ఖైదీలు ఈ సౌకర్యాన్ని ఉపయోగించుకున్నారు? దీని వల్ల ప్రభుత్వానికి ఎంత ఖర్చు ఆదా అయింది? అదే విధంగా రాష్ట్ర వ్యాప్తంగా వీడియో లింకెజ్ సౌకర్యాన్ని వర్తింప చేసే ఆలోచన ఏమైనా ఉందా? రాష్ట్ర వ్యాప్తంగా ఎస్కార్ట్ స్టాఫ్‌ను ఎంత మందిని ఉపయోగిస్తున్నారు? అదే విధంగా ఈ వీడియో లింకేజ్ సౌకర్యం వద్ద, ఎస్కార్ట్ స్టాఫ్ ద్వారా తీసుకొని వెళ్లండని ఏ ఖైదీ అయినా కోరితే, దానిని ప్రభుత్వం ప్రొవైడ్ చేస్తుందా?

శ్రీ టి. దేవేందర్ గౌడ్ : మేడమ్ స్పీకర్‌గారూ, వీడియో లింకేజ్‌ను మొట్టమొదటిసారిగా హైదరాబాద్‌లో ఇంటర్‌డ్యూస్ చేశాం . అదే విధంగా రంగారెడ్డి జిల్లాలో 13-11-01న ప్రారంభించడం జరిగింది. వీడియో లింకేజ్ ద్వారా ఇంతవరకు రాష్ట్రంలో 10,308 మంది ప్రిజనర్స్‌ను ప్రొడ్యూస్ చేయడం జరిగింది. యావరేజ్‌గా 45 మంది వీడియో లింకేజ్ ఫెసిలిటీ ద్వారా ప్రొడ్యూస్ చేయడం జరుగుతున్నది. దీని వల్ల మంచి ఫలితాలు వచ్చాయి. రాష్ట్రమంతటా దీనిని ప్రవేశపెట్టమని సభ్యులడిగారు. బడ్జెట్‌ను బట్టి ఫేజ్డ్ మ్యానర్‌గా రాష్ట్రమంతటా ఇంటర్‌డ్యూస్ చేసే ఆలోచన ఉంది. గౌరవ సభ్యులడిగినట్లుగా, ఏ ఖైదీ అయినా మాకు వీడియో లింకేజ్ ఫెసిలిటీ అవసరం లేదు, నేను పర్సనల్‌గానే వెళ్లదలచుకున్నాను అంటే, ఆ ఫెసిలిటీ కూడ ఆ ఖైదీకి ఇవ్వబడుతుంది.

ఉ.9.00

## మలేరియా నియంత్రణకు కేంద్ర గ్రాంటులు

ప్రశ్న నెం .84 (3534)

SRI Y.S.RAJASEKHARA REDDY, P.SHANKAR RAO (Shadnagar) , K.R.SURESH REDDY, K.VENKAT REDDY, BOMMA VENKATESHWAR (Indurthy) - Will the Mnister for Medical and Health be pleased to state

a. The Central Grants allocated for controlling Malaria, Filaria etc., for the year 2001-2002; and
b. The extent of matching grants released by the State Government in this regard?

DR.N.JANARDHAN REDDY :

| | Malaria | Filaria | Total |
|---|---|---|---|
| a. | Rs.675 Lakhs | Rs. 20 Lakhs | Rs. 695 Lakhs |
| b. | Rs.335 Lakhs | Rs. 10 Lakhs | Rs. 345 Lakhs |

శ్రీ కె.ఆర్.సురేష్‌రెడ్డి :- అధ్యక్షా, పోయినసారి, గత బడ్జెటు సమర్పించేటప్పుడు ఫైనాన్స్ మినిస్టర్ గారన్నారు, మేము ప్రతి డిపార్టుమెంటుకు ఆర్థిక ఇబ్బందులు లేకుండా 6 నెలలు అడ్వాన్సు ఇస్తామనిఅన్నారు. వారి బడ్జెట్ స్పీచిలో, గత బడ్జెట్ జీరోబేస్డ్ బడ్జెట్, ఈ సంవత్సరం అడ్వాన్స్‌డ్ బడ్జెటు అని చెప్పి, ఎటువంటి ఇబ్బందులూ లేకుండా ప్రతి శాఖనూ కాపాడతామని అన్నారు. మంత్రి గారు తమ సమాధానంలో సెంట్రల్ గ్రాంట్ రూ.695 లక్షలు వుంటే, మన స్టేట్ గ్రాంటు రూ.345 లక్షలు అన్నారు. ఈ మలేరియా, అలాగే ఫైలేరియా ఇరాడికేషన్ కార్యక్రమం సెంట్రల్ గ్రాంట్, స్టేట్ గ్రాంట్ 50 : 50 కంట్రిబ్యూషనుతో చేపట్టిన కార్యక్రమమా? లేక 75 : 25 కార్యక్రమమా? ఒకవేళ 50 : 50 అయితే స్టేట్ గవర్నమెంటు ఇచ్చే గ్రాంటు ఇవ్వడానికి కలిగిన ఇబ్బంది ఏమిటి? మీరు ఇవ్వకపోవడం వల్ల పరిస్థితి ఎలా వుందంటే, ప్రతిచోట దోమలు బాగా పెరిగిపోయి, అనేక ఇబ్బందులు పడుతున్నారు. అనేక స్కూల్సులో, స్లమ్ ఏరియాలలో చాలా బాధాకరంగా ఉంది. మొన్న పోచంపాడు సోషల్ వెల్ఫేర్ హాస్టల్‌లో ఒక బాలిక బ్రెయిన్ ఫీవరుతో చనిపోయింది. చాలామంది సీరియస్‌గా ఉన్నారు. ఇటువంటి పరిస్థితులలో జనం వుంటే, మీరిక్కడ కనీసం మ్యాచింగ్ గ్రాంట్ కూడా ఇవ్వలేని పరిస్థితిలో ఉన్నారు. దానికి కారణం ఏమిటి?

రెండవది, మలేరియా ఇరాడికేషన్ కార్యక్రమాన్ని ఎప్పుడు ప్లాన్ చేశాక, ఇందులో వాడటానికి మందులు అవసరమైనవి ఎంత క్వాంటిటీ ఏన్విసేజ్ చేశారో, ఆ ఎన్విసేజ్ చేసిన క్వాంటిటీ మందులను ఇప్పటికైనా విడుదల చేశారా? చేయకపోతే ఎప్పుడు చేస్తారు?

డా. ఎన్. జనార్దనరెడ్డి :- అధ్యక్షా, ఇది సెంట్రల్లీ స్పాన్సర్డ్ ప్రోగ్రాం. 50 : 50 షేర్ ఉంటుంది. గత సంవత్సరం సెంట్రల్ షేర్ రూ.675 లక్షలుంటే మొత్తం అంతా రిలీజు చేశారు. స్టేట్ గవర్నమెంట్ షేర్ రూ.670 లక్షలుంటే రు.714 లక్షలు రిలీజు చేయడం జరిగింది. అదనంగా రూ.44 లక్షలు గత సంవత్సరం రిలీజు చేయడం జరిగింది. ఈ సంవత్సరం కేంద్రం రూ.675 లక్షలకు మొత్తం రిలీజు చేసింది. స్టేట్ షేర్ రూ.345 లక్షలకు రూ.335 లక్షలు మలేరియాకు, రూ.10 లక్షలు ఫైలేరియాకు మొత్తం రూ.345 లక్షలు రిలీజు చేయడం జరిగింది. ఇంకా రూ.325 లక్షలు రిలీజు చేయాల్సి ఉంది. ఇంకా 3 నెలల టైముంది. అది కూడా రిలీజు చేయబడుతుంది. మొత్తం డబ్బు ఖర్చు చేయడం కూడా జరుగుతుంది.

ఇన్సిడెంట్సు అయితే 2000-2001లో 72,075 కేసులుంటే 6 డెత్స్ ఉన్నాయి. తర్వాత, సేమ్ పీరియడ్‌లో 51,363 కేసులకు ఒక డెత్ నమోదయింది. అంటే రిడక్షను 29 శాతం. ఈనాడు స్టేట్‌లో 70 లక్షల పాపులేషను స్టేట్‌వైడ్ రిస్క్‌లో ఉంది. నేషనల్ ఇన్సిడెంట్సు 1.27 వెయ్యి జనాభాకు ఉంటే ఆంధ్రప్రదేశ్‌లో 0.5 ప్రతి వెయ్యి జనాభాకు ఉన్నాయి. చాలా వరకు తగ్గిందని గౌరవ సభ్యులకు మనవి చేస్తున్నాను.

శ్రీ కె.ఆర్. సురేష్‌రెడ్డి :- అధ్యక్షా, మంత్రి గారు గత సంవత్సరం, ఈ సంవత్సరం ఫిగర్సు ఇచ్చారు. జీరోబేస్డ్ బడ్జెట్ అని ఎక్కువ చేశామని, అడ్వాన్స్ చేసే బడ్జెటులో తక్కువ చేశామని వారే ఒప్పుకున్నారు. ఇక్కడ పాయింటు ఏమిటంటే, మలేరియా ఇరాడికేషను అనేది చాలా ఇంపార్టెంట్ కార్యక్రమం. మీరు దీనికి నిధులు విడుదల చేయడంలో డిలే అవుతోంది కాబట్టి ప్రజలు బాధలను ఎదుర్కొంటున్నారు. స్లమ్ ఏరియాస్‌లోనూ, ప్రాథమిక పాఠశాలలు, సాంఘిక సంక్షేమ పాఠశాలల్లో ఇబ్బందులు పడుతున్నారు. పోచంపాడులో ఒక బాలిక చనిపోతే, చాలమంది సీరియస్‌గా ఉన్నారు. కాబట్టి స్కూల్సులోనూ, స్లమ్ ఏరియాస్‌లోనూ స్పెషల్ డ్రైవ్ ఇమీడియెట్‌గా తీసుకుంటారా?

శ్రీ బొమ్మా వెంకటేశ్వర్:- అధ్యక్షా, మలేరియా అనేది ఫ్లోరైడ్, బ్రాకిష్ కంటెంట్సు ఎక్కువగా ఉన్న చోట్ల ఉంటుంది. ఒక వ్యాధి పేరు మీద దానికి డబ్బు కేటాయిస్తున్నారు. కాని అప్‌లాండ్ ఏరియాస్‌లో, డార్క్ ఏరియాస్‌లో ఫ్లోరైడ్, బ్రాకిష్ కంటెంట్సు ఉన్న చోట్ల ప్రత్యేకమైన శ్రద్ధ వహించలేదని అనుమానం ఉంది. మలేరియా గురించి స్పెషల్ ఆఫీసర్‌తో ఒక వింగ్ జిల్లాలలో ఎస్టాబ్లిష్ చేసి, దానికి ప్రత్యేకమైన శ్రద్ధ తీసుకున్నారా? ప్రత్యేకంగా ఫ్లోరైడ్, బ్రాకిష్ కంటెంట్స్ ఉన్న ఏరియాస్‌ను ఐడెంటిఫై చేసి, ప్రత్యేకమైన శ్రద్ధ తీసుకుంటారా?

శ్రీ అయ్యాజీ వేమ, మానేపల్లి (నగరం) :- అధ్యక్షా, తూర్పుగోదావరి జిల్లాలో మలేరియా తీవ్రంగా వుండి, చాలా మంది ప్రాణాలు పోగొట్టుకుంటున్నారు. నేను ప్రత్యేకించి అడిగేది, ఏజెన్సీ, గిరిజన ప్రాంతాలలో మలేరియా నివారించడానికి సెంటర్ గాని, స్టేట్ గాని గ్రాంట్సు ఇచ్చి చర్యలు చేపడుతున్నారా?

శ్రీ సున్నం రాజయ్య (భద్రాచలం) :- అధ్యక్షా, మంత్రి గారు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మలేరియా నివారణకు ఏజెన్సీ ప్రాంతాలలో ప్రత్యేకంగా చర్యలు తీసుకున్నారా? నా నియోజకవర్గం భద్రాచలంలో 4 నెలల కాలంలో 8 మంది గిరిజనులు, దళితులు మలేరియా వల్ల చనిపోయారు. ఈ విషయంలో ఏం చర్యలు తీసుకుంటున్నారు?

శ్రీ బి. దుర్గాప్రసాదరావు (గూడూరు) :- అధ్యక్షా, ఈ బోద నివారణ మండలికి సంబంధించి జిల్లా స్థాయిలో కార్యాలయాలు ఉన్నప్పటికీ, డివిజను స్థాయిలో పట్టణ ప్రాంతాలలో సరైన సిబ్బంది లేరు. ఇచ్చిన మందులు స్ప్రే చేయకపోవడం వల్ల నిరుపయోగంగా వుంది. స్థానిక సంస్థల కోఆర్డినేషనుతో స్ప్రేయింగ్ చేపడతారా?

డా. ఎన్. జనార్ధనరెడ్డి :- అధ్యక్షా, ఈనాడు స్కూల్సులోగాని, స్లమ్స్‌లో గాని ఇబ్బందులున్నట్లు చెప్పారు. మొత్తం హై ఇన్సిడెంట్స్ ప్రాంతాలలో గాని, గిరిజన ప్రాంతాలలో గాని, షెడ్యూలు ప్రకారం అడ్వాన్స్‌డ్ ప్రోగ్రాం ఇచ్చి, స్ప్రేయింగ్ ఆపరేషను, నివారణ చర్యలు చేపట్టడం జరుగుతోంది. ఈ సంవత్సరం స్కూలు, సోషల్ వెల్ఫేర్, బిసి వెల్ఫేర్ హాస్టల్సులో గాని మలేరియా గురించి స్క్రీనింగ్ చేయడం జరిగింది. అదే విధంగా ఈ ఏజెన్సీ ప్రాంతాలలో మొట్టమొదటగా మన స్టేట్‌లో గతంలో నేను హెల్త్ మినిస్టరుగా ఉన్నపుడు ఈ ఇన్సిడెంట్సు ఎక్కువ జరిగినపుడు మలేరియాకు కమ్యూనిటీ హెల్త్ వర్కర్సును 8500 మందిని ఏర్పాటు చేయడం జరిగింది. ఏజెన్సీ ఏరియాలలో ఏ గ్రామంలోనైనా మలేరియా కేసులు వస్తే హెల్త్ డిపార్టుమెంటుకు తెలియజేసే అన్ని చర్యలు చేపట్టడం జరిగింది.

భద్రాచలంలో రాజయ్య గారు చెప్పినది వాస్తవం కాదు. ప్రతివారం దీనిని రెవ్యూ చేస్తున్నాము. రిపోర్ట్సు వస్తున్నాయి. వారు చెప్పినది సమాచారం వుంటే నాకు పంపించమనండి. విచారణ చేయిస్తాను.

అలాగే స్ప్రేయింగ్ సిబ్బంది లేదన్నారు. అది కరెక్టు కాదు. స్ప్రేయింగ్ మెటీరియల్ ఇచ్చినది షెడ్యూలు ప్రకారం స్ప్రే చేయడం జరుగుతోంది. అలాగ చేయడం వల్లనే 29 శాతానికి అది తగ్గింది. మలేరియాను కంట్రోల్ చేయడానికి అన్ని స్టెప్సు తీసుకుంటున్నాము.

ఉ 9 .10

## వెనుకబడిన ప్రాంతాలలో మరిన్ని ప్రాథమిక పాఠశాలలను ప్రారంభించుట

ప్ర. నెం . 85 (3325)

సర్వశ్రీ గద్దె బాబూరావు, శీతంశెట్టి వెంకటేశ్వర రావు (ఎల్లవరం) , కె . రేవతీపతి (టెక్కలి) , రమేష్ రాథోడ్ (మహరాజ్‌గంజ్) , కె కోటేశ్వర రావు (మధిర) – గౌరవనీయులైన పాఠశాల విద్యాశాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా ?

అ.రంగారెడ్డి జిల్లాలో ఈ సంవత్సరం 643 ప్రాథమిక పాఠశాలలను మంజూరు చేసిన విషయం వాస్తవమేనా ?
ఆ. ఆ పాఠశాలలను మురికివాడలలో ఏర్పాటు చేయాలనుకున్న విషయం కూడా వాస్తవమేనా ?
ఇ. అయితే, రాష్ట్రంలోని ఇతర వెనుకబడిన ప్రాంతాలలో మరిన్ని ప్రాథమిక పాఠశాలలను ప్రారంభించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నదా ?

**పాఠశాల విద్య శాఖ మంత్రి (శ్రీ మండవ వెంకటేశ్వర రావు)**

అ. అవునండీ
ఆ.అవునండీ . 2001 –02 లో 643 పాఠశాలలకు గాను,, 235 పాఠశాలలను రంగారెడ్డి జిల్లాలోని మురికివాడలలో ఏర్పాటు చేయడమయింది .

ఇ.రాష్ట్రంలో పాఠశాలలు లేని జనావాసాలలో ఈ సంవత్సరం 7,351 ప్రాథమిక పాఠశాలలను ప్రారంభించడం జరిగింది .

శ్రీ కె రఘువీరా రెడ్డి ః అధ్యక్షా, ఈ విద్యా సంవత్సరం రాష్ట్రంలో ప్రారంభించిన 7351 ప్రైమరీ స్కూల్స్‌కు, 4000 అప్పర్ ప్రైమరీ స్కూల్స్‌కు పాఠశాల భవనాలు ఉన్నాయా ? టీచర్లు ఎంతమంది వున్నారు ? ఈ సంవత్సరంలో పాఠశాలలకు ఎన్నింటికి స్వంత భవనాలు నిర్మించాలని భావిస్తున్నారు ? ఎప్పటిలోగా నిర్మిస్తారు ?

శ్రీ కె. కోటేశ్వర రావు ః అధ్యక్షా, ఇప్పుడు వెనుకబడిన ప్రాంతాలలో మంజూరు చేసిన పాఠశాలలకు తోడు అదనంగా మంజూరు చేసే ప్రతిపాదన ఉందా ? మంజూరు చేసినవాటికి ప్రభుత్వం కల్పించిన మౌలిక సదుపాయాలు ఏమిటి ? ఇప్పటివరకు మంజూరుచేసిన ఏకోపాధ్యాయ పాఠశాలల్లో పెరిగిన విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా టీచర్ల నియామకానికి ప్రాధాన్యత ఇస్తారా ? స్కూల్స్‌కు వెంటనే రెండవ టీచరు ను నియమించడానికి చర్యలు తీసుకుంటారా అని మీద్వారా మంత్రిగారిని కోరుతున్నాను .

శ్రీ మండవ వెంకటేశ్వర రావు ః అధ్యక్షా, గౌరవసభ్యులు కోరినట్లుగా ఏదయితే కొత్త స్కూల్స్ ప్రారంభించారో దాదాపు అన్నింటికీ కూడా ఎకామడేషన్ ఇవ్వడం జరిగింది . అయినా, కొన్ని స్కూల్స్‌కు కావలసిన అవసరాన్ని ప్రభుత్వం గుర్తించింది . దానికి కావలసిన నిధులు మొబిలైజ్ చేయడం జరిగింది . దాదాపు రు 130 కోట్లు స్కూల్ బిల్డింగుల కోసం రు 30 కోట్లు దీనికి కావలసిన ఇతర సౌకర్యాలకు ప్రొవైడ్ చేయడం జరుగుతోంది . అదనంగా తీసుకున్న స్కూల్స్‌తో పాటు టీచర్లను అపాయింట్ చేయడానికి నిర్ణయం తీసుకున్నాము . ప్రస్తుతం విద్యా వాలంటీర్ల ద్వారా ఆ స్కూల్స్ రన్ చేయించడం జరుగుతోంది . కావలసిన ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ క్రియేట్ చేయడం జరుగుతున్నది .

## సేకరణ, పంపిణీ వ్యవస్థలో మార్పులు

ప్ర. నెం . 86 (3414 )

శ్రీ కె హరిబాబు (విశాఖపట్నం) , డా కె లక్ష్మణ్ (ముషీరాబాద్) – గౌరవనీయులైన ఆహార పౌర సరఫరాల శాఖమంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా ?

అ. సేకరణ, పంపిణీ వ్యవస్థ క్రింద ఆహారధాన్యాల సేరకణలో కేంద్రప్రభుత్వం ఏదేని మార్పులను ప్రతిపాదించిందా ?
ఆ.అయితే వాటి వివరాలు ఏమిటి ?

**ఆహార, పౌర సరఫరాల శాఖ మంత్రి (డా కె శివప్రసాద రావు)**

అ. ఈ విషయంలో కేంద్రప్రభుత్వం నుండి ఎలాంటి సమాచారం అందలేదు .
ఆ. ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు .

డా కె లక్షణ్ ః మేడమ్ స్పీకర్, మంత్రిగారు కేంద్రప్రభుత్వం నుండి ఎటువంటి ప్రతిపాదన లేదని చెబుతున్నారు . వాస్తవంగా మనమందరం కూడా వికేంద్రీకరణ గురించి స్థానిక సంస్థలకు అధికారాలు కల్పించాలని అడుగుతున్నాము . మాట్లాడుతున్నాము . ఇటువంటి ప్రతిపాదన కనుక వస్తే, ప్రభుత్వం దీనిని స్వీకరించడానికి సిద్ధంగా ఉందా ? లేకపోతే మన రాష్ట్రప్రభుత్వం ఇటువంటి వారికి సిఫారసు చేసేదానికి ఏదయినా ప్రయత్నం చేస్తుందా ? రెండవది ఈరోజు రాష్ట్రంలో

ఆహారధాన్యాలు ఏ ప్రాంతంలో అయితే పరిపుష్టిగా పండిస్తున్నామో అటువంటి ప్రాంతాలు అన్నింటిలో కూడా గిడ్డంగుల నిర్మాణం కోసం రాష్ట్రప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు ఏమిటి ? మండలస్థాయి వరకు గిడ్డంగులు నిర్మాణం చేసే ప్రతిపాదన ప్రభుత్వం వద్ద ఉందా ? దానికి కావవలసిన ఆర్థికసహకారం, గైడ్‌లైన్స్ ప్రభుత్వం ఏర్పాటు చేసిందా ? కేంద్రప్రభుత్వం ఎఫ్ సి ఐ గోడౌన్స్ నిర్మాణం కోసం కన్సెషన్స్, ఫైనాన్షియల్ అసిస్టెన్స్ ఏ విధంగా ఇస్తున్నదో రాష్ట్రప్రభుత్వం కూడా వీటి నిర్మాణం కొరకు తీసుకున్న గైడ్‌లైన్స్ తెలియజేస్తారా ?

డా కె శివప్రసాద రావు : అధ్యక్షా, ఇంతవరకు ప్రొక్యూర్‌మెంట్ అండ్ డిస్ట్రిబ్యూషన్ ఎఫ్ సి ఐ ద్వారా జరుగుతున్న విధానం బాగానే ఉంది . అందులో మార్పు లేదు . ఇంతవరకు ప్రపోజల్స్ రాలేదు . రాష్ట్రప్రభుత్వం కేంద్రానికి ఎటువంటి ప్రతిపాదన పంపలేదు . రెండవది గిడ్డంగుల సంగతి చెప్పారు . రాష్ట్రంలో 30 లక్షల టన్నుల బియ్యాన్ని దాచిపెట్టడానికి వసతి ఉంది . రేపు వచ్చే ఫిబ్రవరి నాటికి మరో 15 లక్షల టన్నులు స్టోర్ చేయడా నికి నిర్మాణం జరుగుతోంది . ఇంకా 5 లక్షల టన్నుల కెపాసిటీ గిడ్డంగుల నిర్మాణానికి నోటిఫికేషన్ ఇవ్వడం జరిగింది . టెండర్లు పిలిచి అర్హులైన వారికి అవకాశం ఇవ్వడం జరుగుతుంది . రాబోయే సంవత్సరాలలో మరో 10 లక్షల టన్నుల కెపాసిటీ వున్న గోడౌన్లను నిర్మించాలనే యోచన ప్రభుత్వానికి ఉంది .

## గిరిజన ప్రాంత పర్యాటక అభివృద్ధి సంస్థ ఏర్పాటు

ప్ర. సెం . 87 (3373 )

శ్రీ డి ఉమా మహేశ్వర రావు – గౌరవనీయులైన పర్యాటక శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా ?

అ.ఏజెన్సీ ప్రాంతంలో పర్యాటక రంగాన్ని అభివృద్ధి పరచడానికి గిరిజన ప్రాంతాల పర్యాటక అభివృద్ధి అథారిటీని ( టి ఎ టి డి ఎ ) ఏర్పాటుచేసే ప్రతిపాదన ఏదైనా ప్రభుత్వానికి వుందా ?
ఆ.రాష్ట్రంలోని ఇప్పటి పర్యాటక రంగం, ఇతర గిరిజనాభివృద్ధి ఏజెన్సీల సమన్వయంతో ప్రతిపాదిత అథారిటీ పని చేయగలదనే మాట కూడా వాస్తవమేనా ?
ఇ.అయితే, దానిని ఎప్పటిలోగా ఏర్పాటు చేస్తారు ?

**పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి (శ్రీ టి. శ్రీనివాస యాదవ్)**

అ.అవునండీ
ఆ. విధి విధానాలను రూపొందించడమవుతున్నది
ఇ. అతి త్వరలో ఏర్పాటు చేయడ మవుతున్నది .

శ్రీ డి ఉమా మహేశ్వర రావు : గిరిజన ప్రాంత పర్యాటక అభివృద్ధి సంస్థకు ఎంత బడ్జెట్ కేటాయించాలని అనుకుంటున్నారు ? అందుకు రాష్ట్రవ్యాప్తంగా ఈ సంవత్సరం ఏ ఏ ప్రాంతాలను గుర్తించారు ? విశాఖపట్నం జిల్లా అరకు లోయ ప్రాంతాన్ని వేసవి విడిదిగా యోగ, ధ్యాన, ఆధ్యాత్మిక ప్రాంతంగా అభివృద్ధి చేయడానికి ఎటువంటి కార్యక్రమాలు తీసుకుంటున్నారు ? అతి త్వరలో ఈ కార్యక్రమం ప్రారంభించాలని మీద్వారా మంత్రిగారిని కోరుతున్నాను .

శ్రీ టి. శ్రీనివాస్ యాదవ్ ః అధ్యక్షా, ప్రత్యేకించి అరకులో పర్యాటక అభివృద్ధి కోసం జూలై 25, 2001 సంవత్సరంలో జరిగిన ఎస్ టి టి బి సమావేశంలో స్టేట్ టూరిజం ప్రమోషన్ బోర్డు ప్రత్యేక అథారిటీగా ఏర్పాటుచేయాలని నిర్ణయించాము . గతంలో ఈ విషయమై లా డిపార్ట్‌మెంట్‌ను, గిరిజన శాఖను సంప్రదించడం జరిగింది . ఆంధ్రప్రదేశ్ పట్టణ అభివృద్ధి చట్టం 1975 ప్రకారం చేసిన బుద్ధపూర్ణిమ అథారిటీ మాదిరిగా, సొసైటి యాక్ట్ క్రింద ఏర్పడిన కులీ కుతుబ్‌షా అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటి మాదిరిగా ఏర్పాటుచేయడానికి న్యాయశాఖ అభిప్రాయం కోరడం జరిగింది . ఇప్పటివరకు ఆ కేంద్రాన్ని ప్రముఖంగా అభివృద్ధి చేయడానికి కొన్ని కార్యక్రమాలు చేపట్టడం జరిగింది . అక్కడ 40 గదులతో కాటేజిలు, ట్రైబల్ మ్యూజియం, క్రాఫ్ట్‌విలేజ్, పద్మాపురం గార్డెన్స్, బొటానికల్ గార్డెన్స్, బొర్రా గుహలు, యాత్రినివాస్ వంటివి ఏర్పాటు చేసి టూరిజం శాఖ ప్రోత్సహిస్తున్నది . భవిష్యత్తులో దీనిని పర్యాటక కేంద్రంగా ఏర్పాటు చేయడానికి ప్రభుత్వం అన్నిచర్యలు తీసుకుంటుందని గౌరవసభ్యులకు తెలియజేస్తున్నాను .

డా. డి శివరాం ః మేడమ్, బొర్రా కేవ్స్ గురించి మంత్రిగారు ప్రస్తావించారు . ఫారెస్ట్ ఏరియాలో రోడ్లు వేయడానికి, ఇతర వసతులు కల్పించడానికి ఆటంకం కలుగుతున్నదని చెబుతున్నారు . దానిపై తగుచర్య తీసుకుని, ఫారెస్ట్‌ల్యాండ్ మోడిఫై చేసి ఆ ప్రాంతాన్ని డెవలప్ చేసే అవకాశం ఉందా అని అడుగుతున్నాను . అక్కడి కొన్ని ప్రాంతాలకు పర్యాటకులు పోవాలన్నా పోలేని పరిస్థితి ఉంది వాహనాలు పోవు . కాలినడకన దూరం పోవాలంటే వెనుదీస్తారు . దీనిపై స్పెషల్ ఇటరెస్ట్ తీసుకుని మాడిఫై చేయడానికి మంత్రిగారు ప్రయత్నం చేస్తారా ?

శ్రీ సున్నం రాజయ్య ః అధ్యక్షా, గిరిజన ప్రాంతం గోదావరీ పరీవాహక ప్రాంతమైన నా భద్రాచలం నియోజకవర్గంలో పర్ణశాల గోదావరి ఒడ్డున ఉంది . అక్కడ ప్రతిపాదన ఉందా లేదా ? పాపికొండల్లో తూర్పు, పశ్చిమ గోదావరి, ఖమ్మం సరిహద్దులో ఉన్న గోవారి పరీవాహక ప్రాంతానికి ప్రతిరోజు వందల వేల మంది భక్తులు వెళ్లేదానికి ఈ రెండు ప్రతిపాదనలు ఉన్నాయా లేవా అని మీద్వారా మంత్రిగారిని అడుగుతున్నాను .
ఉ.9.20

శ్రీ కె.కోటేశ్వర రావు ః అధ్యక్షా, గోదావరి నది గిరిజన ప్రాంతమైన ఖమ్మం జిల్లాలో చాలా ప్రాంతాలలో ప్రవహిస్తోంది. భద్రాచలం లోని రాముని దేవాలయం ప్రాంతంలోను, పర్ణశాల వద్ద, రాజయ్య గారు చెప్పినట్లుగా పాపి కొండలు ప్రాంతంలోనూ, నిత్యం వాటర్ వెళ్లే ప్రాంతాల దగ్గర, ఇంకా మంచి స్పాట్స్ వున్నాయి. గిరిజన ప్రాంతాలలో వున్న అట్టి మంచి స్పాట్స్‌ను పర్యాటకాభివృద్ధి కార్యక్రమాలలో చేర్చుకునే ప్రతిపాదన ప్రభుత్వం దగ్గర వుందా? ఒకవేళ లేనట్లయితే వాటిని చేర్చుకోవాలని మంత్రి గారిని మీ ద్వారా కోరుతున్నాను.

శ్రీ జె.రత్నాకర రావు (బుగ్గారం) ః అధ్యక్షా, గోదావరి నది నా నియోజక వర్గం నుంచి ప్రవహిస్తోంది. అక్కడ ధర్మపురి టెంపుల్ వుంది. అక్కడ టూరిజం శాఖకు సంబంధించి ఆరు పడకల అతిథి గృహం ఒకటుంది. కాని ఆ అతిథి గృహానికి కరెంట్ లేదు, మంచినీరు లేదు. కనీసం అక్కడ మంచినీరు వంటి ప్రాథమిక సౌకర్యాలనైనా కల్పించాలని మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ టి.శ్రీనివాస యాదవ్ ః అధ్యక్షా, శివరామ్ అడిగిన బొర్రా కేవ్స్‌కు సంబంధించి, అక్కడ రు.2.00 కోట్లతో ఒక రోడ్డును ఏర్పాటు చేయడం జరుగుతోంది, ప్రస్తుతం పనులు జరుగుతున్నాయి. బొర్రా కేవ్స్‌లో టూరిజమ్ క్రింద అనేకమైన కార్యక్రమాలను చేపట్టాము. తప్పకుండా ఈ ప్రాంతాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేయడానికి ప్రయత్నం చేయడం జరుగుతుంది. రాజయ్య గారు, కోటేశ్వర రావు గారు ఖమ్మం జిల్లాలో టూరిస్ట్ స్పాట్స్ గురించి చెప్పారు. పర్ణశాల కాని, గోదావరి

నది చుట్టు ప్రక్క ప్రాంతాలు కాని, భద్రాచలం కాని, వీటినన్నిటినీ అభివృద్ధి చేయడానికి తప్పకుండా ప్రయత్నం చేస్తాము. రత్నాకర రావు గారు చెప్పిన విషయాన్ని తప్పకుండా పరిశీలనలోకి తీసుకుని తగిన ఏర్పాటు చేస్తాము.

## స్థానిక సంస్థలకు మైనింగ్ సెస్ కేటాయింపు

ప్ర. సెం.88(3513)

శ్రీ ఎన్.ఉత్తం కుమార్ రెడ్డి (కోదాడ్) – గౌరవనీయులైన గనులు, భూగర్భ శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా?

అ.నల్గొండ జిల్లాలోని సిమెంట్ కంపెనీల నుండి వసూలు చేస్తున్న మైనింగ్ సెస్సు/రాయల్టీని ప్రస్తుతమున్న మార్గ దర్శక సూత్రాల ప్రకారం జిల్లా పరిషత్, మండల పరిషత్, గ్రామ పంచాయతీలకు కేటాయిస్తున్న విషయం వాస్తవమేనా?
ఆ.అయితే, అలా వసూలు చేసిన మొత్తంలో గత ఐదు సంవత్సరాలుగా స్థానిక సంస్థలకు కేటాయించిన మొత్తం ఎంత?

**గనులు, భూగర్భ శాఖ మంత్రి (శ్రీమతి ఎ.ఉమా దేవి)**

అ,ఆ.రాష్ట్రంలోని సిమెంట్ కంపెనీల నుండి రాయల్టీని వసూలు చేయడం జరుగుతున్నది. భారీ ఖనిజమైన సున్నపు రాయిపై రాయిల్టీని రాష్ట్ర సంచిత నిధికి జమ చేయడం జరుగుతున్నది. అందువల్ల పై మొత్తాన్ని స్థానిక సంస్థలకు కేటాయించారన్న విషయం ఉత్పన్నం కాదు. సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పును దృష్టిలో వుంచుకుని 4-4-1991 నుండి రాయల్టీపై సెస్‌ను వసూలు చేయడం లేదు.

శ్రీ ఎన్.ఉత్తంకుమార్ రెడ్డి : అధ్యక్షా, మైనింగ్ రాయల్టీ క్రింద రాష్ట్ర వ్యాప్తంగా సిమెంట్ కంపెనీల నుంచి వందల కోట్ల రూపాయలు స్టేట్ గవర్నమెంట్‌కు ఆదాయం వస్తోంది. సుప్రీం కోర్టు డైరెక్టివ్‌లో మైనింగ్ రాయల్టీలో లోకల్ బాడీస్‌కు ఏమీ ఇవ్వవద్దని వున్నదా? అదే విధంగా సిమెంట్ కంపెనీల వల్ల కేవలం నల్గొండ జిల్లాలోనే గత 5 సంవత్సరాలలో ప్రభుత్వానికి రు.120.00 కోట్ల ఆదాయం వచ్చింది. మైనింగ్ రాయల్టీయే కాకుండా సిమెంట్ కంపెనీల ద్వారా సేల్స్ టాక్స్, ఎక్సైజు డ్యూటీ, ఇతరత్రా టాక్సుల క్రింద ప్రభుత్వానికి వందల కోట్ల రూపాయల ఆదాయం వస్తుంది. సిమెంట్ కంపెనీలు వున్న గ్రామాలలో పొల్యూషన్ వల్ల గ్రామస్తులు ఇబ్బంది పడుతున్నారు. The roads are becoming non-motorable. బ్లాస్టింగ్ ఆపరేషన్స్ వల్ల గ్రామాలలో ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. ఈ సిమెంట్ కంపెనీలున్న గ్రామాలలో ప్రజలు ఇంత ఇబ్బంది పడుతుంటే, Why is the Government not considering allocation of some percentage of the mining royalty to the local bodies viz., Gram Panchayats, Mandal Parishads or Zilla Parishads? నల్గొండ జిల్లాలో మైనింగ్ రాయల్టీ క్రింద గత 5 సంవత్సరాల నుంచి రు.117.00 కోట్లు రాగా, మైనర్ మినరల్ మీద సీనరేజ్ సెస్ క్రింద ప్రభుత్వం కేవలం నల్గొండ జిల్లా నుంచి గత 5 సంవత్సరాలలో రు.15.00 కోట్లు కలెక్ట్ చేస్తే, మొత్తం నల్గొండ జిల్లాలో జిల్లా పరిషత్తుకు, మండల పరిషత్తులకు, గ్రామ పంచాయతీలకు అన్నిటికీ కలిపి ఈ కేటాయింపు గత 5 సంవత్సరాలలో కేవలం రు.2.57 కోట్లు మాత్రమే. అదే విధంగా మైనర్ మినరల్స్‌లో కలెక్ట్ చేసిన సీనరేజ్ సెస్ విషయంలో ప్రభుత్వం ఈ రోజు లోకల్ బాడీస్‌కు రు.74.00 కోట్లు బకాయిలు వున్నాయి. ఈ సంవత్సరం ప్రొవిజన్‌లో కూడా 2000-01 లో కలెక్ట్ అయిన రు.102.00 కోట్లలో బకాయిలు వున్న రు.18.00 కోట్లను కేటాయింపు చేయాల్సిన అవసరం వుండగా ఈ సంవత్సరంలో కేవలం రు.53.00 కోట్లు మాత్రమే కేటాయించారు. రాష్ట్ర ప్రభుత్వం నుంచి లోకల్ బాడీస్‌కు రావలసిన మైనర్ మినరల్స్ మీద సీనరేజ్ సెస్ మొత్తాలను ప్రభుత్వం ఎప్పటిలోగా చేస్తుంది?

శ్రీమతి ఎ.ఉమా దేవి : అధ్యక్షా, సిమెంట్ ఫ్యాక్టరీలపై వచ్చే రాయల్టీ మేజర్ ఇన్‌కమ్ క్రిందకు వస్తుంది కాబట్టి ఇది స్థానిక సంస్థలకు రాదు. మైనర్ మినరల్స్‌కు మాత్రమే స్థానిక సంస్థలకు చెందుతుంది. మైనర్ మినరల్స్ మీద వచ్చే రాయల్టీని స్థానిక సంస్థలకు గతంలో 25, 37.5 దామాషాలో మండల పరిషత్‌లకు, గ్రామ పంచాయతీలకు ఇచ్చే దానిని ప్రస్తుతం 25 : 50 దామాషాలో ఇవ్వడం జరుగుతోందని మీద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

డా. ఎం.వి.మైసూరా రెడ్డి (కమలాపురం) : మేడమ్ స్పీకర్, మంత్రిగారు సమాధానం చెబుతూ, సుప్రీం కోర్టు జడ్జ్‌మెంట్ ప్రకారం అన్ని రకాల పన్నులు లేకుండా, ఒకే రకమైన పన్నులు మాత్రమే వసూలు చేయమని సుప్రీం కోర్టు తీర్పునిచ్చింది. కాని సుప్రీం కోర్టు తీర్పులో ఎక్కడా కూడా మేజర్ మినరల్స్‌కు సంబంధించిన రాయల్టీలో కొంత శాతం స్థానిక సంస్థలకు ఇవ్వ కూడదని లేదు.

అటువంటి సందర్భంలో మంత్రిగారి సమాధానం సభను తప్పుదోవ పట్టించే విధంగా వుంది. మా జిల్లాలో కూడా ఈ సమస్య వుంది. సిమెంట్ ఫ్యాక్టరీల వల్ల దుమ్ము పడడం, వాతావరణ కాలుష్యం వంటి సమస్యలు ఉత్పన్నమై ఆ గ్రామాలలో ప్రజలకు చాలా నష్టం కలుగుతోంది. అక్కడ అభివృద్ధి కార్యక్రమాలైనా చేపట్టాలని గతంలో కలెక్టర్ గారిని అడిగితే మీరు సిమెంట్ ఫ్యాక్టరీ వారిని అడగండని అన్నారు. సిమెంట్ ఫ్యాక్టరీ వారిని అడిగితే మేము ఇంత రాయల్టీ ఇస్తున్నాము, ప్రభుత్వాన్ని అడగండని వారు అంటున్నారు.

అందుచేత ఇది న్యాయ సమ్మతమైనది కాదు. రాష్ట్రాలకు హక్కులు కావాలని అంటున్నారు, స్థానిక సంస్థలను బలోపేతం చేస్తామని అంటున్నారు. అటువంటి సందర్భంలో ప్రభుత్వం వసూలు చేసిన రాయల్టీలో భాగాన్ని స్థానిక సంస్థలకు ఇవ్వకపోవడం అన్యాయం. మేజర్ మినరల్ నుంచి వచ్చే ఆదాయంలో షేర్ స్థానిక సంస్థలకు ఇవ్వాలి. మైనర్ మినరల్ నుంచి వచ్చే ఆదాయాన్ని కన్‌సాలిడేటెడ్ ఫండ్‌కు ఎందుకు కడుతున్నారు? అసిస్టెంట్ డైరక్టర్ ఆఫ్ మైన్స్ అండ్ జియాలజీ నుంచి జిల్లా పరిషత్తులకు కాని, మండల పరిషత్తులకు కాని, గ్రామ పంచాయతీలకు కాని వెళ్లవలసిన నిధులను మీరు కన్‌సాలిడేటడ్ ఫండ్‌కు జమకట్టడం ఎందుకు? ప్రభుత్వం ఆర్థికంగా దివాళా తీసి, మేజర్ మినరల్‌లో కాని, మైనర్ మినరల్‌లో కాని వచ్చే ఆదాయం నుంచి స్థానిక సంస్థలకు వెళ్లవలసిన షేర్‌ను డైవర్ట్ చేసుకునే విషయం వాస్తవం.

శ్రీమతి ఎ.ఉమాదేవి : అధ్యక్షా, మేజర్ మినరల్స్ నుంచి వసూలు చేసే రాయల్టీని స్థానిక సంస్థలకు పంపిణీ చేయడం లేదు. మైనర్ మినరల్ నుంచి వచ్చే రాయల్టీని నేరుగా పబ్లిక్ అకౌంట్‌లో జమ చేయడం రాజ్యాంగ విరుద్ధమవుతుందని అకౌంటెంట్ జనరల్, ఆంధ్ర ప్రదేశ్, హైదరాబాదు వారు తెలపడం జరిగింది కాబట్టి 5-10-1994 నుంచి మైనర్ మినరల్ నుంచి వచ్చే ఆదాయాన్ని రాష్ట్ర కన్‌సాలిడేటెడ్ ఫండ్‌కు జమ చేయడం జరుగుతోంది.

డా. ఎం.వి. మైసూరా రెడ్డి : అధ్యక్షా, మాకు సరైన సమాధానం రాలేదు. ..

శ్రీ జె.సి. దివాకర రెడ్డి (తాడిపత్రి) : అధ్యక్షా, ఫైనాన్స్ మినిస్టర్‌గారు సమాధానం చెప్పాలి. లోకల్ బాడీస్‌కు చాలా అన్యాయం జరుగుతోంది. గత 5 సంవత్సరాల కాలంలో ఒక్క రూపాయి కూడా వారికి జమ కట్టలేదు. The Minister for Finance has to come to our rescue.

MADAM SPEAKER: (Addressing the Minister for Panchayat Raj) Do you want to say any thing in the matter?

ఉ. 9.30

శ్రీ పి. శ్రీనివాసరెడ్డిః మైనర్ మినరల్స్‌కి సంబంధించి రాయల్టీ వసూలు చేస్తున్నారు. ఈ సాండ్‌తోబాటు ఈ మైనర్ మినరల్స్ ఇన్‌కమ్ కూడా స్థానిక సంస్థలకు వెళుతుంది. అందులో దాదాపు ఈ 2001.02 సంవత్సరానికి రు.34 కోట్లపైచిలుకు మైనర్ మినరల్స్‌కి చెందిన రాయల్టీని, క్వార్టర్ ఇన్‌స్టాల్‌మెంట్‌వారీగా గ్రామపంచాయితీ, మండలపరిషత్తు, జిల్లాపరిషత్తుకు 25ః50ః25 ఇక్కడ కూడా తేడా లేకుండా మైనర్ మినరల్స్‌లో వచ్చిన దానిని స్థానిక సంస్థలకు బదలాయించడం జరుగుతుందనీ, స్థానికంగా జిల్లా స్థాయిలో కమిటి పెట్టారు. జిల్లా పరిషత్తు ద్వారా, ఈ నిష్పత్తిద్వారా స్థానిక సంస్థలకు బదలాయింపు జరుగుతుంది.

డా.యం.వి. మైసూరారెడ్డిః ముఖ్యమంత్రిగారు ఇప్పుడే సభకు వచ్చారు. ఇది రెండు మూడు శాఖలకు సబంధించిన సమస్య. ముఖ్యమంత్రిగారు సమాధానం చెబితే బాగుంటుంది. స్థానిక సంస్థలకు మైనర్ రాయల్టీ మీద గత ఆరు సంవత్సరాలుగా వసూలు చేసిన మైనర్ మినరల్ సెస్, సీనరైజ్ క్రింద వసూలు చేశారు. దాదాపు రు.120 కోట్లు స్థానిక సంస్థలకు, జిల్లా పరిషత్తులకు, మండల ప్రజాపరిషత్తులకు, గ్రామ పంచాయితీలకు విడుదల చేయవలసి ఉంది. 5 సంవత్సరాల నుండి విడుదల చేయడం లేదు. ఎప్పటి లోపల విడుదల చేస్తారు. రు.160 కోట్లు. ఇది స్థానిక సంస్థలకు రావలసిన సెస్. ప్రభుత్వ ఆదేశాల ప్రకారంగా ఇవ్వాలి. ఆ వసూలు చేసిన సెస్ ప్రభుత్వం దగ్గర ఇన్ని రోజులుగా బకాయి నిధులు నిలుపుదల చేసుకోవడం ఏ మాత్రం న్యాయం కాదు. కాబట్టి వెంటనే ముఖ్యమంత్రిగారు జోక్యం చేసుకొని వాటిని విడుదల చేయాలని కోరుతున్నాను.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడుః ఇప్పుడే ఇక్కడకు వచ్చాను. దీనిని తప్పకుండా ఎగ్జామిన్ చేసి నిర్ణయం తీసుకుంటాను.

MADAM SPEAKER: Question No. 89 (3544) is requested to be postponed by the Member. Today being the last day of the Session, the question is deemed to have been answered.

## చీపురుపల్లిలో వెలుగు పథకం నిధులు దుర్వినియోగం

ప్రశ్న నెం **.89 (3544)**

SARVASRI GADDE BABU RAO, M.V.MYSOORS REDDY, N.KIRAN KUMAR REDDY (Vayalpad) AND SMT.G.KUTHUHALAMMA (Vepanjari) - will the minister for panchayati raj be pleased to state

a. Whether it is a fact that the implementation of "Velugu Pathakam" at Cheepurupalli Mandal in Vijayanagaram district has been entrusted to
b. Whether it is a fact that the funds received under "Velugu Pathakam" have been misappropriated by the said organisation, Sodhana; and
c. If so, the action taken by the Government thereon.

SRI P. SRINIVASA REDDY (MINISTER FOR PANCHAYAT RAJ & RURAL DEVELOPMENT ):

a. The implementation of Velugu Pathakam has been entrusted to a Non-Governmental Organisation (NGO) namely Sodhana at Merakamudidam Mandal and not in Cheepurupalli mandal.
b. No, Sir.
c. Does not arise.

శ్రీ ఎన్. కిరణ్‌కుమార్‌రెడ్డిః మేము అడిగిన ప్రశ్న డీటేల్డ్‌గా సెపరేట్. వెలుగు ప్రాజెక్ట్ ఎలా జరుగుతుందని. అసలు నాకు చీపురుపల్లి ఎక్కడుందో తెలియదు. ప్రోగ్రామ్ ఏ విధంగా జరుగుతుందనేది మేము అడిగాము. దానిని తీసుకువచ్చి తప్పుగా ఇచ్చారు. గద్దె బాబురావుగారి ప్రశ్న సెపరేట్‌గా ఇవ్వమనండి. మేము అడిగింది వేరు. అది వేరు.

MADAM SPEAKER: Any way, the question is deemed to have been answered.

## చార్మినార్ వద్దగల మక్కా మసీదులలో విద్యుత్‌పనులు

ప్ర. సెంః 90 (3648)

సర్వశ్రీ అసదుద్దీన్ ఒవైసీ (చార్మినార్) , సయ్యద్ సజ్జాద్ (కార్వాన్) , అక్బరుద్దీన్ ఒవైసీ (చాంద్రాయణగుట్ట) , ముంతాజ్ అహ్మద్ ఖాన్ (యాకుత్‌పురా) – గౌరవనీయులైన మున్సిపల్ పరిపాలన, వక్ఫ్ శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియచేస్తారా?

అ. 28.12.2001న గౌరవనీయులైన అల్ప సంఖ్యాక వర్గాల సంక్షేమ శాఖ మంత్రిగారు తెలయచేసినట్లు హైదరాబాద్ చార్మినార్‌వద్ద మక్కామసీదులో ఎలక్ట్రికల్ శాఖ ఎలక్ట్రికల్ పనులను చేపట్టిన విషయం వాస్తవమేనా?
ఆ. ట్రాన్స్‌ఫార్మరు మొదలయిన వాటిని అమర్చకుండా, కొంత పనిని మాత్రమే చేసిన విషయం కూడా వాస్తవమేనా?
ఇ. అయితే, మొత్తం పనులను ఎప్పుడు చేపడతారు, ఎప్పటికి పూర్తి కాగలవు?

**మున్సిపల్, పరిపాలన, పట్టణాభివృద్ధి అల్పసంఖ్యాక సంక్షేమశాఖ (శ్రీ ఎన్.ఎండి. ఫరూక్)**

అ. లేదండి
ఆ. రోడ్లు, భవనాలు (ఎలక్ట్రికల్ )శాఖ అన్ని ఎలక్ట్రికల్ పనులను చేపట్టింది. ట్రాన్స్‌ఫార్మరును అమర్చడానికి ప్రతిపాదన ఏది లేదు.
ఇ. జనరేటర్ అమర్చడం మినహా, అన్ని పనులు పూర్తి అయ్యాయి. ట్రాన్స్‌ఫార్మరు ఏర్పాటు చేసే ప్రతిపాదన ఏదీ లేదు.

## వెదురు పనివారికి సరఫరా చేసే వెదురు ధరల పెంపు

స్వల్ప వ్యవధి ప్ర. సెంః 90–బి (3812 బి)

సర్వశ్రీ నోముల నర్సింహయ్య, సున్నం రాజయ్య – అడవులు, పర్యావరణ శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియచేస్తారా?

అ. వెదురు పనివారల పారిశ్రామిక సహకార సంఘాలకు సరఫరా చేసే వెదురు రేట్లు విపరీతంగా పెరిగిపోయినందువల్ల వెదురు పనివారల జీవనోపాధిపై ప్రతికూల ప్రభావాలు పడుతున్న విషయం ప్రభుత్వానికి తెలుసా?
ఆ. అయితే, ప్రభుత్వం తన నిర్ణయాలను పునఃపరిశీలించి వెదురు పని వారలను ఆదుకుంటుందా?

అడవులు, పర్యావరణ శాఖ మంత్రి ( శ్రీ సిహెచ్. అయ్యన్నపాత్రుడు )

అ. బురోడ్ సంఘాలకు సరఫరా చేసే వెదురు రేట్లలో పెరుగుదల అంత ఎక్కువగా లేదు.
ఆ. ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

శ్రీ నోముల నర్సింహయ్య: నేను మంత్రిగారిని అడిగేవిషయం ఏమంటే, ఈ బ్యాంబు సొసైటీలో ఉన్న వర్కర్స్‌కి సంబధించి చెబుతాను. వెదురులో ఏదీ సరయిన క్రమంలో రావడం లేదు. ప్రత్యేకించి వారికి మనిషికి 40 బొంగులు ఇస్తామని ఇప్పటివరకూ 40 బొంగులు మాత్రమే ముట్టాయి. 320 కావాలి. ఈ రేటు తేడా వస్తే బుట్టలు అల్లేవారికి ఇబ్బంది ఉంది.సొస్తైటీలో చెసుకుంటే రు.11.55 పై. పడుతుంది. వేలం పాటలలో రు.10.55 ఒక్క స్పెషల్ బొంగుకు పడుతుంది. సొసైటీవారికి సెకండ్‌క్లాస్ రు.4.50పై., వేలం పాటలో రు.4.25 పై.కి వస్తుంది. వీరికి సంబంధించి రు.7.25 పై. కంపెనీవరకు, వేలంలో ఇస్తే వారికి రు.7.50 పై. పడుతుంది. సొసైటీ ప్రతి సంవత్సరం రేటును ఇంక్రీజ్ చేస్తున్నారు. కంపెనీలకు, పేపర్ మిల్లులకు 8 సంవత్సరాల వరకూ చేయకుండా చేస్తున్నారు. ఒకవైపు చేతివృత్తులను ఆదుకుంటామని అంటున్నారు. రేపటి నుండి బలహీనవర్గాల పేరుతో జన్మభూమి అన్నారు. వీరంతా కూడా బలహీనవర్గాలకు చెందినవారే. వీరి మీద పక్షపాతం ఉంది. క్రిందటిసారి చెప్పాము. గౌరవ మంత్రిగారు వీరిని ఆదుకోవడం కోసం ఏమయినా చర్యలు చేపడుతున్నారా?

శ్రీ సిహెచ్. అయ్యన్నపాత్రుడు: బ్యాంబు వర్కర్స్ ఇండస్ట్రియల్ కోఆపరేటివ్ సొసైటీస్ రాష్ట్రంలో మొత్తం 425 ఉన్నాయి. ఇందులో మెంబర్స్ 20,000 మంది ఉన్నారు. ప్రతి సంవత్సరం ప్రతి ఇద్దరికి 2,000 బ్యాంబులు ఇవ్వాలని ప్రతిపాదన ఉంది. ప్రతి ఇద్దరికి 300కన్నా ఎక్కువ ఇవ్వలేని పరిస్థితిలో ఉన్నాము. రాష్ట్రంలో వెదురు ఉన్న ఏరియా 8,62,400 హెక్టార్లు. సుప్రీంకోర్ట్ ఆర్డరు ప్రకారంగా దీనిలో 50 శాతం వైల్డ్ లైఫ్ శ్యాంక్చురీగా ఏర్పడింది. బ్యాంబు కటింగ్ చేయాలనే పరిస్థితి ఉంది. కాబట్టి మేము కేవలం 300 కన్నా ఎక్కువ ఇవ్వలేని పరిస్థితిలో ఉన్నాము. సొసైటీవారికి వెదురులో ఉన్న స్పెషల్, ఫస్ట్, సెకండ్ క్లాస్ మాత్రమే తీసుకోవడం జరుగుతుంది. బ్యాంబు కటింగ్‌లో వస్తున్నవాటిలో టోటల్ 60 శాతం తర్డ్‌క్లాస్ వస్తుంది. మిగతా 40 శాతంలో 50 శాతం వెదురు వారికి ఇవ్వడం కోసం గౌరవ సభ్యులు అడిగారు. మార్కెట్ రేటుకన్నా సొసైటీస్‌కి ఇచ్చిన రేటు ఎక్కువని అన్నారు. జి.వో. 364, తేది 10.5.79 ప్రకారంగా ప్రతిసంవత్సరం కూడా రేట్లు ఎన్‌హ్యాన్స్‌మెంట్ చేయవలసిన అవసరం ప్రభుత్వానికి ఉంది. 1999లో ఒకసారి అనౌన్స్ చేసింది అయింది. ఆ రోజు నుండి ఇప్పటివరకూ గత రెండు సంవత్సరాల నుండి ప్రభుత్వం వెదురు మీద రేటు పెంచలేదు. ఈ సంవత్సరం మార్కెట్ రేటును దృష్టిలో పెట్టుకొని సొసైటీస్‌కి ఇచ్చి, వెదురును ఎన్‌హ్యాన్స్ చేయమని డిపార్ట్‌మెంట్ ద్వారా ప్రపోజల్స్ వచ్చాయని, దాని మీద ఏ నిర్ణయం తీసుకోలేదు కాబట్టి, ఇవి నిర్ణయం తీసుకుంటే మార్కెట్ రేటుకన్నా సొసైటీకి తక్కువ రేటు ఇచ్చి ఆ రేటులో తీసుకుంటామని తెలియచేస్తున్నాను.

శ్రీ నోముల నర్సింహయ్య: పేపర్ మిల్స్‌కి 8 సంవత్సరాల వరకూ ఎన్‌హ్యాన్స్ చేయకుండా వచ్చే ప్రతిపాదన ఉంది. మరి సొసైటీలకు ఏమి పాపం చేశారు. దీని మీద ఆధారపడిన వారు ప్రతి సంవత్సరం ఎందుకు పెంచుతున్నారు. దీనిని కూడా ఆ విధంగా చేయడంలో తేడా ఉందా?

ఉ.9.40

శ్రీ సున్నం రాజయ్య:- అధ్యక్షా, ఏజన్సీ ప్రాంతములో వెదురు ఎక్కువగా సరఫరా అవుతున్నందున, దానికి సంబంధించిన పనులు చాలా ఉన్నాయి. చింతూరు, కూనవరం, వి.ఆర్.పురంలలో ముడిసరుకు ఎక్కువగా లభ్యమౌతోంది. భద్రాచలం లోని ఐ.టి.సి. బి.పి.ఎల్.కి సంవత్సరానికి 5వేల టన్నుల వెదురు సరఫరా ఔతోంది. గత నాలుగు సంవత్సరాల నుండి

దాన్ని ప్రభుత్వం నిలిపి వేయడం జరిగింది. అక్కడ ఉన్న గిరిజనులు, బడుగు బలహీన వర్గాల వారు పని కోల్పోయారు. గత 30 సంవత్సరాలుగా చేసుకొంటున్న వెదురు పనిని మళ్లీ ఇప్పుడు ప్రారంభిస్తారా ? లేదా ? చెప్పండి.

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి :- అధ్యక్షా, ఈ బ్యాంబూ కటింగ్‌ని మధ్యలో బ్యాన్ చేశారు. దీని విషయమై ప్రభుత్వం ఆల్ పార్టీ మీటింగ్‌ని ఏర్పాటు చేసింది. అప్పుడు మేము కొన్ని సూచనలు చేశాము. వారు, ఆ సూచనలపై మళ్లీ పిలుస్తామని అన్నారు. ఇంత వరకు పిలువలేదు. ప్రభుత్వం తీసుకొంటున్న చర్యలేమిటి ? రాష్ట్రములో ఉన్న అనేక మంది బ్యాంబూ కటింగ్ వర్కర్స్, చాలా ఇబ్బందులకు గురౌతున్నారు. ప్రభుత్వానికి రావాల్సిన ఆదాయం రావడం లేదు. ఈ విషయంలో ప్రభుత్వం తీసుకొంటున్న చర్యల గురించి వివరించాలని కోరుతున్నాను.

శ్రీ సిహెచ్. అయ్యన్నపాత్రుడు :- అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పినట్లు, జి.ఓ. ప్రకారంగా ప్రతి సంవత్సరం సొసైటీలకు బ్యాంబూని ఇచ్చి, బ్యాంబూని ఇండస్ట్రీస్‌కి, ప్రతి సంవత్సరం పది శాతం ఎన్‌హ్యాన్స్ చేసుకొంటూ వెళ్లాల్సిన పరిస్థితి ఉంది. ప్రతి సంవత్సరం ఎన్‌హ్యాన్స్ చేసుకొంటూ పోతే, మార్కెటు రేటు కంటే బ్యాంబూ రేటు ఎక్కువైపోతుందని, ప్రభుత్వం ఆలోచించి, ప్రతి సంవత్సరం మార్కెటు రేటు ఎంతైతే ఉందో పరిశీలించి, దాని కంటే తక్కువగా సొసైటిలకి ఇవ్వాలని నిర్ణయించడం జరిగింది. ఈ పేపరు మిల్స్ 8 సంవత్సరాలకొక పర్యాయం పెంచుకొంటూ పోతూ, సొసైటీలకు పెంచడం లేదని గౌరవ సభ్యులు చెప్పడం జరిగింది. అది వాస్తవం కాదు. పేపర్ మిల్స్, ప్రతిసంవత్సరం మార్కెటు రేటు పరిశీలించి, రేటు ఫిక్స్ చేయడానికి ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడం జరిగిందని మనవి చేస్తున్నాను. గౌరవ సభ్యులు, భద్రాచలం లో రెండు పేపర్ మిల్స్‌కి సప్లయి చేయడం లేదని చెప్పారు. అది వాస్తవం. కారణమేమంటే, ప్రభుత్వం నిర్ణయించిన ధరకి పేపరు మిల్స్ వారు ఒప్పుకోకపోవడం వల్ల, గత మూడు సంవత్సరాల నుండి కటింగ్ జరగడం లేదు. ఇంద్రసేనరెడ్డి గారు చెప్పినట్లు, ప్రతిపక్ష నాయకులతో మీటింగ్ పెట్టి సూచనలు తీసుకోవడం జరిగింది. వారిచ్చిన సూచనల ప్రకారంగా ప్రతి సంవత్సరం పది శాతం పెంచే బదులు, ప్రతి సంవత్సరం మార్కెటు రేటుని పరిశీలించి, ఆ రేటు నిర్ణయిస్తే సరిపోతుందని, క్యాబినెట్ సబ్ కమిటిలో చర్చించిన తరువాత నిర్ణయం తీసుకొని, దానిని క్యాబినెట్ ఆమోదం కోసం ప్రభుత్వానికి పంపించడం జరిగింది.

శ్రీ నోముల నర్సింహయ్య :- అధ్యక్షా, ఈ పేపరు మిల్స్‌కి 8 సంవత్సరాలకొక పర్యాయం పెంచుకొంటూ పోతూ, సొసైటీలకు వచ్చేసరికి సంవత్సరానికొకసారి పెంచుతున్నారు. వేలాది మంది చేతి వృత్తుల వారు, చేతి వృత్తులని ఆధారంగా చేసుకొని పొట్టపోసుకొంటున్నారు. వీరి విషయం ఆలోచిస్తారా? చెప్పండి.

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి :- అధ్యక్షా, ఆల్ పార్టీ మీటింగ్ పెట్టారు. అది జరిగి ఎన్ని రోజులైంది? ఇంకా ఎన్ని సంవత్సరాల తరువాత మీరు నిర్ణయం తీసుకొంటారు. చెప్పండి.

శ్రీ సిహెచ్. అయ్యన్నపాత్రుడు :- అధ్యక్షా, నోముల నర్సింహయ్య గారు ఫ్యాక్టరీలకు 8 సంవత్సరాలకొకసారి ఎన్‌హ్యాన్స్ చేస్తున్నామని అన్నారు. అది వాస్తవం కాదు. ఫ్యాక్టరీలకు ప్రతి సంవత్సరం ఎన్‌హ్యాన్స్ చేయడానికి ఒక కమిటిని పెట్టి రెవ్యూ చేస్తున్నాము. ఇంద్రసేనారెడ్డి గారు చెప్పినట్లు, ప్రతిపక్ష పార్టీల వారితో మాట్లాడిన తరువాత, వారు చేసిన సూచనలను క్యాబినెట్ సబ్ కమిటి లో పెట్టడం జరిగింది. క్యాబినెట్ సబ్ కమిటి డెసిషన్ తీసుకొంది. ప్రతి సంవత్సరం మార్కెటు రేటుని పరిశీలించి, దాని కంటే తక్కువకి సొసైటీలకు ఇవ్వాలని, ఫ్యాక్టరీలకు ఇవ్వాలని నిర్ణయించింది. క్యాబినెట్ సబ్ కమిటి తీసుకొన్న నిర్ణయము క్యాబినెట్‌లో చర్చించాలి. రాబోయే క్యాబినెట్ సమావేశములో చర్చించి నిర్ణయం తీసుకొంటాము.

## నక్షత్రపు గుర్తులేని ప్రశ్నలు – వ్రాతపూర్వక సమాధానములు (అనుబంధము-1)

## ప్రకటన

## నక్షత్రపు గుర్తుగల మరియు నక్షత్రపు గుర్తులేని ప్రశ్నలకు (అజెండాలో చేర్చబడనివి) సమాధానాలను సభా సమక్షంలో ఉంచుట గురించి

MADAM SPEAKER: I am to announce to the House that as per the proviso to Rule 41 of the Rules of Procedure and Conduct of Business in the Andhra Pradesh Legislative Assembly, answers to 151 Starred questions, 15 Un-starred questions not included in the lists till 31.12.2001 are placed on the Table of the House.**

I am also to announce to the House that such of the admitted Short Notice Questions which have not been taken up for answer will be treated as Ordinary Starred Questions. The Ministers concerned will be requested to furnish replies direct to the Members in respect of notices under Rule 74 and 304 which were admitted and sent to them earlier and not included in the Agenda.

## సభా కార్యక్రమము

Dr.M.V.MYSOORA REDDY: Point of order.

The norm (9) of Supplementary Norms of Etiquette under Schedule-IV in Rule 327 of Rules of Procedure and Conduct of Business says, "Document cited by a Member in the course of his speech, which is not available to other Members, should be placed by him on the Table of the House, if he is so directed."

అధ్యక్షా, కాకినాడ పోర్టు ప్రైవెటీకరణ విషయమై, మొన్న రూల్ 74 క్రింద చర్చ జరిగినప్పుడు, నేను కొన్ని డాక్యుమెంట్స్‌ని కోట్ చేశాను. సి.ఎస్. లెటరు, క్యాబినెట్ సబ్ కమిటి రిపోర్టు తదితర డాక్యుమెంట్లను మంత్రి గారు మీ సమక్షంలో పెట్టలని, లేదంటే తాను వాటిని సభలో పెడతానని వాలెంటరీగా చెప్పినప్పుడు, అధ్యక్ష స్థానములో ఉన్న ప్యానల్ చైర్మన్ గారు నన్ను ఇవ్వమని అన్నారు. అందువల్ల నేను ఈ రోజు వాటిని మీకు అందజేస్తున్నాను. నేను పంపించే డాక్యుమెంట్స్‌లో క్యాబినెట్ సబ్ కమిటి ముందు ఉన్న కరస్పాండెన్స్ అంతా బ్రీఫ్‌గా ఉంది. అలాగే సి.ఎస్. గారి లెటర్, కాకినాడ పోర్టు పైన ఐ.ఎస్.పి. తో ప్రభుత్వం చేసుకొన్న అగ్రిమెంట్ కాపీలు, ఉన్నాయి. ప్యానల్ స్పీకర్ గారి ఆదేశాల ప్రకారంగా సభ్యులందరకు మీరు ఇప్పిస్తే బాగుంటుంది.

MADAM SPEAKER : Let me examine.

డా. ఎమ్.వి. మైసూరారెడ్డి :- ఇప్పటికైనా ఈ ప్రభుత్వం రికార్డులను పరిశీలించి, ఈ ప్రాజక్టుని, వారికి ధారా దత్తం చేయకుండా ఉండాలని కోరుతున్నాను.

శ్రీ కె. విద్యాధరరావు :- అధ్యక్షా, మీరు రికార్డులు చూడండి. మైసూరారెడ్డి గారు ఆరోజు మాట్లాడుతూ, టాస్క్‌ఫోర్స్ రిపోర్టుని సభలో మీరు పెడతారా, లేక నన్ను పెట్టమంటారా ? అని అన్నారు. మీరు రికార్డులు చూడండి, టాస్క్‌ఫోర్స్ రిపోర్టని స్పష్టముగా ఉంది. ఈ విషయమై, నా నిజయితీని నిరూపించుకొంటానని తేజా టీవీలో మైసూరా రెడ్డి గారు చెప్పారు. దాని

** Printed as Vol. No.iv , Book No. 5 - A

గురించే అనుకొంటా, ఇప్పుడు క్యాబినెట్ సబ్ కమిటి ముందున్న రిపోర్టు అని చెపుతున్నారు. ఆ రోజు మంత్రి గారు స్పష్టముగా చెప్పారు. క్యాబినెట్ సబ్ కమిటి ముందు విషయం ఉందని, క్యాబినెట్ సబ్ కమిటి ప్రభుత్వానికి పంపలేదని, క్యాబినెట్ సబ్ కమిటి రిపోర్టు వచ్చాక ప్రభుత్వం నిర్ణయం తీసుకొనే ముందు I will take the House into confidence and give my decision అని స్పష్టముగా చెప్పారు. అప్పుడు పదే పదే, టాస్క్‌ఫోర్స్ రిపోర్టు అని అన్నారు. ఇప్పుడు వచ్చి he is saying that the Cabinet has submitted its report.

డా. ఎమ్.వి. మైసూరారెడ్డి :- అధ్యక్షా, నేను ఏమంత బై పాస్ కావడం లేదు. క్యాబినెట్ సబ్ కమిటి ముందున్న రిపోర్టు, టాస్క్‌ఫోర్సు రిపోర్టు, చీఫ్ సెక్రెటరీ గారి లెటర్, క్యాబినెట్ సబ్ కమిటి ముందు ఉంది. ఆ సబ్ కమిటి ముందున్న నోట్స్ అన్ని అందులోనే ఉన్నాయి.

( అంతరాయం )

మంత్రిగా నీకు తెలియకపోవచ్చు, కాని నాకు తెలుసు. క్యాబినెట్ సబ్ కమిటి ముందుకు టాస్క ఫోర్స్ రిపోర్టు ఏదైతే పంపించారో అది, సి.ఎస్. గారి లెటర్, దానికి సంబంధించిన రిలవెంట్ మెటీరియల్స్, ఎక్స్ట్రాగా ఇచ్చిన అగ్రిమెంట్ అన్ని ఇచ్చాను. మాకు మంత్రి గారు ఇస్తే మేము చూసుకొనే వారం. కానీ, ఇప్పుడు నేను ఇచ్చాను, కాబట్టి మంత్రిగార్ని చూసుకోమనండి.
ఉ. 9.50

శ్రీ తుమ్మల నాగేశ్వర రావు :- అధ్యక్షా, ఆ రోజు కూడా స్పష్టంగా చెప్పాము. చీఫ్ సెక్రటరీ గారు ప్రభుత్వానికి నోట్ పంపించవచ్చు. వ్యూస్ పంపించవచ్చు. టాస్క్ ఫోర్స్ వ్యూస్ పంపించవచ్చు. అవి అన్నీ సబ్‌కమిటీ ముందు వున్నాయి. ప్రభుత్వం ఏదయినా నిర్ణయం తీసుకుంటే సభకు చెబుతామని కూడా చెప్పాము. అవి లేవు , ఇక్కడ పెట్టము అని మేము చెప్పలేదు. మా డాక్యుమెంట్స్ రిలవెంట్ . ప్రభుత్వం డాక్యుమెంట్స్ మీద ఇంకా నిర్ణయం తీసుకోలేదని స్పష్టంగా చెప్పాము. వాళ్ల రెకమెండేషన్స్, వాళ్ల వ్యూస్ మా వద్ద వున్నాయి . మా వద్దకు వచ్చాయి. సబ్‌కమిటీ ముందు వున్నాయి. సబ్ కమిటీ నిర్ణయం ఏదయినా ప్రభుత్వానికి వస్తే, ప్రభుత్వం నిర్ణయం తీసుకునే ముందు చెబుతామని కూడా వారికి చెప్పడం జరిగింది. అయినా వారు దానికి ఏవో కాగితాలు వున్నాయని అంటున్నారు. ప్రతి విషయానికి కాగితం వుంటుంది ఆ కాగితాల మీద నిర్ణయాలు తీసుకోలేదు. తీసుకున్న తరువాత తప్పకండా చెబుతాం అన్నాము.

డా వై.ఎస్. రాజశేఖర రెడ్డి :- అధ్యక్షా, క్యాబినెట్ సబ్ కమిటీ అంటే ఏమిటి? అది ఏమయినా ఆకాశంలో వుందా? ఈ క్యాబినెట్ సబ్ కమిటీకి ఛైర్మన్ ఆయనగారే. తమరే కదండీ. మీరేనా? ఇంకా మిగిలిన క్యాబినెట్‌లో ఇద్దరు, ముగ్గురు మంత్రులు సభ్యులుగా వున్నారు. వాళ్లు కావాలనుకున్న రిపోర్టులు వచ్చాయి. అంటే నీళ్లు ముందే చెప్పినట్లుగా , నీళ్లు వారికి డైరెక్ట్ చేసి ఫలానా విధంగా రిపోర్ట్‌లు పంపించండి అన్నారు. ఆ విధంగా రిపోర్టులు తెప్పించుకున్నారు. వారికి వచ్చాయి. టాస్క్ ఫోర్స్ కూడా రిపోర్టులు యిచ్చింది .

ఒక ముఖ్యమయిన విషయం. ఇంకా క్యాబినెట్ సబ్ కమిటీ డెసిషన్ తీసుకోలేదని వారు అంటున్నారు. అధ్యక్షా, డెసిషన్ తీసుకోకపోవడమే ఒక డెసిషన్. గడచిన సంవత్సరం 9 నెలలుగా డెసిషన్ తీసుకుంటే వాళ్ల దగ్గర నుండి రావలసిన రూ. 30 కోట్లు డబ్బు వసూలు చేసుకోకుండా వుండటం న్యాయమా? గవర్నమెంట్ ఎక్స్‌చెకర్‌ను కాపాడే విధానం ఇదేనా? చెప్పవలసిందిగా కోరుతున్నాను. డెసిషన్ తీసుకోకపోవడం ఒక డెసిషన్ . ఇది చాలా తప్పు. రాష్ట్ర ప్రభుత్వం గడచిన సంవత్సరం 9 నెలలలోనూ రూ. 30 కోట్ల వసూలు చేయక పోవడం ఎక్స్‌చకర్‌కు ఖచ్చితంగా నష్టం కలిగించడమే. అదృష్టవశాత్తు ముఖ్య మంత్రి గారు సభలో ఉన్నారు. ఎన్నో రకాల యిబ్బందులు కలిగాయి, కాబట్టి వారిని మళ్లీ ఒకసారి కోరుతున్నాను,దయచేసి హౌస్ కమిటీని వేయండి. దీనిలో చాలా మతలబు వుంది. గవర్నమెంటుకు రావలసినది కనీసం రూ. 400 కోట్లో, రూ. 500

కోట్లో ఉంది. అది అన్యాక్రాంతం అయిపోతోంది. పోర్ట్ ప్రైవేట్‌వారికి ధారాదత్తం అయిపోతోంది. ప్రభుత్వానికి సంబంధించిన పెద్ద ఆస్తి ఇది . ఇది ధారాదత్తం కాకుండా చూసేందుకుగాను ఒక హౌస్ కమిటీని వేయవలసిందిగా కోరుతున్నాను.

మేడమ్ స్పీకర్ :- రాజశేఖర రెడ్డి గారూ, మనం హౌస్‌లో వున్నటువంటి ఎజెండాను పూర్తి చేసుకోవాలని, ప్రతి రోజూ అనుకుంటున్నాము. స్పీకరుతో కోపరేట్ చేస్తాము అని చెపుతున్నారు. ఎజెండాలో లేని ఇష్యూలు ఇక్కడ మాట్లాడుతున్నారు. అలా మాట్లాడితే మరి ఏ విధంగా ఎజెండా చేయాలండీ. పాయింటాఫ్ ఆర్డర్ లో వచ్చింది కాబట్టి మీరు అడుగుతారు, వాళ్లు చెప్పాలి. వారు చెప్పిన తరువాత మీరు అడుగుతారు, మళ్లీ వారు చెపుతారు, ఇలాగే కంటిన్యూ అయితే ఎలాగండీ ? మైసూరా రెడ్డి గారూ మీరు కఠినంగా వుండాలని అంటారు. ఇలా అయితే ఏ విధంగా కఠినంగా వుండాలండీ?

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు :- అధ్యక్షా, ఎప్పుడంటే అప్పుడు, ఏదంటే అది రెయిజ్ చేసి ఇప్పుడే చెప్పాలి, ఈ నిముషంలోనే అయిపోవాలి అని వారు అనడం కరెక్ట్ కాదు. గవర్నమెంటుకు కూడా బాధ్యత వుంది. అన్ని విషయాలనూ ఆలోచిస్తామని మంత్రులు అందరూ చెప్పారు. మళ్లీ యిప్పుడు లేచి హౌస్ కమిటీ వేయండని , ఇప్పుడే , ఇదే నిముషంలో చెప్పాలని అనడం మర్యాద కాదు. మీరు అన్నీ రెయిజ్ చేశారు. మీ వర్షన్ మీరు చెప్పారు. ప్రభుత్వం ఒక బాధ్యతతో ప్రవర్తించ వలసి వుంది. ఏ డెసిషన్ తీసుకోవాలో చూసి తీసుకుంటాము. ఏ డెసిషన్ తీసుకున్నామో మీకు డెసిషన్ తీసుకున్న తరువాత తెలుస్తుంది.

## జీరో అవర్.

శ్రీమతి వి. సునీతా లక్ష్మా రెడ్డి (నర్సాపూర్) :- అధ్యక్షా, ఇది రైతు సమస్యలకు సంబంధించిన విషయం . ఇక్కడ ప్రభుత్వం, అక్కడ అధికారులూ ఎవరు గానీ రైతులను పట్టించుకునే పరిస్థితులలో లేరు. రైతులకు సబ్సిడీ విత్తనాలు యివ్వడంలో అనేక నియమ నిబంధనలు పెడుతున్నారు. అంటే వి.ఏ.ఓ.ల ద్వారా గానీ, ఎమ్.ఆర్.ఓ ల ద్వారా గానీ సర్టిఫికేట్స్ తీసుకుని రమ్మంటున్నారు. అలాగే విద్యుత్ కనెక్షన్స్‌ను రెగ్యులర్ చేయాలంటే రెగ్యులర్ విద్యుత్ బిల్ తీసుకుని రమ్మని చెప్పడం జరుగుతోంది . అందువల్ల వాటి కోసం రైతులు ఆయా ఆఫీసులకు వెళ్లి తిరిగి తిరిగి సర్టిఫికేట్స్ తీసుకుని వచ్చే సమయానికి విత్తనాల నిల్వ లేదనీ, సీజను అయిపోయిందనీ అక్కడ అధికారులు తెలుపుతున్నారు. దీని వలన రైతులకు చాలా నష్టం జరుగుతోంది. ఈ రోజులలో వర్షాలు తక్కువగా వుంటున్నాయి. వర్షాభావం వుంటోంది. అంతేగాక చేతికి తక్కువ కాలంలో వచ్చే పంట లేదు. కనుక విత్తనాలను మండల హెడ్ క్వార్టర్స్‌లో, జిల్లా హెడ్ క్వార్టర్స్‌లో ఉంచినట్లయితే, రైతులకు అనుకూలంగా వుంటుంది. ప్రభుత్వం సరఫరా చేసే విత్తనాలలో కల్తీ వుంటున్నట్లుగా నిన్న మొన్న పేపర్లలో మనం చూశాము. మరి ఆ విధంగా కల్తీ విత్తనాలను సరఫరా చేస్తున్నటువంటి వారిపై ప్రభుత్వం ఏ విధమైన చర్యలు తీసుకుంటున్నది? బాధిత రైతులకు నష్టపరిహారం చెల్లించడం జరుగుతుందా అన్న విషయాలపై ప్రభుత్వం శ్రద్ధ వహించాలనీ, తగు విధంగా ఆలోచించాలని తెలియజేస్తున్నాను.

రైతులకు యిచ్చే లోన్స్ విషయంలో కూడా వారికి అన్యాయం జరుగుతోంది. రూ.50 వేలకు తక్కువ వున్న లోన్ సింపుల్ మార్టిగేజ్ క్రింద యిస్తున్నారు. రూ. 50 వేలకు ఎక్కువ తీసుకుంటే ,పట్టా పాస్ బుక్స్ వున్నా , టైటిల్ డీడ్స్ వున్నా వారి సొంత భూమి రిజిస్టర్ చేసి, రిజిస్టర్డ్ మార్టిగేజ్ చేయవలసి వుంది. అప్పుడే వారికి లోన్స్ యిస్తున్నారు. నాలుగు శాతం స్టాంప్ డ్యూటీ రైతుల పైన పడుతోంది . ఇదేమిటని బ్యాంకర్స్‌ను అడిగితే చట్టం అంటున్నారు. దీనివలన రైతులకు అన్యాయం జరుగుతున్నది. ఇతర రాష్ట్రాలు, కర్ణాటక, మహారాష్ట్ర, తమిళనాడులను చూసినట్లయితే అక్కడ. ఇటువంటి రిజిస్ట్రేషన్ మార్టిగేజ్

లేకుండానే , వారు ఒక ఎకరానికి, రూ. ఒక లక్ష లోను యిస్తున్నారు. కాబట్టి ఇక్కడ కూడా రైతులకు న్యాయం చేయాలని , సింపుల్ మార్టిగేజ్ క్రింద ఎక్కువ లోను యివ్వాలని, రిజిస్టర్డ్ మార్టిగేజ్‌ను తీసి వేయాలని కోరుతున్నాను.

రైతులు పండించే పంటలకు సరయిన ధర రావడం లేదు. చెరకు, బియ్యానికి సరయిన ధరలు రావడం లేదు. అలాగే కొనుగోలు కేంద్రాలు చాలా తక్కువగా వున్నాయి. కాబట్టి పరిస్థితులను అర్థం చేసుకుని , తగు రీతిలో ఆలోచించి రైతులకు న్యాయం చేయవలసిందిగా ప్రభుత్వాన్ని తమ ద్వారా కోరుతున్నాను.

డా. కె. శివప్రసాద రావు :- అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పిన విషయాలను నోట్ చేసుకున్నాను. పరిస్థితులను పరిశీలించి తగు చర్యలు తీసుకుంటామని తెలియజేస్తున్నాను.

శ్రీ ప్రేమ్ సింగ్ రాథోర్ :- అధ్యక్షా, ఇది పవర్ మినిష్టరు గారికి, మునిసిపల్ అడ్మినిస్ట్రేషను మినిషర్ గారికి సంబంధించిన విషయం . ఎపి ట్రాన్స్‌కో వాళ్లు బిల్స్ ఏవయితే వేస్తున్నారో దానిలో సర్‌చార్జ్ వేస్తున్నారు. నా రిక్వెస్టు ఏమంటే స్లమ్స్ వున్న చోట్ల కూడా ఈ సర్‌చార్జ్ వేస్తున్నారు. దానిని అక్కడ ఎల్లపుడూ తీసివేయాలని కోరుతున్నాను. స్లమ్స్‌లో వున్న వారు పేద వారు. కనుక అక్కడ వారి మీద సర్‌చార్జ్ వేయకండి. అదే విధంగా హౌస్ సెస్సు, స్లమ్స్‌లో నివసించే వారిపై సర్‌చార్జ్ సెస్సు , లైబ్రేరీలపై టాక్స్ వేయ కూడదని కోరుతున్నాను.

శ్రీ కె.సుబ్బారాయుడు :- అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పిన విషయాలను నోట్ చేసుకున్నాను. తగు చర్యలు తీసుకుంటాము.

SRI ASADUDDIN OWAISI: Madam Speaker, this issue pertains to the Hon'ble Minister for Forest and Environment. This is regarding problems being faced by the Andhra Pradesh Timber Merchants Association, Hyderabad. Regarding regulation of location of saw mills, necessary rules were framed in the year 1967 and in the subsequent years, various other Government Orders 357, 483, 274 and 448 were also issued by the Government in which necessary guidelines were framed. But, unfortunately, vide G.O.Ms.No. 99 issued in the year 1978, the Government had empowered the Forest Department and since then, this Department is started harassing these timber merchants. As a matter of fact, these timber merchants are not buying the wood from our State, instead they are importing it from other States under OGL policy of the Government of India. In addition to this, the timber merchants are able to provide employment to more than two lakh workers, mostly from slum areas, every year in the State. Majority of the carpenters are depending upon these timber merchants for their livelihood. As the Department of Forest is unnecessarily harassing these timber merchants in the State, they are facing numerous problems. The Forest officials are going into these timber depots and seizing the material and other important equipment from them thus causing a lot of inconvenience to them. In view of this, I request, Madam Speaker, through you, the Government to immediately issue necessary directions to the Forest Department not to harass the timber merchants in the State.

SRI CH. AYYANNAPATRUDU: Madam Speaker, the concern expressed by the Hon'ble Member is noted down and the necessary action will be initiated as soon as possible.

ఉ. 10.00

శ్రీ నోముల నర్సింహయ్య: అధ్యక్షా, గ్రామ సేవకులు సుమారు 25 వేల మంది పనిచేస్తున్నారు. వీళ్ల గ్రామంలో అందరి కంటే ముందు నిద్రలేస్తారు, అందరు నిద్ర పోయిన తరువాత కూడా నిద్రపోనిఅటువంటి వారు . వీళ్లలో ఎక్కువ మంది

దళితులు అట్టడుగుబడుగు వర్గాల వారు ఉన్నారు. వీళ్లలో అర్హత ఉన్న వారికి వి.ఎ.ఒలుగా ప్రమోషన్ ఇచ్చేవారు. దురుదృష్టవశాత్తు ఈ నెల 18వ తారీఖున ల్యాండ్‌రెవెన్యూ కమీషనర్‌గారు వీటిని ఆపివేయమని చెప్పి ఒక ఆదేశం ఇచ్చారు. అందువల్ల వాళ్లకి వి.ఎ.ఒ ప్రమోషన్ ఇవ్వకుండా పోతున్నాయి .. ఇప్పుడు గ్రామకార్యదర్శి పోస్టుకు వీళ్లను తీసుకొనేటటువంటి పరిస్థితి లేదు. ఎటువైపు నుంచి ప్రమోషన్ రాకుండా పోయాయి. గ్రామ పంచాయితీరాజ్ వ్యవస్థలో వర్కర్సుగా 10,20 సంవత్సరాల నుంచి పనిచేస్తున్నారు. పంచాయితీరాజ్ శాఖ మాత్యులు ఆలోచించాలి. వీళ్లలో అర్హులైనా వారు ఉన్నారు ,హైకోర్టు డైరక్షన్ ఇచ్చినా తీసుకోలేదు. ప్రభుత్వం వారు గ్రామాభివృద్ది అంటున్నారు, వీళ్లను గ్రామ కార్యదర్శులుగా పెట్టడంవల్ల నష్టం లేదు. ప్రభుత్వం ప్రొద్దుహస్తమానం పేదల కోసం పనిచేస్తున్నామని చెబుతున్నారు. వీళ్ల అట్టడుగువర్గాల నుంచి వచ్చిన వారు. నిన్న, మొన్న హైద్రాబాదు వచ్చి వాళ్ల గోడు చెప్పుకున్నారు, అయినా ప్రభుత్వం వినే పరిస్థితి లేదు. ప్రభుత్వం ఇప్పటికైనా సరే గ్రామసేవకుల విషయంలో ప్రత్యేకమైన ఆలోచన చేయాలని మనవిచేస్తున్నాను. వి.ఎ.ఒలకు సంబందించిన సబ్‌కమిటీకి పెద్దలు దేవేందర్‌గౌడ్ చైర్మన్‌గా ఉన్నారు. గ్రామసేవకులకు వి.ఎ.ఒలుగా ప్రమోషన్ ఆపిపెట్టుకున్నారు, ఇవాళ మీరు ఆలోచించండి ఒకవైపు అన్యాయం జరిగింది. 610 జిఒ విషయంలో ఆంధోళన వ్యక్తపరిచారు. దయచేసి ప్రభుత్వం వారు ఆలోచన చేయాలని తమరి ద్వారా మనవిచేస్తున్నాను.

శ్రీ టి.దేవేందర్‌గౌడ్: అధ్యక్షా, నేను నోట్ చేసుకున్నాను. అప్పుడు రిజర్వేషన్సు మేమే ఇచ్చాము . కొత్త వ్యవస్థ మారుతుంది కనుక అది ఎట్లా చేయాలో వుయి విల్ డిఫనెట్‌లీ థింక్ ఎబౌట్ ఇట్.

శ్రీ కె. చంద్రశేఖరరావు (సిద్దిపేట) : అధ్యక్షా, ఉస్మానియా యూనవర్శిటీలో 1972లో కేశవరావ్ జాదవ్ కృషి ఫలితంగా తెలుగు మీడియం పరిక్ష రాయడానికి అనుమతి లభించింది. చాలా సంవత్సరాలు అమలు చేశారు. అదే విధంగా కాకతీయ యూనివర్సిటి, ఇతర యూనివర్సిటీల విద్యార్దులు ఆప్టు చేసుకొనే మీడియంలో పరిక్ష రాయడానికి అనుమతి వుంది. ఉస్మానియా యూనవర్శిటీ వైస్‌చాన్సలర్ మొండి వైఖరి వల్ల తెలుగు మీడియంలో పరిక్షలకు అనుమతి ఇవ్వడం లేదు. తెలంగాణా గ్రామీణ ప్రాంతం నుంచి తెలుగు మీడియంలో చదివి వచ్చిన విద్యార్దులు చాలా మంది ఫైల్ అవుతున్నారు. ఇటీవల జర్నలిజం విద్యార్ది బాగా పరిక్ష రాసిన ఫైల్ కావడం తట్టుకోలేక ఆకస్మిక మరణానికి గురికావడం జరిగింది. ఇటువంటి పరిస్థితులు ఉన్నాయి. తెలంగాణా గ్రామీణ ప్రాంత విద్యార్దులకు వాళ్ల ఆప్టు చేసే మీడియంలో పరిక్ష రాయడానికి అనమతి ఇచ్చే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నాను.

శ్రీ జె.ఆర్. పుష్పరాజ్: అధ్యక్షా, గౌరవ సభ్యులు ప్రస్థావించిన అంశాన్ని నోట్ చేసుకోవడం జరిగింది. సంబంధించిన మంత్రికి దానిని వివరించడం జరుగుతుంది.

శ్రీ గుమ్మడి నరసయ్య (ఎల్లందు) : అధ్యక్షా, 199293 సంవత్సరంలో మా దగ్గర 132 కెవి సబ్‌స్టేషన్‌కు శంకుస్థాపన చేయడం జరిగింది. అప్పటి నుంచి ఇప్పటి దాకా దానికి సంబంధించిన భూమి ఇస్యూలో పెండింగ్ అయినదని చెప్పారు. ఇప్పుడు దానికి నిధులు కేటాయించి టెండ రు కూడా జరిగిందని అంటున్నారు. ఒక సంవత్సరం కావస్తున్నా దానికి సంబంధించిన పనులు ఏమి మొదలు పెట్టలేదు. అందుకోసం ఈ సబ్‌స్టేషన్ నిర్మాణం పనులు ఎప్పటిలోగా మొదలు పెడతారు, ఎప్పటిలోగా పూర్తి చేస్తారు మీ ద్వారా మంత్రిగారిని చెప్పమని అడుగుతున్నాను.

శ్రీ కె. సుబ్బారాయుడు: అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పిన విషయాన్ని నోట్ చేసుకున్నాను. తగిన చర్యలు తీసుకుంటాము.

## సభా కార్యక్రమము

శ్రీ ఎన్.ఇంద్రసేనారెడ్డి: అధ్యక్షా,  పాయింట్ ఆఫ్ ఆర్డర్,

మేడమ్ స్పీకర్: ఏమిటండీ పాయింట్ ఆఫ్ ఆర్డర్

శ్రీ ఎన్ . ఇంద్రసేనారెడ్డి:  అధ్యక్షా, రూలు 41,  మనం క్వొశ్చన్సు వేసినప్పుడు స్టార్డు క్వొశ్చన్సు, అన్‌స్టార్డు క్వొశ్చన్సు టేబల్ మీద పెడుతున్నారు.  ఈ రోజు టేబుల్ మీద పెట్టినటువంటి అల్‌స్టార్డు క్వొశ్చన్సులో  ఒక రిప్లయిలో  రూరల్ ఏరియాలో పనిచేసినట్లయితే వాళ్లకి పెళ్లిళు కావు అందుకనే వాళ్లను సిటీకి ట్రాన్సఫర్ చేస్తున్నాము అని ఈ రోజు ఇచ్చిన ఆన్సర్లో వుంది.'She is an un-married lady and the marriage proposals are being spoiled  for the reason that she is working in a rural area". అంటే రూరల్ ఏరియాలో పనిచేసే వాళ్లకి  ఈరోజు పెళ్లిళ్లు కావు.

ఒక అధికార పక్ష సభ్యుడు :- ఏ డిపార్టుమెంటు

శ్రీ ఎన్ . ఇంద్రసేనారెడ్డి:   డిపార్టుమెంటు ఇవి అన్నీ మేమే చెప్పాలండీ,  మెడికల్ అండ్ హెల్తు డిపార్టుమెంటు, వాళ్లు నిద్రపోతున్నారు.

మేడమ్ స్పీకర్:  ఇట్ ఈజ్ నాట్ కరక్టు

శ్రీ ఎన్.ఇంద్రసేనారెడ్డి: అధ్యక్షా,  ఈ రకంగా ఆన్సర్  అసెంబ్లీలో  వచ్చినది వారిని చెప్పమనండి.

మేడమ్ స్పీకర్: ఇప్పుడు ఎట్లా చెబుతారండి, అన్‌స్టార్డు క్వొశ్చన్ హౌస్‌లో డిస్కస్ చేస్తామండీ?

శ్రీ ఎన్.ఇంద్రసేనారెడ్డి: అధ్యక్షా, ప్రభుత్వం వారు అసెంబ్లీలో  ఆన్సర్  పెట్టేటప్పుడు, వాళ్లు ఏమి ఆన్సర్ ఇస్తున్నారు. ఏ రకంగా  ఇక్కడ ఆన్సర్ పెడుతున్నారు అనేటటువంటి విషయం  వాళ్లు చూసుకోవలసిన పని లేదా? ఏ రకంగా సంతకం చేస్తారండి?

మేడమ్ స్పీకర్: ప్లీజ్ రెజ్యూమ్ యువర్ సీట్.

## ఆర్జీల సమర్పణ

శ్రీమతి వి. సునీతారెడ్డి: అధ్యక్షా,  జనవరి 26 పురస్కరించుకొని  రాజమండ్రి సెంట్రల్ జైల్‌లో ఉన్న  వారిని విడుదల చేయవలసిందిగా కోరుతున్నాను.

(పిటిషన్‌ను గౌ. సభాపతి సమర్పించారు)

శ్రీ కన్నా లక్ష్మీనారాయణ (పెదకూరపాడు) : అధ్యక్షా,  సత్తెనపల్లి మండలం బృగంబండ  గ్రామం ఎద్దివాగు స్కీమ్ క్రింద ట్యాక్సు క్లారిఫికేషన్ .

(పిటిషన్‌ను గౌ. సభాపతి సమర్పించారు)

శ్రీ ఆర్. వెంకటరెడ్డి (సుజాతనగర్) : అధ్యక్షా, ఖమ్మం జిల్లాలో ప్రత్తి, వరి పొలాలు ఎండి పోవడం జరిగింది.

(పిటిషన్‌ను గౌ. సభాపతి సమర్పించారు)

శ్రీ ఎం .బుద్ధ ప్రసాద్ (అవనిగడ్డ) : అధ్యక్షా, కృష్ణా జిల్లాలో హన్‌మాన్ జంక్షన్ షుగర్ ఫ్యాక్టరీ ప్రయివేటు వాళ్లకు అమ్మివేస్తున్నారు.

(పిటిషన్‌ను గౌ. సభాపతి సమర్పించారు)

శ్రీ పి. రామారావు (చిరాల) : అధ్యక్షా, బాడంగిలో ఉన్న రెసిడెన్షియల్ స్కూలులో జరుగుతున్న అక్రమాలు గురించి.

(పిటిషన్‌ను గౌ. సభాపతి సమర్పించారు)

శ్రీ అయ్యాజి వేమ, మానేపల్లి (నగరం) : అధ్యక్షా, నా నియోజకవర్గంలో 5 గ్రామాలు ఉన్నాయి.

(పిటిషన్‌ను గౌ. సభాపతి సమర్పించారు)

శ్రీ సున్నంరాజయ్య: అధ్యక్షా, తాళపేరు ప్రాజెక్టు పనులలో 8 లక్షల రూపాయలు అవకతవకలు జరిగాయి.
ఉ.10.10

## సభా కార్యక్రమము

శ్రీమతి ఎన్. రాజ్యలక్ష్మి (వెంకటగిరి) : నెల్లూరు జిల్లాలో స్టాంపీ రొయ్యల రైతులు ఎదుర్కొంటున్న సమస్యలు ఈ సందర్భంగా సభ దృష్టికి తీసుకురాదలచాను. నెల్లూరులో సుమారు లక్ష ఎకరాల్లో ఈ రొయ్యలను సాగుచేస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వపు ఎలక్ట్రిసిటీ విధానాలవల్ల వారు చాలా ఇబ్బందులుపడుతున్నారు. వ్యవసాయ పంపుసెట్లకంటే ఆరు రెట్లు అదనంగా వీరివద్ద వసూలు చేస్తున్నారు. 16 గంటలు కరెంట్ ఇస్తామని చెప్పి ఆచరణలో మాత్రం 8 గంటలు మాత్రమే ఇస్తున్నారు. రొయ్య సాగుకు 16 గంటలు కరెంట్ తప్పనిసరి. కరెంట్ సక్రమంగా ఇవ్వనందువలన నీటి నిలువ తగ్గి వారు చాలా ఇబ్బందులుపడుతున్నారు. కండక్టర్స్ పట్టుకెళ్లి వారిపై కేసులు నమోదుచేస్తున్నారు. 1 హెచ్.పి. మోటారు ఉన్నచోట రూ.20,000 పెనాల్టీగా విధిస్తున్నారు. 23,000 పంపుసెట్లు అవసరంకాగా కేవలం 2,000 పంపుసెట్లు మాత్రమే బిగించారు. యూనిట్‌కు రూ.1.25 పైసలు వసూలు చేస్తే 3 హెచ్.పి.కి రూ.5,300 వచ్చేది ప్రస్తుతం రూ.15,000 వస్తోంది. అదేవిధంగా 5 హెచ్.పి.కి రూ.8,000 బదులు రూ.15,000 వస్తోంది. రైతులు చాలా ఇబ్బందులకు గురవుతున్నారు. ప్రభుత్వం వీరి ఇబ్బందులను గమనించి తగిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.

MADAM SPEAKER: All Papers are deemed to have been laid on the Table of the House.

## సభా సమక్షంలో ఉంచిన పత్రములు

1. A copy of the 24th Annual Report of the Andhra Pradesh State Seeds Development Corporation Limited for the year 2000-2001, in pursuance of Section 619A(2) of the Companies Act, 1956.

2. A copy in each of the following G.Os issued declaring certain Co-operative Spinning Mills as relief undertakings for one year under the A.P.Relief Undertakings (Special Provisions) Act, 1971 as required under Sections 3 & 6 of the said Act:

i) G.O.Rt.No.849, Ind.& Com. (Tex.) dt.16-11-2001
ii) G.O.Rt.No.850, Ind.& Com. (Tex.) dt.16-11-2001
iii) G.O.Rt.No.851, Ind.& Com. (Tex.) dt.16-11-2001
iv) G.O.Rt.No.852, Ind.& Com. (Tex.) dt.16-11-2001
v) G.O.Rt.No.116, Public Enterprises (I) dt.25-9-2001
vi) G.O.Rt.No.117, Public Enterprises (I) dt.25-9-2001
vii) G.O.Rt.No.118, Public Enterprises (I) dt.25-9-2001
viii) G.O.Rt.No.119, Public Enterprises (I) dt.25-9-2001

## ప్రభుత్వ బిల్లు

## 2001 ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర అనుసూచిత జాతులు మరియు అనుసూచిత వర్ణముల కమీషన్ బిల్లు

SRI J.R.PUSHPA RAJU : Madam Speaker, I beg to move:

"That leave be granted to introduce the Andhra Pradesh State Commission for Scheduled Castes and Scheduled Tribes Bill, 2001.

MADAM SPEAKER: Motion moved. The question is:

"That leave be granted to introduce the Andhra Pradesh State Commission for Scheduled Castes and Scheduled Tribes Bill, 2001.

(PAUSE)

The Motion was adopted and the Bill was introduced.

## సభా కార్యక్రమము

డా. ఎస్. అరుణ (గుంటూరు-2) : గుంటూరు-2 కాన్స్టిట్యుయెన్సీకి సంబంధించి ఇంపార్టెంట్ విషయం ఇది. గుంటూరు-2లో ఓవర్ బ్రిడ్జ్ ఒకటి ఉన్నది. ఇది ఆర్ అండ్ బి రోడ్డు మీద ఉన్నది. ట్రెయిన్స్ , వెహికిల్స్‌తో ఇక్కడ రద్దీగా ఉంటుంది. ప్రతినెల యాక్సిడెంట్స్ అయి పిల్లలు ఎంతోమంది చనిపోతున్నారు. కనుక ఆర్ అండ్ బి మినిష్టర్‌గారు చర్య తీసుకుని అక్కడ ఫ్లై ఓవర్ ఏర్పాటుచేయాలని కోరుతున్నాను.

డా. కె. లక్ష్మణ్: మునిసిపల్ శాఖామంత్రిగారికి సంబంధించిన అంశం ఇది. హైదరాబాద్ సిటీలో స్ట్రీట్ డాగ్స్ మీనేస్ చాలా పెరిగిపోయింది. ఇటీవల పరిస్థితి చాలా దారుణంగా తయారైనది. చిన్న పిల్లలను అతి దారుణంగా స్ట్రీట్ డాగ్స్ కరచిన ఉదంతాలు పేపర్లలో చూస్తున్నాము. మునిసిపల్ అధికారులు నిస్సహాయత వ్యక్తంచేస్తున్నారు. స్వచ్ఛంద సంస్థలు వీటని పట్టుకోవటంలో మునిసిపల్ అధికారులు అభ్యంతరాలు వ్యక్తంచేస్తున్నారు. చాలామంది వీటివల్ల ఇబ్బందులకు గురవుతున్నారు. ఈ విషయంలో దయచేసి చర్యలు తీసుకోవాలని మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ సున్నం రాజయ్య: విద్యాశాఖా మంత్రిగారికి సంబంధించిన అంశం ఇది. లంకాపురం హైస్కూల్‌లో 629 మంది విద్యార్థులు ఉన్నారు. కేవలం ఇద్దరు టీచర్లు మాత్రమే అక్కడ ఉన్నారు. చాలా సబ్జెక్ట్స్‌కు టీచర్స్ లేరు. వాకాడ జిల్లాపరిషత్ హైస్కూల్‌కు సంబంధించి కూడా ఇద్దరు టీచర్లు మాత్రమే ఉన్నారు. పి.ఇ.టి., ఇన్‌ఛార్జ్ హెచ్.ఎమ్.లు మాత్రమే అక్కడ ఉన్నారు. మిగిలిన టీచర్లను కూడా వెంటనే నియమించాలని కోరుతున్నాను.

శ్రీ భద్రయ్య, శ్రీరామ (మహబూబాబాద్) : అనావృష్టివల్ల రాష్ట్రంలో కరువు నెలకొని ఉన్నందున రైతులను, రైతుకూలీలను, రాష్ట్ర ప్రజలను ఆదుకునేందుకు వారికి పని కల్పించేవిధంగా పనికి ఆహార పథకమును మంచి ఉద్దేశ్యంతో చేపట్టినందుకు ముఖ్యమంత్రిగారికి నా కృతజ్ఞతలు. ఈ పథకం ద్వారా చాలాకాలంగా రోడ్లకు నోచుకోని గ్రామాలు, తండాలు రోడ్లు వేసుకోవటం జరిగింది. అయితే వర్షాకాలంలో ఈ మట్టి రోడ్లు బురదమయం అయ్యే అవకాశం ఉన్నది. ఈ పరిస్థితి ఉత్పన్నమైతే ఇప్పటివరకు హర్షించిన ప్రజలే విమర్శించటానికి అవకాశం ఉన్నది. కనుక ఈ మట్టి రోడ్డుపై కనీసం ఒక లేయర్ తారు రోడ్డునైనా వేయవలసిన అవసరం ఉన్నది. అప్పుడు ప్రజలు వర్షాకాలంలో కూడా నడవటానికి వీలుంటుంది. వెంటనే తారు రోడ్డును వేయించాలని సంబంధిత మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ డి.ఎస్. రెడ్యానాయక్ (డోర్నకల్) : ఇది పంచాయితీరాజ్ మంత్రిగారికి సంబంధించినది. డోర్నకల్లు నా కాన్‌స్టిట్యుయెన్సీలో ఉన్నది. ఇది మండల హెడ్‌క్వార్టర్. ఏ రోజు10,000 మందికి తక్కువకాకుండా ఫ్లోటింగ్ పాప్యులేషన్ వస్తూ పోతూ ఉంటుంది. ఇక్కడ 35,000 జనాభా ఉన్నది. 25 సంవత్సరాల క్రితం మంచినీటి పథకానికి ఫిల్టర్ బెడ్ కట్టడం జరిగింది. అదే ఇప్పుడు కడితే కోటి రూపాయలు అవుతుంది. ఇది ఎప్పటినుండో పనిచేయటంలేదు. హైదరాబాదునుండి ఇంజనీరును తీసుకెళ్లి చూపించాము. క్రొత్త ఎక్విప్‌మెంట్ పెట్టాలని టెక్నికల్ ఎక్స్‌పర్ట్స్ చెప్పారు. ఇది 25 సంవత్సరాలనుండి నిరుపయోగంగా ఉన్నది. దానికి రూ.20 లక్షలు ఎస్టిమేట్ వేసి ప్రభుత్వానికి పంపించారు. ఇప్పటివరకు ఎటువంటి చర్యా తీసుకోలేదు. దయచేసి ఫిల్టర్ బెడ్‌కు క్రొత్త ఎక్విప్‌మెంట్ వెంటనే మంజూరుచేసి పట్టణ ప్రజలకు సురక్షిత మంచినీటి సరఫరా అందించేందుకు మంత్రిగారు ప్రత్యేకంగా దృష్టి సారించాలని కోరుతున్నాను. రెడ్యానాయక్ కాంగ్రెస్ సభ్యుడని మనసులో పెట్టుకుని దీనిని నిర్లక్ష్యం చేయకుండా వెంటనే మంత్రిగారు చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.

శ్రీమతి జె. దుర్గాంబ (మాచర్ల) : మేడమ్ స్పీకర్, గడచిన సంవత్సరం ఆగస్ట్ నెలలో మాచర్ల నియోజకవర్గంలో వరదలు వచ్చినప్పుడు గౌరవ ముఖ్యమంత్రిగారు సందర్శనకు వచ్చి వరదల కారణంగా వాగుల్లో ప్రజలు కొట్టుకునిపోయి చనిపోవటం గమనించి మాచర్లలోని చంద్రవంకవాగు, కారంపూడి మండలంలోని నాగులేరు, రెంటచింతల మండలంలోని గోలివాగులపై ఉన్న లోలెవల్ బ్రిడ్జిల స్థానంలో అప్‌లెవెల్ బ్రిడ్జిలను నిర్మిస్తామని చెప్పారు. అందుకు వారికి సభాముఖంగా కృతజ్ఞతలు తెలియచేస్తున్నాను. అయితే కారంపూడిలోని నాగులేరుకు మాత్రమే అంచనాలు తయారుచేసి ఫండ్స్ రిలీజ్‌చేశారు. మాచర్లలోని చంద్రవంక, రెంటచింతలలోని గోలివాగులకు ఇంతవరకు ఎస్టిమేట్స్ తయారుచేయలేదు, ఫండ్స్ రిలీజ్ చేయలేదు. వీటికి కూడా వెంటనే అంచనాలు తయారుచేయాలి. గోలివాగుపైననే గతంలో టాటా సుమో కొట్టుకుపోయి అందులోని ప్రయాణికులు అందరూ చనిపోయారు. ఈ సంవత్సరం కూడా ఒక బాలుడు అందులోపడి చనిపోయాడు. మాచర్లలోని చంద్రవంకకు వరదలు

వచ్చినప్పుడల్లా గంటలకొద్దీ ట్రాఫిక్ స్తంభించిపోయి ప్రయాణికులు ఇబ్బందులుపడుతున్నారు. తరచుగా ఇలాంటి ప్రమాదాలు సంభవిస్తున్నాయి. కనుక ఈ రెంటిపై కూడా ప్రస్తుత లోలెవెల్ బ్రిడ్జ్‌ల స్థానంలో అప్‌లెవెల్ బ్రిడ్జ్ నిర్మించాలని గౌరవ మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ బస్వరాజు సారయ్య (వరంగల్) : అధ్యక్షా, అర్బన్ హౌసెస్‌కు సంబంధించిన విషయం ఇది. గత శాసనసభ సమావేశాల్లో గౌరవ ముఖ్యమంత్రిగారు ఒక సమావేశం ఏర్పాటుచేశారు. గత నాలుగు సంవత్సరాలనుండి ఒక్క ఇల్లు కూడా ఇవ్వలేదు. ముఖ్యంగా నా నియోజకవర్గంలొ సుమారు 3,000 మందికి ప్రభుత్వం పట్టాలు ఇవ్వటం జిగింది. ఇల్లు కట్టుకోవటానికి ఈనాటివరకు కూడా ఎలాంటి ఆర్థిక సహాయం అందించలేదు. 3,000 మందిలో సొంత ల్యాండ్ ఉన్నవారికి కూడా పట్టాలు ఇచ్చారు. కలెక్టర్‌ద్వారా ప్రభుత్వానికి రిప్రజెంట్ చేసుకున్నారు. ఆ ప్రతిపాదనలు ప్రభుత్వంలో పెండింగ్‌లో ఉన్నాయి. ఐ.ఎ.వై. స్కీమ్‌లో అర్బన్ ఇన్‌వాల్వ్‌మెంట్ లేదని అంటున్నారు. ఇల్లు కాలిపోయినవారు, కూలిపోయినవారు ఉన్నారు. వారికి కూడా అవకాశం కల్పించాలని మంత్రిగారిని కోరుతున్నాను.

డా. ఎమ్.ఎస్. పార్థసారథి (కదిరి) : కదిరి మునిసిపాలిటీలో నీటి కొరకు రూ.35 లక్షలు ఇస్తామని సి.ఎమ్.గారు ఎస్యూరెన్స్ ఇచ్చారు. అయితే కేవలం రూ.16 లక్షలు మాత్రమే వచ్చింది. గవర్నమెంట్‌నుండి డబ్బురానందువల్ల రాబోయే కాలంలో నీటి కొరకు మరీ ఇబ్బందులు ఎదురై ఫ్లోరిన్ వాటర్ త్రాగవలసి వచ్చే పరిస్థితి ఉన్నది. కాబట్టి వెంటనే ఆ నిధులను మంజూరుచేయించాలి. అక్కడ పెన్షన్ పరిస్థితి కూడా అంతే ఉన్నది. గ్రాంట్-ఇన్-ఎయిడ్ రూ.16 లక్షలు మంజూరుచేయవలసినదిగా కోరుతున్నప్పటికీ అనేక కాలంగా అది పెండింగ్‌లో ఉన్నది. ఈ రెండు విషయాలపై చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.

ఉ.10.20

శ్రీమతి పి.సాయి కల్పన (గిద్దలూరు) : అధ్యక్షా, నా నియోజకవర్గమైన గిద్దలూరులో 50 పడకల కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ఉంది. 1992లో స్పెషల్ సివిల్ అసిస్టెంట్ సర్జన్ పోస్టును వేసినప్పటికీ అనెస్తనిస్ట్ లేకపోవడం వల్ల పెద్ద పెద్ద ఆపరేషన్లు చేయలేకపోతున్నారు. పెద్ద పెద్ద ఆపరేషన్ల కోసం ఇటు నంద్యాలకో అటు ఒంగోలు లేదా గుంటూరు, విజయవాడలకు వెళ్లవలసివస్తున్నది. ఆ ప్రాంతాలకు వెళ్లడం కోసం ఘాట్ రోడ్డు దాటవలసిరావడం వల్ల పేషంట్లు మధ్యలోనే చనిపోవడం జరుగుతున్నది. అందువల్ల ఆ ఆసుపత్రికి వెంటనే అనెస్తనిస్ట్ పోస్టును భర్తీ చేయవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ పి. సుదర్శన్ రెడ్డి (బోధన్) : అధ్యక్షా మా బోధన్ నియోజకవర్గంలోని నవాపేట్ మండలంలో సన్న, చిన్న కారు రైతులు సాగునీటి కోసం ఇబ్బందులు పడుతున్నారన్న ఉద్దేశంతో రెండు లిఫ్ట్ ఇరిగేషన్‌లను చేపట్టడం జరిగింది. వాటికి ఇప్పటివరకు నాలుగు కోట్ల రూపాయలు ఖర్చు పెట్టడం జరిగినప్పటికీ పవర్ కోసం 5 HP మోటార్ సరిపోదని 133 కె.వి.సబ్‌స్టేషన్ కొరకు ప్రతిపాదనలు పంపినప్పటికీ అవి ఇంతవరకు మంజూరు కాక పెండింగ్‌లో ఉన్నందున దానిని వెంటనే మంజూరు చేయవలసిందిగా కోరుతున్నాను. అదేవిధంగా బోధన్ మండలానికి కూడా133 కె.వి.సబ్‌స్టేషన్ కొరకు ప్రజలు ల్యాండ్ ఇచ్చారు. దానికి కూడా ఇప్పటివరకు నాలుగు కోట్ల రూపాయలు ఖర్చు పెట్టడం జరిగింది. దాని ప్రతిపాదనలు కూడా పెండింగ్‌లో ఉన్నాయి. దానినికూడా వెంటనే మంజూరు చేయవలసిందిగా కోరుతున్నాను.

డా.పి.సుభద్ర (ఆసిఫాబాదు) : అధ్యక్షా, మా ఆసిఫాబాదు నియోజకవర్గంలోని బెల్లంపల్లి మునిసిపాలిటీలో రోడ్డు వైడెనింగ్ కొరకు చిన్న చిన్న షాపుల వారిని ఖాళీ చేయించి వారికి ప్రత్యామ్నాయ స్థలాన్ని చూపకుండా ఉన్నందున సింగరేణి కాలరీస్ వారికి సంబంధించి వేస్ట్‌గా ఉన్న స్థలాన్ని ఇవ్వవలసిందిగా ఆ సంస్థ CMDని, మరియు Director(Power)ని రిక్వెస్ట్ చేయడం జరిగింది. అయితే జిల్లా కలెక్టర్ గారు అది పట్టాల్యాండని, అందువల్ల దానిని ఇవ్వడానికి కుదరదని అంటున్నారు. అయితే సింగరేణి కాలరీస్ యొక్క లీజ్ పీరియడ్ 99 సంవత్సరాలు పూర్తి అయిపోయిందని పైగా అక్కడ కోల్ లేదని అందువల్ల అది

సింగరేణి కాలరీస్‌కు పనికి రాదని తెలిసింది. కాబట్టి సింగరేణి కాలరీస్ యాజమాన్యంతో మాట్లాడి ఆ స్థలాన్ని వారికిప్పించవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ ఎ.విఠల్ రెడ్డి (రామయంపేట) : అధ్యక్షా, నా నియోజకవర్గంలో 1979లో హల్ది ప్రాజెక్ట్‌ను స్టార్ట్ చేయడం జరిగినప్పటికీ అది ఇంతవరకు పూర్తి కాలేదు. 1991లో ఇదే సభలో ఈ అంశాన్ని ప్రస్తావించినప్పుడు రెండేళ్లలోపల పూర్తి చేస్తామని అప్పుడు మంత్రి గారు అస్యూరెన్స్ ఇవ్వడం జరిగింది. అయినా అది పూర్తి కాలేదు. కాబట్టి అది పూర్తి కావడానికి అవసరమైన రెండు కోట్ల రూపాయలు వెంటనే కేటాయించి ఆ ప్రాజెక్టును పూర్తి చేయవలసిందిగా కోరుతున్నాను.

శ్రీమతి జి. మరియకుమారి (నిడుమోలు) : అధ్యక్షా, క్రిష్ణా జిల్లా నిడుమోలు నియోజకవర్గంలోని మువ్వ మండలంలోగల కూచిపూడిలో బస్సుస్టాండు లేదు. భరత నాట్యానికి ప్రసిద్ధి చెందిన కూచిపూడి మంచి పర్యాటక కేంద్రంగా కూడా విలసిల్లుతున్నది. దాని చుట్టుపక్కల గల 40 గ్రామాల నుండి ప్రతిరోజూ దాదాపు పదివేల ఫ్లోటింగ్ ఉంటుంది. కాబట్టి అక్కడ ఒక బస్స్ స్టాండును మంజూరు చేయవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ పి.వీరయ్య (ములుగు) : అధ్యక్షా, నా నియోజకవర్గమైన ములుగు చాలా వెనుకబడిన నియోజకవర్గం. అక్కడ బూర్గంపహాడ్ నుండి ఏటూరునాగారం రోడ్డు శాంక్షన్ అయి సంవత్సరంన్నర అయినప్పటికీ ఇంత వరకు మొదలుపెట్టలేదు. అక్కడ ప్రతిరోజూ దాదాపు ఐదారు వందల వెహికల్స్ ప్రయాణిస్తుంటాయి. పైగా అక్కడున్న రేయాన్స్ ఫ్యాక్టరీ వెహికల్స్ కూడా ప్రతిరోజూ రెండు వందల వరకు తిరుగుతుంటాయి. ఆక్కడున్న రోడ్డు చాలా అధ్వానంగా ఉంది. ఈ రోడ్డు ఖమ్మం వరంగల్ జిల్లాలను కలిపే రోడ్డు ఇంతవరకు ఈ రోడ్డు గురించి పట్టించుకోవడం లేదు. కాబట్టి ఆ రోడ్డును వెంటనే చేపట్టాలని కోరుతున్నాను. అదేవిధంగా ఏటూరునాగారం నుండి తుపాకులగూడెం వరకు రోడ్డు నిర్మాణం చేపడతామని గౌ.ముఖ్యమంత్రి గారు దేవాదుల ప్రాజెక్టు శంఖుస్థాపన సందర్భంలో చెప్పడం జరిగింది. దానిని కూడా చేపట్టాలని కోరుతున్నాను. అదేవిధంగా అక్కడ ఒక రెసిడెన్షియల్ స్కూల్-కమ్-హాస్టల్‌ను ఏర్పాటు చేస్తామని కూడా వారు చెప్పడం జరిగింది. దానిని కూడా చేపట్టాలని కోరుతున్నాను.

శ్రీ జి.రామకృష్ణా రెడ్డి (పెద్దపల్లి) : అధక్షా, మా పెద్ద పల్లి నియోజకవర్గంలో36 కిలోమీటర్ల పరిధిలోగల గర్రేపల్లి నుండి పెగడపల్లి రోడ్డును రు.9.80 కోట్లతో నబార్డు క్రింద చేపట్టడానికి ప్రతిపాదనలు తయారు చేసి, ఎస్టిమేషన్ కూడా వేసి ప్రభుత్వానికి పంపించడం జరిగింది. కాని ఇంతవరకు ఆ పని మంజూరు కాలేదు. వెంటనే ఆ పనిని మంజూరు చేయవలసిందిగా కోరుతున్నాను. అట్లాగే పంచాయతిరాజ్ శాఖకు సంబంధించిన హుస్సేన్‌మియ్యావాగు.......

శ్రీమతి ఎ.శారదాంబ (కళ్యాణదుర్గం) : అధ్యక్షా , నా నియోజకవర్గంలోని బ్రహ్మ సముద్రం మండలంలో ఒక బ్రిడ్జి స్కూల్ మంజూరు అయింది. అయితే అక్కడ ఆ స్కూలు ఏర్పాటు చేయడానికి తగిన బిల్డింగ్ లేకపోయినందువల్ల బెలుగుప్ప మండలంలోని కాలపల్లిలో దానిని ఏర్పాటు చేయడానికి ఏర్పాటు చేస్తూ రెండేళ్లలో బ్రహ్మసముద్రంలో బిల్డింగ్‌ను కట్టిన తరువాత తిరిగి అక్కడికి మారుస్తామని మంత్రి గారు హామీ ఇవ్వడం జరిగింది. ఆ హామీ మేరకు బ్రహ్మ సముద్రంలో ఆ బ్రిడ్జి స్కూలు బిల్డింగును మంజూరు చేయవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ ఆర్.పాపారావు (సిరిసిల్ల) : అధ్యక్షా, కరీంనగర్ జిల్లా సిరిసిల్ల, నేరెళ్ల నియోజకవర్గాలలో దోమ కాటు వల్ల పంటలకు అపారమైన నష్టం జరిగింది. బ్యాంకుల ద్వారా సబ్సిడీ ఋణాలు తీసుకున్న రైతుల నుండి ఇన్సూరెన్స్ కవరేజ్ నిమిత్తం డబ్బు తీసుకున్నప్పటికీ బ్యాంకర్లు వాళ్లకు ఇన్సూరెన్స్ డబ్బు చెల్లించడం లేదు. పైగా వాళ్ల నుండి ఋణాలను బలవంతంగా వసూలు చేస్తున్నారు. కాబట్టి పంట నష్టపోయిన రైతులకు వెంటనే ఇన్సూరెన్స్ డబ్బును చెల్లిస్తూ వాళ్ల నుండి బలవంతపు ఋణ వసూళ్లను ఆపుచేయించవలసిందిగా కోరుతున్నాను.

ఉ 10.30

శ్రీమతి పి . సబితా ఇంద్రారెడ్డి (చేవెళ్ల) : అధ్యక్షా, ఇది రంగారెడ్డి జిల్లాకు సంబంధించిన విషయం . రాష్ట్రానికి పెట్టుబడులు ఆహ్వానిస్తామని, రాష్ట్రాన్ని అభివృద్ధిపథంలో నడిపిస్తామని చెబుతూ ఎవరికి భూమి కావాలన్నా రంగారెడ్డి జిల్లాలోని గవర్నమెంటు ల్యాండును ప్రభుత్వం ఎలాట్ చేయడం జరుగుతోంది. ఉదాహరణకు ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్ట్, బిజినెస్ స్కూల్, ఉర్దూ యూనివర్సిటీ, హార్డ్‌వేర్ పార్క్, తదితర వాటికి వందల ఎకరాల భూములను ప్రభుత్వం రంగారెడ్డి జిల్లాలో ఎలాట్ చేయడం జరిగింది. ఆవిధంగా చేస్తున్నపుడు, కనీసం సంబంధిత గ్రామ పంచాయితీ సర్పంచుకు కూడా తెలియకుండా ఎలాట్ చేసేస్తున్నారు. ఆవిధంగా మణికొండలో ఏడు వందల ఎకరాల గవర్నమెంటు భూమిని ప్రైవేటు వాళ్లకు ప్రభుత్వం హ్యాండోవర్ చేయడం జరిగింది. ప్రభుత్వానికి మా విజ్ఞప్తి ఏమంటే, ఆ విధంగా వందల ఎకరాల ప్రభుత్వ భూమిని హ్యాండోవర్ చేసినపుడు, ఆ సంస్థలలో కనీసం లోకల్ పీపుల్ కు, సంబంధిత గ్రామ పంచాయితీ పీపుల్‌కు వాటిల్లో ఉద్యోగావకాశాలు కల్పించాలని కోరుతున్నాను. జిల్లాలో ప్రభుత్వపరంగా ఇటువంటి ప్రోగ్రాములు టేకప్ చేసినపుడు సంబంధిత ఎంఎల్ఏ కు తెలియకుండా, గ్రామ సర్పంచులకు ఇన్విటేషన్స్ పంపకుండా చేస్తున్నారు, కావున భవిష్యత్తులో ఇటువంటివి మళ్లీ పునరావృతం కాకుండా చూడాలని కోరుతున్నాను.

శ్రీ పి. పుల్లారావు (చలుకలూరిపేట) : ఆధ్యక్షా, ఇది రోడ్లు, భవనాల శాఖా మంత్రికి సంబంధించిన విషయం . చిలుకలూరిపేట నుంచి సందెపూడు వరకు వున్న రోడ్డు అధ్వాన్న పరిస్థితుల్లో వుంది. ఆరోడ్డును అభివృద్ధి చేయడం కోసం నిధులను మంజూరు చే యవలసిందిగా మీద్వారా కోరుతున్నాను. మరొక విషయం టూరిజం శాఖకు సంబంధించినది. చిలుకలూరిపేట నియోజకవర్గంలో గల కొండవీడు హిస్టారికల్ ప్లేస్. దాన్ని అభివృద్ధి చేయడం కోసం నిధులు కూడా కేటాయించడం జరిగింది. కాని ఇంతవరకు ఎటువంటి కార్యక్రమం చేపట్టలేదు. ఎప్పుడు చేపడుతారో గౌరవ మంత్రివర్యులు చెప్పాలని కోరుతున్నాను.

శ్రీ ఆర్. సాయినాథ్ గౌడ్ (గుత్తి) : అధ్యక్షా, నా నియోజకవర్గంలో గల గుంతకల్ ఫస్ట్ గ్రేడ్ మున్సిపాలిటి. అక్కడ దగ్గర దగ్గర 12,13వేల ఇండ్లున్నాయి. 95శాతం వరకు ప్రజలు ట్యాక్సులు కడుతున్నారు. కాని దురదృష్టవశాత్తు వసూలైన ట్యాక్సు మొత్తం కూడా జీతభత్యాలకే సరిపోతోంది. డెవలప్‌మెంటుకు నిధులు మిగులడం లేదు. ఈ పరిసిస్థతుల్లో ప్రభుత్వం ముందుకు వచ్చి మెయిన్‌రోడ్లకు కావలసిన నిధులను మంజూరు చేయాలి. రూరల్ ఏరియాలస్‌లో పనికి ఆహార పథకం క్రింద బియ్యం, అదర్ ఫెసిలిటీస్ ఇస్తున్నారు. అటువంటి ఫెసిలిటీస్ ఈ మున్సిపాలిటీకి కూడా కల్పించి మెయిన్ రోడ్ల కోసం నిధులను మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ సత్యనారాయణ గౌడ్ (చొప్పదండి) : అధ్యక్షా, ఇది పంచాయితీ రాజ్ మినిస్టర్‌కు సంబంధించినది. మా చొప్పదండి నియోజకవర్గం, వెలుగుటూరు మండలంలో చెర్లపల్లి నుంచి వెలుగుటూరుకు ఒక రోడ్డు నిర్మాణం కావలసి వుంది. ఇప్పుడు ప్రజలు 22 కిలోమీటర్లు తిరిగి పోతున్నారు, ఆ రోడ్డు నిర్మాణం పూర్తి అయితే 8కిలోమీటర్ల దూరంలోనే ప్రజలు, వ్యాపారస్తులు సరుకులు తెచ్చుకోవచ్చు. కావున ఈ రోడ్డును పూర్తి చేయాలని కోరుతున్నాను. అదేవిధంగా వెదిరేయి టు జాబితాపూర్ రోడ్డు రూ.5.90కోట్లతో పనులు ప్రారంభమయ్యాయి. కాని అధికారులు మధ్యలో నాలుగు కిలోమీటర్లు విడిచి పెట్టారు. ఇప్పుడు దాన్ని రెక్టిఫై చేసి రూ.32 కోట్లతో ప్రతిపాదనలు పంపారు. అవి మంత్రిగారి దగ్గర సిద్ధంగా వున్నాయి. కావున ఈ రోడ్డుకు కూడా మంజూరీ ఇచ్చి పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.

శ్రీ అయ్యాజి వేము, మానేపల్లి: అధ్యక్షా, నేను అడగబోతున్నది మేజర్ ఇరిగేషన్ శాఖా మంత్రిగారికి సంబంధించినది. నా నియోజకవర్గం లంక ప్రాంతంలో వుంది. లంకపల్లి, ముంజవరం, దొండవరం, తలపట్లంక, అప్పలపల్లి లంక ప్రాంతాలు. నది కోత నుండి గ్రామాలను కాపాడడం కోసం 1998-99 లో జీ.ఓ. నెం . 274 ఎపిహెచ్ఎం ను ప్రభుత్వం జారీ చేసింది. కాని ఆ మేరకు ప్రభుత్వం ఇప్పటివరకు నిధులు విడుదల చేయలేదు. వచ్చే సంవత్సరం వరదలు వస్తే రెండు గ్రామాలు నది గర్భంలో కలిసి పోయే ప్రమాదం వుంది. కావున ప్రభుత్వం ఈవిషయం పై వెంటనే స్పందించి నది కోతకు గురి కాకుండా ఈ గ్రామాలను రక్షించవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ జి. వెంకటరెడ్డి (దుగ్గిరాల) : అధ్యక్షా, ఇది ఆర్ అండ్ బి మినిష్టర్‌కు సంబంధించిన విషయం . ముఖ్యంగా లాస్ట్ టైము కృష్ణా నదికి వరదలు వచ్చినపుడు ముఖ్యమంత్రిగారు ఫ్లడ్ బ్యాంక్‌కు సంబంధించి కొన్ని కోట్ల రూపాయలు కేటాయించడం జరిగింది. టెండర్లు పిలిచినపుడు బి. టి. రోడ్డును కలిపి టెండర్లు పిలవడం జరిగింది. కాని ఆ తర్వాత బిటి రోడ్డును క్యాన్సిల్ చేయించి మెటల్ రోడ్డు మాత్రమే వేశారు. వేసినటువంటి ఆ మెటల్ రోడ్డు లేచిపోవడం వల్ల కోట్ల రూపాయలు ఖర్చు చేసినా ఉపయోగం లేకండా పోయింది. దాన్ని మళ్లీ బిటి రోడ్డు చేయడానికి అమౌంటు కూడా శాంక్షన్ అయింది. ఆరోజు కాంట్రాక్టర్ బిటి రోడ్డు వేయాలని వున్నప్పటికీ దాన్ని డెలీట్ చేయించుకున్నారు. మెటల్ రోడ్డు వేసినా ఉపయోగం లేకుండా పోయింది. ముఖ్యంగా విజయవాడ నుంచి రేపల్లె వరకు ఫ్లడ్ బ్యాంకును స్ట్రెంగ్తెన్ చేయడానికి మంత్రిగారు శ్రద్ధ తీసుకుని ఆ మెటల్ రోడ్డును బి.టి .రోడ్డుగా కన్‌వర్ట్ చేయడానికి ప్రయత్నం చేయాలని కోరుతున్నాను.

శ్రీ టి. వెంకటేశ్వర్లు (బూర్గుంపాడు) : అధ్యక్షా, ఇది హోం మినిష్టర్ గారికి సంబంధించినది. కాని ఆయన సభలో లేరు. నా నియోజకవర్గం అయిన బూర్గుంపాడులో అగ్నిమాపక కేంద్రం లేదు. ఇది గిరిజన ప్రాంతం, పూరి గుడిసెలున్నటువంటి ప్రాంతం . అక్కడ ఏదైనా అగ్ని ప్రమాదం జరిగితే ధన దాన్యాలు, ప్రాణ నష్టం జరిగే అవకాశం వుంది కాబట్టి నియోజకవర్గ కేంద్రంలో అగ్నిమాపక కేంద్రాన్ని మంజూరు చేయవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ కె. వెంకటరెడ్డి (నల్గొండ) : మేడమ్ స్పీకర్, ఇది గౌరవ ఇరిగేషన్ శాఖా మంత్రికి సంబంధించినది. మాదగ్గర వున్న ఎఎంఆర్ ప్రాజెక్టులో గత రెండు మాసాల క్రితం ట్రయల్ బేసిస్ మీద ఒక మోటర్‌ను స్టార్ట్ చేయడం జరిగింది. ఆ సందర్భంలో కెనాలు అంచున వుండే చెరువులు నింపుకోవడం జరిగింది. చెరువులు నిండడం వల్ల అక్కడ వుండే రైతులు దాదాపు పది వేల ఎకరాలలో అదనంగా పంటలు వేసుకున్నారు. దానికి సంబంధించి మంత్రిగారిని కోరేదేమంటే మరొక సారి ఆ మోటర్‌ను స్టార్ట్ చేసి ఆ పది వేల ఎకరాలలో వున్న పంటను సేవ్ చేయాలని కోరుతున్నాను. అధ్యక్షా , నిన్న రాగ్యానాయక్ గారి మృతిపట్ల ముఖ్యమంత్రిగారు, ఈ సభ స్పందించిన తీరుకు ......................

శ్రీమతి ఎ. విజయలక్ష్మి (ఉయ్యూరు) : అధ్యక్షా, మా ఉయ్యూరు నియోజకవర్గం హెడ్‌క్వార్టర్‌లో 30 పడకల గవర్నమెంటు హాస్పిటల్ వుంది. అందులో డాక్టర్లు సరిగా పని చేయడం లేదు. ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నారు. ఈవిషయంలో మంత్రిగారు తగు చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను. అదేవిధంగా ఈ ఉయ్యూరు గవర్నమెంటు హాస్పిటల్‌ను డైరెక్టరేట్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ నుంచి కమీషనరేట్‌కు మార్చాలని కోరుతున్నాను.

శ్రీ బొమ్మా వెంకటేశ్వర్: అధ్యక్షా, ఇది పంచాయితీ రాజ్ మినిష్టర్‌గారికి సంబంధించిన విషయం . నా నియోజకవర్గం అయిన ఇందుర్తిలో సిపిడబ్ల్యు స్కీముకు రూ.15కోట్లు మంజారు అయింది. అయితే దాన్ని తర్వాత రివైజ్ చేస్తే రూ.35కోట్లు అయింది. మంజూరైన రూ.15కోట్లలో రూ.9కోట్లు రిలీజ్ అయింది. కాని వాటిని అనాథరైజ్డ్‌గా డెవర్ట్ చేసి పెండింగ్ బిల్స్‌కు ఇచ్చారు. దానికి సంబంధించి సంబంధిత అధికారుల మీద చర్యలు తీసుకోవడమే గాకుండా ఈ స్కీమును టేకప్

చేయవలసిందిగా నేను చీఫ్ ఇంజినీర్‌కు వ్రాస్తే, ఆ కాగితం ముట్టిందని వారు చెప్పారు. ఆ కాగితం ముట్టిందని కాకుండా వెంటనే ఆ స్కీమును టేకప్ చేయవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ రెడ్డి సత్యనారాయణ (మాడుగుల) : అధ్యక్షా, నేను చెప్పబోయే విషయాన్ని మేజర్ ఇరిగేషన్ మినిష్టర్‌గారు పరిశీలించాలని కోరుతున్నాను. చాలా కాలం నుంచి, దాదాపు మూడు దశాబ్దాల నుంచి లాంగ్ పెండింగ్ నెవర్ ఎండింగ్ అనే పరిస్థితిలో వుంది ఈ పోలవరం ప్రాజెక్టు. తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాలు, కృష్ణా మరియు విశాఖ జిల్లాలకు అత్యధిక ప్రాముఖ్యత గల జలాశయం ఇది. సుమారు నాలుగు దశాబ్దాల క్రితం రూ. 200కోట్లతో దాన్ని ప్రతిపాదించడం జరిగింది. నాటి నుంచి నేటి వరకు దీని విషయంలో ఎటువంటి చర్యలు తీసుకోలేదు. ఈ పోలవరం ప్రాజెక్టును పూర్తి చేసినట్లయితే నాలుగు జిల్లాల రైతాంగానికి సాగునీరు, అలాగే 720 మెగావాట్ల విద్యుత్పుత్తికి అవకాశం వుంటుంది. ఇది బహుళార్థక ప్రాజెక్టుగా ఉపయోగపడుతుంది కాబట్టి ఎట్టి పరిస్థితుల్లో ఈ ప్రాజెక్టును పూర్తి చేయడానికి చర్యలు తీసుకోవాలని మేజర్ ఇరిగేషన్ మినిష్టర్ గారిని కోరుతున్నాను.

శ్రీ ఎన్.రాజలింగం (చేర్యాల) : మేడమ్ స్పీకర్, మా చేర్యాల ప్రాంతం కేంద్ర ప్రభుత్వం చేత శాశ్వత కరువు ప్రాంతంగా గుర్తింపబడింది. అందరికీ ఒక భగీరథుడు అవసరముంటే, మాకు ఇద్దరు అభినవ భగీరథులు అవసరం పడ్డారు. ఒకరు సాగునీరు భగీరథుడు, అదే విధంగా త్రాగు నీరు భగీరథుడు శ్రీనివాసరెడ్డి గారు కూడా అవసరం .

ఉ.10.40

అధ్యక్షా, సిపిడబ్ల్యు స్కీమ్ చేర్యాలలో కూడా మంజూరు అయింది. రు.40కోట్లు మంజూరు ఎస్టిమేట్ చేసి రు.4కోట్లు రిలీజ్ అయితే ,ఆ డబ్బులను వేరే పద్దు క్రింద వాడుకొని మా నెత్తిన చెయ్యి పెట్టారు. ఇప్పుడది రు.76కోట్లు అయింది . ఆ కార్యక్రమాన్ని వెంటనే చేపట్టాలని కోరుతున్నాను. మా ఏరియా ఫ్లోరైడ్ కంటెంట్ క్రింద నమోదు అయింది. ఆ నీటి వల్ల ప్రజలు గుడ్డివారు, మూగ వారు, కుంటి వారు అయిపోతున్నారు. మా ఏరియాలో కరువుతోపాటు అనారోగ్యం తోడై ప్రజలు సతమతమౌతున్నారు. కాబట్టి వెంటనే సిపిడబ్ల్యు స్కీమ్‌ను పూర్తి చేయాలని త్రాగునీరు భగీరథులు అయిన శ్రీనివాసులు రెడ్డిగారికి మనవి చేస్తున్నాను. మా దగ్గర ఫ్లడ్‌ఫ్లో కెనాల్ 1993లో శంకుస్థాపన చేయడం జరిగింది. దానిని ఇప్పటి వరకు పూర్తి చేయలేదు. దానికి సంబంధించిన ఉద్యమం మేమే స్టార్ట్ చేశాము. కాని ఆ ప్రోగ్రామ్‌లో చేర్యాల లేదు. కాబట్టి ఫ్లడ్ ఫ్లో కెనాల్‌లో చేర్యాలను చేర్చాలని సాగునీరు భగీరథులైన శ్రీ కడియం శ్రీహరి గారిని కోరుతున్నాను. గౌరవ ముఖ్యమంత్రిగారు ప్రారంభించిన దేవాదుల కార్యక్రమం చేర్యాలకు కూడా వర్తించేలా చేసి మా ప్రాంతాన్ని కరువు కోరల నుండి కాపాడాలని కోరుతున్నాను.

శ్రీ ఆర్.ఎస్.డి.పి.అప్పల నర్సింహరాజు (భీమునిపట్నం) : అధ్యక్షా, ఇది రెవిన్యూ శాఖకు సంబంధించిన విషయం . గందవరం గ్రామం, పద్మనాభం మండలంలో సుమారు 230 చెట్లను సర్పంచ్‌తోపాటు కొంతమంది కలిసి నరికి వేయడం జరిగింది. ఇప్పటి వరకు రెమిన్యూ పరంగా చర్య తీసుకోలేదు. పొలం ప్రక్క వాగులో 70 టేకు చెట్లు, 50కొబ్బరి చెట్లు, ఇతర జాతులకు సబంధించి 250 చెట్లు నరికి వేసి నెల రోజులైంది. రెవిన్యూ అధికారులు పట్టించుకోవడం లేదు. కాబట్టి ప్రభుత్వం తగు చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను. పచ్చదనం అని మనం చెబుతున్నాము. కాబట్టి దీనిని వెంటనే పరిశీలించాలని కోరుతున్నాను.

శ్రీ వి. వరద రామారావు (తెర్లాం) : అధ్యక్షా, విజయనగరం జిల్లాలోని నా నియోజక వర్గంలో రెండు రోడ్లు పంచాయితీరాజ్ నుండి ఆర్ అండ్ బి కి బదిలీ అయ్యాయి. ఆరూటులో బస్సులు ఆగిపోయాయి. ఆ రోడ్లను వెంటనే టేకప్ చేసి బస్సులు తిరిగేలా చేయాలని ఆర్ అండ్ బి మినిస్టరు గారిని కోరుతున్నాను. మా నియోజక వర్గంలో ఇరిగేషన్ కాలువ 20 సంవత్సరాల నుండి పని చేయడం లేదు. దానిని బాగు చేయాలని కోరుతున్నాను.

శ్రీ కె.విశ్వనాథం (ఉంగుటూరు) : అధ్యక్షా, నా నియోజకవర్గంలో జిల్లా పరిషత్తు నుండి ఆర్ అండ్ బి కి బదిలీ కాబడ్డ రోడ్సు చాలా అధ్వాన్న పరిస్థితిలో ఉన్నాయి. వాటికి నిధులు మంజూరు చేసి వెంటనే బాగుచేయాలని కోరుతున్నాను. గుండుగొలను, దేవరపల్లి రోడ్డు వద్ద కీసన్న అనే ఇరానియన్ కంపెనీ పని చేస్తుంది. అది సరిగా........

డా. ఎన్.సుధాకర్‌రావు (చెన్నూరు) : అధ్యక్షా, ఇది ఆర్ అండ్ బి మినిస్టరుగారికి సంబంధించింది. మా నియోజక వర్గంలో పాలకుర్తి నుండి కణుపూరులో పాలకుర్తి పిలిగ్రిమ్ సెంటర్ ఉంది. అక్కడ ఉన్నటువంటి రోడ్డు వైడెన్ చేయాలని కోరుతున్నాను.

శ్రీ జె.రత్నాకర్‌రావు: అధ్యక్షా, రోడ్లు భవనాల శాఖామాత్యులకు సంబంధించింది. మా దగ్గర పంచాయితీరాజ్ నుండి టేకెన్ ఓవర్ రోడ్సు ఉన్నాయి. అవి పూర్తిగా చెడిపోయాయి. ఇప్పుడు ఆర్ అండ్ బి కి వచ్చి రెండు సంవత్సరాలు అయింది. అవి ఇంకా టేకప్ చేయలేదు. మా దగ్గర ఉన్న రోడ్లను ఫుడ్ ఫర్ వర్క్ క్రింద పూర్తి చేయాలని కోరుతున్నాను.

శ్రీ పి.బ్రహ్మయ్య (రాజంపేట) : అధ్యక్షా, గత నెల 16, 17 తేదిలలో కడప జిల్లాలో వచ్చిన వరదల వల్ల చెయ్యేరు పరివాహక ప్రాంతంలో ఏటిగట్లు వల్ల 18 దళిత వాడలలో ఉన్న ప్రజలు ఇప్పటి వరకు ప్రాణభయంతో బయటనే ఉన్నారు. దీనికి సంబంధించి నీటిపారుదల శాఖామంత్రిగారు తగు చర్య తీసుకోవాలని కోరుతున్నాను.

శ్రీమతి జి. అరుణ కుమారి (చంద్రగిరి) : అధ్యక్షా, చంద్రగిరి నియోజక వర్గంలో కల్యాణి డామ్ ఉంది. కల్యాణి డామ్ నుండి తిరుపతికి నీరంతా తీసుకువెళుతున్నారు. కరువు వచ్చినపుడు చంద్రగిరి మండలంలో మొత్తం జనాభా కరువు కాటకాలతో నీరు లేక చాలా ఇబ్బంది పడుతున్నారు. తిరుపతికి నీరు తీసుకువెళ్లవద్దని అనడం లేదు. కల్యాణి డామ్ నీరు మేము కూడా వాడుకునేలా చేయాలని కోరుతున్నాను.

శ్రీ బి.దుర్గాప్రసాదరావు (గూడూరు) : అధ్యక్షా, ఇది రెవిన్యూ మినిస్టరుగారికి సంబంధించింది. అక్టోబర్ నెలలో వచ్చినటువంటి తుఫాను వల్ల సాండీకాస్ట్‌కు, సిట్రస్ గార్డెన్‌కు కంపెన్సేషన్ ఇస్తామన్నారు. దానికి సంబంధించిన జిఒ సరైన పరిస్థితులలో రాలేదు. దానికి సంబంధించి వెంటనే తగు చర్య తీసుకోవాలని కోరుతున్నాను.

శ్రీ యం.బుద్ధ ప్రసాదరావు (అవనిగడ్డ) : అధ్యక్షా, పంచాయితీరాజ్ మంత్రిగారికి సంబంధించింది. అవనిగడ్డ నియోజక వర్గం తరచు తుఫానులకు గురి అవుతుంది. 77లో సైక్లోన్ షెల్టర్సు నిర్మాణం చేయడం జరిగింది. అవి శిధిలావలస్థలో ఉన్నాయి. వాటిని పునర్నిర్మాణం చేయాలని కోరుతున్నాను. కోడూరు, ఓటుగుండం, నాగలంక మండలం, పెదగొడుప్ప పాలెం, ఎదురుముండి గ్రామాలకు షెల్టర్సు పాడై పోయాయి. వాటిని పునర్నిర్మాణం చేయాలని కోరుతున్నాను.

డా. డి.శివరామ్ః అధ్యక్షా, ఇది హోమ్ మంత్రిగారికి సంబంధించింది. కళా చౌదరి అనే అమ్మాయి ఒంగోలులో, ఒకటిన్నర సంవత్సరం క్రితం మిస్ అయింది. ఈ విషయం ఇంతకుముందు మీ దృష్టికి కూడా తేవడం జరిగింది. దీనిని సిబిఐకి అప్పగించడం జరిగింది. ఎవరో ఒక అమ్మాయి చనిపోతే, ఆమె స్కల్‌కు సరిపోయిందని వారు చెబుతున్నారు. కాని డిఎన్ఏ టెస్టు టాలీ కాలేదు. ఈ కేసు విషయం సీరియస్‌గా ప్రయత్నం చేయాలని కోరుతున్నాను.

(ప్రేమ్ సింగ్ రాథోడ్ః హిందీ)

( On a separate sheet )

శ్రీ ఎన్.వరదరాజులు రెడ్డిః అధ్యక్షా, పొద్దుటూరు నియోజక వర్గంలో ఎన్నికల సంధర్భంగా ముఖ్యమంత్రిగారు తేది.9..7..1999న మున్సిపాలిటీ అభివృద్ధికి రు.2కోట్లు డబ్బు ప్రకటించారు. దానికి సంబంధించి టెండర్సు పిలిచారు. పనులు చేయడం జరిగింది. రు.1కోటి మాత్రమే ఇచ్చారు. ఇంకా ఒక కోటి రూపాయలు మున్సిపాలిటీకి చెల్లించలేదు. పనులు చేసిన వారు ఇబ్బందులకు గురౌతున్నారు. వారికి వెంటనే డబ్బు చెల్లించవలసిందిగా ముఖ్యమంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ కె. కోటేశ్వరరావుః అధ్యక్షా, ఇది ఇరిగేషన్ శాఖామాత్యులకు సంబంధించింది. మధిర నియోజక వర్గంలో చాలా గ్రామాలకు సాగునీటి సమస్య ఎక్కువగా ఉంది. నాగార్జున సాగర్ టేల్ ఎండ్ ఆయకట్టులో ఉన్నాయి. జాలిముడి అనే గ్రామం వద్ద వైరా రివర్ వద్ద బాగా నీరు వస్తుంది. రీజనరేటెడ్ వాటర్ వస్తూ ఉంటుంది. అందుకని ఒక ఆనకట్ట నిర్మాణం చేయాలని కోరుతున్నాను. నాగార్జున సాగర్ ఆయకట్టు స్థిరీకరించడమే కాకుండా కొన్ని ప్రాంతాలకు నీటి సదుపాయం కలుగుతుంది. మధిర మండలంతోపాటు కృష్ణా జిల్లాలో ఉన్న 1, 2 గ్రామాలు దీనిలో కవర్ అవుతుంది. గౌరవ ముఖ్యమంత్రిగారు మా నియోజక వర్గంలో జరిగిన ఒక అకేషన్‌లో ఈ స్కీమ్‌ను అనౌన్స్ చేశారు. దానిని వెంటనే ఇన్‌వెస్టిగేట్ చేయించి పూర్తి చేయించాలని కోరుతున్నాను.

శ్రీ డి.గోపాల్ (సూర్యాపేట) ః అధ్యక్షా, ఇది పంచాయితీ రాజ్ గ్రామీణాభివృద్ధి మంత్రిగారికి సంబంధించింది. సూర్యాపేట నియోజక వర్గంలో నాలుగు మండలాలలో మంచినీటి ఎద్దడి ఉన్నది. ఆల్‌రెడీ వారికి ధరఖాస్తు చేశాము. ఎస్టిమేషన్ చేశారు. సర్వే జరిపారు. దానిని ఇంప్లిమెంట్ చేయాలని మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ జె .కృష్ణారావు (కొల్లాపూర్) ః అధ్యక్షా, మా నియోజక వర్గానికి సంబంధించి పంచాయితీరాజ్ శాఖా మంత్రిగారికి, మైనర్ ఇరిగేషన్‌కు సంబంధించినటువంటిది. గూడెం, బెక్కెం, పెండ్లవల్లి, కోడూరు, కొండూరు గ్రామాలకు సంబంధించిన మైనర్ ఇరిగేషన్ స్కీమ్స్ గత పది సంవత్సరాల నుండి సగంలో వదలి వేశారు . పిడి, డిఆర్‌డిఎ గారిని అడిగితే వడ్డీ వస్తే, దానితో ఆ ప్రాజెక్ట్సు పూర్తి చేస్తామన్నారు. స్వర్ణాంధ్రప్రదేశ్ అంటున్నాము. విజన్ 2020 అంటున్నాము. ఒక చిన్న ప్రాజెక్టు రు.20 లక్షల గురించి పది సంవత్సరాల నుండి పెండింగులో ఉన్నాయి.

ఉ.10 .50

డిడిఆర్‌సిలో జిల్లా మంత్రిగారికి చెప్పడం జరిగింది . ఇంతవరకు స్పందించలేదు . దయచేసి, పంచాయతిశాఖ మంత్రిగారు గాని, మైనర్ ఇరిగేషన్ మంత్రిగారు కాని ఆ స్కీమ్స్‌ను అమలు చేయాలని కోరుతున్నాను .

ఒక గౌరవసభ్యుడుః ఇది మునిసిపల్ మంత్రిగారికి సంబంధించింది . 41 కోట్లు కేంద్ర ప్రభుత్వం నుంచి వచ్చింది . స్టేటు గవర్నమెంటు నుంచి కూడా ఐడిసి స్కీమ్స్ కింద రావలసిన ఒకటిన్నర కోట్లు ఇంటర్నల్ రింగ్ రోడ్సుకు మరియు మానేరును కలుపడానికి డైవర్షన్ తీసుకెళ్లడానికి ఉపయోగపడుతుంది .

శ్రీ ఎ . ఇంద్రకరణ్ రెడ్డి (నిర్మల్) ః ఆర్ అండ్ బి . మినిష్టరుగారికి సంబంధించింది . నేషనల్ హైవే – గోదావరిపై బ్రిడ్జి నార్తు ఇండియా తరువాత సౌత్ ఇండియాకు కలిపి రోడ్డు బ్రిడ్జి వుంది . దానిని తిరిగి కన్‌స్ట్రక్షన్ చేయవలసిన అవసరం వుంది . నిజాం పరిపాలనలో కట్టింది – 50 సంవత్సరాల లైఫ్ వుంది . తరువాత దాని లైఫ్ 16 సంవత్సరాలు పెంచిన తరువాత కూడా ఇప్పటికే 12 సంవత్సరాలు అయిపోయింది . రివర్ బ్రిడ్జి పోయే ప్రమాదం వుంది . చీఫ్ ఇంజనీరుగారు ఇన్‌వెస్టిగేషన్ చేసిలైఫ్ తగ్గిపోతున్నది – దానిపై 30 – 40 టన్నులు బరువుతో వాహనాలు పోతున్నాయి . దీనికి తొందరగా మంజూరు చేయాలి . తెలంగాణా ప్రాంతంలో వున్న నేషనల్ హైవే బ్రిడ్జి కాబట్టి, తక్షణమే చేపట్టాలని కోరుతున్నాను .

శ్రీ బి . నారాయణరెడ్డి (అనంతపూర్) ః అధ్యక్షా, ఆర్. అండ్ బి .కి సంబంధించింది . అనంతపూర్ పట్టణంలో రెండు స్టీల్ బ్రిడ్జెస్ ఉన్నాయి . అలాగే, ఓల్డు టౌన్‌లో వుండె రోడ్డు దాదాపు చెడిపోయింది . ఇంతవరకు రిపేర్ చేయలేదు . ఇంతకు ముందు విజయరామారావుగారు అనంతపూర్ వచ్చినప్పుడు ఇన్‌స్పెక్షన్ చేశారు . రుద్రవరం దగ్గర కల్వర్టు లేకుండా వుంది . డీప్‌గా వుంది . ఆ గ్రామ ప్రజలుగాని, ఎడ్లబండ్లు గాని పోవడానికి ఇబ్బంధికరంగా వుంది . ఆ రోడ్డు వర్కు చేయాలి . దయచేసి టేకప్‌చేయాలి .

శ్రీ ఎస్ . ఉదయభాను (జగ్గయ్యపేట) ః అధ్యక్షా, నేను చెప్పే విషయం కోట్లాది రూపాయల ఆదాయానికి గండి పడుతున్న విషయం . ఇది పంచాయతిరాజ్ శాఖకు సంబంధించింది . చాలా ముఖ్యమైన విషయం . కృష్ణా జిల్లాలో ఇసుకకు సంబంధించి హైకోర్టులో కేసులు పెండింగులో ఉన్నాయి . కోట్లాది రూపాయలు పోతున్నాయి . జిల్లా పంచాయతి ఆఫీసర్‌గారు హైకోర్టులో కేసులు ఫైల్ చేయడంలో చాలా ఆలస్యం చేస్తున్నారు .

శ్రీ పి . వేణుగోపాల్‌రెడ్డి (రాయదుర్గ్) ః అధ్యక్షా, ఇది ఆర్ .అండ్ బి . మినిష్టరుగారికి సంబంధించింది . నేషనల్ హైవేస్‌లో మున్సూరు, మద్దివలస గ్రామాలు వున్నాయి . వీటికి బైపాసు రోడ్డు కావాలి . పట్టణానికి సుమారు ఈ గ్రామానికి కలిపి నేషనల్ హైవేపై బై పాసు రోడ్డు ఇవ్వవలసిన అవసరం వుంది . దీనిపై ఎక్కువగా ఎక్సిడెంట్సు జరుగుతున్నాయి . కాబట్టి ఆ మూడు గ్రామాలకు కలిపి ఒక బైపాసు రోడ్డు ఇవ్వాలన కోరుతున్నాను .

శ్రీ పి . కిష్టారెడ్డి (నారాయణఖేడ్) ః అధ్యక్షా, ఇది హోం మినిష్టరుగారికి సబంధించింది . 1999లో ప్రభుత్వం ఒక జీవో ఇచ్చింది . దానిలో నారాయణఖేడ్‌లో ఫైర్ స్టేషన్‌ను మంజూరు చేసింది . రెండు ఎకరాలు నేను స్వంతంగా ఇస్తానని వ్రాసి ఇచ్చాను . 50 వేల రూపాయలు కూడా ఇచ్చాము . కాని ప్రభుత్వం ఇంతవరకు ఏమీ చేయలేదు .

శ్రీ బి. గోవర్దన్ (ఆర్మూర్) ః ఇది మా జిల్లాకు సంబంధించిని విషయం – రెవిన్యూ మంత్రిగారికి సంబంధించింది . నిజామాబాదు జిల్లాలో దాదాపుగా డిడి. సోషల్‌వెల్ఫేర్, ట్రైబల్ వెల్ఫేర్, బిసివెల్ఫేర్ కార్పొరేషన్‌లలో వున్న పోస్టులను ఫిలప్ చేయాలని కోరుతున్నాను .

SRI YOUNIS SULTAN (Khammam) : Madam Speaker, this relates to the Hon'ble Minister for Municipal Administration, Hon'ble Minister for Roads and Buildings and above all Hon'ble Chief Minister. There is an R.O.P.105 pending in Khammam town for the last two years and the Municipality was asked to pay 50% of the cost amounting to Rs.5 crores. I request the Hon'ble Ministers kindly to intervene and sanction it.

శ్రీ ఎండి . ఫరీదుద్దీన్ (జహీరాబాద్) ః నేను చెప్పే విషయం చెక్కర శాఖా మంత్రిగారికి సబంధించింది . నా కాన్స్టిట్యుయెన్సిలో చెరుకు పండించే రైతులు 90 శాతం వున్నారు . గత సంవత్సరం కన్నా ఈ సంవత్సరం 200 రూపాయలు తగ్గించారు . అటువంటి పరిస్థితుల్లో చెరు పండించే రైతులు చెరుకు పంటను ఎక్కువ రేటు ఎవరు అయితే ఇస్తున్నారో అక్కడికి తరలిస్తున్నారు . అక్కడి ఫ్యాక్టరీకి తీసుకెళ్తున్నారు . అటువంటి దానికి ప్రభుత్వం అడ్డుకుని, చెక్‌పోస్టులు పెట్టి వెళ్లనీయడం లేదు . ఇది సరైన విధానం కాదు . చెరుకు రైతులు కష్టించి పండించిన చెరుకున తీసుకెళ్లడానికి స్వేచ్ఛను కల్పించాలని కోరుతున్నాను .

కుమారి అరుణ తార (జుక్కల్) ః మేడమ్ నేను అడిగేది ఆర్ అండ్ బి . శాఖకు సంబంధించింది . నిజామాబాదు జిల్లాలో బ్రిడ్జి కొరకు ఈ సంవత్సరం దాదాపు 8 కోట్లు మంజూరు చేయడం జరిగింది . ఈ ప్రపోజల్ పెండింగులో వుంది . దయచేసి వెంటనే ఈ బ్రిడ్జిని స్టార్టు చేయవలసిందిగా కోరుతున్నాను .

శ్రీ ఎం . మారెప్ప (ఆలూరు) ః కర్నూలు జిల్లాలో 13 నియోజకవర్గాలున్నాయి . కొడమూరు, ఆలేరు లలో మాత్రమే బస్సు డిపోలు లేవు . ఇది వెనుకబడిని ప్రాంతం – కర్నాటకకు దగ్గరగానూ, ఆంధ్రకు చివరగాను వుంది . బస్సు డిపోలను మంజూరు చేయాలని కోరుతున్నాను .

శ్రీ జి . గడ్డెన్న (ముధ్గోలు) ః చాలా ఓపికగా, దయతో తమరు టైమ్ ఇస్తున్నారు. కాని, బెల్ తొందరగానే కొడుతున్నారు . మీకు గుర్తు చేస్తున్నాని . మీరు సోషల్‌వెల్ఫేర్ మినిస్టరుగా వున్నప్పుడు నాకు రెండు హాస్టల్స్‌ను చాలా దయతో ఇచ్చారు . కాని ఇంతవరకు వాటికి బిల్డింగ్సు లేవు . రెండవది – భైంసాలో చాలా ముఖ్యమైన మున్సిపాలిటి వుంది . కాబట్టి, అక్కడ ఎస్‌టి, ఎస్‌సి, మైనారిటీస్, వీకర్ సెక్షన్స్, బిసి .లు చాలా వున్నారు .ఇంతవరకు కూడా అక్కడ హౌసింగు స్కీమ్ లేదు . కాబట్టి, వారికి ఇళ్లు ఇవ్వాలని కోరుతున్నాను . కరెంటు కాలినా, కాలకపోయినా మీటరు తిరుగుతూనే వుంటుంది . చాలా ఎక్కువ బకాయిలు వస్తున్నాయి . కాబట్టి, ఆ మీటర్సును రిపేర్ చేస్తే బాగుంటుంది . కరెంటు 9 గంటలు ఇవ్వడం లేదు . అది ఇవ్వాలి . ఇంకొకటి పంచాయతిరాజ్ రోడ్సుకు, పిడబ్లుడి రోడ్సుకు సంబంధించింది . బాక్ వాటర్ వుంది . మహరాష్ట్ర బార్డర్ వుంది . నేను ఇద్దరు మంత్రులతో మాట్లాడాను . వారు లెటర్సు ఇవ్వమన్నారు . వారి మీద నాకు విశ్వాసం వుంది . లెటర్సు ఇచ్చి ఆ పనులు తొందరగా చేసుకుంటామని తెలియచేసుకుంటూ, ధన్యవాదాలు తెలియచేస్తూ, సెలవు తీసుకుంటున్నాను .

శ్రీ డి . శ్రీధర్ బాబు (మంతిని) ః మంతిని నియోజకవర్గంలో ముజర అనే మండలంలో పిహెచ్‌సి వుంది . వైద్య, ఆరోగ్యశాఖ మంత్రిగారికి సంబంధించింది . ఆ బిల్డింగు చాలా ఘోరమైన పరిస్థితుల్లో వుంది . చుట్టుప్రక్కల నుంచి వచ్చే పేషంట్సుకు చాలా ఇబ్బంధిగా వుంది . వెంటనే రిపేర్స్ గురించి తగు నిర్ణయం తీసుకుని, ఎమౌంటును శాంక్షన్‌చేసి , రిపేర్ చేయాలని మంత్రిగారిని కోరుతున్నాను .

Madam, let us give sanctity to this Special Mention, so that we can get the reply back. Otherwise, there is no point in discussing all these details here. There is no Minister noting down the points raised.

## ఉప సభాపతి ఎన్నిక

ఉ. 11.00

MADAM SPEAKER: Under rule 8 of the Rules of Procedure and Conduct of Business in the Andhra Pradesh Legislative Assembly, I have first to read out to the House the names of the proposers who have nominated Sri K.Harishwar Reddy for the Office of the Deputy Speaker.

| **Name of the candidate** | **Name of the proposer** |
|---|---|
| Sri K.Harishwar Reddy | Sri N.Chandababu Naidu |
| Sri K.Harishwar Reddy | Sri T.Devender Goud |
| Sri K.Harishwar Reddy | Sri Y.Ramakrishnudu |
| Sri K.Harishwar Reddy | Sri B.Durgaprasada Rao |
| Sri K.Harishwar Reddy | Sri K.Vidyadher Rao |
| Sri K.Harishwar Reddy | Sri N.Indrasena Reddy |
| Sri K.Harishwar Reddy | Sri G.Nagesh |
| Sri K.Harishwar Reddy | Sri Kagitha Venkat Rao |
| Sri K.Harishwar Reddy | Sri T.Seetharam |

As Sri K.Harishwar Reddy is the only candidate who has been nominated, I declare Sri K.Harishwar Reddy to have been eleced to the Office of the Deputy Speaker.

(Sri K.Harishwar Reddy, Deputy-Speaker, was conducted by Sri Y.Ramakrishnudu, Sri E.Dayakar Rao and Sri Kagitha Venkat Rao to the Chair amidst thumping of desks by the Hon'ble Members.)

(Sri K.Harishwar Reddy, Deputy-Speaker occupied the Chair.)

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు:అధ్యక్షా, మొట్టమొదటిసారిగా మిమ్మల్ని మనస్ఫూర్తిగా అభినందిస్తున్నాను. కంగ్రాచ్యులేషన్స్ తెలియచేసుకుంటున్నాను. ఈ రోజున మీరు డెప్యూటీ స్పీకర్‌గా పదవి చేపట్టారు. మీరు అన్ని పదవులను సమర్థవంతంగా నిర్వహించారు. హౌస్‌ను నడిపించే అనుభవం మీకు ఉంది. అంతే కాకుండా మీకు భగవంతుడు అన్ని విధాలుగా సహకరించి, ఈ పదవిలో బాగా సక్సెస్ కావాలని మనస్ఫూర్తిగాకోరుకుంటున్నాను. ఈ రోజున సభ్యులకు తెలియచెస్తున్నాను 55 సంవత్సరాల హరీశ్వర రెడ్డిగారు పరిగి నియోజక వర్గంలో గడచిన 12 సంవత్సరాలుగ, మధ్యలో 5 సంవత్సరాలు బ్రేక్ వచ్చినా, ఎం.ఎల్.ఎగా ఉన్నారు. ఒక వ్యవసాయ కుటుంబంలో పుట్టి, ఈ రోజున పరిగి నియోజక వర్గాన్ని, రంగారెడ్డి జిల్లాను అన్ని విధాలుగా అభివృద్ధి చేయడం కోసం వారు కృషి చేస్తున్నారు. ఈ రోజున చాలా మంది క్రింది స్థాయి నుంచి రాజకీయాలలోకి రావడం కాకుండా డైరెక్ట్‌గా ఎం.ఎల్. ఎ లుగా వచ్చిన వారికి సాధకబాధకాలు తెలియవు కానీ హరీశ్వర రెడ్డిగారు 1970లో

రాజకీయాలలోకి వచ్చారు. 1970లోనే వచ్చినప్పటికీ 1975 నుంచీ 80 వరకూ ఆయన సర్పంచ్‌గా ఉన్నారు. పరిగి సమితికి 1980–85 మధ్యన వైస్ ప్రెసిడెంట్‌గా పని చేశారు. మొట్టమొదటిసారిగా ఎం.ఎల్.ఏగా కంటెస్ట్ చేసినప్పుడు పరిగి నియోజక వర్గం నుండి 35 వేల మెజారిటీతో గెలిచారు. తరువాత 1994–99 లో రెండు సార్లు మంచి మెజారిటీతో శాసన సభకు ఎన్నికయినారు. ఆగ్రో ఇండస్ట్రీస్ కార్పొరేషన్‌లో 1986–88 మధ్యన డైరెక్టర్‌గా ఉన్నారు. 1988–89న టి.డి.పి బోర్డ్ మెంబర్‌గా ఉన్నారు. స్టేట్ ఫైనాన్స్ కార్పొరేషన్‌లో 1997 నుంచి2000 వరకూ ఛైర్మన్‌గా ఉన్నారు. అసెంబ్లీలో చూశాము, ఎన్నో సార్లు పేనల్ ఛైర్మన్‌గా యాక్టివ్‌గా ఉండడం, ఏబుల్ అండ్ యాక్టివ్ లెజిస్లేటర్‌గా శాసన సభలో ఇంతవరకూ ఉన్నారు. నియోజక వర్గంలో చాలా వరకూ అభివృద్ధి కార్యక్రమాలలో ఎంతో కృషి చేశారు. జన్మభూమి వంటి కార్యక్రమాలలో పాల్గొనడం కానీ వెనుకబడిన నియోజక వర్గాన్ని బాగు చేయడం కానీ ఎన్నో చేశారు. హైదరాబాదు–బీజాపూర్ స్టేట్ హైవే రోడ్డుకు రు. 28 కోట్లు ఖర్చు చేశారు. షాద్‌నగర్– షంషాబాద్ రోడ్డుకు రు. 10 కోట్లు ఖర్చు చేశారు. మహబూబ్‌నగర్–చించోలి రోడ్డుకు రు. 5 కోట్లు ఖర్చు చేశారు. గడచిన రెండు దశాబ్దాలుగా చాలా కార్యక్రమాలను చేపట్టారు. 1984 నుంచీ వారితో నాకు సన్నిహిత సంబంధాలు ఉన్నాయి. అధ్యక్షా, మీకు ఏ బాధ్యత ఇచ్చినా చాలా సమర్థవంతంగా నిర్వహించారు. ఈ పదవి కూడా సమర్థవంతంగా నిర్వహించగలరని ఆశిస్తున్నాను. ఇందులో నాకు ఏ మాత్రం అనుమానం లేదు. ఆ విధంగా నిర్వహించాలని కోరుకుంటున్నాను. ఈ డెప్యూటీ స్పీకర్ పదవిలో అన్ని విధాలుగా జయం కలిగి, భగవంతుడు మీకు అన్ని విధాలుగా సహకరించాలని కోరుకుంటున్నాను. ఈ పదవి ద్వారా మీకు మంచి పేరు రావాలని, మీరు ఈ పదవిలో రాణించాలని కోరుకుంటూ, మరొకసారి మనస్ఫూర్తిగా మిమ్మల్ని అభినందిస్తున్నాను. మీకు జయం కలగాలని కోరుతున్నాను.

డా. వై.ఎస్. రాజశేఖర రెడ్డిః అధ్యక్షా, మీరు ఈ రోజున రాష్ట్ర అసెంబ్లీకి ఉపాధ్యక్షులుగా పదవిని అలంకరించిన ఈ సందర్భంలో మిమ్మల్ని హృదయపూర్వకరాగ అభినందిస్తున్నాను. అన్ని విధాలుగా ఈ పదవికి వన్నె తేవాలని కోరుకుంటున్నాను. మీతో అయితే నాకు పెద్దగా పరిచయ భాగ్యం లేదు కానీ వీరు ఈ రాష్ట్ర శాసన సభలో ఒక ఉన్నత స్థానంలో ఉన్నారు కాబట్టి తప్పనిసరిగా సభ్యులందరికీ ఈ శాసన సభలో సమానమైన న్యాయం వచ్చేట్లు చేస్తారని, ఎట్టి పరిస్థితిలోను ప్రజాస్వామ్యం ప్రధవిల్లడానికి కృషి చేస్తారని మనస్ఫూర్తిగా విశ్వసిస్తున్నాను. నాకు తెలిసి ఆంధ్ర రాష్ట్ర శాసన సభలో కానీ, ఏ ఇతర రాష్ట్ర శాసన సభలలో కానీ, పార్లమెంటులో కానీ ఒకే రోజున నామినేషన్స్ పిలిచి,కేవలం 4, 5 గంటల కాల వ్యవధిలో నామినేషన్స్‌కు ఆఖరు సమయం అని అన్న పరిస్థితి ఇంతకు ముందు ఎక్కడా జరగలేదు. మిమ్మల్ని ఏమీ అనడం లేదు కానీ అధికార పార్టీకి ఇటువంటి పరిస్థితి ఎందుకుదిగజారవలసి వచ్చింది అంటే, మమ్మల్ని చూసి భయం కంటే వారి పార్టీకి సంబంధించే భయం అని అనుకుంటున్నాను.

( అధికార పక్ష సభ్యుల నుండి అభ్యంతరాలు )

లేకపోతే కాంగ్రెస్ లెజిస్లేచర్ పార్టీ వారు తీవ్రమైన మనస్థాపానికి గురి అయిన సందర్భంగా, ఒక సంతాప తీర్మానం జరుగుతుంటే,

( అధికార పార్టీ నుండి అంతరాయం)

అది జరుగుతుంటే చెప్పినప్పటికీ, మేము మిర్యాలగుడాకు 12గంటలకు బయలు దేరితే సాయంత్రం 8 గంటల లోగా తిరిగి వచ్చే అవకాశం లేదు.

ఉ 11.10

చాలా ఉలికిపాటుగా నోటిఫికేషన్ ఇవ్వడం జరిగింది. డెప్యూటీ స్పీకర్ ఎన్నిక నామినేషన్‌కు సాయంత్రం 5.00 గంటల వరకు టైమ్ ఇచ్చారు. ఏది ఏమైనా ఆ సమస్యలోకి పోదలచుకోలేదు. ఆ రిఫ్లెక్షన్ మీ మీద పడకుండా చూసుకోమని కోరుతున్నాను. ఆ రిఫ్లెక్షన్ ఏ కొంచెం మీ మీద రాకూడదు. తెలుగు దేశం పార్టీకి సంబంధించిన డెప్యూటీ స్పీకర్‌గా ఒక్క క్షణం కూడా భావించకుండా మీ కర్తవ్య నిర్వహణలో పూర్తిగా రాగద్వేషాలకు అతీతంగా వ్యవహరించాలి అని కోరుతున్నాను. డెప్యూటీ స్పీకర్‌గా మీరు పిటిషన్ కమిటీకి చైర్మన్. ఫర్ వేరియస్ రీజన్స్ గత రెండు సంవత్సరాలుగా పిటిషన్స్ కమిటీ కూర్చోలేదు. గడచిన కాలంలో సభ్యులు కొన్ని వందల పిటిషన్స్ ఇచ్చారు. ఈ పిటిషన్స్‌కు సంబంధించి చర్యలు వెంటనే తీసుకోవలసిన అవసరం ఉంది. ఆ పిటిషన్స్‌లో ప్రజా ప్రాముఖ్యం గల పిటిషన్స్‌ను పరిశీలన చేయవలసి ఉంది. కాబట్టి దానిని గురించి ప్రత్యేకమైన శ్రద్ధ తీసుకోమని కోరుతూ భగవంతుడు మీకు అన్ని విధాలా మేలు చేయాలని, ఈ పదవిలో మీరు రాణించాలని మరొకసారి కోరుతూ మా సహకారం మీకు ఎల్లప్పుడూ ఉంటుందని మా తరపునుంచి మీకు హామీ ఇస్తూ సెలవు తీసుకుంటున్నాను.

**శ్రీ ఎన్. ఇంద్రసేనా రెడ్డి:-** అధ్యక్షా, మీరు ఈ రోజు డెప్యూటీ స్పీకర్ పదవిని అలంకరించినందుకు మా పార్టీ తరపున హృదయపూర్వక అభినందనలు తెలియజేస్తున్నాను. కంగ్రాట్యులేషన్స్ తెలియజేస్తున్నాను. సర్పంచ్ నుంచి ఎమ్ఎల్ఏ నుంచి ఈరోజు డెప్యూటి స్పీకర్ స్థానానికి ఎదిగిన మీరు వెనుకబడిన రంగారెడ్డి జిల్లా , వెనుకబడిన ప్రాంతమైన పరిగి లో ఒక రైతు సోదరుడుగా జన్మించారు. గ్రామ స్థాయి నుంచి సమస్యలను అన్నిటిని మీరు అవగాహన చేసుకుని జడ్‌పి, డిడిఆర్‌సి డిస్ట్రిక్ట్ ప్లానింగ్ బోర్డ్ మీటింగులలో మీరు ఎక్స్‌పెక్ట్ చేస్తున్న విషయాలు ప్రముఖంగా అగ్రికల్చర్‌కు సంబంధించిన అంశాలు లేవనెత్తినప్పుడు నాలాటి వారు ప్రత్యేకంగా ఆకర్షితులయ్యి తెలుసుకోవాలని, మీరు చెప్పినవి వినాలి అనే ఆలోచనతో ఉండేవారం. రూరల్ బ్యాక్‌గ్రౌండ్ బాగా తెలిసిన మీరు ఈ రోజు ఈ పదవిని స్వీకరించడం ఎంతో సంతోషంగా ఉంది. 1985 లో ఎమ్ఎల్ఏగా ఎన్నిక కావడం అప్పటి నుంచి ఇప్పటి వరకు వివిధ బాధ్యతలు నిర్వహించడం జరిగింది. అన్నిటిలోను మంచి పేరు తెచ్చుకోవడం చూశాను. అయితే ఇప్పుడున్నటువంటి బాధ్యత ఈ హౌస్‌ను నడిపేటప్పుడు ఈ రాష్ట్రంలో ఉన్న ప్రజలు చూస్తుంటారు. మనం ఏ రకంగా హౌస్‌ను కండక్ట్ చేస్తున్నామో, ఏ రకంగా సమస్యలను చర్చించడానికి అవకాశం కల్పిస్తున్నామో అన్న విషయాన్ని ప్రజలు అందరూ చూస్తుంటారు. కనుక ఇంతకు మునుపు ఉన్న దానికంటే కూడా ఇప్పుడు బాధ్యత పెరిగింది. అదే విధంగా పిటిషన్స్ కమిటీ చైర్మన్‌గా ప్రజలకు సంబంధించిన పిటిషన్స్‌ను సాల్వ్ చేసి ఆ సమస్యలను పరిష్కరించి, దానికి సబంధించిన తగు సూచనలను ప్రభుత్వానికి చెప్పే అవకాశం డెప్యూటీ స్పీకర్‌గా ఇవన్నీ మీకు లభించడం జరిగింది. కాబట్టి దానిని బేస్‌గా మీరు మీ యొక్క ఇమేజ్‌ను పెంచుకోవాలని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను. బిజెపి తరపున అభినందనలు తెలియజేస్తూ హౌస్‌లో మా యొక్క పూర్తి సహాయ సహకారాలు మీకు ఉంటాయని తెలియజేస్తూ, భగవంతుడు మీకు ఆయుష్షును ఆరోగ్యాన్ని అదే రకంగా నిర్ణయాత్మకమైన శక్తిని ఇవ్వాలని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

SRI ASADUDDIN OWAISI : Mr. Deputy Speaker Sir, I would like to congratulate you on my own behalf and on behalf of my party for adorning this distinguished position.

Sir, but the fact of the matter is, the way that the election for the post of Deputy Speaker was conducted did certainly invites some controversy. Sir, the post of Deputy Speaker is a Constitutional Post and unfotunately, election to the said post was conducted by way of a last minute decision and in a hurried manner. My opinion is, that the election should be declared much in advance and all opposition parties should be consulted and be taken into confidence while taking a decision on the issue. But, somehow, that exerise was not being done.

Sir, I know you personally and was able to interact with you at the time of DDRC meetings held for Ranga Reddy District. I know how much care do you take with regard to people's problems and implementation of various welfare schemes. Sir, I sincerely hope that you would

continue similar approach and would enable the Hon'ble Members various oppotunities to raise people's problems in this august House.

Sir, I once again congraulate you for being elected to the post of Deputy Speaker. Thank you for giving me this opportunity.

**శ్రీ నోముల నర్సింహయ్య:-** అధ్యక్షా, ఈరోజు తమరు ఉపాధ్యక్ష స్థానాన్ని అలంకరించడం మా పార్టీ తరఫున మీకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. ప్రత్యేకంగా ఈ సందర్భంగా ఒక మాట చెప్పక తప్పదు. మనం ఈసభలో చర్చించే ఏ విషయమైనా మనం రూపు దిద్దిన విధానాలు, ఆ విధానాలు ప్రజల మీద రిఫ్లెక్షన్ అవుతాయి. ఆ రిఫ్లక్షన్ వల్ల మనం ఏ విధంగా దానిని సరిచేసుకోవాలి అన్న ముఖ్యమైన అంశాన్ని మనం గమనించుకోవాలి. ఈ విషయం నేను చెప్పడం కాదు. రాజనీతి శాస్త్రజ్ఞులు అనేకమంది చెబుతున్న మాట. అందుకని ఈ సందర్భంగా తమరికి విజ్ఞప్తి చేస్తున్నాను. తమరు వ్యవసాయ కుటుంబం నుంచి వచ్చిన వారు. గ్రామీణ ప్రాంతం గురించి తెలిసిన వారు. అద్దం పెడితే తప్ప, ఇతరులు చెబితే తప్ప ఎవరి శరీర వెనుక భాగం వారికి తెలియదు. ప్రతి పక్షం వారు నిర్ణయాత్మకమైన విషయాలు తెలియజేసినప్పుడు తగిన విధంగా అవకాశం ఇవ్వాలని వాటిని పరిశీలన చేయడానికి ప్రభుత్వం వైపు తగు విధంగా చూడాలని చెప్పి చెప్పడం కోసం తగు చర్యలు తీసుకోవాలని, మీరు ఉన్నటువంటి స్థానానికి ఇంకా వన్నె తీసుకురావాలని కోరుకుంటున్నాను. ఈ ఉపాధ్యక్ష స్థానంలో మీరు ఇంకా ఎన్నో రకాలుగా మన్ననలు పొందాలని తెలియజేస్తూ మరొకసారి అభినందనలు తెలియజేస్తూ ముగిస్తున్నాను.

శ్రీ కె. చంద్రశేఖర రావు: - అధ్యక్షా, మన రాష్ట్రానికి అత్యున్నత ప్రజాస్వామ్య వేదికైన ఈ శాసన సభకు తమరు ఈ రోజు ఉపాధ్యక్షులుగా ఎన్నిక కావడం నా హర్షాన్ని వ్యక్తం చేస్తూ మిమ్ములను హృదయపూర్వకంగా అభినందిస్తున్నాను.

శ్రీ ఎన్. రఘువీరా రెడ్డి (మడకశిర) :- వారికి ఆ అవకాశం మీరే కలుగజేశారు.

శ్రీ కె. చంద్రశేఖర రావు: - 1985 నుంచి మీతో శాసన సభ్యునిగా కలసి పని చేసే అవకాశం లభించింది. మీ యొక్క స్ట్రెయిట్ ఫార్వార్డ్‌నెస్ ఏదైనా విషయాన్ని కుండ బద్దలు కొట్టినట్లు మాట్లాడే తత్వం, ఎంతో సన్నిహితంగా మెలిగిన నాకు అవగాహన అయిన విషయం. అయితే ఈ స్థానానికి వన్నె తెచ్చే విధంగా వెనుకబడిన తెలంగాణా ప్రాంతం నుంచి మీరు ఈ స్థానానికి రావడం చాలా సంతోషం. తెలంగాణా ప్రాంత సమస్యలు చర్చకు వచ్చినప్పుడు సరైన సమయం కేటాయిస్తారన్న ఆశాభావాన్ని వ్యక్తం చేస్తూ, మీరు మీ జీవితంలో ఉన్నత రాజకీయ శిఖరాలను అధిరోహించాలని వ్యక్తిగతంగా మరొకసారి ఆకాంక్షిస్తూ సెలవు తీసుకుంటున్నాను.

ఉ. 11.20

శ్రీ టి. దేవేందర్ గౌడ్:- అధ్యక్షా, ఈ శాసన సభకు ఉపాధ్యక్షులుగా ఎన్నుకోబడిన ఈ ప్రత్యేకమైన సందర్భంలో మిమ్ములను నేను అభినందిస్తున్నాను. అపారమైన రాజకీయ అనుభవం వుండి, గ్రామీణ ప్రాంతంలో గ్రామ సర్పంచ్‌గా మరియు మూడు సార్లు శాసన సభ్యుడిగా ఎన్నుకోబడిన తమరికి ఈ శాసన సభను ఏ విధంగా నడపాలన్న విషయాలన్నీ బాగా తెలుసు. ముఖ్యంగా మీరు డి.డిఆర్.సి. మీటింగ్‌లలో కానీ, ప్లానింగ్ బోర్డు మీటింగ్‌లలో కానీ, నిర్మొహమాటంగా, నిష్పక్షపాతంగా, రాజకీయాలకు అతీతంగా మాట్లాడే వారు. నేను ఛైర్మన్‌గా వున్నప్పుడు, జిల్లాపరిషత్‌లో వున్నప్పుడు కానీ , ఇప్పుడు కానీ తమరిని చూస్తూ వున్నాను. ఏదైనా సమయం వచ్చినప్పుడు తమరు అన్ని రాజకీయ పార్టీలను కలుపుకుని అవతలి వారికి కూడా సరైన సూచనలు ఇచ్చి ఏదైనా పొరపాటు ఉంటే ప్రభుత్వపరంగా కూడా కాదండీ అని అధికారులకు గట్టిగా చెప్పి ఆ విధంగా సమస్యను పరిష్కారం చేయడానికి ప్రయత్నం చేసిన సందర్భాలు చాలా చూశాము. ఈ శాసనసభ సమావేశాలు చాలా ముఖ్యమైనవి. లైవ్ టెలికాస్ట్ కూడా ఉన్నది. ఇక్కడ జరుగుతున్న ప్రతి విషయాన్ని ఈ రోజు లక్షలాది మంది చూస్తున్నారు. దానితోపాటుగా ఈ రాష్ట్రంలో, దేశంలోకూడా అనేక సంస్థలున్నాయి. ఇటు జిల్లా పరిషత్తులు, మండలాలు, మున్సిపాలిటీలు గ్రామ

పంచాయితీలు ఉన్నాయి. ప్రతి దగ్గర వారు మీటింగ్సు పెట్టుకోవడం, డెమోక్రటిక్ డిస్కషన్సు అన్నీ కూడా అక్కడ జరగడం, అవన్నీ చూస్తూ ఉంటారు. కనుక శాసనసభ ఏ విధంగా నడుపబడుతున్నది , ఎవరు ఏ విధంగా బిహేవ్ చేస్తున్నారు, ఏ విధంగా మాట్లాడుతున్నారు, శాసనసభాధ్యక్షులు ఏవిధంగా కంట్రోల్ చేస్తున్నారు, బిజినెస్‌ను ఏ విధంగా ముందుకు తీసుకువెళ్లడానికి ప్రయత్నం చేస్తున్నారనే అంశాలన్నింటినీ ప్రతి ఒక్కరూ చూస్తూ ఉంటారు. ఈ శాసనసభను ఆదర్శంగా తీసుకొని వాళ్లు బయట కూడా ఇదే విధమైన ధోరణిలో ప్రవర్తిస్తూ ఉంటారు. ఆ విధంగా మనం చాలా సందర్భాలలో చూశాము. అనేక సందర్భాలలో ఏదైనా గట్టిగా చెప్పినప్పుడు, శాసన సభలో మీరు మాట్లాడితే తప్పు లేదు, మేమిక్కడ మాట్లాడితే తప్పేమిటని కోట్ చేసిన సందర్భాలున్నాయి. వాటన్నిటినీ దృష్టిలో పెట్టుకొని మీరు ఈ శాసనసభను హుందాగా నడుపుతారని ఆశిస్తున్నాను. అదే విధంగా ఈ శాసనసభ ద్వారా మీ యొక్కపదవికి తప్పనిసరిగా వన్నె తెచ్చి భవిష్యత్తులో ఇంకా మంచి పేరు ఈ రాష్ట్రానికి మన జిల్లాకు ప్రత్యేకంగా తీసుకువస్తారని ఆశిస్తున్నాను. ఈ సభ గౌరవం పెంచడంలో మీ అనుభవం తప్పనిసరిగా తోడ్పడుతుందని నేను ఆశిస్తూ మరొకసారి మిమ్ములను వ్యక్తిగతంగా, అందరితరపున అభినందిస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ తుమ్మల నాగేశ్వరరావుః గౌరవ ముఖ్యమంత్రిగారు మీ సమర్థతను గుర్తించి చట్టసభల మీద ప్రజలకు చులకన భావం వచ్చే చర్చల పర్యవసానానికి ఫుల్‌స్టాప్ పెట్టడానికి మీ ఎన్నిక సరైన గుర్తింపును, కీర్తి ప్రతిష్టలను తీసుకురావడానికి ఉపయోగపడాలని ఈ పదవిని మీకు ఇచ్చారు. ఈ పదవి మీకు వన్నె తెచ్చే దానికంటే, మీరే ఈ పదవికి వన్నె తేవాలని మనస్పూర్తిగా అభినందిస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీమతి కె.పుష్పలీలః అధ్యక్షా, మొదట రంగారెడ్డి జిల్లా అభ్యర్థికి డిప్యూటి స్పీకర్ పదవి ఇచ్చినందుకు జిల్లా తరపున ముఖ్యమంత్రిగారికి కృతజ్ఞతలు తెలియచేస్తున్నాను. అలాగే మా జిల్లా తరపు నుండి రాజకీయ అనుభవం ఉన్న మీలాంటి వారికి డిప్యూటీ స్పీకర్ హోదాను కలిగించి గౌరవ ప్రదమైన స్థానాన్ని కలిగించినందులకు , మీరు ఈ స్థానాన్ని అధిరోహించినందుకు మనస్పూర్తిగా అభినందనలు తెలియచేస్తున్నాను. రాజకీయాలలో మేము కొత్త వాళ్లమైనా మాకు సంబంధించినంత వరకు సలహాలు సూచనలు అందిస్తూ , జిల్లాలలో ఉన్న సమస్యలు అనేకం వచ్చినప్పుడు జిల్లా మంత్రులుగా ఉన్నప్పుడు కాని, శాసనసభ్యులుగా ఉన్నప్పుడు కాని సూటిగా మాట్లాడి అధికారులను నిలదీసి ఆ పని పట్ల అందులో జరుగుతున్న లోపాలను చూపించి వారు సరిగ్గా పనిచేసేటట్లు చేసిన ఘనత మీకు దక్కింది. మాకు రాజకీయ అనుభవం లేకపోయినా మరి చిన్న తనంలోనే ముఖ్యమంత్రిగారి ఆశీర్వాదంతో, జిల్లా మంత్రిగారి ఆశీర్వాదంతో నేను కూడా జిల్లా మంత్రిగా అధికారాలు చేపట్టి జిల్లాలో నాకు తోచినంత వరకు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాను. ఇంకా ఎన్నో మంచి కార్యక్రమాలను చేపట్టాలనే దృక్పథంతో ఉన్న వాళ్లము. శాసనసభ్యురాలిగా అందరి తరపున ముఖ్యంగా జనాభాలో సగం ఉన్న మా మహిళలకు ఇచ్చే అధికారాలు కాని , వాటి పట్ల మాకు చూపించే గౌరవం ఏదైనా కల్పించగలిగితే ముందు మాకు అసెంబ్లీలో కల్పించాలని కోరుతున్నాను. అసెంబ్లీలో మహిళల సమస్యల పట్ల మాట్లాడడానికి ప్రత్యేకంగా శ్రద్ధ చూపించే మాకు అవకాశాలు కల్పించాలని మా మహిళా సభ్యురాళ్లందరి తరపున ప్రత్యేకంగా మీకు మనవి చేసుకుంటూ మిమ్ములను మరొకసారి అభినందిస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ డి.ఎస్.రెడ్యానాయక్ః అధ్యక్షా, ఈ శాసనసభకు డిప్యూటీ స్పీకర్‌గా ఎన్నికైనందుకు మా కాంగ్రెసు పార్టీ తరపు నుండి హృదయ పూర్వక అభినందనలు తెలియచేస్తున్నాను. ఇప్పుడే మా నాయకులు రాజశేఖర్ రెడ్డిగారు చెప్పినట్లుగా మేము గత రెండు సంవత్సరాల నుండి పిటిషన్సు ఇస్తున్నా దాని మీద ఏమి చర్య లేదు. ఉదాహరణకు జీరో అవర్‌లో ప్రస్తావిస్తున్నాము కాని అవి ఏమైతున్నాయో అర్థం కావడం లేదు. మాకు జవాబులు రావడం లేదు. అందుచేత అవి ఒకసారి పరిశీలించండి. ఇలాంటివి చాలా విషయాలున్నాయి. నాకు తెలిసినంత వరకు మీమీద పూర్తి విశ్వాసం ఉన్నది. మీరు మంచి హృదయం కలవారు. అపోజిషన్ ఎమ్.ఎల్.ఎ.లను దృష్టిలో పెట్టుకోండి. అధికారపక్షంలో ఉన్న వారికి ఎలాగైనా పనులు అవుతాయి. మా పనులు జరగాలి కాబట్టి ఈ వేదికను వాడుకుంటూ ఉంటాము. మాకు కూడా ఎక్కువ అవకాశాలు ఇచ్చి తద్వారా మా సమస్యలు, మా

ప్రజా సమస్యలు పరిష్కరించుకునే అవకాశం ఇవ్వాలని మిమ్ములను కోరుతూ, మరొక సారి మిమ్ములను అభినందిస్తూ సెలవు తీసుకుంటున్నాను.

డా. ఎ. చంద్రశేఖర్ (వికారాబాద్) :- అధ్యక్షా, ఈ రోజు ఈ శాసన సభ డెప్యూటీ స్పీకర్‌గా పదవీ బాధ్యతలు చేపట్టిన సందర్భంగా మిమ్ములను హృదయపూర్వకంగా అభినందిస్తున్నాను. ఈ అవకాశాన్ని తమరికి కల్పించే విధంగా కృషి చేసిన దేవేందర్‌గౌడ్‌గారికి, అదే విధంగా మంచి వ్యక్తికి, రాజకీయంగా అపారమైన అనుభవం వున్న వ్యక్తికి ఈ స్థానాన్ని కల్పించినందులకు ముఖ్యమంత్రిగారికి మా రంగారెడ్డి జిల్లా తరపున ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. ఒక్కసారి ఆలోచన చేస్తే తమరు సర్పంచ్ స్థాయి నుంచి అదే విధంగా సమితి ప్రెసిడెంట్ స్థాయి నుంచి మరియు 1985వ సంవత్సరం నుంచి శాసన సభ్యుడిగ అపారమైన అనుభవం వుండి ఈ వెనుకబడిన ప్రాంతానికి ప్రాతినిధ్యం వహిస్తూ, ముఖ్యంగా రైతు కుటుంబం నుంచి వచ్చిన నాయకుడిగా రైతుల, రైతు కూలీల సమస్యలను ఈ శాసన సభలో ప్రభావితం చేసి వారికి మేలు జరిగే విధంగా ఆ యాంగిల్‌లో కృషి చేస్తారని కోరుకుంటున్నాను.

ఉ. 11.30

1985 నుండి నేటివరకు, గత నాలుగు పర్యాయాలుగా తమరు, నేను ఈ శాసనసభలో కలసిమెలిసి వుంటున్నాము. మీ యొక్క గుణగణాలు, పేదప్రజానీకానికి సేవ చేయాలనే తపన, పేద ప్రజానీకానికి తాము చేస్తున్న సేవ తమకు ఆశీర్వాదంగా వుంటాయని నేను భావిస్తున్నాను. పేదల ఆశీర్వాదాలే తమకు మార్గదర్శకంగా వుంటాయి. మిమ్ములను హృదయపూర్వకంగా అభినందిస్తున్నాను. భగవంతుడు తమకు ఆయురారోగ్యాలను కల్పించాలని, ఈ పదవిలోనే కాకుండా ఇంకా ఉన్నత పదవులను తమరు అధిరోహించాలని భగవంతుని కోరుతున్నాను. గతంలో ఈ పదవిని స్వీకరించిన డెప్యూటీ స్పీకర్స్‌కంటే భిన్నంగా, ప్రత్యేకత వహించి ఈ పదవికి వన్నె, వాసి తేవాలని రంగారెడ్డి జిల్లా వాసులందరి తరఫున కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

డా. డి. శివరాం : అధ్యక్షా, తమరు ఉన్నత స్థానాన్ని అలంకరించినందుకు బ్యాక్ బెంచెస్ వారి తరఫున హృదయపూర్వక అభినందనలు తెలియజేస్తున్నాను. అధ్యక్షా, తమకు తెలుసు. తమకున్న అపార అనుభవంతో ముందున్న పెద్దలకే కాకుండా, బ్యాక్ బెంచెస్ వారికి కూడా డిబేట్స్‌లో కానీయండి, తీర్మానాల విషయంలో కానీయండి, జీరో అవర్‌లో కానీయండి, పిటిషన్స్ సందర్భంగా కానీయండి తగు ప్రాధాన్యత యివ్వవలసిందిగా కోరుతున్నాను. మీ మీద మాకు ఆ ఆశ వుంది. నిన్నటి దాకా మీరు కూడా యిక్కడే కూర్చున్నారు. తమరు పిటిషన్స్ కమిటీకి, ప్రివిలేజెస్ కమిటీకి చైర్మన్‌గా కూడా వుంటారు కనుక, మా ప్రివిలేజెస్ కాపాడతారని ఆశిస్తున్నాను. మిమ్ములను మేమందరం ఏకగ్రీవంగా ఎన్నుకున్నాము. మీ పేరు ప్రతిపాదించిన ముఖ్యమంత్రిగారికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. ఆఖరి బెంచెస్ వారికి తగు ప్రాధాన్యత యివ్వవలసిందిగా మరొకసారి కోరుతూ, తమరిని మరొకసారి అభినందిస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ పల్లె రఘునాథరెడ్డి (నల్లమడ) : అధ్యక్షా, పరిగి నియోజకవర్గ శాసనసభ్యులైన మీరు అత్యున్నతమైన డెప్యూటీ స్పీకర్ పదవిని చేపట్టిన శుభ సందర్భంలో హృదయపూర్వకంగా అభినందిస్తున్నాను. సామాన్య రైతు కుటుంబంలో జన్మించిన మీరు కృషితో, పట్టుదలతో, కర్తవ్య పరాయణతతో, కార్యదీక్షతో, దీక్షాదక్షతలతో, చిత్తశుద్ధితో కృషిచేసి సామాన్య సర్పంచ్ స్థాయి నుంచి డెప్యూటీ స్పీకర్ స్థాయికి ఎదిగారని గుర్తు చేస్తున్నాను. 18 సంవత్సరాల చిన్న వయసులోనే పరిగి సర్పంచ్ పదవిని చేపట్టిన ఘనత తమది. రంగారెడ్డి జిల్లాలోని పంచాయతీ సమితి ఉపాధ్యక్షునిగా, జిల్లా పార్టీ ప్రధాన కార్యదర్శిగా, ఆగ్రో యిండస్ట్రీస్ సభ్యునిగా, టిటిడి సభ్యునిగా, ఎపియస్‌యఫ్‌సి చైర్మన్‌గా తమరు వున్నారు. పరిగి శాసనసభ్యునిగా శాసనసభలో ప్రాతినిధ్యం వహిస్తూ పేద ప్రజలకు చేసిన సేవ అపారమైనది, మరువలేనిది. మీ ఉన్నతమైన గుణాలు శాసనసభ్యులకు ఆదర్శంగా నిలవాలని,

మీ ముక్కుసూటి మనస్తత్వం, కలుపుగోలుతనంతో ఈయొక్క డెప్యూటీ స్పీకర్ పదవికి వన్నె తేవాలని, భగవంతుడు అందుకు తగిన శక్తిసామర్థ్యాలను తమకు ప్రసాదించాలని కోరుకుంటున్నాను. తమరిని మరొకసారి అభినందిస్తూ సెలవు తీసుకుంటున్నాను.

డా. వై.యస్. రాజశేఖరరెడ్డి: అధ్యక్షా, ఈరోజు ఉదయం, డెప్యూటీ స్పీకర్ ఎన్నిక తరువాత జరిగే అభినందన కార్యక్రమాన్ని 11.30 గంటలకు ముగించి ఇండియా సిమెంట్స్ యిస్యూని మొదటి కాల్ అటెన్షన్‌గా తీసుకుంటామని స్పీకర్ గారు చైర్ నుండి హామీ యివ్వడం జరిగింది. ఐదు నిముషాలు అటూ యిటూగా మాట నిలబెట్టవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ కె. సుబ్బారాయుడు: అధ్యక్షా, ఈరోజు తమరు డెప్యూటీ స్పీకర్ పదవీ బాధ్యతలను చేపట్టినందుకు, హృదయపూర్వకంగా అభినందిస్తున్నాను. మన రాష్ట్ర శాసనసభ పవిత్ర స్థలం . అధ్యక్ష పదవికి అత్యంత ఉన్నత స్థానం, అత్యధిక ప్రాచుర్యం వుంది. అత్యంత పవిత్రమైన, ప్రతిష్టాత్మకమైన స్థానాన్ని అధిష్టించిన మీకు నా అభినందనలు తెలియజేస్తున్నాను. గతంలో ప్రజా కార్యక్రమాలను నిర్వహించడంలో మీకున్న అపారమైన అనుభవం మేరకు , గ్రామ స్థాయి నుండి ప్రజల అవసరాలు ఏమిటనేది తమకు అవగాహన వుండడం వల్లను, గతం నుండి తమకున్న అపారమైన అనుభవాన్ని క్రోడీకరించి డెప్యూటీ స్పీకర్‌గా తాము ఈ పదవిని మరింత ఉన్నత స్థాయికి తీసుకుపోతారని ఆశిస్తున్నాను. ఈ స్థానానికి వన్నె తెస్తారనే నమ్మకం నాకుంది. అందరూ తమకు పరిపూర్ణంగా సహకరించాలని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ కె. జానారెడ్డి (చలకుర్తి) : అధ్యక్షా, డెప్యూటీ స్పీకర్‌గా తాము ఎన్నిక అయినందుకు నేను అభినందిస్తున్నాను. ప్రత్యేకంగా, మీకు నాకు ఉన్న సన్నిహిత సంబంధంతో, వ్యక్తిగతంగా చాలా సంతోషిస్తున్నాను. 1983 నుండి ఇప్పటివరకు మనం ఎంతో అన్యోన్యంగా వుంటూ వున్న సంగతి గుర్తు చేస్తున్నాను. 1983 నుండి 1989 వరకు మీకు, నాకు ఉన్న సహచర్యం చాలామందికి తెలియకపోవచ్చు. ఆనాటి చనువుతో నేను మీకు ఒక సలహా యివ్వదలచాను. సభ్యులందరు ఆశించినట్లు తాము సభను సమర్థవంతంగా నడపడం, సభ్యులందరి మన్ననలను పొంది ఆదర్శవంతమైన ఉపసభాపతిగా పేరు తెచ్చుకోవాలని ఆశిస్తూ, శుభాకాంక్షలు తెలియజేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ వై. రామకృష్ణుడు: అధ్యక్షా, 11 వ శాసనసభకు ఉపసభాపతిగా సభ అంతా ఏకగ్రీవంగా మిమ్ములను ఎన్నుకున్నందుకు హృదయపూర్వకంగా అభినందనలు తెలియజేస్తున్నాను. మూడు పర్యాయాలు ఈ శాసనసభ్యునిగా ఎన్నికై, సీనియర్ శాసనసభ్యునిగా మీరు వుండడం, అదే విధంగా శాసనసభ జరుగుతున్నప్పుడు ఆ పని తీరు పట్ల, రూల్స్ , రెగ్యులేషన్స్, సాంప్రదాయాల పట్ల తమకు మంచి అవగాహన వుంది. ఎట్టి పరిస్థితుల్లోను సమయపాలన, సాంప్రదాయాలను కాపాడడం, రూల్స్, రెగ్యులేషన్స్ పరిధిలో సభ నడుపుకోవడం అనేది చాలా ప్రధాన విషయం అధ్యక్షా.

ఉ.11.40

అంచేత, క్రింద నుండి చూసే వాళ్లకు ఛైర్ చాల సింపుల్‌గా లేకపోతే చాల ఈజీ పనిగా కనిపిస్తుంది. కాని శాసనసభను నడిపించడంలో ఆ ఛైర్ చాల ప్రాధాన్యతను కలిగి ఉంటుంది. ఈ రోజుల్లో ప్రతి చిన్న విషయాన్ని రాజకీయాలు చేస్తున్న సందర్భంలో రాజకీయాలకు ఎక్కువగా సమయం కేటాయించకుండా ప్రజల యొక్క విషయాల పట్ల , అదే విధంగా రాష్ట్రం

యొక్క సమస్యల పట్ల ఎక్కువగా దృష్టి సారించి, చర్చించే విధంగా సమయాన్ని కేటాయించవలసిందిగా తమరిని కోరుతున్నాను. ఆ విధంగా మనం చేసుకున్నట్లయితే సమయం వృథా కాకుండా మనం సమస్యల పట్ల ఎక్కువగా దృష్టి కేంద్రీకరించడానికి వీలవుతుంది. కాబట్టి మీకు ఉన్న అనుభవాన్ని ఉపయోగించి, ఈ శాసనసభలో అందరికీ, రూలింగ్ పార్టీ అనే కాకుండా, అపోజిషన్ పార్టీ అని కాకుండా, బ్యాంక్ బెంచెస్ అని కాకుండా ప్రపోర్షనేట్‌గా టైమింగ్స్ ఇచ్చి శాసనసభను సమర్థవంతంగా నడిపించగలరనే ఆశాభావాన్ని వ్యక్తం చేస్తూ, ఈ పదకొండవ శాసనసభకు డిప్యూటీస్పీకర్‌గా ఎన్నికైనందుకు మరొక్కసారి నా హృదయపూర్వక అభినందనలు తెలియచేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ : పదకొండవ శాసనసభకు నన్ను డిప్యూటీ స్పీకర్‌గా ఏకగ్రీవంగా ఎన్నుకొన్నందుకు గౌ.ముఖ్యమంత్రిగారికి, గౌరవ ప్రతిపక్షనాయకులు రాజశేఖర్‌రెడ్డిగారికి, ఇంద్రసేనారెడ్డిగారికి, పెద్దలందరికీ, ప్రతి ఒక్క శాసనసభ్యుడికి మన:స్ఫూర్తిగా కృతజ్ఞతలు తెలియచేసుకుంటున్నాను. మీరు చెప్పిన విషయాలన్నింటిని దృష్టిలో పెట్టుకొని, పార్టీలకతీతంగా ఈ సభను నిర్వహించడానికి మీ అందరి సహకారం తీసుకొంటాను. ఈ రోజున మీరు నా మీద చూపినటువంటి ఆదారాభిమానాన్ని నేను ఎప్పుడూ మరచిపోను. ఈ సభ యొక్క హుందాతనాన్ని నిలబెట్టడంలో మీరు ఇచ్చిన సూచనల్ని తు.చ. తప్పకుండా పరిగణనలోకి తీసుకుంటాను. మీ అందరి సహకారంతో తప్పకుండా ఈ సభను హుందాతనంగా నిర్వర్తించగలనని చెపుతూ, మరొక్కసారి మన:స్ఫూర్తిగా మీ అందరికీ కృతజ్ఞతలు తెలియచేసుకుంటూ సెలవు తీసుకుంటున్నాను.

## ప్రభుత్వ దృష్టికి తీసుకురాబడిన అత్యవసర ప్రజా ప్రాముఖ్యం గల విషయం
## ఇండియా సిమెంట్స్ లిమిటెడ్‌కు అమ్మకపు పన్ను మరియు తదితర మినహాయింపుల గురించి

శ్రీ కె. విద్యాధరరావు : అధ్యక్షా, మేడమ్ స్పీకర్ అనుమతి మేరకు ఇదే విషయంపై 304 క్రింద ఇచ్చిన స్టేట్‌మెంట్‌నే ఈ కాల్ అటెన్షన్‌కు సంబంధించి అదే స్టేట్‌మెంట్ చేసేందుకు అనుమతించవలసిందిగా కోరుతున్నాను.

M/s India Cement Ltd. has three cement units at Chilamkur and Yerraguntla in Cuddapah District and Vishnupuram in Nalgonda district. The total installed capacity in these units is 3.88 MMT per annum. In addition, the company also has two subsidiary cement units viz., Visakha Cement Industries Ltd., at Malkapur in Ranga Reddy District and Sri Vishnu Cements Ltd., at Seethapuram in Nalgonda District. The installed capacity of these two units is 2.30 MMT per annum. The Government has not sanctioned any incentives to the units located at Vishnupuram, Seethapuram and Chilamkur after they were taken over by India Cements. M/s Visakha Cement Industries, a unit taken over by India Cements Ltd., has been sanctioned eligible incentives under Target-2000 scheme. In respect of Yerraguntla unit, Cuddapah District, sales tax benefit under the provisions of Target-2000 scheme was extended, with a ceiling of Rs.200 crores. Deferment of sales tax was allowed and other benefits were not extended.

M/s India Cements Limited (ICL) had, through their letter dated 23.12.1998, requested the State Government to extend Industrial Incentives for investment of Rs.200 crores made in the Yerraguntla unit of Cement Corporation of India (CCI). In particular, they have requested for extending the concessions of sales tax deferment for fourteen years and rebate in the electricity charges as applicable for new investment under the State Government Target-2000 incentive scheme, treating the unit as a new unit.

The Yerraguntla unit of Cement Corporation of India was a public sector unit situated in the industrially backward district of Cuddapah. CCI became sick and was registered with the Board of Industrial and Financial Reconstruction in the year 1996. CCI requested BIFR for granting permission

for sale of Yerraguntla unit with expansion to ICL. ICL acquired the CCI unit at Yerraguntla, Cuddapah with the consent of BIFR.

The Yerraguntla Unit was revived by the purchase of the factory by ICL for Rs.200 crores, thus safeguarding the livelihood of about 900 workers of CCI. The BIFR noted in its order that**:**

" As per the terms and conditions of the memorandum duly accepted by M/s India Cements Ltd., all employees on the rolls of CCIL at Yerraguntla will be transferred to M/s ICL, on existing terms and conditions without any break in service and retrenchment. "

The State Government has, in the past given sales tax incentives to existing units. The Government in the past granted sales tax incentives to other companies' viz., Voltas Ltd., (20.01.1994, 18.08.1995), Nagarjuna Fertilisers and Chemicals Ltd., (04.07.1994), Andhra Cements Ltd., (04.06.2001), Allwyn Nissan Ltd., (03.01.1986, 26.12.1987) and Rayalaseema Paper Mills Ltd., (06.07.1996). The Government has taken decisions in each of the precedent cases based on merits of each case independently.

Under para 6.06 of G.O.Ms.N.108, Industries & Commerce (IP) Department, dated: 20th May, 1996 (Target 2000 Scheme), Government may consider special package of incentives:

**"Special Incentives for Mega Projects / Pioneer Projects:**

For Mega Pojects, with investment exceeding Rs.100 crores Government may consider Special Package of Incentives, on a case to case basis, based on the gestation period of projects, pioneer nature of projects, locational aspects, state of the art technology, profitability, scope for ancillaries etc. **"**

The matter was placed before the State Investment Promotion Board and the SIPB accepted the request of M/s India Cements Ltd., Yerraguntla, Cuddapah district for extending the sales tax benefit under the provisions of Target-2000 scheme, with a ceiling of Rs.200 crores. Deferment of sales tax was allowed and other benefits were not extended.

The important consideration was that a sick unit was taken over and turned around by bringing in fresh investments during the validity period of Target-2000 scheme. SIPB took the decision regarding the sales tax deferment in order to ensure the viability of this unit.

Through this Government Order, sales tax deferment is made applicable only to the sales of the Yerraguntla unit of India Cements Ltd.

Writ Petition No.25154 of 2001 was filed in the Hon'ble High Court of Andhra Pradesh as public interest litigation, challenging the Government Order. The Writ Petition came up before the Division Bench and was dismissed on 12th December, 2001. The judgement of the Division bench of the Hon'ble High Court **inter alia** observes:

ఓ.11.50

"In our opinion, the decision taken by the Government is perfectly in order. A reading of G.O.Ms.No.540 dated 30.10.2001 would go to show that by extending the incentives of Sales Tax to the 3rd respondent Cement unit, the Government has protected the livelihood of 900 workmen who were jobless because of the closure of the industry by the previous owner ie., CCI. The decision taken by the Government, in our considered opinion, is in the line of socio-economic development in the State. No mala fides can be attributed to the State Government in passing the impugned G.O.Ms.No.540 dated 30.10.2001, which, in our opinion, has been passed in the interests of the workers and the development of industries in the State and also with a view to earning further revenues to the State."

(Sri M.V. Krishna Rao in the Chair)

This clearly vindicates the stand of the State Goverrnment.

CHAIRMAN: Today, we have to adjourn the House at 1.30 PM sharp because most of the Members are going to leave to their native places. Therefore, I request every Member to co-operate.

శ్రీ డి. శ్రీనివాస్ :- అధ్యక్షా, మరి నా అదృష్టమో దురదృష్టమో గాని, మా పార్టీ నుంచి డిస్కషనుకు నాకెప్పుడు అవకాశం వచ్చినా హౌసు అడ్జర్ను చేయడం గురించే చెప్పడం జరుగుతుంది.

అధ్యక్షా, సబ్జెక్టులోకి వస్తే, గౌరవ మంత్రి గారు చాలా చక్కని స్టేట్మెంటు చదివి వినిపించారు. ఆఅ, ఎబిసిడి అంటూ పిల్లలకు నేర్పించినట్లు ఆ రకంగా చెప్పారు. అధ్యక్షా, ఇండస్ట్రీస్ డిపార్టుమెంటు అనేది ఒకటి ఈ రాష్ట్ర ప్రభుత్వంలో ఉంది. మన రాష్ట్రంలోనే కాదు, ఏ రాష్ట్రంలోనైనా ఇన్సెంటివ్సు ఇస్తారు. కేంద్రమూ ఇస్తుంది. రాష్ట్రాలూ ఇస్తాయి. అయితే వాటికి కొన్ని రూల్సు పెట్టుకుంటారు. కొన్ని పరిధులు పెట్టుకుంటారు. ఇండస్ట్రియల్ ప్రమోషనులో సాధ్యమైనంత వరకూ ఇండస్ట్రియలైజ్ కావడమే కాకుండా కన్స్యూమర్కు బెనిఫిట్ అయ్యే విధంగాను, ఎంప్లాయిమెంటు ఓరియెంటేషనును దృష్టిలో పెట్టుకుని, బ్యాక్వర్డు ఏరియాస్లో స్థాపించడానికి ఇండస్ట్రీస్కు ఇన్సెంటివ్సు ఇస్తూ వుంటారు.

వివిధ రకాలైన ఇన్సెంటివ్సు ఉంటాయి. ఎలక్ట్రిసిటీ, టాక్సెస్ వంటివి. అయితే, అధ్యక్షా, ఎర్రగుంట్ల ఇండియా సిమెంట్సు లిమిటెడ్ అనేది అటువంటి, ఇటువంటి ఇండస్ట్రీ కాదు. It is one of the cement industries in the country. ఈ ఇండియా సిమెంట్సు వాళ్లు కేవలం ఎర్రగుంట్ల సిసిఐ యూనిట్నే కాకుండా ఈ రాష్ట్రంలో స్థానికంగా పెట్టిన రాశి సిమెంటును కొన్నారు. విష్ణు సిమెంటు, విశాఖ సిమెంటు వీటిసన్నింటినీ ఇండియా సిమెంటుకు అప్పగించడం జరిగింది. అంటే ఒకరకంగా మనం మోనోపలీని ఎంకరేజ్ చేస్తున్నాం. ఈ మోనోపలీ కంపెనీలన్నీ సిమెంటు ధరల విషయంలో ఒక అండర్స్టాండింగుకు వస్తూ వుంటాయి. అపుడు సిమెంటు ధరలు బస్తాకి రూ.150 నుంచి రూ.170 వరకూ పోతున్నాయి. వాళ్ల మధ్య డిఫరెన్సులు వచ్చినపుడు రూ.90 నుంచి రూ.110 వరకూ ఉంటాయి. It is a very clear indication.

ఈరోజు ఇండియా సిమెంట్సును తీసుకుంటే, అది ఈరోజు 4 మిలియన్ టన్నుల కెపాసిటీ నుంచి 10 మిలియన్ టన్నులకు పెంచుకున్నారు. ఇది వాస్తవమా కాదా? ఈ ఇన్సెంటివ్సు ఇచ్చే దానిలో టార్గెట్ 2000 అని జీఓఎంఎస్ 108 ద్వారా ఒక స్కీము పెట్టారు. అలా టార్గెట్ 2000 అని స్కీము పెట్టినపుడు దానిని ఎవరూ తప్పు పట్టలేదు. దానిలో కొన్ని లిమిటేషన్సు పెట్టారు. ఎవరికి ఇవ్వాలి, ఎవరికి ఇవ్వకూడదు అనేది పెట్టారు. అది 15 నవంబరు, 1995 తర్వాత స్టార్టు అయిన ఇండస్ట్రీస్. 31 మార్చి, 2000 వరకూ వాలిడిటీ కలిగి వుంటుంది ఈ టార్గెట్ 2000. అయితే మార్చి 31 మార్చి 2000 లోపల ప్రొడక్షనుకు రాని యూనిట్సు ఉన్నాయి. పైప్లైను యూనిట్సున్నాయి. ఇండస్ట్రీస్ ఆల్రెడీ ఇన్ఫ్రాస్ట్రక్చరు చేసుకుని ప్రొడక్షనుకు దగ్గరకు వచ్చిన వాటికి ఎక్స్పాన్షను కొరకు వారికి ఇవ్వడం జరిగింది. ఇది మార్చి 2000 వరకు. ఈ పరిధిలో వుండే ఎక్స్పాన్షనుకు పోయిన యూనిట్సు కాస్ట్ ఆఫ్ ఇండస్ట్రీస్ మీద 25 శాతం కంటే ఎక్కువ ఎక్స్పాన్షనుకు పోయిన వాటికి బెనిఫిట్సు కన్సిడర్ చేయడం జరిగింది. ఆ తర్వాత జీఓఎంఎస్ 9, తేది. 5.1.2000. దీనిలో పేరాగ్రాఫ్ 4 చూస్తే, Government after detailed and careful review of the industrial scenario in the State and also the overall impact of various incentive schemes implemented in the State hitherto and keeping in view the Government of India's advice to do away with all tax based incentives worked out a draft new industrial policy with greater emphasis on provision of quality infrastructure coupled with the policy of gradual phasing out of subsidies and creating right industrial environment in the State to make the State of Andhra Pradesh an attractive destination for both foreign and domestic industries. This is very clear to do away with the tax benefits.

ఇన్సెంటివ్సు జీఓ 540 ద్వారా ఇచ్చామని మంత్రి గారు చెప్పారు. నేను ఒక విషయం సభ దృష్టికి తెస్తున్నాను. అధ్యక్షా, కాంగ్రెసు ప్రభుత్వ హయాములో అన్ని మినీ ప్లాంట్సుకీ, pick and chose అని కాకుండా ఇబ్బందుల్లో ఉండే వాటికి, పెద్ద ఇండస్ట్రీస్‌తో పోటీ చేసే పరిస్థితి లేని ఇండస్ట్రీస్‌కి, రేట్ కంట్రోల్ చేసుకోడానికే కాకుండా, ఎగ్జిస్టెన్సు కొరకు అన్ని మినీ ప్లాంట్సుకూ కలిపి రూ.4 కోట్లు బెనిఫిట్ 50 శాతం బెనిఫిట్ ఇస్తే దానికి ఎంత గందరగోళం చేశారంటే, ఇదే హౌసులో -- హౌస్ ప్రొసీడింగ్సు చూడండి అధ్యక్షా.

" ఇప్పుడు ఈ ముఖ్యమంత్రి గారు అసెంబ్లీ బిల్డింగును కూడా తాకట్టు పెట్టే పరిస్థితిలో ఉన్నారు. రాష్ట్రాన్ని లూటీ చేస్తున్నారు. దివాళా తీయిస్తున్నారు. జుడీషియల్ ఎంక్వయిరీ వేయించండి తప్పెవరిదో తెలిసిపోతుంది. " ఇవి ఎవరి మాటలో కాదు, ఈనాడు ముఖ్యమంత్రిగా ఉన్నవారే ఆనాడు ప్రతిపక్షంలో ఉండి మాట్లాడిన మాటలివి. " 7 జీఓలు ఇష్యూ చేశారు మినిస్టరు గారు. వారి సమాధానంలో 4 జీఓలే చెప్పారు. ఇంకా 3 జీఓలు మిస్ అయ్యాయి. ఈ విధంగా జీఓలు ఇచ్చుకుంటూ పోతే బాపిరాజు గారికి మీసాలకు నూనె కూడా దొరకదు. "

శ్రీ కె. విద్యాధరరావు :- అధ్యక్షా, గౌరవ ముఖ్యమంత్రి గారు కోట్ చేశారని చెబుతున్నారు. ఆ 7 జీఓలు దేనికోసం ఇచ్చారో చెప్పమనండి. Let the people be reminded what those GOs are? వ్యాపారస్థులకు, సారా సీసాలకు వాళ్ళ ఇచ్చింది. అందులో ఒక్క పరిశ్రమకు ప్రోత్సాహం ఇచ్చినట్లు అందులో ఉందేమో చూడండి.

మ . 12 . 00

శ్రీ డి శ్రీనివాస్ : నేను ఇంకా మాట్లాడుతూనే ఉన్నాను . Is it proper for the Minister to interfere like this? బాపిరాజుగారి మీసాలకు నూనె కూడా దొరకదు . ఆ పరిస్థితి వస్తుంది . ఈ జివోలు ఒకసారి చూస్తే, మొన్న సుధాకర రావుగారు ఒక మాట అన్నారు . కోళ్లు తినేవాళ్లు పోతే, గొర్రెలు తినే వాళ్లు వచ్చారు . ఈరోజు గొర్రెలు తినేవాళ్లు పోయి బర్రెలు తినేవాళ్లు వచ్చే పరిస్థితి వస్తుందని ముఖ్యమంత్రిగారు అన్నారు . మేము నెల్లాము వాళ్లు వచ్చారు . మాపని కోళ్లు , గొర్రెలు ఐపోయింది . బర్రెలు తినే ప్రభుత్వం వచ్చిందనే మాట ముఖమంత్రిగారు ఆనాడు అన్నది గుర్తుచేస్తున్నాను . మీరు కావాలంటే, దమ్ముంటే బయటకు రండి ప్రజావేదిక మీద చర్చిద్దాము . వారికి పూర్తి హక్కు ఉంది అన్నారు . ఈరోజు ఈ జివో ఇష్యూ చేశారు . దీనిని గట్టిగా సమర్థించుకున్నారు . జి వో 540 లో వైస్ ఛైర్మన్ అండ్ ఎం డి ఈ ఇన్సెంటివ్స్ కొరకు, ట్యాక్స్ డిఫర్‌మెంట్ కొరకు, అదర్ కన్సెషన్స్ కోసం అడిగారు . The matter has been referred to the Commissioner of Industries and in his reply he reported that M/s. India Cements Limited has acquired the unit of Cement Corporation of India at Yerraguntla, Cuddapah district through BIFR by investing Rs. 200.00 crores, and revived the unit. New promoters are not eligible for incentives under Target 2000 scheme as the assets owned by them are second-hand. ఇది ఎవరు అంటారు అధ్యక్షా, ఇండస్ట్రీస్ కమీషనరు గారు . The Revenue Deartment also stated that the unit is not eligible for incentives. ఇంత క్లియర్‌గా రెవిన్యూ, ఇండస్ట్రీస్ డిపార్ట్‌మెంట్స్ బ్లంట్‌గా రిజెక్ట్ చేసిన తరువాత ఆర్డర్స్ ఇచ్చారు . ఇవ్వడమే కాకుండా దీంట్లో ఏమన్నారు అంటే India Cements Limited have invested Rs.200.00 crores for taking over and re-starting of the unit. As stated by the company they have paid statutory dues to the Government. It is obligatory. It is not a big favour. By virtue of the take-over, employment of about 900 workers of Cement Corporation of India was also protected. ఇట్లా ఎన్ని ఇండస్ట్రీస్ ఉన్నాయి ? జాబితా తెప్పించండి పరిశీలించుదాము . The views

expressed by the Commissioner of Industries and Revenue Department are not fully applicable in the case. అనే మాట అనడం ఎంతవరకు సమంజసం ? Government after careful consideration of the merit of the proposal and in recognition of the substantial investment made by the India Cements Limited at Yerraguntla unit, similar concession was extended to specific industries as the case may be. The Government hereby order to extend the incentives of sales tax to the cement unit M/s. India Cements Limited at Yerraguntla, Cuddapah district subject to the following: Sales tax deferment shall be applicable to the said Yerraguntla unit under the Target 2000 scheme. When the Department itself has said that it does not fall under Target 2000 scheme అన్న తరువాత కూడా order under Target 2000 scheme subject to the ceiling of Rs.200.00 crores investment made in the unit by the India Cements Limited, deferment shall be interest free 14 సంవత్సరాలకు ఇది ఇచ్చి చివరలో జి వో ఎంఎస్ నెం . 108, ఇండస్ట్రీస్ అండ్ కామర్స్, 20 . 5 . 96 shall stand modified in its application to the said Cement Unit at Yerraguntla, Cuddapah district. What does this imply? నాకు తెలియక అడుగుతాను . దీని అర్థం ఏమిటి ? మీరు రూల్స్ రిలాక్స్ చేశారు . మీరు తీసిన జి వోకు ఎగ్జంప్షన్ చేశారు . తరువాత జి వో నెం . 9 భారతప్రభుత్వం ఇనస్ట్రక్షన్స్ ప్రకారం ఇవ్వడానికి వీలులేదు . పాతవాటికి ఇవ్వడానికి వీలులేదని కొత్త రూల్స్ పెట్టుకున్నాము . కొత్త ఇండస్ట్రియల్ పాలసీకి కూడా ఇప్పుడు గుడ్‌బై చెప్పాము . ఆ రకంగా ఏమిచేశారు అంటే they have taken shelter under, 'Thematter was placed before the State Investment Promotion Board and the SIPB accepted the request of M/s. India Cements Limited for extending the sales tax benefit under the provisions of Target 2000 scheme. Is it empowered to do it? దానికి ఎంత పవర్స్ ఉన్నాయి ? When the concerned departments which are expected to finalise the schemes and finalised the industries where the schemes are applicable వీటిని పక్కకు పెట్టి ఎస్ ఐ బి వి ఈ రకంగా తీసుకోడానికి కాన్ఫిడెంట్ ఉందా ? మనకు ఇష్టం అయితే ఏమయినా చేయవచ్చు . ఏ రూల్ అయినా పక్కకు పెట్టవచ్చు . మనకు కావలసిన విధంగా ఎంటర్‌ప్రెట్ చేసుకోవచ్చు అనే విషయాన్ని సభకు దృష్టికి తెస్తున్నాను . దీనివలన మనకు అర్థం అయింది ఏమిటంటే, చాలా క్లియర్‌కట్‌గా మీరు డిస్‌క్రిమినేషన్ చేశారు . చేసి అన్యాయంగా స్టేట్ ఎక్స్‌చెకర్ రు 200 కోట్లు For a period of 14 years if tax deferment is given, it would finally work out more than Rs.400.00 crores. ఇది కాకుండా కన్‌జ్యూమర్ యాస్పెక్ట్‌కు వస్తే, ఈ రోజు మన రాష్ట్రంలో గానీ దేశంలో గానీ ఈ సిమెంట్ యూనిట్స్ కొన్ని కన్‌సార్షియంగా ఫాం అవుతున్నాయి . ఇండియా సిమెంట్, జువారీ, ఎల్ అండ్ టి, అంబుజ ఇవి అంబరిల్లాగా ఫాం అవుతున్నాయి . ఈ విధంగా తయారవుతున్న పరిస్థితిలో this Government is trying to strengthen this Consortium thereby ఈ రోజు బస్తా రు 160 వుంటే అది పెరిగి రు 200, 250 అయ్యే అవకాశం ఉంది . మనం లోకల్ ఇండస్ట్రీలను కాదని ఐడిసి కి ఉన్న షేర్స్‌ను మనం ప్రైవేటువారికి , ఇతర రాష్ట్రాల వారికి అమ్మి ఈ రకంగా ఇంత దౌర్జన్యంగా కన్సెషన్స్ ఇచ్చాము అంటే ఎవరి కొరకు ? They know it better. దీంట్లో ఉన్న లావాదేవీలు చూచినపుడు ఏ కామన్‌మ్యాన్ కయినా ఏమనిపిస్తుంది అధ్యక్షా ? లేకపోతే స్పెసిఫిక్‌గా ఈ ఇండస్ట్రీలకు ఇంత అడ్డదారిని పోవలసిన అవసరం ఏముందో అర్థం కాదు . రాష్ట్రంలో సిక్ అయిన ఎస్ ఎస్ ఐ యూనిట్లు 30 వేల పైన ఉన్నాయి . మేజర్ ఇండస్ట్రీస్ ఉన్నాయి . విద్యాధర రావుగారికి కేవలం ఈ ఒక్క సంస్థ మాత్రమే ఎందుకు కనిపించిందో నాకు అర్థం కావడంలేదు . ఎంప్లాయిమెంట్ ఇస్యూలో చూచినా ఇంకా ఎన్నో ఫ్యాక్టరీలు ఉన్నాయి . ఎన్ ఎస్ ఎఫ్ ఎంప్లాయీస్‌ను ప్రొటెక్ట్ చేయడానికి ఏమి చేస్తున్నాము ? కేవలం ఈ యూనిట్ వలన మీకు వ్యక్తిగతమైన బెనిఫిట్ ఉంది కనుక రు 8 కోట్లలో రు 4 కోట్లు కన్సెషన్ ఇస్తే ముఖ్యమంత్రిగారు నానా మాటలు అపోజిషన్‌లో ఉండి అన్నారు . ఈరోజు రు 200 కోట్ల కన్సెషన్ ఇచ్చారు . అగ్రికల్చర్‌కు రైతులకు పవర్ ఫ్రీగా ఇవ్వండి సంవత్సరానికి రు 150 కోట్లు అవుతుంది ఏదో రకంగా ఎడ్జస్ట్ చేసుకోవచ్చు అంటే కాంగ్రెస్‌వాళ్లు ఎట్లా ఇస్తారు అన్నారు .. ఈరకంగా ఇండివిడ్యుయల్ కన్సెషన్స్ వందల కోట్ల రూపాయలు ఇవ్వడానికి వీరికి ఈ రైట్ ఎక్కడ నుండి వచ్చింది ?

శ్రీ ఇ దయాకర రావు (వర్ధన్నపేట) ః ఇండస్ట్రీస్ ఉండవద్దా ?

శ్రీ డి శ్రీనివాస్ ః  దయాకర్ రావూ , నీకు అర్థం కాదు . ఇది చాలా దూరం ముచ్చట . నేను కోరేది ఒకటే . ఆనాడు వమ్ములను జీవో క్యాన్సిల్ చేయమన్నారు . మీరు ఈ జివో క్యాన్సిల్ చేస్తారా ? సిమిలర్ బెనిఫిట్స్ అన్ని యూనిట్స్‌కు ఇస్తారా ? ఇది క్లియర్‌కట్‌గా ప్రభుత్వం పాలసీ డెసిషన్‌తో ముందుకు రావాలనే విషయం మనవిచేస్తున్నాను .

( బెల్ )

ఈ ఇష్యూ కూడా వారం రోజుల పోరాటం తరువాత ఈ రోజు వచ్చింది . దానికి కూడా మీరు ఈరకంగా చేస్తే ఎట్లా ? మేజర్ ఇండస్ట్రీస్ మినిస్టరుగారు చాలా తెలివైన వాడు అధ్యక్షా .

ను.12.10

అధ్యక్షా, కోర్టులో పి.ఐ.ఎల్. క్రింద కేసు వేసారు, పి.ఐ.ఎల్. ను కోర్టు కొట్టేసింది.

శ్రీ కె.విద్యాధర రావుః అధ్యక్షా .............

శ్రీ డి. శ్రీనివాస్ః నేను మిమ్మల్నేమీ అనడం లేదు, గుమ్మడికాయల దొంగ అంటే భుజాలు తడుముకుంటారెందుకు?

శ్రీ కె.విద్యాధర రావు ః అధ్యక్షా, మీరు రికార్డులు చూస్తే తెలుస్తుంది. విద్యాధర రావును గురించి ప్రస్థావించి, కోర్టులో కేసు వేయించారంటే అది ఎవరు వేయించినట్లు అర్థం?

శ్రీ డి.శ్రీనివాస్ ః కోర్టులో కేసు వేసారు. ఎవరు వేసారు, ఎవరు వేయించారు అనేది భగవంతునికే తెలుసు. వాస్తవాలను చూస్తే మీకు అర్థమవుతుంది. అధ్యక్షా, తనకు చాలా కన్వీనియంట్‌గా, అనుకూలంగా వుండే జడ్జ్‌మెంట్ పోర్షన్‌ను మంత్రిగారు సమాధానంలో ఇచ్చారు. ఆయన చదివిన పోర్షన్‌కు కంటిన్యుటీని నేను చదువుతాను. "In our opinion the Petitioner..

శ్రీ ఇ.దయాకర రావు ః కోర్ట్ జడ్జిమెంట్ ఇక్కడెందుకండీ చదవడం?

శ్రీ డి.శ్రీనివాస్ ః నీకు కోర్టు జడ్జిమెంట్ చదవడమే రాదు, మీ మంత్రిగారు ఇచ్చిన స్టేట్‌మెంట్‌లోనే వుంది. "In our opinion the Petitioner who is a Chartered Accountant and Advocate has no interest in the subject matter and that therefore in our opinion he has no locus-standi to maintain this Writ Petition. In our opinion the Government has always liberty to extend tax based incentives or tax deferment incentives in backward areas in the interest of the public and in the interest of the development of the state. In matters of this nature where policy decisions of the Government are involved court would rather slow and glove to interfere". Madam Speaker, it is very evident. కోర్టు ఏమంటుంది? ప్రభుత్వం కొన్ని మంచి పనులు చేద్దామనే ఉద్దేశ్యంతో కొన్ని పాలసీలు చేస్తారు. ఆ పాలసీ డెసిషన్స్‌లో మేము సాధ్యమైనంతవరకు ఇంటర్‌ఫియర్ కాకుండా వుంటామనే మాట అన్నారు. ఈ రిట్ పిటిషన్‌ను ఫైల్ చేసిన పెద్ద మనిషి ఎవరో తెలియదు కాని, అందులో డిస్క్రిమినేషన్ జరిగింది, ఇందులో అన్యాయంగా ఇన్‌సెంటివ్స్ ఇచ్చారు. .Probably the poor man could not project it properly while

the Hon'ble Chief Justice of High Court of Andhra Pradesh has very clearly said. ఈ పాలసీ మేటర్‌లో మేమము ఇంటర్‌ఫియర్ కాము అని అన్నారు. .On the other hand the Government has relaxed the G.O. specifically for this unit. అనే మాట అంటున్నారు. ఈ యూనిట్ కోసం రిలాక్స్ చేస్తున్నట్లుగా అనౌన్స్ చేసి, రు.200.00 కోట్ల టాక్స్ బెనిఫిట్ ఓవర్ ఎ పీరియడ్ ఆఫ్ 14 ఇయర్స్ ఇవ్వడం ఎంతవరకు న్యాయమని అడుగుతున్నాను. ఇందులో మీకు వెస్టెడ్ ఇంటరెస్ట్ లేదా అని అడుగుతున్నాను. ఏమీ లేకపోతే ఎందుకు ఇచ్చారు? దానిని విత్‌డ్రా చేస్తారా లేకపోతే అన్ని ఎలిజిబుల్ ఇండస్ట్రీలకూ, అప్లయ్ చేసిన వారందరికీ రిలాక్స్ చేసి ఓపెన్‌గా – ప్రతిసారీ ముఖ్యమంత్రి గారు ఓపెన్ బుక్ అంటూ వుంటారు – జి.ఒ.ను ఇష్యూ చేస్తారా? వేరే ఇండస్ట్రీస్‌కి కూడా బెనిఫిట్ రావాలి, వేరే స్మాల్ స్కేల్ ఇండస్ట్రీస్‌ను రివైవ్ చేయడానికి ఏ విధంగా సహాయం చేస్తారో చెప్పేందుకు ముందుకు రావాలి. Now that you have relaxed it for whatever reason, I would demand the Government that the same G.O. should be officialised and should also be applicable to other industries in the State.

డా. ఎం.వి.మైసూరా రెడ్డి : మంత్రిగారు రిప్లయ్ ఇచ్చాక మాట్లాడమంటారా, లేక పోతే ముందరే మాట్లాడమంటారా?

శ్రీ కె.విద్యాధర రావు : మీ ఇష్టం.

డా. ఎం.వి.మైసూరా రెడ్డి : నా ఇష్టం కాదు, మీరు మంత్రిగారు, మీరు ఎలాగంటే అలాగే.

SRI K. VIDYADHARA RAO: Madam Speaker, the practice is that after I make a statement, all the five signatories should speak first and then I would clarify.

డా. ఎం.వి.మైసూరా రెడ్డి : సర్, మంత్రిగారు ఇచ్చిన స్టేట్‌మెంట్ సభను చాలా తప్పుదోవ పట్టించే విధంగా వుంది. ఇది వాస్తవ విరుద్ధమైనది కూడా. ఇండియా సిమెంట్స్ వారికి సేల్స్ టాక్స్ డెఫర్‌మెంట్ ఇస్తూ ఇచ్చిన జి.ఒ. నెం.540 ను వారి స్టేట్‌మెంట్‌లో చూసినపుడు కాని, జి.ఒ.లో కాని, స్టేట్‌మెంట్‌లో కాని బి.ఐ.ఎఫ్.ఆర్. ద్వారా ఇచ్చారని అన్నారు. ఇది చాలా వాస్తవ విరుద్ధమైన విషయం, సభను తప్పుదోవ పట్టిస్తున్నారు. సి.సి.ఐ. వారికి వున్న అన్ని యూనిట్లను బి.ఐ.ఎఫ్.ఆర్.కు ఇచ్చి, మేము ఎర్రగుంట్లలో యూనిట్‌ను అమ్ముకుంటాము, అమ్ముకోడానికి పర్మిషన్ ఇస్తే, మా సిమెంట్ యూనిట్‌ను రివైవ్ చేసుకుంటామని ఇచ్చిన ప్రపోజల్‌ను ఆయన ఎక్కడో కంటెక్స్ట్ లేకుండా ఇచ్చిన వర్డ్‌ను తీసుకుని మాకు చెప్పడం చాలా విరుద్ధమైన విషయం. వారు సిమెంట్ యూనిట్‌ను అమ్ముకోడానికి పర్మిషన్ ఇచ్చారు.

ఈ సిమెంట్ యూనిట్ బి.ఐ.ఎఫ్.ఆర్. ద్వారా రాలేదు, ఓపెన్ బిడ్ లో కొన్నారు. అందులో సి.సి.ఐ. కంపెనీ, యర్రగుంట్ల యూనిట్‌ను కొనడానికి ఐ.సి.ఎల్. ద్వారా గుజరాత్ అంబుజా కంపెనీ వారు ఇద్దరూ పార్టిసిపేట్ చేసారు. గుజరాత్ అంబుజా కంటే వీరు ఎక్కువ కోట్ చేసారు కాబట్టి వీరికి యూనిట్ వచ్చింది కాని బి.ఐ.ఎఫ్.ఆర్. ద్వారా వీరికి యూనిట్ రాలేదు.

తరువాత ఈ యూనిట్‌ను, మా మిత్రుడు చెప్పినట్లుగా, ఇంకెవరూ లేకుండా కాక్‌టెయిల్ చేయాలనే ఉద్దేశ్యంతో చేసారు. ఇది ఒక సిక్ యూనిట్, ఒక మూతపడిన పరిశ్రమను రన్ చేయాలనే ఉద్దేశ్యంతో రాయితీలిచ్చామని అన్నారు. ఇది మూతపడిన పరిశ్రమ కాదు. ఇది రన్ అవుతున్న పరిశ్రమ. రన్ అవుతున్న ప్లాంట్‌ను కొనుకున్నారు. సెకండ్ హాండ్ ప్లాంట్ అని ఇందులోనే వుంది. 900 మంది అమాయకులకు ఉపాధి కల్పించడానికి మహత్తరమైన జి.ఒ.ను ఇచ్చామని ఇందులో అన్నారు. 900 మంది ఎంప్లాయీస్ వున్నారా లేదా అనే విషయానికి కాని, కాంట్రాక్ట్ లేబర్ విషయానికి కాని నేను వెళ్లడం లేదు.

శ్రీ కె.విద్యాధర రావు ః  మీరే కదా దానికి యూనియన్ ప్రెసిడెంట్.

డా. ఎం.వి.మైసూరా రెడ్డి ః  నాతోపాటు చాలా మంది వున్నారు, నేనొక్కడినే కాదు.  సి.సి.ఐ. కంపెనీ వారు బిడ్ వేసినపుడు, మా కంపెనీలో పనిచేస్తూ  వున్న ఎంప్లాయీస్‌కు యథాతథ పరిస్థితి కొనసాగించాలనే కండిషన్‌ను పెట్టి, ఆ కండిషన్‌ను ఒప్పుకుంటేనే బిడ్ చేయమని అన్నారు.  మీరు రక్షించేది ఏమిటి?  ఐ.సి.ఎల్. వారు వచ్చి ప్రత్యేకంగా రక్షించేది ఏమీ లేదు.

వెనుకబడిన ప్రాంతాలలో ఈ ఫాక్టరీలు వస్తున్నాయన్నారు.  వెనుకబడిన ప్రాంతాలను రక్షించడానికి ఈ ఇన్‌సెంటివ్స్ ఇస్తున్నామని అన్నారు.  నేను అడుగుతున్నాను, మా మీద ప్రేమతో టాటాలు, బిర్లాలు రాలేదు.  అక్కడ సెమెంట్ నిక్షేపాలు వున్నాయి కాబట్టి, ఆదాయం సంపాదించుకోడానికి వచ్చారు కాని బ్యాక్‌వర్డ్ ఏరియాలను ఉద్ధరించడానికి ఎవరూ రాలేదు.

శ్రీ ఇ.దయాకర రావు ః  అయితే మీరు వద్దని చెప్పండి

డా. ఎం.వి.మైసూరా రెడ్డి ః  నేను వద్దని అనడం లేదు.   జి.ఓ.ఇష్యూ చేసుకోడానికి ఐ.సి.ఎల్. కంపెనీ వారికి ఏదో ఒక విధంగా సహకరించడం కోసం, వారికి టాక్స్ ఎగ్జెంప్షన్ ఇచ్చారు అనేదానికి ఒక కుంటి సాకును చూపించారు.  అందుకు నేను వేలెత్తి చూపుతున్నాను.

ఐ.సి.ఎల్. వారు కాని, టాటాలు కాని, బిర్లాలు కాని, ఇటాలియన్ కంపెనీలు కాని, అక్కడ నల్గొండ జిల్లాలో వుండే ప్రాంతాలను ఉద్ధరించడానికి కాని లేక కడప జిల్లాలో వుండే ప్రాంతాలను  ఉద్ధరించడానికి కాని రాలేదు.  అక్కడ సిమెంట్ నిక్షేపాలు వున్నాయి కాబట్టి వారు వస్తున్నారు.  మీరు ఇటువంటి టాక్స్ ఎగ్జెంప్షన్స్ ఇచ్చి చేతులు కాల్చుకున్నారని మేము చెబుతున్నాము.

అధ్యక్షా, ఇది ఈనాడు పత్రికలోనే వచ్చింది.  ఈనాడు పత్రిక అంటే ప్రభుత్వానికి దగ్గర అని అనను కాని, వారు చెప్పిన దాంట్లో వాస్తవం వుంటుంది.  వారే చెప్పారంటే, అందులో ఎంత వాస్తవం వుంటుందో ఆలోచించండి.  " సిమెంట్ తయారీకి ఇండియా సిమెంట్స్‌పై ఎందుకంత ప్రేమ" అని పేపర్లో వచ్చింది.  'సిమెంట్ తయారీకి అవసరమైన సిమెంట్ నిక్షేపాలు భారీగా వుండడంవల్ల రాష్ట్రంలో దానికి సంబంధించిన పరిశ్రమలు పెద్ద సంఖ్యలో వెలిసాయి.  నిక్షేపాలు ఇక్కడ వున్నందువల్లనే ఈ పరిశ్రమను మరొక రాష్ట్రంలో నెలకొల్పడానికి వీలు లేదు'.

మ. 12.20

పన్ను రాయితీ లేకపోయినా ఎలాగూ వస్తాయని మిగిలిన రంగాల్లో వీటితోబాటు ఈ ఫ్యాక్టరీకి అమ్మకం పన్ను రాయితీ ఇచ్చి ప్రభుత్వం చేతులు కాల్చుకుంటుందని అధికార వర్గాలు చెబుతున్నాయని , ఒక ఎల్ అండ్ టి సంస్థకు రు.650 కోట్లు పన్ను రాయితీ ఇచ్చారని నేను కాదు, ఈనాడు పత్రిక  వ్రాసింది.  పత్రిక వ్రాసిన అడ్వైజ్‌ను ప్రభుత్వంచాలా చోట్ల పాటిస్తూ ఉంటుంది. పాటించమనండి.

( అంతరాయం )

నేను తమ ద్వారా దయాకరరావుగారికి చెప్పేదేమంటే నేను పరిశ్రమలు వద్దని అనడం లేదు.  ఈ టార్గెట్ 2000  జి.వొ ప్రకారంగా, ఏవరయితే కొత్తగా పరిశ్రమలు స్థాపించుకుంటారో, ఎవరి గైడ్‌లైన్స్‌ఎలా ఉన్నాయో, చరిత్ర చెప్పవలసిన అవసరం లేదు. ఈ జీ.వోలోమెన్షన్ చేశారు.  వారు అప్లికేషన్ ఏమని పెట్టారంటే, కొత్త పరిశ్రమలు స్థాపించాలనీ,  సామర్థ్యం ఉండాలని అన్నారు. ఇక్కడ సామర్థ్యం ఉండాలి.  వారు పెట్టుకున్న అప్లికేషన్‌లో జి.వోలు మెన్షన్ చేశారు.  the Hon'ble Minister can go through

such other benefits as are applicable to new investments under the 'Target-2000' scheme. మీకు కూడా ఇప్లిమెంట్ చేయమన్నారు. చదవమంటే చదువుతాను. టైమ్‌వేస్ట్. మేము పెట్టిన ఇన్వెస్ట్‌మెంట్‌కి కొత్త ఫ్యాక్టరీ పెట్టలేకుంటే సామర్ధ్యం పడినట్లు తలవంచుకుని మాకు కూడా కన్సిడరేషన్స్, బెనిఫిట్స్ బాగా ఇవ్వమన్నారు. టార్గెట్ 2000 ప్రకారంగా ఏ మాత్రం కూడా ఈ ప్లాంట్ ఇప్పుడు ఇచ్చిన ఈ బెనిఫిట్ టార్గెట్ 2000లో రాదు. out of the way for the obvious reasons, it was given అందుకు నేను ఇలిసిట్ చేసి చెబుతున్నాను. వారే అప్లికేషన్ ఆ విధంగా పెట్టుకుంటే, ఇన్‌క్లూడ్ ఇన్సెంటివ్స్‌అని ఎలా అనుకుంటారు. ఈ విషయంలో ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్నాను. క్లారిఫై చేయవలసిందిగా కోరుతున్నాను. మిత్రులు చెప్పారు. కమీషనర్ ఆఫ్ ఇండస్ట్రీస్ చెప్పారు. డెపుట్ అబ్జక్షన్ . రెవెన్యూ డిపార్ట్‌మెంట్ టాక్సేషన్‌కి ఎలిజిబుల్‌కాదని ఉంది. టార్గెట్ 2000అని రెవెన్యూ డిపార్ట్‌మెంట్ చెప్పింది. సెకండ్‌హ్యాండ్ మిషనరి కొన్నారు. టార్గెట్ 2000 రాదని అబ్జక్షన్ చెప్పారు. జ్యుడీషియరీ చెప్పిన తరువాత ఎక్కడయినా ఒక్కఫైల్ కదులుతుందా? సెక్రటేరియట్‌లో అసిస్టెంట్ సెక్రటరి ఫైల్ మీద అభ్యంతరం వ్రాసినప్పుడు ఆ ఫైల్ వెలుగు చూడదు. అటువంటిది రు.200 కోట్ల ప్రాజెక్ట్. దానికి ట్యాక్స్ ఎగ్జెంప్షన్ అంటే ఏమిటి? బెల్లం, చింతపండు, కొబ్బరినూనె వీటన్నింటి మీద వసూలు చేసిన డబ్బులు. వీటి మీద వసూలు చేస్తాము కానీ, ఇండస్ట్రీస్‌కి, పారిశ్రామికులు వత్తాసు పలికితే రు.200 కోట్లు ఎగ్జెంప్షన్ ఇవ్వడం న్యాయమా? ముఖ్యమంత్రి, ఆర్థిక మంత్రుల కాన్ఫరెన్స్ నవంబరు, 1999లో జరిగింది. ప్రతీ రాష్ట్రంలో పోటీ పడే పారిశ్రామిక వేత్తలకు ఇన్సెంటివ్స్ ఇవ్వడంవల్ల చాలా ఆ రాష్ట్రాలు నష్టపోతున్నాయి. రాష్ట్రంలో రెవెన్యూ డెఫిషిట్ వస్తుంది. ఈ రాష్ట్రంలో రెవెన్యూ డెఫిసిట్ గురించి చెప్పవలసిన అవసరం లేదు. ఇందులో ఈ రాష్ట్రానికి ప్రత్యేక స్థానం ఏర్పడింది. ఇక్కడ ఇన్సెంటివ్స్ ఇచ్చేదానిలో ఒకరిమీద ఒకరు పోటీపడి పారిశ్రామికవేత్తలకు లాభాలు చేకూర్చకుండా ఉండే విధంగా, ఈ ఇన్సెంటివ్స్ క్యాన్సిల్ చేయమని 1996లో చెప్పిన తరువాత ఈ టార్గెట్ 2000 జి.వో ఇచ్చారు. ఈ ముఖ్యమంత్రిగారు ఛైర్మన్‌గా వ్యవస్థీకృత మండలి ఉంది. అక్కడ డిసీషన్ తీసుకున్నారు. ఈ నోడల్ డిపార్ట్‌మెంట్స్ వ్యతిరేకించినా, ముఖ్యమంత్రిగారు కావాలనుకుంటే వరాలకు కొదవనా? ముఖ్యమంత్రిగారు ఇవ్వదలచుకున్నప్పుడు వారు ఎవరయితే ఏమి అభ్యంతరం పెడతారు. ఇది ఎంత అన్యాయమయిన జి.వో అంటే రాష్ట్ర ప్రభుత్వం ఖజానాని ప్రభుత్వ ధనాన్ని దెబ్బతీయడమని అంటున్నాను. పబ్లిక్ ఇంట్రస్ట్ లిటిగేషన్ వేశారు. మీటింగ్‌లో చెప్పారు. నేను చూశాను. పిఐల్ వేసిన అడ్వకేట్ దగ్గరకన్నా, మంత్రిగారి ఆఫీస్‌లో, సెక్రటేరియట్‌లో వారి పేషీలో ముందే జడ్జిమెంట్ అందింది. ఈ పుణ్యాత్ముడు ఎవరని ఎంక్వయిరీ చేస్తే ఇది పబ్లిక్ ఇంట్రస్ట్ లిటిగేషన్ కాదు, ప్రైవేట్ ఇంట్రస్ట్ లిటిగేషన్. స్టేజ్ మ్యానేజ్ అయింది. ఈ ప్రైవేట్ ఇంట్రస్ట్ వేసినది Sri Kamalakar S/o. Late Sri D. Shankar Rao, aged about 29 years, resident of Hyderabad అంటే హైదరాబాద్‌లో 40 లక్షల మంది ఉన్నారు. ఈ అభ్యర్థి అడ్రస్ ఎవరయినా కనుక్కుంటారా? ఎవరూ కనుక్కునే అవకాశం లేదు. ఇటువంటివి ఎంటర్‌టైన్ చేసుకుంటే ఇంకేమి చెప్పాలి. నేను అన్నీ చదువుకుని వచ్చి మాట్లాడుతున్నాను.

శ్రీ వై. రామకృష్ణుడుః ప్రభుత్వానికి, శాసనసభకు సంబంధించిన విషయాలకు సమాధానం చెప్పడానికి రెడీగా ఉన్నాను. ఇండియాలో ఎవరయినాగానీ, ఆంధ్రప్రదేశ్‌లో ఎవరయినాకానీ కోర్ట్‌లో పిటీషన్ వేసుకునే హక్కు ఉంది. వేసుకున్న దానికి జ్యూరిస్‌డిక్షన్ ఉందా, లేదా అనేది చూసేది కోర్ట్ మాత్రమే తప్ప మరొకరు కాదు. పిటీషన్‌ను స్వీకరించడం జరిగింది. కోర్ట్‌జడ్జిమెంట్ ఇచ్చింది. దాని మీద ఇక్కడ మాట్లాడుకోవడం సంధర్భం కాదు. Our Constitution does not permit us to refer to the Court Judgement.

డా. యం.వి. మైసూరారెడ్డిః ఒక్కసారి వారిని రెఫర్ చేసుకోమనండి. నేను జడ్జిమెంట్‌నిగానీ, జడ్జినికాని కామెంట్ చేయడం లేదు. ప్రైవేట్ ఇంట్రస్ట్‌లిటిగేషన్ మీద మాట్లాడుతున్నాను. జడ్జిమెంట్ గురించి మాట్లాడడం లేదు.

( అంతరాయం )

SRI Y. RAMAKRISHNUDU: That has been filed before the High Court of Andhra Pradesh and that has been decided by the Court. So, questioning the Petitioner is nothing but questioning the authority of the High Court. That is my point. That is why, he is not expected to discuss anything which pertains either to the Petitioner or to the Petition.

( అంతరాయం )

(గౌ. సభాపతి అధ్యక్ష స్థానంలో ఉన్నారు)

డా.యం.వి. మైసూరారెడ్డి: రూలింగ్ కోట్ చేస్తే, నేను సమాధానం చెబుతాను. నాకు తెలుసు. అన్నీ రెడీగా పెట్టుకుని వచ్చాను. వారిని కోట్ చేయమనండి సమాధానం చెబుతాను. ఈ అడ్రస్ లేదు. లిటిగేషన్ వేసిన అభ్యర్ధి లేరు. నేను అడ్వకేట్‌ను అడిగాను. పిటీషనర్ తరఫున హాజరయిన అడ్వకేట్‌ను అడిగాను. జడ్జిమెంట్ కాపీ ఇవ్వమంటే లేదన్నారు. కానీ నేను మంత్రిగారి పేషీ నుండి జడ్జిమెంట్ కాపీ తెప్పించుకున్నాను.

SRI Y. RAMAKRISHNUDU: It is highly objectionable. It is not correct. Because if anybody X, Y and Z has filed anything before the Court, it is for the Court to verify the bonafides of the Petitioner, but it is not the job of anybody like Sri M.V. Mysoora Reddy. That is the rule position. Therefore, I request the Hon'ble Member not to go into the merits of the judgment of the Court.

SRI M.V. MYSOORA REDDY: Madam Speaker, why I am speaking is వారు స్టేట్‌మెంట్‌లో మెన్షన్ చేశారు. జడ్జిమెంట్ గురించి మంత్రిగారు మెన్షన్ చేశారు. దానిగురించే. మాకు కవచకుండలాలు ఉన్నాయని అన్నారు. అది చెప్పడానికి చెబుతున్నాను. I am not going into the details of the judgment and I am also not commenting anything on the judgment given by the Court. There is a clear ruling.

SRI K. VIDYADHAR RAO: Madam Speaker, on the one hand, he says that he is not going into the merits of the judgment and on the other hand, he is questioning the quality of the PIL. The Chief Justice had admitted the PIL and he had adjudicated and passed the judgment. Articles 212 and 211 are very very clear and the role of the Judiciary and the role of the Legislature is also quite clear. Under the circumstances, how can you interfere in it and it has also been the practice here that never in the history of any Legislature, discussion about the Judiciary was held. To-day, my friend, because he has no other fall back, if you want to fall back and discuss on the judgment of the Court, I will leave it to his wisdom. But, at the same time, let me remind my friend that you are not going to put-forward your case. Again, he has just now said నిన్న ఫైల్ దొరకలేదని ఆర్గ్యుమెంట్ చేశారు. He has asked me. I said that I am sending a set of G.Os to him. But, don't be under the impression that they pertain only to M/s. India Cements Ltd. I have extended all these concessions to others also. మొత్తం సెట్ ఆఫ్ జీవోస్, హైకోర్ట్ జడ్జిమెంట్ పంపించాను. What else? I have furnished him all the necessary information. In spite of that, does he find fault with us for being transparent. On the one hand, he claims that we are not transparent and on the other hand, we are sending everything to him. But, still he is complaining about it. Therefore, I request my friend, Dr. M. V. Mysoora Reddy not to go into the merits of the judgment or the adjudication passed by the Chief Justice or the Full Bench of the High Court of Andhra Pradesh. .

SRI P. ASHOKGAJAPATHI RAJU: Madam Speaker, Point of Order.

(INTERRUPTIONS)

SRI M.V. MYSOORA REDDY: I am not yielding.

MADAM SPEAKER: Yes, what is your Point of Order?

SRI P. ASHOKGAJAPATHI RAJU: Madam Speaker, my Point of Order is with regard to the Article 211 of the Constitution of India. I will read it out. Restriction and discussion in the Legislature.
మ. 12.30

I will read it. Restriction of Discussion in the Legislature. No discussion shall take place in the Legislature of a State with respect to the conduct of any Judge; conduct of any Judge of the Supreme Court or High Court in the discharge of his duties. Here it is very simple. The judgment can be quoted. But the words, the High Court has been misleading, does it not reflect on the conduct of the Judge. That questioning of the right of whoever was, God only knows, because this Public Interest Litigation somewhere has also become Publicity Interest Litigation. But attributing motives to the Judges is highly ridiculous. When it has been said that a Judge has been managed; things like that; what does it mean?

(Sri M.V. Krishna Rao in the Chair)

డా.ఎమ్.వి. మైసూరారెడ్డి :- అధ్యక్షా, ఆయన జడ్జిమెంట్ గురించి, జడ్జి గురించి చెప్పారు. దానికి రిప్లయి ఇవ్వాల్సిన అవసరం లేదు. ఆ సమస్య గురించి, ఆయన అభ్యంతరాలు రెయిజ్ చేయాల్సిన అవసరమే లేదు. నేను పిటీషనర్ గురించి అడిగాను. I am not going into the merits of the case or I am not commenting on the Judgment. పిటీషనర్ గురించి చెప్పారు. గవర్నమెంట్ తరఫున ఎవరూ అప్పియర్ కాలేదు. ట్యాక్స్ డిపార్ట్‌మెంట్ తరఫున కౌంటర్ ఫైల్ చేయలేదు.

CHAIRMAN: You cannot question the petitioner and the validity of the petition now because it is a part of the judgment. How can you question that? Let us not go into the validity of the petition.

డా.ఎమ్.వి. మైసూరారెడ్డి :- అధ్యక్షా, ప్రభుత్వం ఏమి చర్యలు తీసుకొందని అడిగాను. ప్రభుత్వం పాత్ర శంకిస్తున్నాను. నేను చెప్పేది వినకుండా మీరు మధ్యలో లేస్తున్నారు. ఎందుకంటే, స్టేజ్ మేనేజ్ అయిందని చెప్పడానికి వారంతా తీవ్ర ప్రయత్నం చేస్తున్నారు.

CHAIRMAN: What is stage managed?

డా.ఎమ్.వి. మైసూరారెడ్డి :- మీ పాత్ర ఏమిటో చెప్పండి. ప్రభుత్వం ఎందుకు కౌంటర్ వేయలేదు, ఆర్గ్యుమెంట్ ఎందుకు చెప్పలేదు.

SRI K.VIDYADHAR RAO : I request the Hon'ble Speaker to expunge the words "stage managed". Stage manage అంటే ఏమోగానీ the rumour goes about in the lobbies and within their own party. One person has filed a Public Interest Litigation. That poor fellow went on to some of the Congress leaders and requested to raise this issue. When they did not raise, he had no other alternative and the court has adjudicated. We should know as to who is stage managed?

CHAIRMAN: Are you telling the House that the judgment is stage managed? It is nothing but referring to the judgment.

డా.ఎమ్.వి. మైసూరారెడ్డి :- అధ్యక్షా, నేను చెప్పేది వినండి. వినకుండానే మాట్లాడుతున్నాను. You have to come to our rescue. I am not referring to the judgment. I am not commenting on the judgment. నన్ను చెప్పనీయండి. మీరు ఆర్గ్యూ చేస్తే, నేనేమి చేస్తాను.

CHAIRMAN: Petition is accepted. There is no point in questioning about the bonafides of the petitioner.

డా.ఎమ్.వి. మైసూరారెడ్డి :- అధ్యక్షా, I am not referring to the judgment. ప్రక్కన ఉన్న వ్యక్తులు చేప్పారు. వాటికి నేను రిప్లయి చెప్పాలి కదా. I am questioning about the petitioner.

CHAIRMAN: Petition is accepted. How can you question about the admission of the petition?

డా.ఎమ్.వి. మైసూరారెడ్డి :- ఆ సోది ఇప్పుడెందుకులేండి. వారి ధ్యేయ మంతా ఈ జడ్జిమెంట్‌ని అడ్డము పెట్టుకొని బ్రతకాలని. వాస్తవాన్ని నేను చెపుతున్నాను. అది సిక్ యూనిట్ కాకపోయిన, బి.ఐ.ఎఫ్.ఆర్. కి రాకపోయిన, అది బ్యాక్‌వర్డు ఏరియా అని కాదు, కేవలం సున్నపు నిక్షేపాలు ఉన్నాయని, టార్గెట్ 2000 స్కీమ్‌ని అడ్డము పెట్టుకొని, out of the way వెళ్లి ఈ జి.ఓ. జారీ చేశారు. ఆ కవచకుండలాలు ఉపయోగించుకోడానికి మీకు పబ్లిక్ ఇంట్రస్ట్ లిటిగేషన్ తో వారు స్టేజ్ మేనేజ్ చేయాల్సి వచ్చింది. మాకు ఆ అవసరం లేదు. కాంగ్రేస్ పార్టీ వారి దగ్గరకు వారు వచ్చారని చెప్పండి.

శ్రీ వై. రామకృష్ణుడు :- మైసూరారెడ్డి గారు ఇంతకు ముందు మాట్లాడుతూ, నేను స్టేజ్ మేనేజింగ్ అన్నది జడ్జిమెంట్ గురించి కాదని చెప్పారు. మళ్లీ ఇప్పుడు మాట్లాడుతూ, 'పిల్' స్టేజ్ మేనేజ్ అన్నారు. దీంట్లో, Public Interest Litigation is filed by a citizen. అందుచేత, ఈ స్టేజ్‌లో చూస్తే ఎవరైతే జడ్జిమెంట్ ఇచ్చారో, ఆందులో జడ్జీ ఉంటారు, పిటీషనర్ ఉంటారు. రెస్పాండెంట్ తరఫున గవర్నమెంట్ ఉంటుంది. ఇంత మంది ఉన్నారు. స్టజ్ మేనేజింగ్ అన్నప్పుడు ఈ కాంపోనెంట్‌లో ఉన్న అందరకు అప్లై ఔతుంది. My point is that "Stage Manage" అనే words, it is going to be attributed to the Judge who has given the judgment. అందుచేత, ఆర్టికల్ 211 ప్రకారంగా ఎవరైతే జడ్జిమెంట్ ఇస్తారో వారి గురించి కానీ, while they are discharging their duties, one should not discuss on the Floor of the House. ఈ స్టేజ్ మేనేజింగ్, జుడిషియరీని కించపర్చే విధంగా మాట్లాడడం మంచింది కాదు. సబ్జక్టుకి కన్‌ఫైన్ అయ్యే విధంగా మాట్లాడండి. The Government is prepared to answer.

CHAIRMAN: Mysoora Reddy Garu, it is totally irrelevant as to who is the petitioner.

డా. వై.ఎస్. రాజశేఖరరెడ్డి :- అధ్యక్ష, మైసూరారెడ్డి గారు, శ్రీనివాస్ గారు చెప్పింది the petitioner who has gone to the court had not brought all the facts and figures to the notice of the court. చాలా స్పెసిఫిక్‌గా చెప్పడం జరిగింది. Affidavit of the petitioner లో ఎక్కడా ఏ ఒక్కచోట గానీ, డిస్క్రిమినేషన్ అనే యాంగిల్ తసుకుపోలేదు. Pick and choose policy తీసుకుపోలేదు. Any judgment ప్రతి చోట జస్టిస్ అనే చోట ఫెర్ ప్లె ఉండాలి కదా, ఈక్విటీ ఉండాలి కదా. డిస్క్రిమినేషన్ అన్నది Pick and choose policy of the Government అనేది నాకు తెల్సి ఈ హై కోర్టు కానీ, భారతదేశంలో కల ఏ ఒక్క హై కోర్టు, సుప్రీమ్ కోర్టు గానీ ఈ గవర్నమెంట్‌ని Pick and choose గా మీ ఇష్టం వచ్చిన వారికి కన్సెషన్స్ ఇచ్చి, మీ ఇష్టం వచ్చిన వారికి మానేయమని ఏ ఒక్కరికి చెప్పదు. ఈ పర్టిక్యులర్ పిటీషనర్ who is hand in glove with the Company and who has been given the concession, ఆ కంపెనీ తరపు మనిషే ఆ పిటీషనర్. నూటికి నూరు పాళ్లు అది కరెక్ట్. మీరు కావాలంటే చెక్ చేయండి. యింక్వరి వేయండి మేము బుజువు చేస్తాము. న్యాయదేవత కళ్లు కట్టేసి ఉంటాయి. న్యాయ దేవత తన ముందు తెచ్చిన విషయానే చూస్తుంది. ఒక పిర్టిక్యులర్ యాంగిల్‌లో ఆజిటేట్ చేయకపోతే తాను ఇచ్చిన అఫిడవిట్‌లో దాని గురించి మాట్లాడకపోతే how can any court interfere into that? ఈ పిర్టిక్యులర్ కేసులో, ఎట్టి పరిస్థితుల్లోనూ, అఫిడవిట్‌లో డిస్క్రిమినేషన్ అనే యాంగిల్ చూపించలేదు. Pick and choose policy of the Government అనేది తప్పని పిటీషనర్ చూపించలేదు. కాబట్టి, ఆ విధమైన జడ్జిమెంట్ వచ్చిందే తప్ప మరొకటి కాదు. We

are definitely not talking against the judge and the judgment. We wanted to bring it to your notice the pick and choose policy of the Government. . ఈ కంపెనీకి సంబంధించిన మనిషే పిటీషనర్.

CHAIRMAN: Highly adverse comments. Any adverse comments made on the judgment are not going into the records.

డా.వై.ఎస్. రాజశేఖరరెడ్డి :- ప్రభుత్వానికి చేతనైతే ఒక యింక్వయిరీ వేయండి. We are ready to prove it. ఒక హౌజ్ కమిటి వేయండి. We will show as to who this Kamalakar Rao is?

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు :- అధ్యక్షా, కోర్టు గురించి కామెంట్ చేయడం కరెక్టు కాదు. అదే కరక్టయితే, రాజశేఖరరెడ్డి గార్కి 17వేల500 స్క్వేర్ యార్డుల వరకు భూమి ఉంది. దాని ప్రస్తుత మార్కెటు విలువ, పర్ స్క్వేర్ యార్డు 20 వేల రూపాయల వరకు ఉంటుంది, దాని విషయమై ఆయన కోర్టుకి వెళ్లారు. కోర్టు దాన్ని పరిశీలించి వెయ్యి రూపాయలుగా పేర్కొంటూ కోర్టు డైరెక్షన్ ఇచ్చింది. అది గవర్నమెంట్ కన్సిడరేషన్‌లో ఉంది. ఇదే కరెక్టయితే, ఆయన కోర్టుని మేనేజ్ చేశారా? అన్యాయంగా చేశారా? సుమారు రూపాయలు రెండు కోట్ల విలువ చేసే ప్రాపర్టీని 17 లక్షల రూపాయలకు ఆయన ఇవ్వమంటున్నారు. ఇది వాస్తవమైతే, ఎవరే విధంగా ప్రవర్తిస్తున్నారో, దయచేసి ఆలోచించుకోవాల్సిన అవసరం ఉంది. దయచేసి కోర్టులపై అలిగేషన్ పెట్టడం మీకు మంచిది కాదని తెలియజేస్తున్నాను.
మ.12.40

డా. వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి :- అధ్యక్షా, నా ప్రాపర్టీ గురించి ఎట్రిబ్యూట్ చేసినపుడు 'నేను మాట్లాడటానికి అవకాశం యివ్వరా ' అని అడుగుతున్నాను.

CHAIRMAN: You have got right to express your opinion. Please listen to me. A Public Interest Litigation was filed. If somebody else had found fault with the same, he should have got impleaded and presented his case. This was not done. Now after the judgment is over, you say that you are interested in this. What is this?

డా . వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి :- అధ్యక్షా, ముఖ్య మంత్రి గారు నా ఇంటి స్థలానికి సంబంధించి ఒక కోర్ట్ కేసు గురించి రెఫర్ చేశారు. 1983 సంవత్సరంలో నేను ఆ స్థలాన్ని కొని, 1984 లో ఇల్లు కట్టాను. అప్పటి నుంచి 1996 సంవత్సరంలో చంద్రబాబు నాయుడు గారు ముఖ్య మంత్రి అయిన 12 సంవత్సరాల తరువాత even after adverse possession అది గవర్నమెంట్ ప్రాపర్టీ అని కోర్ట్‌కు పోయింది. అంతవరకూ ఈ ప్రభుత్వం ఏమయింది? కోర్ట్‌కు పోతే కోర్టు , దీనికి సంబంధించి రెగ్యులరైజ్ చేసుకుంటూ చదరపు గజానికి రూ.1000 చొప్పున కట్టమని జడ్జిమెంట్ యిచ్చింది. ఆ జెడ్జిమెంట్ వచ్చి రెండు సంవత్సరాలు అయితే,ఇంతవరకు ఈ హైటెక్ ప్రభుత్వం ఎందుకు చెక్ చేయలేదు? జడ్జిమెంట్‌ను ఎందుకు ఇంప్లిమెంట్ చేయలేదో తెలుపవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ కె. విద్యాధర రావు :- అధ్యక్షా, బేసిక్ ఇష్యూ, గౌరవ ప్రతిపక్షాలు, గౌరవ మైసూరా రెడ్డి గారు, కంపెనీ కేసు వేసిందని ఆరోపించారు. దీనిని మేనేజ్ చేసుకొందని కూడా ఆరోపించారు. But the issue for discussion comprises of two points. It is not right to discuss the merits of the judgment or the decision taken by the Hon'ble Judges. నేను ఒకటే అడుగుతున్నాను. ఒక విషయంలో మేము మేనేజ్ చేశామన్నారు. అంటే రెండవ విషయంలో కూడా మేనేజ్ చేసినట్లుగానే భావించాలని ముఖ్యమంత్రి గారు ప్రస్తావించలేదే. కాని రాజశేఖరరెడ్డి గారు, తన గురించి అని తీసుకుంటే, అది ఎలా వుందంటే ' గుమ్మడి కాయల దొంగ అంటే, భుజాలు తడుముకున్నట్లు '. ఇలా చేయడం మంచి పద్ధతి కాదు. మరో

ఇష్యూలో కమలాకర్ ఎవరు? ఎడ్రస్ ఎక్కడ అని గౌరవ సభ్యులు మైసూరా రెడ్డి గారు అడిగేరు that means he has not even read the affidavit. He does not do his home work when he comes to the House. అధ్యక్షా, ఇక్కడ ఒకటి అడుగుతున్నాను. మీకు అంత ఇన్‌ట్రస్ట్ వున్నట్లయితే , ప్రభుత్వం నేరం చేసిందని భావిస్తే మీరు ఎందుకు కోర్టుకుపోలేదు? హై కోర్టులో ఎందుకు వేయలేదు? Because he has questioned about the bonafides of the person who has filed the Public Interest Litigation, కాబట్టి నేను అడిగేదేమంటే , తరువాత ప్రతిపక్ష నాయకులు, సభ్యులు చెప్పారు. ఆ విషయాలు వారు సక్రమంగా రెప్రజెంట్ చేయలేదని, హైకోర్ట్ జడ్జిమెంట్ వచ్చిందన్న భావనతో మాట్లాడారు. I will just read out the affidavit.

I am a Chartered Accountant and also an advocate. I am a Member of the Institute of Chartered Accountants of India. I have a good knowledge of the aspects relating to the sick industries. And if you see the prayer of the advocate on his behalf, స్పష్టంగా చెప్పారు. For the reasons stated in accompanying affidavit, it is therefore prayed that the Hon'ble Court may be pleased to issue a Writ of Mandamus or any other appropriate writ declaring the action of the first respondent in providing sales tax deferment incentive to the tune of Rs.200 Crores to the third respondent industry in G.O.Ms.No.540, dt.13-10-2001 as illegal, unconstitutional, arbitrary and motivated by extraneous considerations and to set aside the same and pass such an Order or Orders as the Hon'ble Court may deem fit.

అధ్యక్షా, ఇప్పుడు గౌరవ సభ్యులు మైసూరా రెడ్డి గారు గాని, గౌరవ ప్రతిపక్ష నాయకులు చేసిన ఆరోపణలు గాని యిందులో వచ్చాయా లేదా? వారు చెప్పలేకపోయారు. అందుకని హైకోర్ట్ జడ్జ్ సక్రమంగా రెప్రజెంట్ చేయలేదని చెప్పారు. కనీసం ప్రేయర్‌గా గానీ, ఎఫడివెట్‌ని గానీ the character of a person who has filed the లిటిగేషన్‌ని కూడా మీరు చదవకుండా, బయోడాటా చదవకుండా ఇది ప్రస్తావించి, జడ్జ్ మీద ఆరోపణ వచ్చే విధంగా చేయడం మంచిది కాదు. ఆర్టికల్ 211 ప్రకారం హౌస్‌కు అధికారాలు లేవు. ఇప్పటికయినా గౌరవ సభ్యులు దానిని విరమించుకోవాలి. తరువాత వారు ఆరోప ణ చేయడం జరిగింది. నేను సమాధానం చెబుతాను. అప్పుడు వారు మాట్లాడతారు. సమాధానం చెపుతాను.

CHAIRMAN: You may attribute anything against the decision taken by the Government. But you cannot question the petitioner or the petition or the judgment given by the Judge. Let us not go into the judgment.

డా . ఎమ్.వి.మైసూరా రెడ్డి :- వినండి సర్. మంత్రి గారు ఎఫేడవిట్‌ను రెఫర్ చేశారు. I know K.C.Singh's case. I have gone through the entire judgment. I know my limitations. I am restrained to comment on the judgment.

డా. డి. శివరామ్ :- అధ్యక్షా, when they are addressing the Speaker, let them do it in a better way. ఏదో అరచినట్లు, కొట్టినట్లు, బెదిరించినట్లు చేయడం మంచిది కాదు. మనందరమూ ఛైర్‌ను రెస్పెక్ట్ చేయాలి. దయచేసి వారు దానిని ఫాలో కావాలి.

CHAIRMAN: Please resume your seat.

డా. ఎమ్.వి.మైసూరా రెడ్డి :- నేను చెపుతున్నాను. I know my limitations. Because of that only. Otherwise, my comments are different. ఆయన ఎఫిడవిట్‌ను కోట్ చేశారు. కాబట్టి నేను చెపుతున్నాను.

శ్రీ కె. విద్యాధర రావు :- ఆయన మళ్లీ చెబుతున్నారు, can we again discuss the issue here? I want a Ruling by the Hon'ble Speaker. Can we go into the judgment and discuss it. Can we discuss the

affidavit or any matter which is part and parcel of the judgment and which has been discussed in the judgment.

డా. ఎమ్.వి.మైసూరా రెడ్డి :- అధ్యక్షా, వారు చదివారా లేదా? మేము చెప్పేది వినండి. నాకయితే మంత్రి గారు జడ్జ్‌మెంట్ కాపీ యివ్వలేదు. ఆయన యిచ్చింది జి.ఓలు. శాసనసభకూ, శాసన సభ్యులకూ జి.ఓ లు యిచ్చారు. అడిగే హక్కు వారికి వుంది. అడగ వచ్చు, వారు యివ్వ వచ్చు. ఆయన యిచ్చిన జిఓలు ఆయనకు పంపిస్తున్నాను. జడ్జ్‌మెంట్ కాపీ వారు యివ్వలేదు. ఆయన పేషీ నుంచి జడ్జ్‌మెంట్ కాపీ తస్కరించబడింది. ఆయన యివ్వలేదు. ఏం? కేసు పెట్టుకుంటారా? పెట్టుకోమనండి. వారు జడ్జ్‌మెంట్ కాపీ యివ్వలేదు.

శ్రీ కె. విద్యాధర రావు :- దొంగతనం చేస్తున్నామని చెబుతున్నారు. దొంగతనం చేస్తున్నారా?

డా. ఎమ్.వి. మైసూరా రెడ్డి :- అందులో మీ సబ్ కమిటీ ముందు కూడా దొంగతనం చేయబడింది. మీరు యివ్వడం లేదు. శాసన సభ్యుల హక్కులను మీరు పరిరక్షించడం లేదు.

CHAIRMAN: Noway, we are concerned as to how he got the papers.

శ్రీ వై. రామకృష్ణుడు:- మైసూరా రెడ్డి గారు క్లియర్‌గా చెప్పారు. నేను మేజర్ ఇండస్ట్రీస్ మినిస్టరు గారి దగ్గరి నుంచి దొంగిలించామని చెప్పారు. Under I.P.C., if any body commits or confesses that he has done a mistake, he is liable for action. Even a small paper cannot be stolen. He himself is confessing that he has stolen the property of the Government from the Chambers of the Hon'ble Minister for Major Industries. We are not making any allegations. It is already 1.00 p.m.

CHAIRMAN: We cannot take any action for what he has said on the Floor of the House.

డా . ఎమ్.వి. మైసూరా రెడ్డి :- అధ్యక్షా, స్పీకరు గారూ నాకు తెలిసిన పాయింట్ ఆఫ్ ఆర్డర్

మ. 12.50

CHAIRMAN: There is no point of order.

డా.ఎం .వి. మైసూరారెడ్డి: అధ్యక్షా, మీరు ఎఫిడివిట్ కోట్ చేయమంటే చేస్తాను. ఆయన మెన్షన్ చేశారు కాబట్టి మీరు చెప్పమని రూలింగ్ ఇస్తే మెన్షన్ చేస్తాను లేకపోతే వదిలివేస్తాను.

CHAIRMAN: Do not read out the affidavit.

డా.ఎం . వి. మైసూరారెడ్డి; అధ్యక్షా, ఈ ఎఫిడివిట్ గురించి ప్రపంచానికి అంతా తెలుసు కాబట్టి నేను చూపించవలసిన అవసరం లేదు. ఈ ఎఫిడివిట్‌లోని మంచిచెడ్డలు దేశప్రజలందరికి తెలుసు, ఇది పబ్లిక్ డాక్యుమెంటు. నేను ఇక్కడ కామెంటు చేయకపోయినా కాని పైన ప్రజానీకం ఉన్నది, పత్రికలు ఉన్నాయి దాని గురించి చూసుకుంటారో లేదో, నేను తస్కరించలేదు. మీ పేషీ నుంచి తస్కరించబడిందని, ఎవరో అని నేను చెప్పడం లేదు. దానికి కావలసిన కేసు పెట్టుకోవచ్చు .

SRI Y. RAMAKRISHNUDU: There was an occurrence of theft. ఆ తెఫ్ట్ గురించి మైసూరారెడ్డి రివీల్ చేశారు అంటే There is a conspiracy. అందుచేత మంచి పద్ధతి కాదు సబ్జెక్టు మీద మాట్లాడమనండి, అనవసరమైనవి మాట్లాడి ఇస్యూస్ డైవర్టు చేయడం బాగుండదు. అందుచేత మాట్లాడిన దానిని సమర్ధించడానికి ప్రయత్నం చేయవద్దు, మీకు ఇస్యూ ఏదన్నా వుంటే చెప్పండి.

డా.ఎం .వి. మైసూరారెడ్డి: అధ్యక్షా, జి.ఓ.లు, కాగితాలు ఏమైనా కాని మీదగ్గర పెట్టలేని ప్రభుత్వం, శాసన సభ్యులకు సరైన సమాచారం ఇవ్వలేని ప్రభుత్వం, శాసన సభ్యులు ఏ విధంగానైనా కష్టపడి పేపర్లు సంపాదించుకుంటారు అంటే సిగ్గుతో తలవంచుకోవాలి కాని ఇటువంటి ఊకదంపుడు ఉపన్యాసాలు శాసన సభలో చెప్పకూడదు. నా డిమాండ్ ఒక్కటే, ఇది ఎక్స్ ట్రేనియస్ టార్గెట్ 2000 క్రిందకు రాదని చెప్పాను. మూతపడిన యూనిట్‌గా జీవనోపాధి కోల్పోలేదు. బిఐఎఫ్ఆర్‌కి రాలేదు. ఇది కొన్నది. కాబట్టి టార్గెట్ 2000 క్రిందకు రాదు కాబట్టి ఎక్స్‌ట్రేనియస్‌గా ఇచ్చారు. ఈ జిఒను విత్‌డ్రా చేసుకుంటారా లేక అదర్ ఇండస్ట్రీస్ కూడా ఇస్తారా?ఈ ఇండస్ట్రీస్‌కు కూడా ఈ మాదిరి అసెట్సు ఉన్నాయి. చాలామంది కొన్నారు. జీవనోపాధి కల్పించడం కాదు, యూనిట్సుకు ఈఫెసిలిటీ ఎక్స్‌టెండ్ చేస్తారా లేకుంటే ఈ జిఒను విత్‌డ్రా చేస్తారా?

శ్రీ కె.చంద్రశేఖరరావు: అధ్యక్షా, ఇండియా సిమెంటుకు అమ్మకం పన్నులో రాయితీలు ఇవ్వడంలో కాదు జనరల్‌గా ఇండస్ట్రియల్ ప్రమోషన్‌లో ప్రభుత్వాలు ప్యాకేజ్‌లు పెట్టడం రాయితీలు ఇవ్వడం కొత్త అంశం ఏమి కాదు. చాల, చాల ఇస్తావుంటారు. ఇక్కడ పాయింట్ ఏమంటే ప్రభుత్వం క్లారిఫై చేయవలసిన అవసరం వుంది. ఒక స్పెషల్ ప్యాకేజ్ పాలసీ క్రింద పెట్టి దాని పరిధిలోకి ఎవరు వచ్చినా వారికి పన్ను రాయితీ ఇస్తారా? వారికి ఉండదు. ముఖ్యమంత్రి మన రాష్ట్ర ఆర్థిక మంత్రి గారు డిల్లీ వెళ్లినట్లు నేను పేపర్లో చూశాను. అడ్డగోలుగా అమ్మకం పన్ను రాయితీలు ఇవ్వడం మంచిది కాదు. పరిశ్రమలను ప్రోత్సవించడానికి మౌలిక సదుపాయలు అయినటువంటి భూమి,నీరు వాటిని ఏర్పాటు చేయడంలో ప్రభుత్వాలు చొరవ చూపెట్టాలిని చెప్పి పాలసీ డిసిషన్ తీసుకొని న్యూ ఇండస్ట్రియల్ పాలసీ వచ్చింది. దాని తరువాత పాలసీని మార్చి జి.ఒ.ను మాడిఫై చేసి పన్ను రాయితీ ఇవ్వబడ్డది. దీనిలో ప్రధానమైన అంశం, మంత్రిగారు తమ సమాధానంలో చెప్పాలి. ఇది డిస్‌క్రిషన్ క్రిందకు వస్తుంది. ఒక పాలసీ పెట్టి పరిధిలోకి వచ్చే ప్రతి వాళ్లకి ఇస్తే ఇబ్బంది లేదు . మంత్రిగారు తమ సమాధానంలో స్పష్టంగా చెప్పాలని కోరుతున్నాను. ఇక్కడ రెండు అనుమానాలు ఉన్నాయి. లైమ్ స్టోన్ డిపాజిట్సు రాష్ట్రంలో పుష్కలంగా ఉన్నాయి . కాబట్టి సిమెంటు పరిశ్రమలకు ఈ రాష్ట్రంలో అమ్మకం పన్ను రాయితీ ఇవ్వవవలసిన అగత్యం, ఆవశ్యకత ఉంది. ఇండియా సిమెంటు ప్రభుత్వం చేస్తున్న వాదనలో వారు సమాధానంలో చెప్పాలి. 900 మంది కార్మికులకు ఉద్యోగబృతి వస్తుంది కాబట్టి దీనిని స్పెషల్ కన్సిడర్ చేశామని అన్నారు. దీనిని నమ్మడానికి ఆస్కారం లేదు. ఎపిఎస్ఆర్‌టిసిలో 25 రోజులు సమ్మె చేస్తే తప్పు.

(అంతరాయం)

CHAIRMAN: No. I am not permitting.

శ్రీ కె. చంద్రశేఖరరావు: అధ్యక్షా, మేము రూల్ 74 క్రింద ఇచ్చాము. దీనిని షార్టు డిస్‌కషన్ క్రింద పెట్టారు. బిఎసిలో స్పీకర్‌గారు ఒప్పుకున్నారు. నిన్న, మొన్న రూల్ 74 క్రింద. ..............

CHAIRMAN: No. No.

SRI K. CHANDRASEKHARA RAO: I am not talking anything controversial. You allow me. I am only seeking clarification. Nothing unparliamentary. I am only trying to compare.

CHAIRMAN: You are making a speech. You are not seeking any clarification.

SRI K. CHANDRASEKHARA RAO: I am talking nothing unparliamentary.

CHAIRMAN: It is not that you are speaking unparliamentary. You are taking time. If you want to make a speech like this, then, it is not possible.

SRI K. CHANDRASEKHARA RAO: I am seeking clarification only. There is nothing unparliamentary.

CHAIRMAN: But, for how long? This is not your chance to explain. Actually, you are not seeking clarification. Actually, this is not your chance. I am not going to give a chance like this.

SRI K. CHANDRASEKHARA RAO: I seek small clarification only.

CHAIRMAN:If it is a small intervention it is okay.

SRI K. CHANDRASEKHARA RAO: It is small clarification. It is simple. It is not unparliamentary. If the Government is really sincere let them clarify the doubts. అధ్యక్షా, ప్రభుత్వం మీద ఆరోపణ పెట్టడం లేదు. ఎలిగేషన్ పెట్టడం లేదు. అనుమానాలు నివృత్తి చేయమని మాత్రము అడుగుతున్నాను. ప్రత్యేకంగా ఇండస్ట్రీయల్ పాలసీ పెట్టుకొన్న తరువాత ఈ పరిశ్రమకి డిస్‌క్రిషన్ ఉపయోగించి విచక్షణాధికారాలు ఉపయోగించి ఎందుకు రాయితీలు ఇవ్వవలసి వచ్చింది. 900 మంది కార్మికులకు ఉద్యోగాలు వస్తాయి అంటే లక్షలాదిమంది కార్మికులు పనిచేసి సంస్థలు అక్కడ మూతపడితే రాయితీలు ఎందుకు ఇవ్వలేదు. సిమెంటు పరిశ్రమలు ఒక ఇండియా సిమెంటు కాకుండా ఇతర కంపెనీలు కూడా రాయితీలు అడిగితే వాటికి ఇచ్చారా ? ఇవ్వలేదా? What is the justification on those lines?

డా.ఎం .ఎస్. పార్దసారధి: అధ్యక్షా, ఈ రాయితీలు 900 మంది వర్కర్సు కొరకు అని ప్రధాన అంశంగా దీంట్లో వుంది. వర్కర్సును తీసివేయమని కంపెనీ ఏదైనా హామీ ఇచ్చిందా? అటువంటి హామి ఏదైనా ప్రభుత్వం తీసుకొందా? అలాగే ఏ కంపెనీ అయినా కన్సెషన్ కోసం అప్లయి చేశాయా? వాళ్లకి కన్సెషన్ ఇచ్చారా? ఇవ్వకపోతే వాటిని రిజక్టు చేశారా? ఈరోజు రెండు వందల కోట్లరూపాయల ప్రాజెక్టుకు రెండు వందల కోట్ల రూపాయలు రాయితీ ఇస్తున్నారు. దీంట్లో రెండు వందల కోట్ల రూపాయల పరిమితి అని వున్నది. అంటే 199 కోట్ల రూపాయల వరకు పరిమితి తీసుకొని కోటి రూపాయలు తీసుకోడానికి ఇండస్ట్రీని ప్రక్కన పెట్టేస్తే దానికి కోటి రూపాయలు యాడ్ అయ్యేవరకు తరువతా కట్టాలనే ఆలోచన వచ్చే విధంగా దీంట్లో ఉంది. దానికి కూడా టైమ్ బౌండ్ ప్రోగ్రాము అంటే 2,3 సంవత్సరాలలోనే రెండు వందల కోట్ల రూపాయలు ఉపయోగించుకోవాలని నిబంధన ఏమైనా ఉందా? తెలియచేయవలసిన అవసరం ఉంది. ఫర్నీస్ ఆయిల్ ఇండస్ట్రీస్‌కు మనం రాయితీలు ఇస్తాము. ఫర్నీస్ ఆయిల్ ద్వారా ఐదు రూపాయులు 550 రూపాయలు విద్యుచ్ఛక్తి ఉత్పత్తి చేసుకొన పరిస్థితిలో విద్యుచ్ఛక్తి బోర్డు రికమెండేషన్ ద్వారా నాలుగు శాతం నుంచి 16 శాతానికి ట్యాక్సీ పెంచారు. ఒకవైపు మనం రాయితీలు ఇస్తున్నాము. మళ్లీ ట్యాక్సలు పెంచుతున్నారు . కాబట్టి పరిశ్రమలు అన్నీ ఇబ్బంది పడేటటువంటి పరిస్థితి వుంది. వాటికి కూడా రాయితీలు ఇస్తారా? క్లారిఫై చేయవలసినఅవసరం వుంది. పరిశ్రమలకు రాయితీలు ఇవ్వగల్గిన పరిస్థితి రావడం అన్నది చాలా ఆహ్వానించదగ్గ పరిణామం . అదే పద్దతిలో పరిశ్రమలు డెవలప్‌మెంటు కావలసిన అవసరం, ప్రత్యేకించి రాయలసీమ, తెలంగాణా ప్రాంతాలలో డెవలప్‌మెంటు కావలసిన అవసరం వుంది. అయితే మన బడ్జె టు దానికి పర్మిట్ చేస్తుందా ? లేదా? విషయాన్ని పరిశీలించకపోతే రైతాంగానికి దీనికి వచ్చేటటువంటి రాయితీలయొక్క సమస్య ఉత్పన్నం అయ్యే అటువంటి పరిస్థితి వుంది. ఒక బ్యాలెన్సుడుగా ఆ యొక్క రాయితీలు ఇవ్వగలమా లేదా ఇస్తే ఏ విధంగ ఈ యొక్క పరిశ్రమలకు మనం ఇవ్వగల్గుతామని విషయాన్ని సభ ముందు క్లారిఫై చేయవలసిందిగా విజ్ఞప్తి చేస్తున్నాను.

మ.1.00

శ్రీ నోముల నర్సింహయ్య: అధ్యక్షా, ఇండస్ట్రీస్ మినిస్టర్‌గారినుండి ఒకటి, రెండు విషయాల్లో క్లారిఫికేషన్ కావాలి. ''రూ.200 కోట్లకు సంబంధించిన విషయంలో టార్గెట్ 200 క్రింద అమ్మకంపన్ను ప్రయోజనాన్ని విస్తరింపచేయడమైనదని. ఎర్రగుంట్లవారు కోరినందున ఎస్.ఐ.పి.బి. అంగీకరించింది'' అని చెబుతున్నారు. వారి చేతులకు మట్టిలంటకుండా చేస్తున్నారు. నాకు తెలిసినంతవరకు టార్గెట్ 2000కు సంబంధించిన నిబంధన మే నెలతో అయిపోతుంది. ఇది అయిపోయిన తరువాత దీనిని తీసుకువచ్చారు. మే నెలకు ముందు ఇది వచ్చిందా, తరువాత వచ్చిందా? రాయితీలు ఇవ్వటం కోసం, పన్ను మినహాయింపు కోసం టార్గెట్ 2000 తరువాత క్రొత్తగా ఏ రకమైన పారిశ్రామిక విధానం ప్రకటించబడలేదు. భూమి ఇతర మౌళిక సదుపాయాలు ఇస్తామన్నది ఒక్కటే దీని తరువాత ప్రకటించారు. ఈరకమైన పన్ను మినహాయింపు కోసం ఏదైనా ప్రత్యేకమైన నిబంధన ప్రభుత్వం ఏర్పాటుచేసిందా? ఒకవేళ చేయకపోతే, టార్గెట్ 2000 రెండువేల సంవత్సరంలో ఉంది, మంత్రిగారు అర్థంచేసుకోగలరు. మీరు అమ్మకంపన్ను రాయితీలు ఇవ్వవలసినది క్రొత్తవాటికి, ఉన్న కెపాసిటీ రెట్టింపు చేసేవాటికి మాత్రమే. Then only it is eligible for exemption or any monitory benefit from the Government. ఇది నిజమా, కాదా?

ఈ కంపెనీని చూస్తే మీకు దివాళా తీసిందని అన్పిస్తోందా? ఈ సందర్భంగా ఈ కంపెనీకి సంబంధించిన కొన్ని విషయాలు చెప్పదలచాను. రెండు సంవత్సరాల క్రితం ఈ ఇండియన్ సిమెంట్స్ కంపెనీవారు నల్గొండ జిల్లాలోని విష్ణు సిమెంట్స్‌కు చెందిన 88.5% ఈక్విటీని రూ.115 కోట్లకు మాత్రమే ఖరీదు చేసింది. ఇదే ఈక్విటీ ఇప్పుడు రూ.496 కోట్లుగా మాత్రమే ఉంది. పేపరు మీద ఈ కంపెనీ విలువ 1998లో రూ.170 కోట్లు. ఈరోజుకు ఈ కంపెనీ విలువ పేపరు మీద రూ.526 కోట్లు మాత్రమే. అవునా, కాదా? మంత్రిగారు ఇండియన్ సిమెంట్స్ ఆస్తి విషయంలో ఎంత వివాదం ఉందో గమనించాలి. రూ.200 కోట్లు తీసుకునే ఆ పెద్ద మనిషి మార్చి 31, 2001 నాటికి రూ.187.5 కోట్లు వడ్డీ చెల్లించాడు. గ్రీన్‌ఫీల్డ్ యూనిట్ ఏర్పాటుచెయగలిగే శక్తి ఈ కంపెనీకి ఉందని, ఏర్పాటుచేయగలిగిందని నేను అంటున్నాను. అవునో, కాదో మంత్రిగారు శెలవివ్వాలి.

మంత్రిగారు దయతలచాలి. ముఖ్యమంత్రిగారు కూడా సభలో ఉన్నారు. 900 మంది కార్మికుల కోసం చేశామంటున్నారు. జగ్గయ్యపేట, కోదాడ ఎమ్.ఎల్.ఎ.లు సభలోనే ఉన్నారు. విష్ణుపురం కంపెనీకి సంబంధించి తీసివేస్తున్న కార్మికుల విషయం అందరికీ తెలిసిందే. సి.ఐ.టి.యు.సి. ఉద్యమం ఆపలేదు. అన్ని యూనియన్లవారు చేస్తున్నారు. Adverse information ఏదీ మీరు తీసుకోవలసిన అవసరం లేదు. ఈ కంపెనీకి సంబంధించి బ్రహ్మయ్య అనే కార్మికుని అక్కడనుండి తీసివేసి మరొక కంపెనీకి పంపారు. వారు ఉంటున్న భూములు ఇతని తండ్రి సర్పంచ్‌గా ఉన్నప్పుడు పర్చేజ్ చేసినవే. కార్మికులపై ఎంత హెరాస్‌మెంట్ ఉన్నదో చెప్పటానికి వీలులేకుండా ఉన్నది. కాబట్టి కార్మికుల కోసం చేశామంటే సరిగా ఉండదు. పేపర్ కటింగ్స్ నావద్ద ఉన్నాయి, కావాలంటే పంపిస్తాను. ఈవిధంగా హెరాస్ చేసే కంపెనీకి, లాభాల బాటలో పయనిస్తున్న కంపెనీకి, కోట్ల రూపాయలతో ఇతర యూనిట్లు పెడుతున్న కంపెనీకి రూ.200 కోట్లు మీరు పన్ను మినహాయింపు ఇచ్చారు. ఇది ఎవరి జేబులనుండి, ట్రెజరీనుండి పోలేదు. ట్రెజరీలోకి రావాలి, రాలేదు.

''సోషలిస్ట్ రాజ్యాంగం'' అని మనం రాజ్యాంగంలో నిర్వచించుకున్నాము. పెద్దవాడినుండి తీసుకుని పేదవాడికి, బ్రతకలేనివాడికి, ప్రభుత్వంవైపు చూసేవాడికి రాయితీలు ఇవ్వమని ఉన్నది. It is clearly defined in our constitution. కాని దురదృష్టం కొద్దీ అది జరగటంలేదు. పర్టిక్యులర్ అయిన రూల్ లేకుండా, ప్రత్యేకమైన పద్ధతి లేకుండా వారొక్కరికే ఇవ్వటంవలన దీని ఉద్దేశ్యమే దెబ్బతినే పరిస్థితి వచ్చింది. ఈ విషయాన్ని మీరు తేటతెల్లం చేయవలసిన అవసరం ఉన్నది. జడ్జిమెంట్ ఇచ్చారు. నేను దాని జోలికిపోదలచుకోలేదు. It is the judgement given by the High Court or any Court. ఇది పాలసీకి సంబంధించిన విషయం. It is left to the Government అని చెప్పారు. Government is not meant for only Indian Cements, it should represent Seven and a Half Crore public. ఆ పద్ధతిలో ఆలోచించండి. ఒక్క ఇండియన్

సిమెంట్స్ కంపెనీ వైపు మాత్రమే కాదు ఆత్మహత్యలు చేసుకుంటున్న రైతాంగం, విద్యుత్‌లేక అల్లాడుతున్న రైతాంగంవైపు కూడా చూడవలసిన అవసరం ఉన్నది. ఏ ప్రజలను కాపాడతామని ఏ రాజ్యాంగం మీదనైతే మనం ప్రమాణం చేశామో ఆ ప్రజలను, ఆ రాజ్యాంగాన్ని గౌరవించవలసిన అవసరం ఉన్నది. ఇండియన్ సిమెంట్స్‌వారు ఏ ఆత్మహత్యలు చేసుకోబోతున్నారు? క్రొత్త యూనిట్లు ఖరీదుచేయటానికి సిద్ధంగా ఉన్నారని చెబుతున్నాను, ఖరీదు చేశారని చెబుతున్నాను. ఇది నిజం కాదా? ఇండియన్ సిమెంట్స్ గవర్నమెంట్ కాదు. ఆర్.టి.సి. నాశనం అవుతుందని, ప్రభుత్వ సంస్థలు మూతపడిపోతున్నాయనే ఆవేదనతో చెప్పాము తప్ప సబ్జక్ట్ డీవియేట్ కావాలనే ఉద్దేశ్యంతో కాదు. దయచేసి Government for the people, of the people and by the people అనేదానిని far the people, buy the గా చేయవద్దని కోరుతున్నాను. ఈవిధంగా ఆలోచించమని కోరుతూ నాకు మాట్లాడటానికి అవకాశం కల్పించిన తమరికి ధన్యవాదాలు తెలియచేస్తూ సెలవుతీసుకుంటున్నాను.

శ్రీ పి. బ్రహ్మయ్య: రాయలసీమ చాలావరకు వెనుకబడిన ప్రాంతమని ఇప్పుడు మాట్లాడిన పెద్దలందరికీ ఏమి తెలుసు? మా పరిసర ప్రాంతాలన్నీ ఫ్యాక్షన్‌కు అలవాలమై ఉన్నాయి. ఫ్యాక్షన్‌తో ప్రజలంతా ఇబ్బందులుపడుతున్న విషయం మీకు తెలిసిందే. రాయలసీమలో కొన్నాళ్ల తరువాత రాళ్లు అమ్ముకుని బ్రతకవలసి వస్తుందని అనుకుంటున్నారు. నిన్న వచ్చిన ఫ్యాక్షన్ కమిటీలో కూడా నిరుద్యోగ సమస్య ఎక్కువవుతుందని, చాలామంది రోడ్ల పాలవుతున్నారని పేర్కొనటమే దీనికి ఉదాహరణ. రాయలసీమలో ఏ ఫ్యాక్టరీ నడవాలన్నా కడప జిల్లా నాయకుల కనుసన్నలలో నడవాల్సిందే. మేము అక్కడ ఉండాలి, మేము చెప్పిందే జరగాలి, మేము చెప్పిన వ్యక్తులనే తీసుకోవాలి, మీ కాంట్రాక్ట్‌లు మాకే ఇవ్వాలి, మేము చెప్పినవారికే ఉద్యోగాలు ఇవ్వాలి అనే పద్ధతి అక్కడ కొనసాగుతోంది. ఒక ప్రైవేటు సంస్థ అయితే వారి యజమానికి చెప్పి వీరి కోర్కెలు తీర్చగలుగుతుంది. సిమెంట్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా గవర్నమెంట్ సంస్థ. చాలామంది మాట్లాడుతూ లైమ్ స్టోన్ పరిశ్రమలు ఎవడబ్బ కోసం తెస్తాడు, వాడే వచ్చి కాళ్లు పట్టుకుని తెచ్చుకుంటాడని అన్నారు. మీ అందరికీ తెలిసిన విషయమే. రాష్ట్రంలో ఈరోజు 36 లక్షల మిలియన్ టన్నుల సున్నపు రాయి ఉన్నది. ఇది ఉన్నది ఒక్క కడపలోనే కాదు. నల్గొండ, కడప, కర్నూలు, గుంటూరు, కృష్ణా, ఆదిలాబాద్, కరీంనగర్, అనంతపురం, రంగారెడ్డి జిల్లాల్లో ఉంది. దీనిలో 36% అంటే 3.6 మిలియన్ టన్నుల సున్నపు రాయి కడపలో ఉంది. కడప జిల్లా ఎమ్.ఎల్.ఎ.గా మా జిల్లా వెనుకబాటుతనాన్ని, వాస్తవాలను సభా దృష్టికి తీసుకువచ్చినట్లయితే ప్రభుత్వం తగువిధంగా న్యాయం చేయగలదని మాటాడాను. వ్యక్తిగతంగా ఎవరి మీదా నాకు ద్వేషం లేదు.

మ.1.10

అధ్యక్షా, 1958లో ఎన్నో కష్టాల్లో ఉన్నటువంటి కడపలో ఆంధ్ర కాటన్ మిల్లు ప్రారంభమయ్యింది. ఆ మిల్లు మూతపడి ఆ మిల్లుయొక్క 768 కార్మికులు ఈనాడు వీధిపాలయ్యారు. నిన్న మొన్న ప్రొద్దుటూరు డెయిరీ డెవలప్‌మెంట్ కార్పోరేషన్ యొక్కమిల్క్ ఫ్యాక్టరీ కూడా సిక్ అయ్యింది. ఆ కార్మికులు కూడా ఈనాడు బజారున పడ్డారు. దీనికంతా కారకులెవరు? ఎవరి నాయకత్వం క్రింద ఈ విధంగా జరిగింది? ఆ విషయాల జోలికి నేను పోవడం లేదు సార్.......

(అంతరాయం)

డా.ఎమ్.వి.మైసూరారెడ్డి: అధ్యక్షా, పాయింటాఫ్ ఆర్డర్ అధ్యక్షా, ఈ టార్గెట్ 2000 స్కీమ్ క్రింద 540 జి.ఓ. ఇష్యూ చేశారా లేదా? ఆ 540 జి.ఓ.ను టార్గెట్ 200 0 స్కీమ్ క్రింద ఇచ్చారా లేదా చెప్పమనండి. ఆ జి.ఓ.ను ఎక్స్‌ట్రేనియస్‌గా ఇచ్చారా లేక ఔటాఫ్ వే క్రింద ఇచ్చారా అనేది ఆరోపణ. దానిని ఔటాఫ్ వే క్రింద ఇవ్వకుంటే ఇవ్వలేదని చెప్పమనండి. I am raising point of order. Give me ruling, Sir,

SRI K.VIDYADHER RAO: How does he come to the conclusion without summing it up?

శ్రీ పి. బ్రహ్మయ్యః అధ్యక్షా, కడపలో ఆంధ్ర కాటన్ మిల్లు మూతపడి 768 మంది ఉద్యోగస్తులు, వారి భార్యాబిడ్డలు వీధుల పాలై నానా అగచాట్లు పడుతున్నారు. అదేవిధంగా ప్రొద్దుటూరు డైరీ మిల్క్ ఫ్యాక్టరీ కూడా మూతపడి 317 మంది కార్మికులు వారి కుటుంబాలూ బజారు పాలయ్యాయి.

నిన్న మొన్న వచ్చిన జ్యోతి కెమికల్స్ మొదలైన ఇంకా మరి కొన్ని ఇండస్ట్రీస్ .... ఈ విధంగా చెప్పుకుంటూ పోతే......రంకా కేబుల్స్ తదితర 18 ఇండస్ట్రీస్..... అన్నీ మూతపడి ఆ కార్మికులు వారి భార్యాబిడ్డలతో సహా రోడ్డున పడి అనేక అగచాట్లు పడుతున్న విషయం అందరికీ తెలిసిందే.

(అంతరాయం)

శ్రీ డి.శ్రీనివాస్ః అధ్యక్షా, ఆయన క్లారిఫికేషన్స్ అడుగుతున్నారా లేక హిస్టరీ చెబుతున్నారా? చంద్రశేఖర రావు గారు ఒక్క నిమిషం కూడా మాట్లాడకముందే ఆర్.టీ.సి. ఇస్యూ లేవనెత్తారని "He has deviated from the subject" అన్నారు. అధ్యక్షా, Let him straightaway ask for clarifications to the extent of the subject. క్లారిఫికేషన్స్ అడగమనండి. అంతే కాని దాని హిస్టరీ, జ్యాగ్రఫీలోకి వెళితే ఎలా?

శ్రీ పి.బ్రహ్మయ్యః అధ్యక్షా, నేను మీ పర్మిషన్‌తో మాట్లాడుతున్నాను. మధ్యలో ఇలా అడ్డు తగలడం న్యాయం కాదు సార్......

(అంతరాయం)

అధ్యక్షా, జననీ జన్మభూమిశ్చ...... అన్నారు. జన్మభామికి ద్రోహం చేస్తే తల్లికి ద్రోహం చేసినట్లే సార్. మా కడపలో ఇండస్ట్రీస్ అన్నీ మూతపడడానికి కారుకులైన వీరే మళ్లీ ఇక్కడ అడుగుతున్నారు సార్... ప్రతి రోజూ కలెక్టర్ ఆఫీస్ ముందు ధర్నా చేసి మళ్లీ ఇక్కడ వాళ్లే అడుగుతున్నారు. ఈనాడు కడప జిల్లాలో 960 మందికి పైగా కార్మికులు వీధిన పడ్డారంటే దానికి కారకులు వీరే సార్....

(అంతరాయం)

సార్ ఏ పరిశ్రమ సిక్ అయినా దాని పునరుద్ధరణ కోసమని చెప్పి 1958 ఫిబ్రవరి 21 నుండి ఈ BIFR అంటే బోర్డ్ పర్ ఇండస్ట్రియల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ అండ్ ఫైనాన్షియల్ రీకన్‌స్ట్రక్షన్ పేరుతో అప్పటి ప్రధాని పండిట్ జవహర్ లాల్ నెహ్రూ గారు ఏర్పాటు చేయడం జరిగింది. అధ్యక్షా, 1983లో సిమెంట్ కార్పోరేషన్ ఆఫ్ ఇండియాను కడప జిల్లాలోని ఎర్రగుంట్లలో ఏర్పాటు చేయడం జరిగింది. దానిని 1991 వరకు బాగానే నడిపారు. ఆ తరువాత 30 కోట్ల రూపాయలు నష్టాలు వస్తున్నాయని చెప్పి దానిని అమ్మడానికి BIFR కు విన్నవించుకున్నారు. అందులో ఏమైనా తప్పు ఉందాసార్? లేదే. కార్మికుల సంక్షేమాన్ని దృ ష్టిలోపెట్టుకొని వారికి చెల్లించవలసిన బకాయిలను దృష్టిలో పెట్టుకొని దానిని అమ్మడానికి రెప్రజెంటేషన్ చేయడం జరిగింది. అలా రెప్రజెంట్ చేసింది ఎవరు? ఒక భారత ప్రభుత్వ సంస్థ. సార్, నిన్న ఉపాధికల్పన గురించి చర్చ జరిగినప్పుడు నిరాహార దీక్ష చేస్తున్న ఆ తొమ్మిది మంది నిరుద్యోగులను చంపుతున్నది ఈ ప్రభుత్వమని ఇదే హౌస్‌లో ప్లే కార్డులు పట్టుకొని వచ్చి అన్నవారు ఈ రోజు కడప జిల్లాలో 900 మంది కార్మికుల భార్యాపిల్లలు వీధిన పడేలా చేయడం న్యాయమా? చెప్పమనండి.....

(అంతరాయం)

అధ్యక్షా, భారత దేశంలో ఇది నిరంతరం జరిగే ప్రక్రియ. ఒక IDBI, ఒక TISCO, ఒక SFC, ఈవిధంగా ఏ ఇండస్ట్రీ సిక్ అయినా దాని పునరుద్ధరణ కోసం ఈBIFR కు నివేదించుకోవచ్చు. ఆ సిక్‌నెస్ తీవ్రతను బట్టి ఆ ఇండస్ట్రీ పునరుద్ధరణ గురించి నిర్ణయం తీసుకుంటుంది ఈ BIFR. ఈ ఇండస్ట్రియల్ సిక్‌నెస్ అనేది ఏవిధంగా ఉంటుందో కేటగరైజ్ చేశారు. మీడియమ్ స్కేల్ సిక్ నెస్ అని లార్జ్‌స్కేల్ సిక్‌నెస్ అని.... ఇలా వివిధ రకాలుగా కేటగరైజ్ చేయడం జరిగింది. ఆ పరిశ్రమ సిక్‌నెస్ తీవ్రతను బట్టి ......

(అంతరాయం)

డా.ఎమ్.వి.మైసూరారెడ్డిః అధ్యక్షా, పాయింటాఫ్ ఆర్డర్ అధ్యక్షా,... ఆ ఇండస్ట్రీలు మూతపడడానికి కారకులు ఎవరు.... ఎవరెవరు అవినీతి, అక్రమాలు చేస్తున్నారు అనే దాని గురించి సపరేట్‌గా చర్చ పెట్టండి..... అప్పుడు ఎవరెవరు కారకులు.... ఎవరు తప్పులు చేశారు.... ఎవరెవరు ఏంచేశారన్న విషయాలన్నీ ఆధారాలతో సహా చూపించి క్షుణ్ణంగా మాట్లాడుకోవచ్చు. ఇప్పుడు మాట్లాడుతున్న సబ్జెక్ట్ టార్గెట్ , 2000 క్రిందికి వస్తుందా లేదా అన్న విషయం చెప్పమనండి.

చైర్మన్ః బ్రహ్మయ్య గారూ, దాని హిస్టరీలోకి వెళ్లకండి.....

శ్రీ పి.బ్రహ్మయ్యః సార్..... రాయలసీమలో ఉన్నటువంటి ఇండస్ట్రీల పరిస్థితి అనారోగ్యకరంగా ఉంది కాబట్టి మంచి నిర్ణయాన్ని ప్రభుత్వం తీసుకుందన్న ఉద్దేశంతో అక్కడున్న పరిస్థితులను బట్టి అన్ని విషయాలను ఎక్స్‌ప్లెయిన్ చేస్తూ సభ దృష్టికి తీసుకువచ్చే ప్రయత్నం చేస్తున్నానే తప్ప ఎవరి మీదా దురభిప్రాయం లేదు సార్.... ఈ పరిశ్రమలకు రాయితీలు ఇవ్వడమనేది భారత దేశ ప్రభుత్వం తరఫున కాని, రాష్ట్ర ప్రభుత్వం తరఫున కాని 1958వ సంవత్సరం నుండి ఉంది సార్.... IDBI, IDC, SFC...... ఈ విధంగా ఆ సంస్థల సిక్‌నెస్ తీవ్రతను బట్టి, ఆ సంస్థల బ్యాలన్స్ షీట్‌ను, ఎకనామిక్ స్టేటస్‌ను బట్టి ఆ సంస్థ జియోగ్రఫికల్ కండిషన్‌ను బట్టి.... ఈ విధంగా ఎన్నో యాస్‌పెక్ట్స్ చూసి ఇవ్వాలా వద్దా అన్న విషయం నిర్ధారించబడుతుంది. చాలామంది అన్నారు..... మోనోపలైజ్ అన్నారు. ఒకసారి టైమ్స్ ఆఫ్ ఎకనామిక్ చదివితే తెలుస్తుంది సార్.... ఈ రోజు 11 మిలియన్ టన్నుల కెపాసిటీతో మోనోపలీ చేస్తున్నవారు ఇద్దరే ఇద్దరు సార్. వాళ్లే గుజరాత్ అంబుజ సిమెంట్స్... గ్రాసిమ్.... సర్.... he is the owner of Aditya Birla సర్. వారి చేతులలోకి పోకూడదు. ఇంకొక సంస్థను కూడా మనం ఇక్కడ బ్రతికించుకోవాలి. మోనోపలీ చేస్తున్నవారి చేతుల్లోకి ఇది పోతే వారి కాస్ట్ ఆఫ్ ఇన్‌వెస్ట్‌మెంట్ ప్రకారం క్లింకర్స్ తయారుచేయడానికి, జిప్సం తయారుచేయడానికి ఇవన్నీ చూస్తే సిమెంట్ బస్తా ధర రూ.190 నుండి రూ.210 వరకు పెరిగి పోయి సామాన్య మానవునికి అందుబాటులో లేకుండా పోయే పరిస్థితి ఉత్పన్నమౌతుంది. కనుక ఎక్కువ ఇండస్ట్రీస్‌ను మనం ప్రోత్సాహించినప్పుడే సామాన్య మానవునికి సిమెంట్ ధర అందుబాటులో ఉంటుంది. డబ్ల్యు.టి.ఓ. నిబంధనలను కూడా మీరు ఒకసారి పరిశీలించండి. మనం ఎట్లాపడితే అట్లా చేస్తే సిమెంట్ కొరత ఉత్పన్నమై సామాన్య మానవునికి ఇది అందుబాటులో లేనివిధంగా ఉంటుంది. దీనిని నివారించేవిధంగా ప్రభుత్వం ఆలోచించాలి.

ఈరోజు సిమెంట్ ఇండస్ట్రీస్‌కు సంబంధించి గతంలో ప్రభుత్వాలు తీసుకున్న కొన్ని నిర్ణయాలు నేను ప్రస్తావించకూడదు. 1991-92లో మినీ సిమెంట్స్‌కు సబ్సిడీలు ఇచ్చారు. ఆరోజు అప్పటి ముఖ్యమంత్రి జనార్ధనరెడ్డిగారు గొప్ప మనసుతో రాష్ట్రానికి నూతన పారిశ్రామిక విధానాన్ని ఇంట్రడ్యూస్ చేశారు. కావాలంటే ఒక్కసారి రికార్డులు పరిశీలించండి. ఆరోజు ఒక్క మంత్రిని కూడా సంప్రదించకుండా రాత్రికి రాత్రే ఈ పారిశ్రామిక విధానాన్ని ప్రకటించారు. ఆనాడు ప్రతిపక్షంలోఉన్నటువంటి మా నాయకుడు చంద్రబాబునాయుడు, విద్యాధరరావుగారు, తమ్మినేని సీతారాంగారు ప్రశ్నించారు. ఆరోజు సేల్స్‌టాక్స్‌మాత్యులు, బొబ్బిలిపులి పాపారాయుడు మాదిరిగా ఉండేటువంటి మన బాపిరాజుగారు ఇచ్చిన స్టేట్‌మెంట్ కూడా చదవండి. ఆ

స్టేట్‌మెంట్‌ను ఒక్కసారి నేడు మననం చేసుకుంటే, ''విదేశీ కంపెనీలు, కాంట్రిబ్యూటరీ మరియు రెప్యూటెడ్ కంపెనీలు ప్రభుత్వానికి ఒక విజ్ఞప్తి చేసిన మీదట అమ్మకంపన్ను మినహాయించాలని గౌరవ మంత్రివర్యులు తెలుపుతూ వెనుకబడిన ప్రాంతాల్లో ఉన్నందున, సుమారు 1000 మంది కార్మికులు ఆధారపడి ఉన్నందువల్ల ఈ కంపెనీకి రాయితీ ఇవ్వటం జరిగింది'' అని ఇదే సభలో ప్రకటించారు. ఆయన మంచిగానే చేశారు, నేను చెడుగా చేశారని అనలేదు. ఆరోజు ఉన్న మిత్రులు ఈరోజు ఇక్కడ ఉన్నారు. చెంగారెడ్డిగారు లఘుపరిశ్రమల మంత్రిగా ఉన్నారు. ఆనాడు మిత్రుడు శ్రీనివాస్‌గారు ఒకటి అడిగారు. తాను పట్టుపరిశ్రమల మంత్రిగా ఉన్నప్పటికీ తనకు చెప్పకుండా ఎట్లా చేశారని, మంత్రిగా ఉన్నప్పటికీ తనకు ఎందుకు చెప్పలేదని అడిగారు. వారు అప్పుడు మంత్రిగానే ఉన్నారు, ఫైర్‌లో ఉన్నారు. దీనిని నేను తప్పు అని అనటంలేదు. ఆరోజు ప్రభుత్వం ఉద్దేశ్యం కరెక్టే. దయచేసి నామీదకు గౌరవసభ్యులు వరదరాజులురెడ్డిగారు రావద్దు సర్.

మ 1.20

ఆరోజు ఆ ప్రభుత్వం ఇచ్చింది కూడా కరెక్టే అంటున్నాను, చెడుగా చేశారని అనడం లేదు. ఆరోజు ఆ ఒక్క దానికే ఇవ్వలేదు, నాగార్జున ఫెర్టిలైజర్స్‌కు ఇచ్చారు, ఓల్టాస్‌కు ఇచ్చారు. ఇంకొక విషయం ఇక్కడ గమనించాలి. ఆరోజు ఇచ్చిన రాయితీలకు, ఈరోజు ఇచ్చిన రాయితీలకు వున్న తేడాను గమనించాలి. ఎందుకంటే అప్పుడు ఇచ్చిన రాయితీలలో సేల్స్ ట్యాక్స్‌ను కూడా మాఫీ చేశారు. పరిశ్రమల ప్రోత్సాహం అనే పేరు పెట్టి ఆఖరుకు సారాయి, మద్యం అమ్ముకునే వాళ్లకు కూడా సేల్స్ ట్యాక్స్ మినహాయింపు ఇవ్వడమన్నది ఎంత నీచమైన పనో ఒకసారి ఆలోచించాలని కోరుతున్నాను. దేవాలయాల లాంటి ఇండస్ట్రీస్‌ను ప్రోత్సహించి వాటికి రాయితీలు ఇవ్వాలి గాని వీటికి ఇస్తే అది ఏవిధంగా సబబో మీరే చెప్పాలి. అధ్యక్షా, మీకు తెలుసు, దీని వల్ల మెక్‌డోవెల్ కంపెనీ వారికి ఎంత బెనిఫిట్ అయింది. ఆరోజు ఇచ్చిన జీఓ ప్రకారం, జీఓ ఇచ్చిన రోజు నుంచి అని కాకుండా రిట్రోస్పెక్టివ్‌గా 1983 నుంచి ఈ మద్యందారులకు ట్యాక్సు వర్తించదని ఇచ్చారు. మన నర్సింహయ్యగారు ఒక హరిదాసు సామెత చెప్పారు. హరిదాసు గారు పబ్లిక్‌లో ఉల్లిపాయ తినగూడదని చెప్పి తర్వాత తింటుంటే, పబ్లిక్‌లో ఉల్లిపాయ తినగూడదని చెప్పి తింటుంటారేమిటని ఒకాయన అడిగితే, అవి వాళ్లకు చెప్పిన నీతులు, నీకు నాకు కాదని చెప్పారట. నేను నర్సింహయ్యగారి ద్వారా ఇది తెలుసుకున్నాను, ఎందుకంటే ఇటువంటి సామెతలు రావు గనుక. మీరు ప్రభుత్వంలో వున్నపుడు ఏమైనా చేయవచ్చు, ట్యాక్సు మాఫీలు చేయవచ్చు. 1983 నుంచి ఎనిమిది సంవత్సరాలు వెనక్కి వెళ్లి ఆ రోజు నుంచి ట్యాక్స్ చెల్లించనవసరం లేదని ఇండస్ట్రియలిస్టులకు చెప్పవచ్చు. కాని ఈరోజు ఒక సిక్ ఇండస్ట్రీస్‌ను రక్షించడానికి, సామాన్య మానవునికి సిమెంటు అందుబాటులో వుండాలనే సదుద్దేశ్యంతో ఈ ప్రయత్నం చేస్తే ప్రభుత్వాన్ని తప్పు పడుతున్నారు, కోర్టు తీర్పు కూడా తప్పు అన్నారు, ఉన్నత న్యాయస్థానాలలో వుండే న్యాయాధిపతులను కూడా తప్పు పట్టడం వాళ్ల సంస్కృతి, ఇది మంచి పద్ధతి కాదని మనవి చేస్తున్నాను. అధ్యక్షా, మాజిల్లాలో వుండే పరిస్థితులు మీకు తెలుసు . సార్, ఏదేమైనా తెలుగుదేశం పార్టీ సభ్యులు ఆరోజు గొంతులు చించుకున్నా వాళ్లను ఏమాత్రం ఖాతరు చేయలేదు. ఆనాడు ప్రభుత్వం రూ.300కోట్ల పైచిలుకు రాయితీలు ఇచ్చారు. ఎందుకు ఇచ్చారంటే, వాళ్లకు ఆరోజు అవసరం పాపం, పార్లమెంటు ఎలక్షన్స్ వచ్చాయి, ఏమి చేస్తారు ఇవ్వక? అలాంటి పరిస్థితుల్లో రాయితీలు ఇచ్చినపుడు ప్రతిపక్ష పార్టీలు గళాలు విప్పినా మీరు ఆరోజు పట్టించుకోలేదు. కాని ఈరోజు ఒక మంచి ఉద్దేశ్యంతో, వెనుకబడిన రాయలసీమను, ప్రత్యేకంగా కడప జిల్లాను అభివృద్ధి చేయడానికే ప్రభుత్వం కృషి చేస్తుంటే వీళ్లు తప్పు పడుతున్నారు. ఇది ఒక్కటే కాదు అధ్యక్షా, పోయిన సారి మహానుభావుడు ఎన్.టి .రామారావుగారు తెలుగు గంగకు ప్రారంభం చేస్తే ఎస్యూర్డ్ వాటర్ లేదు, మీరు చేయవద్దని ధర్నా చేశారు వీళ్లు . మా జిల్లాలో తెలుగు గంగను నిలబెట్టుకుని వుంటే ఈరోజు రూ.1700కోట్ల పెట్టుబడులు అక్కడికి వచ్చే అవకాశం వుండేది. ఆవిధంగా చేయడం వాళ్ల నైజం, కడప జిల్లాను చెడగొట్టాలని ఏదో చేశారు. అదే సిమెంటు ఫ్యాక్టరీ వాడు రోడ్డు మీద వుంటే అసెంబ్లీ ముందు ధర్నా చేసేది కూడా వీరే . ఇంతకుముందు నర్సింహయ్య గారు మాట్లాడుతూ, కోదాడలో ఏమి జరిగింది, ఇక్కడ ఏమి జరిగిందన్నారు. ఇండియా సిమెంట్స్ సిసిఐ నుంచి కొన్నది ఒక్క యర్రగుంట్లలోని యూనిట్‌నే. ఈవిషయానికి సంబంధించి అక్కడి స్థానిక నాయకులను, అందరినీ సంప్రదించే చేశారు. అయితే వీళ్ల సిఫారసు తీసుకుని, వీళ్లను అడిగి ఈ ప్రభుత్వం చేసింటే ఈరోజు ఇంత గొడవ వుండేది కాదు.

వెనుకబడిన రాయలసీమ గురించి మేమే చెప్పాలని అంటారు. మెజారిటీ వున్న ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలు వారికి సరిపడవు. వెనుకబడిన ప్రాంతమైన కడప జిల్లాలో సిమెంటు పరిశ్రమ ముఖ్యమైనది, ఇండస్ట్రీస్ నశిస్తే మాకు చాలా నష్టం వస్తుంది.

శ్రీ డి. శ్రీనివాస్ః అధ్యక్షా, బ్రహ్మయ్య గారు మాట్లాడుతూ, మాకు తెలియకుండా ప్రభుత్వంలో నిర్ణయాలు అయ్యాయని నేను మంత్రిగా వున్నపుడు అన్నానని వారు అన్నారు. మరి నేను ఆయనతో ఎప్పుడు అన్నానో లేకపోతే ఇంకా ఎక్కడ అన్నానో నాకు తెలియదు కాని మా ప్రభుత్వంలో any decision used to be a collective decision. మేము రాయితీలు ఇవ్వలేదనే మాట అనలేదు. మినీ సిమెంటు ప్లాంట్లకు అన్నింటికీ రాయితీలు ఇచ్చాం, వాటికి సంబంధించి అవసరమైన అన్ని రాయితీలు ఇచ్చాం . దాని మీదనే కోళ్లు, గొర్రెలు పోయాయి, బర్రెలు తినేవాళ్లు వస్తున్నారని మీముఖ్యమంత్రిగారే అన్నారు. మరి ఇపుడు ఏది ఎవరు తింటున్నారని అడుగుతున్నాం . ఇప్పటికీ మంచి పని చేశామని మీరనుకుంటే మాకెలాంటి అభ్యంతరం లేదు. దీన్ని లీగలైజ్ చేయండి, లీగలైజ్ చేసి అన్ని ఇండస్ట్రీస్‌కు వర్తించేలా, ఎంతమంది గవర్నమెంటును అప్రోచ్ అవుతారో వారందరికీ ఇవ్వమని కోరుతున్నాను. మీరు చేసిన పొరపాటు వల్ల ఇంకా పది పరిశ్రమలు లాభపడితే అది మాకెటువంటి అభ్యంతరం లేదు. లేదా మీరు చేసిన పని క్యాన్సిల్ చేసుకోండి. మా ప్రభుత్వంలో ఏ పాలసీ డెసిషన్ తీసుకున్నా it used tobe a collective decision since it was discussed in the Cabinet. మీ గవర్నమెంటులో ఏవిధంగా వుందో మీకు తెలుసు గాని మావిషయంలో మాత్రం ఎవరికో ఏదో తెలియకుండా జరిగిందని అనడం సరైనది కాదు. దీంట్లో ఆవేదనల్లా ఏమంటే...........

DR. Y.S. RAJASEKHAR REDDY: Sir, I have something to say. I will not take much time of the House. కొన్ని ఇంపార్టెంట్ పాయింట్స్ చెప్పవలసి వుంది. బ్రహ్మయ్యగారు, మీరు చెప్పవలసింది ఇంకా వుందా?

శ్రీ పి . బ్రహ్మయ్యః అధ్యక్షా, మా రాయలసీమలో, కడప జిల్లాలో కోఆపరేటివ్ షుగర్స్‌గాని , రాంకా కేబుల్స్ , ఆంధ్రా ఇండస్ట్రీస్ మొదలైనవి ఏర్పాటు అయ్యాయి. ఒకసారి ఇండస్ట్రీస్ ప్రగతి చూస్తే, స్టాటిస్టిక్స్ ఆఫ్ ఇండస్ట్రీస్, ఇల్లస్ట్రేయేటెడ్ వీక్లీ, ఎకనామిక్ టైమ్స్ చూసినా 1991 నుంచి 94 వరకు దేశంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం 22 వస్థానంలో వుంది. రాష్ట్రంలో ఇటువంటి ప్రోత్సహాలు ఇచ్చినందు వల్ల ఈరోజు రాష్ట్రం ఇండస్ట్రీస్‌లో దేశంలోనే రెండు, మూడు స్థానాల్లో నిలబడింది. రాష్ట్రంలో పారిశ్రామిక పురోభివృద్ధిని సాధించాలనే ఉద్దేశ్యంతో ఇటువంటి నిర్ణయాలు ప్రభుత్వం తీసుకున్నది.

గౌరవ శ్రీనివాస్‌గారు మాట్లాడుతూ, మీరే చేశారని అన్నారు. అధ్యక్షా, నేను చరిత్రలోకి పోయాను. ఇంతకుముందు నేను చెప్పిన విషయం '' ఆంధ్రప్రభ'' పేపర్‌లో వచ్చింది. మరి ఆంధ్రప్రభ ఏపార్టీకి చెందిన పేపరో మీరైనా చెప్పండి సార్. నేనేమీ తప్పు చెప్పలేదు. ఈ పేపర్లో వున్న స్టేట్‌మెంటు ఆధారంగా ఇప్పుడు అన్నాను, వారికి కూడా ఈ స్టేట్‌మెంటు పంపిస్తాను. శ్రీనివాస్‌గారు ఇచ్చిన స్టేట్‌మెంట్ ఇది. అదేవిధంగా మా సోదరుడు చెంగారెడ్డి కూడా అన్నారు. ఆనాడు ఇండస్ట్రీస్ మినిష్టర్‌గా రామచంద్రారెడ్డి గారున్నారు. నాకేంతెలుసు సార్, చరిత్ర చెబుతున్న ఆధారంగానే నేను కూడా చెబుతున్నాను. దాని ప్రకారమే చెప్పానే తప్ప, మిమ్మల్ని పిలవాలని, మీ పేరు ఉచ్చరించాలని కూడా ఎలాంటి వ్యక్తిగతమైన అభిప్రాయం లేదు. వారంటే నాకు సోదర భావం . ఇప్పుడే చూస్తున్నారు కదా సార్, ఏయ్ కూర్చో అని అంటున్నారు. కడపలో అంటే సరే, ఇక్కడ కూడా కూర్చో అంటే ఏమి అన్యాయం సార్ ఇది? మా కడప జిల్లాలో ఇండస్ట్రీస్‌తోబాటు మినరల్ బేస్డ్ ఇండస్ట్రీస్ కూడా వున్నాయి. మాదగ్గర వుండే మూడు లక్షల మెట్రిక్ టన్నుల సున్నపురాయి పోతే గవర్నమెంటుకు మాత్రం నాలుగు శాతం అంటే కేవలం రూ.60 మాత్రమే మెట్రిక్ టన్నుకు రాయల్టీ వస్తోంది. అదే సున్నపు రాయి సిమెంటుగా తయారైతే ఈరోజు కోట్ల రూపాయలు

ప్రభుత్వానికి వస్తుంది. వాల్యూ యాడెడ్‌గా వస్తుంది. కాని సున్నపురాయిని దొంగతనంగా తరలించడానికి ప్రయత్నాలు చేస్తున్నారు. ఎక్కువ ట్యాక్స్ వస్తే, మా ప్రాంతంలో వుండే జిల్లా పరిషత్‌లకు, మండల పరిషత్‌లకు.......................

(అంతరాయం)

అధ్యక్షా, ఈ వెనుకబడిన ప్రాంతంలో ఏర్పాటు చేసిన సిమెంటు ఫ్యాక్టరీలకు రాయితీలు ఇచ్చి, ఫ్యాక్టరీలలో పని చేసే కార్మికులను రక్షించాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

ఛైర్మన్‌: బ్రహ్మయ్యగారూ, మీదగ్గర వున్న స్టేట్‌మెంటు ఇవ్వడానికి అభ్యంతరం ఏమిటి? ఇక్కడికి పంపించండి.

శ్రీ పి. బ్రహ్మయ్య: నాకు అభ్యంతరం లేదు. పంపిస్తున్నాను సార్.

(శ్రీ పి. బ్రహ్మయ్యగారు తన దగ్గర వున్న '' ఆంధ్రప్రభ'' పేపర్ క్లిప్పింగును ఛైర్మన్‌గారికి పంపించారు.)

మ. 1.30

డా.వై.ఎస్.రాజశేఖర్ రెడ్డి: అధ్యక్షా, ఆయనను స్టేట్‌మెంట్ చూసుకోనివ్వండి. ఆయనగారు ఈ విధమైన స్టేట్ మెంట్ ఇచ్చాడని, స్టేట్‌మెంట్ చూపించారు, గౌరవ సభ్యులు బ్రహ్మయ్యగారు మాట్లాడుతూ ఆయనగారు, చెంగారెడ్డిగారు అని అన్నారు. అది స్టేట్‌మెంటా? ఇయర్‌సైనా? లీకా ఏమిటో తెలియాలి. స్టేట్‌మెంట్ పంపించండి. మీకెందుకంత భయం ? ఆస్టేట్‌మెంట్ కు ఆయన రిప్లై ఇవ్వాలి కదా.

(ఈ సందర్భంలో శ్రీ డి.శ్రీనివాస్‌గారు, డా.ఎమ్.వి.మైసూరా రెడ్డిగారు పోడియం వద్దకు వచ్చారు)

అధ్యక్షా, సభ్యుడు ఎలిగేషన్ చేస్తే ఒప్పుకుంటారా? శ్రీనివాస్ తనకు తెలియకుండానే తన మంత్రిత్వానికి సంబంధించిన జి.ఒ. రామచంద్రారెడ్డిగారు ఇష్యూ చేశారని అన్నారు. ఆ విధమైన స్టేట్‌మెంట్ శ్రీనివాస్ ఇచ్చాడని అన్నారు. ఆ ప్రెస్ కటింగ్‌ను శ్రీనివాస్‌కు చూపించండి. Let Srinivas read it first.

( శ్రీ డి.శ్రీనివాస్‌గారు, డా.ఎమ్.వి .మైసూరా రెడ్డిగారు వారి వారి స్థానాలకు తిరిగి వెళ్లారు.)

అది నిజం అవునో, కాదో చూడనివ్వండి. సమయం వృధా చేసే ప్రయత్నాలు చేస్తున్నారు తప్ప ఇంకొకటి కాదు. ముందు ఆ స్టేట్‌మెంట్ పంపించండి. ఆయనకు డినై చేసే అవకాశం ఇవ్వండి. అవునో , కాదో తేల్చండి. ఇదేమి అన్యాయం? సభలో న్యాయం జరగడం లేదు. మీకిచ్చిన స్టేట్‌మెంట్ ను పంపించండి. అది నిజమైతే ఊరుకుంటాడు, లేదంటే డినై చేస్తాడు.

CHAIRMAN : Do not try to demand papers from the Chair. Papers will be given to him. Let me examine first before doing that. Please resume your respective seats.

డా.ఎమ్.వి.మైసూరారెడ్డి: ఇవ్వాలి సార్, మేము ఒప్పుకోము.

CHAIRMAN : The other Hon'ble Member had read out from the Statement published in the press. He is totally responsible for the authenticity of its contents. Whatever he had read, he read it out from the statement. That is what I want to say.

(Interruptions from Congress Benches)

I am not going to hide it. But you can not demand the papers from the Chair. Why do you think that I am going to hide it from you.

SRI D. SRINIVAS : Sir, I have a right to know. Why do you hide this thing from us.

డా.ఎమ్.వి.మైసూరా రెడ్డిః అయామ్ ఆన్ పాయింట్ ఆఫ్ ఆర్డర్. రూల్ 327–9లో సభ్యుడు ఒక ఆరోపణ చేసి ఒక పత్రం ఇచ్చాడు. హి ఈజ్ డిమాండింగ్ ది పేపర్. ఆయనను చూసుకోనివ్వండి. మీరివ్వవచ్చుకదా.

CHAIRMAN : Do you think that I am going to hide these papers from you ?

డా.ఎమ్.వి.మైసూరా రెడ్డిః ఆయన ఎలిగేషన్ చేశాక, ఆ డాక్యుమెంటును పంపించాలా? వద్దా?

CHAIRMAN : The paper will be given to you, the moment Chair finishes reading it.

శ్రీ డి.శ్రీనివాస్ః హి హాజ్ మేడ్ యాన్ ఎలిగేషన్. గౌరవ సభ్యులు బ్రహ్మయ్యగారు ఎలిగేషన్ చేశారు. నేను ఒక స్టేట్‌మెంట్ ఇచ్చానని చెప్పారు. లెట్ మి కంప్లీట్. దీని వల్ల రాష్ట్ర వ్యాప్తంగా నా మీద ఒక ఎలిగేషన్ పోతుంది. పీపుల్ ఆర్ వాచింగ్ ఇట్. నేను చేసిన పొరపాటు ఏమిటో ... let me verify it. Let me verify as to whether there is anything in that and explain it to the people. Sir, you are the custodian of the House. You have to protect our rights.

CHAIRMAN : I am not going to hide anything from you.

శ్రీ వై.రామకృష్ణుడుః అధ్యక్షా, పేపర్ క్లిప్పింగ్ నుండి బ్రహ్మయ్యగారు హౌస్‌కు చదివి వినిపించారు. పేపర్‌లో ఉన్నది చదివారు. అది మీ చేతిలో ఉంది మీరొకసారి చదివి వినిపించండి. లేదా వారు శాటిస్‌ఫై కాకపోతే ఆ కాపీ ఇవ్వండి.

CHAIRMAN : Please give me two minutes. Why do you make so much fuss of it? I am sending this paper to you. I do not know whether it is correct or not. Even if it is correct, or even if it is a blatant untruth, I am going to send it to you. But, first let me go through it.

డా.ఎమ్.వి.మైసూరా రెడ్డిః పేపర్ పంపించడానికి ఎందుకు అభ్యంతరం?

శ్రీ డి.శ్రీనివాస్ః నేను ఇచ్చిన స్టేట్‌మెంట్ నాకు ఇవ్వడానికి ఎందుకు అభ్యంతరం?

డా.ఎమ్.వి.మైసూరారెడ్డిః ఎందుకు సార్.

ఛైర్మన్ః పట్టు పరిశ్రమ శాఖామంత్రి శ్రీనివాస్‌గారు, ఒక పాలసీ రూపం తెచ్చేటప్పుడు తనను సంప్రదించకపోవడం పట్ల నిరసన వ్యక్తం చేశారు.

(తెలుగు దేశం సభ్యులు షేమ్ షేమ్ అని అరిచారు.)

SRI D. SRINIVAS : Sir, this is only a story. ఇది నా స్టేట్‌మెంట్ కాదు. I never said it.

CHAIRMAN : The denial is up to you.

శ్రీ డి.శ్రీనివాస్ః దీసీజ్ నాట్ రైట్. ఎవరో గాసిప్ వ్రాస్తే ..... when the person is present in the House, how can he make an allegation like that.

డా.కె.లక్ష్మణ్ (ముషీరాబాద్) : అధ్యక్షా, గౌరవ సభ్యులు శ్రీనివాస్‌గారిని ప్రస్తావించినప్పుడు బ్రహ్మయ్యగారు మాట్లాడుతూ ఏదైతే నిరసన వ్యక్తం చేశారో ఆ స్టేట్‌మెంట్ చదివారు. గౌరవ ప్రతిపక్ష నాయకులు, కాంగ్రెసు సభ్యులందరూ పేపర్ చదవాలని ఇన్‌సిస్ట్ చేశారు. అందులో ఆ సమావేశానికి నిరసన వ్యక్తం చేశారని చదివారు. డినై చేసిట్లుగా వేరే స్టేట్‌మెంట్ ఏదైనా ఉందా? డినై చేస్తే ప్రూవ్ చేయమనండి. లేకపోతే దానిని యాక్సెప్ట్ చేసినట్లుగా పరిగణించాలని కోరుతున్నాను.

శ్రీ కె.చంద్రశేఖర్ రావుః అధ్యక్షా, ఏదైనా ఒక ముఖ్యమైన అంశం సభలో చర్చకు వస్తే మధ్యలో త్వం షుంఠః, త్వమేవ షుంఠః . ఇదేమిటి? ఎంత సేపండీ? అటు నుండి ఇటు, ఇటు నుండి అటు ఏమిటి? For how much time, do you allow this brick-batting.

( Interrpution )

I do not want to tell anything. The Government is ready to give reply and want to clarify certain things. We want to hear those clarifications. But for how much time do you allow this brick-batting.
మ .1.40

శ్రీ డి. శ్రీనివాస్ : పేపర్ కటింగు పంపిస్తున్నాను . దాంట్లో మేము నిరసన వ్యక్తం చేసినట్లు తెలిసింది .

ఛైర్మన్ : నేను చదివాను . ....

డా . వై .ఎస్ . రాజశేఖరరెడ్డి : పాపం శాసనసభ్యుడు, శ్రీ బ్రహ్మయ్యగారు ఆయన ఎలెక్టు కావడం మొదటి సారి కాదు అనుకుంటాను . ఇంతకు ముందు కూడా ఎలెక్టు అయినట్లు గుర్తు . ఆయన రెండవ సారి శాసనసభ్యుడు అయినాగాని ప్రెస్‌లో వచ్చిన ఒక స్టోరీకి, స్టేట్‌మెంటుకు వున్న తేడా తెలియదు అంటె ఇంతకంటె అన్యాయమైన పరిస్థితి లేదు . అంత హడావిడిగా ఎందుకు అనుమతించినట్లు అని శ్రీ చెంగారెడ్డిగారు ప్రశ్నించినట్లు తెలిసింది . పాలసిని వెంటనే ఆమోదించాల్సిన అవసరం గురించి శ్రీ పి . రామచంద్రారెడ్డిగారు వివరించారు – ఇండస్ట్రీస్ పాలసిలో చక్కర ఫ్యాక్టరీ లు కూడా వున్నాయి . మొట్టమొదట జానీగారు అడిగినట్లు తెలిసింది . శ్రీ డి . శ్రీనివాస్‌గారు ...... పాలసి రూపొందించేటప్పుడు ... అయ్యా ..... స్టేటుమెంటుకూ, ప్రెస్‌కూ తేడా లేదా? ఇండస్ట్రీస్ మినిస్టరుగారు పాలసి రూపొందించేటప్పుడు తనను సంప్రదించకపోవడం వల్ల నిరసనను వ్యక్తం చేశారు . ....... ఎవరూ చెప్పలేదు – వినండి అధ్యక్షా ....

(ఇంటరప్షన్స్)

హౌసులో చాలా చాలా మంది రాజకీయనాయకులు, అనుభవజ్ఞులు వున్నారు . స్టోరీలు ఏ విధంగా వస్తాయి, స్టేట్‌మెంట్లు ఏ విధంగా వస్తాయి అని తెలియకపోతే దిస్ ఈజ్ ఎ టోటల్లి కాంకటెడ్ స్టోరి .... మీరు ఊరకే సభను డైవర్టు చేయడానికి ప్రయత్నం చేయకూడదు . ఏ ఒక్కరు అయినా చూసి, ఇది స్టేట్‌మెంటు అనె విధంగా ఇచ్చారు అని చెప్పి అంటె, ఈ శ్రీనివాసు

కాదు కదా మొత్తం కాం(గెసు పార్టీ ఎటువంటి శిక్షకు అయినా సిద్ధముగా వుంటుంది . ఎవరో ఏదో పనికి రాని ఒక (పెసిమాన్ –జర్నలిస్టు రాసినంతమాత్రాన, స్టోరి వ్రాసినంతమాత్రాన, దానికి సంబంధించిన క్లారిఫికేషన్ అక్కడే ఎందుకు ఇవ్వాలేదు అంటె శ్రీనివాసు క్లారిఫికేషన్ ఇవ్వవలసిన అవసరం వుందా? ప్రతి స్టోరికి క్లారిఫికేషన్ వుండదు . ఇప్పుడు, ఈ స్టేట్‌మెంటు కరెక్టా? స్టోరికి, స్టేట్‌మెంటుకు తేడా వుంది . ఇది అవసరమా? మీకు పంపిస్తున్నాను కావాలంటె . ఒక ఎంక్వయిరి వుంది . స్టోరిని స్టేట్‌మెంటు అనడానికి నేను సిద్దంగా లేను . స్టేటుమెంటు అని తెలిస్తే, – ఆయన స్టేటుమెంటు ఇచ్చాడని అంటె, ఎన్ని శిక్షలకు అయినా, ఎటువంటి దానికైనా మొత్తం సిద్ధంగా వున్నామని మనవి చేస్తున్నాను .

శ్రీ ఎన్ . ఇంద్రసేనారెడ్డి : అధ్యక్షా.....

ఛైర్మన్ : రాజశేఖరరెడ్డిగారు పేపరులో వుంది . చదివి వినిపించాను ...

డా . వై .ఎస్ . రాజశేఖరరెడ్డి : మొత్తం కేంద్ర ప్రభుత్వానికి సంబంధించిన పెద్ద లొసుగులు బయట పడ్డప్పుడు – తెహల్కా డాట్ కామ్ –లో శ్రీ చంద్రబాబునాయుడుగారికి 3 వేల కోట్ల రూపాయల ఆస్థులు వున్నాయని – రిచెస్టు పొలిటిషియన్ అని ఇచ్చినా ...... అది ఒప్పుకున్నామా? ఇది ఒప్పుకోమంటె ఏమిటి అధ్యక్షా? స్టేటుమెంటుకు, స్టోరికి తేడా చెప్పాల్సి వస్తే ఇంతకంటె అన్యాయమైన పరిస్థితి రాకూడదు అధ్యక్షా .

ఛైర్మన్ : శ్రీ రాజశేఖరరెడ్డిగారు, అది పేపరులో వచ్చింది . అది రెలియబులా అని చూసి ......

డా . వై .ఎస్ . రాజశేఖర్‌రెడ్డి : అధ్యక్షా, నేను ఆ సబ్జెక్టులోకి పోవడం లేదండి . కాలింగ్ ఎటెన్షన్‌కు సంబంధించి – రు . 400 కోట్లు రూపాయలు ఇంతకు ముందు కాలింగ్ అటెన్షన్ ఇచ్చిన వారి పేర్లలో నా పేరు కూడా వుంది . నేను మాట్లాడబోతున్నాను ఇప్పుడు .

శ్రీ ఎన్ . చంద్రబాబునాయుడు : ఇది హుందాగా లేదు . సభలో ఇప్పుడు మనం చూస్తే, మీరు 1 – 30 ని . లకు క్లోజ్ చేస్తున్నారు . ఊర్లకి పోవాల్సి వుంది . అంశాన్ని బట్టి ముందుకు పోతున్నాము . ఇప్పుడు చూస్తుంటె బాగా డివియేట్ అవుతున్నాము . లేని పోని కాంట్రొవర్సి సృష్టిస్తున్నారు . పేపర్లు చదివారు . కొన్ని కాదు అనవచ్చు . పేపరు పంపించారు . తరువాత, పనికిరాని జర్నలిస్టు, ప్రెస్‌వారు వ్రాశారు అని అన్నారు . పబ్లిక్ స్వేచ్ఛ అంటె, మనం వాడే పదజాలం కూడా చాలా జాగ్రత్తగా వాడవలసిన అవసరం ఎవుంది . ఇది, మంత్రిగా, వ్యక్తిగతంగా సబ్జెక్టు రేజ్ చేసినప్పుడు, సేరియస్ ఇష్యూస్ వచ్చినప్పుడు మీకు అభ్యంతరం వుంటె రిజాయిండర్ ఇవ్వడానికి అవకాశం వుంది . డి . శ్రీనివాస్ చెప్పవచ్చు – కరెక్టు కాదని పేపరు వచ్చేవరకు ఏ విధంగా డిమాండు చేశారు, వచ్చిన తరువాత ఏ విధంగా ప్రయత్నిస్తున్నారు అర్థం చేసుకోవాలి అని ప్రతిపక్ష నాయకునికి విజ్ఞప్తి చేస్తున్నాను . ఈ సబ్జెక్టును క్లోజ్ చేస్తాము . తెహల్కా డాట్ కామ్‌లో నా మీద వస్తే వెంటనే లెటర్ పంపించాను . నెక్స్టు డేనే పంపించాను . ఆ యాజమాన్యం వారు దానిని విత్‌డ్రా చేశారు . సారీ కూడా చెప్పుతూ లెటర్ పంపించారు . స్టేట్‌మెంటు వ్రాస్తే లెటర్ పంపించాను . దీనిపై రిజాయిండర్ పంపించాను . ఆరోపణ వచ్చినప్పుడు మనం ఇచ్చింది తేడాగా వుంటె కండెమ్ చేయకుండా ఇంకేదో మాట్లాడడం కాదు . మా మీద వస్తున్నాయి . దానికి ఏ విధంగా రిజాయిండర్ ఇవ్వాలో ఇస్తున్నాము . క్లారిఫికేషన్ ఇవ్వాలిగాని, కాని, ఏవిధంగా పోతున్నారు? బయటవారు కూడా మన మీద వేరే విధంగా ఆలోచించవలసిన పరిస్థితి వుండకూడదు . ప్రెస్ వారు ఇక్కడ వున్నారు . దీనిని ఇంతటితో ముగించి సబ్జెక్టులోకి వెళ్లాలి . మినిష్టరుగారు సమాధానం చెప్పాలని కోరుతున్నాను . మీరు అనుమతి ఇస్తే సమాధానం చెప్పుతారు .

ఛైర్మన్ : మినిష్టరుగారు .....

శ్రీ డి . శ్రీనివాస్ : ఒక్క మాట అధ్యక్షా ....

శ్రీ ఎన్ . ఇంద్రసేనారెడ్డి : పనికి రాని ప్రెస్‌వారు – అని అన్నారు . దానిని వారు హుందాగా విత్‌డ్రా చేసుకుంటె బాగుంటుంది . లేదు అంటె, మీరు ఎక్స్‌పంజ్ చేసినా ఫర్వాలేదు . వారికే వదిలేస్తున్నాని . వారు చెప్పకపోతే మీరు ఎక్స్‌పంజ్ చేయండి?

ఛైర్మన్ : ఆయన విత్‌డ్రా చేసుకుంటె పర్వాలేదు . నథింగ్ టు ఎక్సుపంజ్ ఇన్ ఇట్ ....

శ్రీ డి . శ్రీనివాసు : రాష్ట్ర మంత్రులు శ్రీ చిన్నారెడ్డి, ధర్మాన ప్రాదరావుగారు, మాదాల జననకిరామ్, సమావేశములో వివరిస్తూ నిరసన వ్యక్తం చేశారు . శ్రీ పి . రామచంద్రారెడ్డిగారు .....

(ఇంటరప్షన్స్)

సమ్‌థింగ్ ఈజ్ రిలెటెడ్ టు మై పర్సనల్ .....

శ్రీ ఎన్ . చంద్రబాబు నాయుడు : ఒక అప్పీలు చేస్తున్నాను . కంటెంటు మాటాడుతున్నారు – చదివారు . స్పీకరుగారు కూడా చదివారు . అది కాకుండా, పనికి రాని ప్రెస్ వ్రాస్తే, దానిపై మాట్లాడడం మీద అలా అనాల్సింది కాదు . దయచేసి దీనిని క్లోజ్ చేయండి? ఎప్పుడో జరిగిన సంఘటనలు కావాలని అదే ముందు పెట్టుకుని మొత్తం సబ్జెక్టును డీవియేట్ చేయడం మంచిది కాదు . ప్రజలు అపార్థం చేసుకుంటారు . ఈ సబ్జెక్టు కావాలని డిమాండు చేసి డీవియేట్ చేయడం మంచిది కాదు . దయచేసి, హౌసును నడపాలి . చాలా మంది ఊర్లలోకి పోవాల్సి వుంది .
మ. 1.50

చాలా మంది ఊళ్లకు పోవాలి. మంత్రిగారు సమాధానం చెప్పవలసిన అవసరం ఉంది. అనుమతివ్వాలని కోరుతున్నాను. పత్రికల వారు ఉన్నారు. అపోజిషన్ లీడర్‌గారు మాట్లాడుతూ ''పనికి రాని జర్నలిస్టులు'' అని అన్నారు. దానిని విత్‌డ్రా చేస్తే సభకు హుందాగా ఉంటుంది. విత్‌డ్రా చేసుకోవాలని కోరుతున్నాను. హౌస్‌లో జరిగింది కనుక నేను వారిన రిక్వెస్ట్ చేస్తున్నాను.

శ్రీ డి. శ్రీనివాస్: అధ్యక్షా, నాకు ఒక్క నిమిషం టైం ఇవ్వండి. ఇందులో నాలుగు సెంటెన్స్‌లు అండర్‌లైన్ చేశారు. బిగినింగ్‌లో ఉంది....

ఛైర్మన్: ప్లీజ్ కూర్చోండి.

శ్రీ డి. శ్రీనివాస్: ఇది న్యాయం కాదు అధ్యక్షా, అన్యాయం. మీరు చదవండి. ఒక్క నిమిషం ఇస్తే అయిపోతుంది.చాలా ముఖ్యం. ''పరిశ్రమల శాఖ మంత్రి పి. రామచంద్రా రెడ్డిగారు మాతో సంప్రదించలేదు....

( అధికార పక్ష సభ్యుల నుండి అంతరాయం)

ఆ తరువాత చూడండి. కేవలం నాలుగు సెంటెన్స్‌లను అండర్‌లైన్ చేశారు. అవే చదివారు. ముఖ్యమంత్రిగారు మొత్తం చదివితే అర్థం అవుతుంది.

(ఇంటరప్షన్స్)

డా. వై.ఎస్. రాజశేఖర రెడ్డి అధ్యక్షా, ముఖ్యమంత్రిగారు మాట్లాడుతూ ''పనికిమాలిన జర్నలిస్టులు'' అని నేను జనలైజ్ చేసినట్లు చెప్పారు.

(ఇంటరప్షన్స్)

**(గౌ. సభాపతి అధ్యక్షస్థానంలో ఉన్నారు.)**

నేను ఆ రకంగా అనలేదు. ''ఎవరో ఒక పనికిమాలిన జర్నలిస్టు ఒక కట్టుకథ రాస్తే'' అని అన్నాను. నేను జనరలైజ్ చెయ్యలేదు. I have not made generalization on any body. మొత్తం మీద ఈ కాల్ అటెన్షన్ మోషన్‌లో సబ్జెక్ట్‌ను డీవియేట్ చెయ్యడానికి మేము ప్రయత్నం చేశామా, గౌరవ సభ్యులు బ్రహ్మయ్యగారు ప్రయత్నం చేశారా అనేది రాష్ట్రమంతా చూస్తోంది. మళ్లీ దాని జోలికి పోను.

(ఇంటరప్షన్స్)

జర్నలిస్టులకు సంబంధించి '' ఎవరో ఒక పనికి మాలిన జర్మలిస్టు కట్టుకథ రాస్తే'' అని అన్నాను. జనరలైజ్ చెయ్యలేదు. దాని వల్ల ఇబ్బంది కలిగితే , I am absolutely ready to withdraw it.

ఈ మొత్తం రు. 200 కోట్ల రాయితీలలో ఇండియా సిమెంట్స్‌కు ఏదయితే ఇచ్చారో, వాటిని వర్కవుట్ చెస్తే, రు. 400 కోట్లకు తక్కువ కాదు. కారణం ఏమంటే ఈ రాయితీ ప్రకారం వారికి సంబంధించి, ఈ రు. 200 కోట్లకు జి.వొ ఇచ్చిన నాటి నుంచి వారు కట్టవలసిన సేల్స్‌ట్యాక్స్ రు. 200 కోట్లు ఎక్యుమలేట్ అయ్యే వరకూ వారి వద్దనే ఉంచుకోవచ్చు అన్నారు. ప్రజల నుంచి వసూలు చేసి ప్రభుత్వానికి కట్టాలి. 14 సంవత్సరాల తరువాత దీనినివారు అదే వాయిదాలలో రిటన్ చెయ్యాలి వడ్డీ లేకుండా.. అదీ రాయితీ. రు. 200 కోట్లు రాయితీ, కట్టవలసిన పన్ను, నాకు తెలిసి, ప్రస్తుతం టర్నోవర్ ప్రకారం 4 సంవత్సరాలలో కేవలం రు. 200 కోట్లు వసూలు చేసుకోవచ్చు. ఎక్కువంటే 5 సంవత్సరాలలో వసూలు చేసుకోవచ్చు. ఈ 5 సంవత్సరాలకు సంబంధించి ఈ రాయితీ మరొక 9 సంవత్సరాలు వారి వద్దే ఉంటే ఎంత అవుతుంది? 5 సంవత్సరాలకు బ్యాంకులో వేసినా రెట్టింపు అవుతుంది. 12 శాతం, 14 శాతం వడ్డీని లెక్క కట్టినా రెట్టింపు అవుతుంది. రు. 200 కోట్లు 10 సంవత్సరాలు వారి వద్ద ఉంటే కనీసం రు. 400 కోట్లు కేవలం వడ్డీకి సంబంధించినరాయితీ ఉంటుంది. ఈ రకంగా వారికి ఇవ్వడానికి ఏ విధంగానూ వారు అర్హులు కాదు. బి.ఐ.ఎఫ్.ఆర్ వారు రాయితీ ఇవ్వమన్నారని చెప్పారు. ఇంతకంటే సత్యదూరమయిన విషయం మరొకటి ఉండదు. బ్రహ్మయ్య గారు చెప్పింది నూటికి 150 శాతం సత్యదూరం అనే విషయాన్ని ఖచ్చితంగా చెబుతున్నాను. కాదంటారేమో చెప్పమనండి. మొత్తం సి.సి.ఐకు సంబంధించి8, 9 యూనిట్స్ ఉన్నాయి. ఆ 8,9 యూనిట్స్‌కు సంబంధించి సిమెంట్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా నే బి.ఐ.ఎఫ్.ఆర్‌కు రిఫర్ చేశారు. లయబిలిటీస్ తగ్గడానికి ఈ ఒక్క యూనిట్‌ను అమ్ము కోడానికి అవకాశం ఇవ్వమంటే ఆనందంగా అమ్ముకోమని బి.ఐ.ఎఫ్.ఆర్ చెప్పింది. ఓపెన్ టెండర్స్‌లో ఇండియా సిమెంట్స్ వారు రు. 199 కోట్లకు కోట్ చేశారు. అంబుజా కంటే ఇండియా సిమెంట్స్ తక్కువకు కోట్ చేశారని వారికి

వచ్చింది. ఇండియా సిమెంట్స్‌కు వచ్చింది. బి.ఐ.ఎఫ్.ఆర్ ఇండియా సిమెంట్స్‌కు రాయితీలు ఇవ్వమని చెప్పలేదు. గవర్నమెంట్ స్టేట్‌మెంట్‌లో చెప్పింది. గతంలో కూడా కన్‌సెషన్స్ ఇచ్చారని చెప్పారు. వోల్టాస్‌కు 1994లో,95లోను, నాగార్జునా ఫర్టిలైజర్స్‌కు 1994లోను, ఆంధ్రా సిమెంట్స్‌కు 2001లోను, ఆల్విన్ నిస్సాన్‌కు 1986,87లోను ఇచ్చారని ఉంది. ఇదేమి క్రొత్త కాదనే పద్ధతులలో మాట్లాడుతున్నారు. అది 100 శాతం తప్పనే విషయం ఈ గవర్నమెంట్ ఇచ్చిన నోటిఫికేషన్‌లో క్లియర్‌గా చెబుతోంది. ముఖ్యమంత్రులు, ఫైనాన్స్ మంత్రుల సమావేశం -- on 16th November, 1999 a conference of Chief Ministers and Finance Ministers was held at New Delhi at the behest of the Cental Gvernment. సెంట్రలే గవర్నమెంట్ పెట్టింది. A consensus was arrived to discontinue sales tax based incentive schemes. The Government of India has also advised the State Governments to identify pipeline industries based on the following….

(Interruptions)

అగ్రిమెంట్ టార్గెట్ 2000 వరకూ ఉంది. దాని ప్రకారం 2000 మార్చి, 31 లోగా ఏ ఇండస్ట్రీస్ ప్రొడక్షన్‌లోకి వస్తాయో, వాటికి సేల్స్‌ట్యాక్స్ కన్‌సెషన్ ఇవ్వాలని స్కీము. ఉన్నవి డిస్‌కనెక్ట్ చేస్తే, పైప్‌లైన్ ఇండస్ట్రీస్ ఇబ్బంది పడతాయనే ఉద్దేశంతో దాని కోసం మరొక జి.వొ ను తీశారు. నవంబరు, 2000లో ఆ జి.వొ వచ్చింది. దాని ప్రకారం మార్చి 2002 వరకూ వచ్చే మార్చి వరకూ ప్రొడక్షన్‌కు వచ్చే అన్ని యూనిట్స్‌కు ఇదే విధమైన సేల్స్‌ట్యాక్స్ కన్‌సెషన్స్ ఇవ్వాలని బి.ఐ.ఎఫ్.ఆర్ రికమెండేషన్ ఉంది.టార్గెట్ 2000లోకి ఇది రాదు కనుక దీనికి ఇచ్చిన ట్యాక్స్ కన్‌సెషన్ పూర్తిగా ఆర్బిట్రరీగా ఇచ్చారు. టోటల్‌గా డిస్క్రిమినేటరీగా గవర్నమెంట్ ఇచ్చింది. అంతా చూస్తే పిక్ అండ్ చూస్‌గా " మా ఇష్టం వచ్చినట్లు చేస్తాము, మా ఇష్టం వచ్చినట్లు ఇస్తాము, ఇష్టమయిన వారికి ఇస్తాము, ఇష్టం లేకపోతే ఇవ్వము" అనే రకంగా వ్యవహరించి ఇచ్చారు తప్ప మరొకటి కాదు. ఈ ఒక్క ఇండస్ట్రీకి ఇచ్చారు తప్ప మరొక దానికి దేనికీ ఇవ్వలేదని మనవి చేస్తున్నాను. బ్రహ్మయ్యగారు చెప్పారు. ప్రైవేట్ మొనాపలీ గురించి చెప్పారు. సిమెంట్ ఇండస్ట్రీస్ రెండు గొడుగుల క్రింద కాకుండా, రాష్ట్ర ముఖ్యమంత్రిగారు మరొక గొడుగును ఎంకరేజ్ చేశారని చెప్పారు. ఆయనకు నాలెడ్జి తక్కువ అనుకుంటాను. మొత్తం నాలుగయిదు గొడుగుల క్రింద వస్తుంది.

మ 2.00

అందులో ఇండియా సిమెంటు గొడుగు ఒక గొడుగు. ఆ విధంగా 4, 5 గొడుగుల క్రింద వస్తే ఈ నలుగురు, ఐదుగురు మోనాపలీస్ కలిసి సిమెంటు ప్రైస్‌ను ఇష్టం వచ్చినట్లు పెంచుకునే కార్యక్రమం చేశారు. గడచిన 3, 4 సంవత్సరాలుగా ఈ రాష్ట్రంలో మన పర్సనల్ ఎక్స్‌పీరియన్స్ తీసుకున్నా ఉన్న 10 సిమెంటు ఫ్యాక్టరీలు కలిసి కూర్చుని కాక్‌టెయిల్ ఏర్పాటు చేసుకుని రేటు రు.150 లు కావాలంటే రు.150 లు అవుతుంది. కాని వారి దగ్గర ప్రొడక్షన్ ప్రాబ్లమ్ వచ్చినప్పుడో లేక మరొకటో వస్తే కాక్‌టెయిల్ బ్రేక్ అవుతుంది. రు.90 లు చేస్తారు. గడచిన 3, 4 సంవత్సరాలుగా ఖచ్చితంగా చూడడం జరిగింది. ఇప్పుడు ఇండియా సిమెంటుకు ఇస్తున్న రాయితీలు ప్రైవేట్ మోనాపలీని ఎంకరేజ్ చేయడానికి ఉపయోగపడుతుంది. కేవలం 3, 4 గ్రూపులకు సంబంధించి ఈ విధమైన కార్యక్రమాలు జరిగితే 3, 4 గొడుగులు దేశంలో ఉన్నా సిమెంట్ ఫ్యాక్టరీ -- I am absolutely sure that in the next six months from today the cement rate రు.200 లు అవుతుంది అనడంలో అనుమానం లేదు. Even a diehard capitalist will never ask for a private monopoly. The Government monopoly is fine but private monopoly is a very, very dangerous aspect. అటువంటి దానికి దోహదం చేస్తున్నారు. దయచేసి అటువంటిది కానివ్వకుండా చూడండి. నల్గొండలో ఈ మధ్యకాలంలో ఒక స్కామ్ వెలుగులోకి వచ్చింది. నల్గొండ జిల్లాలో ఇండస్ట్రీస్ డిపార్టుమెంట్‌కు సంబంధించిన కొంతమంది అధికారులు కలిసి ఏ విధమైన టార్గెట్ 2000 లోకి రాని ఫ్యాక్టరీని టార్గెట్ 2000 కు అన్వయించి వారికి మేలు చేశారని వార్తా పత్రికలలో స్కామ్ బయటకు వస్తే దాని మీద ఎంక్వయిరీ చేసినప్పుడు నాకు తెలిసి కనీసం 6 మంది డెప్యూటీ డైరెక్టర్లను ఇండస్ట్రీస్ డిపార్టుమెంటులో సస్పెండ్ చేశారు. దానికి ఇండియా

సిమెంటుకు ఇచ్చిన రాయితీలలో ఏమాత్రం తేడా లేదు. అవి చిన్న చిన్న చేపలు కాబట్టి వారిని సస్పెండ్ చేశారు. ఇక్కడ పెద్ద చేపలు కాబట్టి ఎవరిని సస్పెండ్ చేయబోతున్నారు? వార్తా పత్రికలలో పుంఖాను పుంఖలుగా వ్రాశారు.

**MADAM SPEAKER:** Rajasekhar Reddy Garu, how much time do you want to take?

**డా. వై. ఎస్. రాజశేఖర రెడ్డి:-** ఐ యామ్ కన్‌క్లూడింగ్. ఆంధ్ర భూమిలో వ్రాశారు. 'ఇండియా సిమెంట్ పన్ను రాయితీలో సిఎమ్ పేషీ అత్యుత్సాహం ' – అధ్యక్షా, దీనికి సంబంధించిన ఫైలు కు కారణం ఏమంటే ఈ అప్లికేషన్ 23.12.1998 లో పెట్టుకున్నారు. అంటే దాదాపు 3 సంవత్సరాల క్రితం రాయితీ ఇవ్వమని పెట్టారు. అప్లికేషన్ పెట్టుకున్న రెండు, మూడు మాసాలలో ఇండస్ట్రీస్ డిపార్ట్‌మెంట్, ఫైనాన్స్ డిపార్ట్‌మెంట్ ఏ పద్ధతిలో కూడా, ఏ స్కీమ్ ప్రకారం కూడా దీనికి రాయితీ వర్తించదు. ఇది నూటికి నూరు పాళ్లు సెకండ్ హ్యాండ్ పరిశ్రమ కొన్నారు. చాలా చోట్ల రాయితీలు ఇచ్చాము కాని ప్రతి చోట గ్రీన్ ఫీల్డ్ పరిశ్రమకు రాయితీలు ఇచ్చాము. ఇది కొత్త పరిశ్రమ కాదు. ఇంతవరకు సెకండ్ హ్యాండ్ పరిశ్రమలకు రాయితీలు ఇచ్చింది లేదని నిర్ద్వంద్వంగా తీసి వేసి తొక్కి పట్టిన ఫైలు 2 1/2 సంవత్సరాల తరువాత వెలుగు చూసింది. ఆ చూడడం కూడా ఒక్కసారి దానికి గో బై సిగ్నల్ ఇచ్చారు. మంత్రి గారి వద్దకు ఫైలు పోతే వారి దగ్గర వారం రోజులు లేటయిందని సిఎమ్ పేషీ నుంచి ఒక ఐఎస్ అధికారి ఎందుకు లేటయిందని మంత్రి గారిని అడిగి మరీ తెప్పించుకున్నారు. ఈ సిమెంటు కంపెనీకిఅమ్మకం పన్ను చెల్లింపుల విషయంలో వెసులుబాటు కల్పించడం ఎంతవరకు సమంజసం? మంత్రి గారు వెంటనే ఫైలు మీద సంతకం చేయలేదని వారం రోజులు ఎందుకు పెట్టుకున్నారని ముఖ్యమంత్రి పేషీ లో పని చేస్తున్న ఐఏఎస్ అధికారి స్వయంగా మంత్రి వద్దకు వచ్చి వెంటనే ఫైలు మీద సంతకం చేయాలని వత్తిడి తెచ్చినట్లు తెలిసింది. చివరకు వత్తిడికి లొంగి పరిశ్రమలు, వాణిజ్య పన్నుల శాఖ మంత్రి సంతకం చేసిన తరువాత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారు ఫైలుపై సంతకం చేశారు. ఇండియా సిమెంట్ కంపెనీ అమ్మకం పన్ను పై ప్రభుత్వం కల్పించిన వెసులుబాటు కారణంగా ప్రభుత్వ ఖజానాకు మొత్తం రు.1000 లు నష్టం వాటిల్లింది అని అధికారులు అంచనా వేస్తున్నారు. దీనిని విద్యాధరరావు గారు ఎందుకు ఖండించలేదు. ఇంతకు ముందు మీరు శ్రీనివాస్ గారిని ఎందుకు ఖండించలేదని అడిగారు. అంటే you accept this. నాకు ఒక్కటే అర్థం కావడం లేదు. 2 1/2 సంవత్సరాలు కోల్డ్ స్టోరేజ్‌లో ఉన్న ఫైలు ఉన్నట్లుండి కాళ్లు వచ్చి పరుగు పెట్టడానికి కారణం ఏమిటి ? రు.200 కోట్ల కు సంబంధించిన కుంభకోణం. దీనికి కారణం ముఖ్యమంత్రి గారు ఈ ఫైలు క్లియర్ చేయండి అని ప్రత్యేకంగా ఆదేశించారు. ఎందుకు ఆదేశంచారో కారణం చెప్పమని చెప్పండి. -- Because a deal was struck. ఈరోజుకు కూడా ఒక్కటే చెబుతున్నారు. మేము కావలసిన వారికి రాయితీలు ఇస్తాము అని చెబుతున్నారు. అంతకు ముందు ఇలా పాలసీలు ఇస్తే పాలసీలో నోటీసు ఇస్తున్నారు. మీ పాలసీ ప్రకారం ఫలానా ఫలానా రాయితీలకు ఎవరు అర్హులో వారు అప్లయ్ చేసుకోండి, డిపార్టుమెంటులో ఇవ్వండి ఆ రాయితీలు తెచ్చుకోండి అనేవారు. ఇప్పుడు ఆ విధంగా జరగడం లేదు. It is totally discriminatory and done on pick and choose basis. దీనికి సంబంధించి ఏ ఒక్క చోట కూడా ఈ డిస్క్రిమినేటరీ అఫిడవిట్ అన్నది ఏ కొంచెం కూడా యాజిటేట్ చేయలేదు. కోర్టు విధానం గురించి మాట్లాడలేదు. ఖచ్చితంగా ఒక్క మాట చెప్పాలి. కేవలం 900 మంది కార్మికుల కోసం చేసామంటే మమ్ములను నమ్మమంటారా? 900 కార్మికుల కోసం చేసుంటే ఈ రాష్ట్రంలో గత 5, 6 సంవత్సరాల నుంచి కనీసం 39 వేల పరిశ్రమలు మూత పడ్డాయి. ఉపాధికోల్పోయిన కార్మికులు చాలా మంది ఉన్నారు. వాటిలో కొన్ని ఐడిసి వేలం వేసినవి, కొన్ని ఎస్ఎఫ్‌సి వేలం వేసినవి, కొన్ని వేలానికి రాకుండా ఉన్నాయి. అటువంటి పరిశ్రమలకు ఖాయిలా పడ్డ ప్రతి పరిశ్రమ వారు ఏ రేటుకు కొంటారో – ఇప్పుడు రు.200 కోట్లకు ఇండియా సిమెంటు వారు కొంటే రు.400 కోట్లు రాయితీలు ఇచ్చారు. ఆ విధంగా మిగిలిన పరిశ్రమలు రు. 50, 10, 5, 2 కోట్లు కాని, రు.20 లక్షలు కాని ఎవరైనా కొంటే అదే విధంగా రాయితీలు ఇస్తారా అని చెప్పవలసిన అవసరం ఖచ్చితంగా ఉంది. ఈ విధంగా మీరు ఇండియా సిమెంటుకు ఇచ్చిన రాయితీలు పూర్తిగా తప్పు. అన్యాయం. కేవలం ప్రైవేటు అవసరాలకు ఇచ్చింది తప్ప మరొకటి కాదు. Either you scrap the G.O., or make it a uniform policy to all. మీరు కోర్టు జడ్జిమెంట్‌ను అడ్డం పెట్టుకుంటే తప్పు. You are playing a total fraud on the people of Andhra Pradesh.

శ్రీ కె. విద్యాధర రావు:- అధ్యక్షా, నేను స్పష్టంగా ఎటువంటి దాపరికం లేకుండా జీఓలు కాని ఆ జీఓలో ఫైనల్ ఆర్డర్ ఏది ఉంటే అది ఇష్యూ అయింది. ఈ జీఓ 540 చూసినట్లయితే డిపార్టుమెంటు వారు అందులో పొందుపరచడం జరిగింది. ఎటువంటి దాపరికం లేకుండా ట్రాన్స్‌పరన్సీ కోసం గతంలో రాజశేఖర రెడ్డి గారు, మైసూరా రెడ్డి గారు శ్రీనివాస్ గారు మంత్రులుగా చేశారు. ఈ రోజు final order was communicated through G.O. but not the discussion part of the department. ఇందులో దాపరికం ఉన్నట్లు, భూతం ఉన్నట్లు దాచి చేయాలని కాదు. It is as per the uniform policy of the Government. ప్రభుత్వం పదే పదే గతంలో చెప్పాము. ముఖ్యమంత్రి గారు స్పష్టంగా చెప్పారు. ఈ రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే, నిరుద్యోగ సమస్య నిర్మూలన కావాలంటే అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు మనం సమతూకంగా చేయాలంటే, వ్యవసాయక రాష్ట్రాన్ని పారిశ్రామిక రాష్ట్రంగా తీర్చిదిద్దిన రోజునే రాష్ట్ర ఆర్థిక పరిస్థితి అభివృద్ధి చెందుతుంది. రాష్ట్రాన్ని పారిశ్రామికంగా తీర్చి దిద్దితే తప్ప మనుగడ లేదు.

మ. 2.10

రాష్ట్రాన్ని పారిశ్రామికంగా ప్రమోట్ చేయాలనే ఆలోచనతో రాష్ట్రంలో పరిశ్రమలను ప్రోత్సహించడం కోసం 1995వ సంవత్సరంలో ముఖ్యమంత్రిగారు పదవి చేపట్టాక ప్రమోషనల్ ఇండస్ట్రియల్ పాలసీని ఇన్షియేట్ చేయడమే గాకుండా టార్గెట్ 2000 అని 1996వ సంవత్సరములో జి.ఒ. ఇష్యూ చేయడం జరిగింది. ఇండస్ట్రియల్ పాలసీ గురించి ఎలాంటి దాపరికం లేకుండా ఈ రాష్ట్రంలో వున్న వనరుల గురించి, ఇతర రాష్ట్రాలలోను, విదేశాలలో కూడా స్పష్టంగా చెప్పడం జరిగింది. యూనిఫామ్ పాలసీ గురించి చెప్పాము. వారు అడిగితే నేను జి.ఒ.లు పంపించాను. నా జవాబులో కూడా స్పష్టంగా కోట్ చేశాను under what concept we have given for mega projets with investment exceeding Rs.100.00 crores. Government may consider special package of incentives on case to case basis based on the gestation period of projects, pioneer nature of projects, locational aspects. కడప జిల్లా వెనుకబడ్డ ప్రాంతం అనే ఆలోచనతో ఈనాడు అక్కడ ఎన్నో లైమ్ స్టోన్ డిపాజిట్స్ వున్నప్పటికి ఆ రోజు1984వ సంవత్సరములో there was a study made about lime-stone deposits. ఎన్ని ఇండస్ట్రీలు రావచ్చునేది రిపోర్టు చేశారు. కడప జిల్లాలో 15 లేక 19 సిమెంట్ ఇండస్ట్రీలు పెట్టుకోవచ్చని ఐడెంటిఫై చేసి ఆ నాడు స్పష్టంగా చెప్పడం జరిగింది. ఇప్పటి వరకు వారు కేవలం ఈ ఒక్క దానినే సింగిల్‌ఔట్ చేసి చెప్పడం జరిగింది. వారికి పైప్‌లైన్ కాన్సెప్ట్ ప్రాజెక్ట్స్ పంపించాను. అదే విధంగా భవిష్యత్తులో మెగా ఇండస్ట్రీస్ ఎన్ని ఇవ్వాలని చెప్పి పంపించడం జరిగింది. అండర్ ద టార్గెట్ 2000 ఇన్‌సెంటివ్స్‌కు 153 సిమెంట్ ఫ్యాక్టరీలకు either mini or clinker based or major industries కు ఇవ్వడం జరిగింది. గౌరవనీయ రాజశేఖరరెడ్డిగారు, శ్రీనివాస్‌గారు చెప్పారు. ఈ పైప్‌లైన్ కాన్‌సెప్ట్ ఎందుకు చేశామంటే రాష్ట్రం ఈనాడు he should not be discriminated. He should not be at dis-advantage. ఈనాడు ముఖ్యమంత్రిగారి కో ఆర్డినేషన్‌తో ఫైనాన్స్ మినిస్టర్‌గారు, ముఖ్యమంత్రిగారు స్టేట్‌మెంట్ ఇచ్చారు. ప్రధానమంత్రిగారు ఫైనాన్స్ మినిస్టర్ గారిని పిలిచారు. కట్‌త్రోట్ కాంపిటీషన్ వల్ల రాష్ట్ర ఆర్థికవ్యవస్థ దెబ్బతింటుందని 1999 డిసెంబర్ 31వ తారీఖు తరువాత ఈ ఫైనాన్షియల్ ఇన్‌సెంటీవ్స్ వుండకూడదని యూనిఫామ్ పాలసీని ప్రమోట్ చేశారు. దాని తరువాత ఎలా ఇచ్చారని వారు అడుగుతున్నారు. స్టేట్ ఇంటరెస్ట్ ఏ మాత్రం వున్నా మా మిత్రులు బ్రహ్మయ్యగారు అన్నట్లు కనీసం రాష్ట్ర ఇంటరెస్ట్‌కానీ, వెనుకబడ్డ ప్రాంతమైన కడప జిల్లా యొక్క ఇంటరెస్ట్‌ను కూడా వారు ఒక్క క్షణం ఆలోచన చేసే పని లేదు. రాజకీయం కోసం విమర్శలు గుప్పించడమే వారి పని. ఈ రాష్ట్రాన్ని అభివృద్ధి చేయాలనే ఆలోచనతో అన్ని విషయాలను దృష్టిలో పెట్టుకుని we have come forward with the pipeline GO. 588 ప్రకారం మొత్తం ఎన్ని ఇండస్ట్రీలు వున్నాయో అన్నిటికి మేము ఎక్స్‌టెండ్ చేశాము. ఎక్స్‌టెండ్ చేయడమే గాకుండా టార్గెట్ 2000-2002 మార్చి 31వ తేదీ వరకు ఎక్స్‌టెండ్ చేస్తూ ఎక్కడైతే మెగా ప్రాజెక్టులు వున్నాయో వాటిని రెండు సంవత్సరాలలో పూర్తి చేయలేరని చెప్పి 2004 వరకు కూడా ఎక్స్‌టెండ్ చేశాము. ఇండియా సిమెంట్స్ గురించి కానీ, సంఘీ సిమెంట్స్ గురించి కానీ, గుజరాత్ అంబుజ సిమెంట్స్ గురించి కానీ నేను మైసూరారెడ్డిగారికి ఆ జి.ఒ. కాపీ కూడా పంపించడం జరిగింది. ఇదే గాకుండా ఈనాడు గోవా కానీ, పాండిచ్చేరి స్టేట్ కానీ జీరో

పాయింట్ ట్యాక్స్ కట్టడం మూలాన ఎలక్ట్రానిక్ ఇండస్ట్రీస్ మొత్తం మన రాష్ట్రానికి డైవర్ట్ అయిన పరిస్థితి ఏర్పడింది. ఈ రోజుకు జీరో పాయింట్ ట్యాక్స్ గోవా ఇంప్లిమెంట్ చేస్తున్నది. ఈ విధంగా ఒక యూనిఫామ్ పాలసీని గవర్నమెంట్ ఆఫ్ ఇండియా ఈనాడు ఫార్ములేట్ చేసినప్పటికి కొన్ని రాష్ట్రాలు కట్‌త్రోట్ కాంపిటీషన్‌గా పెడుతూ వుంటే having given a deep thought that we should not be far behind .ఈనాడు చూసినట్లయితే హిస్టారికల్‌గా కానీ, జియోగ్రాఫికల్‌గా కానీ – దురదృష్టం మేము ఏదైనా అంటే రాజకీయం అంటారు. 35 సంవత్సరాలు వారే పరిపాలించారు. పారిశ్రామికంగా ఈ రాష్ట్రాన్ని అభివృద్ధి చేయాలనే ఆలోచన వారికి లేదు. దాని వలన ఈనాడు చెన్నై కాని, ముంబాయి కానీ, ఢిల్లీ కానీ, బెంగుళూరు కానీ వాటి చుట్టుపక్కల ఇండస్ట్రియల్ క్లస్టర్స్ డెవలప్ అయ్యాయి. ancillary unitsÿ డెవలప్ అయ్యాయి. ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్ చేసుగో గలిగారు. ఈ రాష్ట్రానికి వచ్చే ఆదాయం పోయింది. నిన్న గాక మొన్న చర్చలలో మన రాష్ట్రంలో ఎంప్లాయ్‌మెంట్ కర్నాటకతో కానీ, తమిళనాడుతో కానీ పోల్చుకున్నట్లయితే నామమాత్రంగా వున్నదని గౌరవ ప్రతిపక్ష నాయకులు చెప్పారు. ఇండస్ట్రీలు మూతపడుతున్నాయని చెప్పారు. ఒక ప్రక్క మూత పడుతున్నాయని, ఎంప్లాయ్‌మెంట్ లేదని అంటున్నారు. రెండవ ప్రక్క ప్రమోషన్స్ కోసం ఇండస్ట్రీస్‌ను ఎట్రాక్ట్ చేయడం కోసం ఇప్పుడు సందు దొరికిందని దానిని గురించి పట్టుకుందామని చెప్పి అనుకున్నారు. కొండను త్రవ్వి ఎలుకను పట్టుకున్నట్లు, నేతి బీరకాయలో నెయ్యి ఎంత వున్నదో కాంగ్రెస్ పార్టీ వారి ఆరోపణలో కూడా అంతే నిజం వున్నది. అదీ గాకుండా ఈనాడు పైప్‌లైన్స్ కాంట్రాక్ట్ గురించి నేను చెప్పాను. మెగా 14 ఇండస్ట్రీలు లిస్ట్‌ఔట్ అని జి.ఒ.లు ఇష్యూ చేశాము. వంద కోట్ల లోపల యూనిట్స్‌కు 16 సిమెంట్ యూనిట్స్‌కు ఎక్స్‌టెండ్ చేశాము. Clinker and Mini యూనిట్స్‌కు 42 సిమెంట్ యూనిట్స్‌కు జి.ఒ.లు జారీ చేశాము. ఇందాక టార్గెట్ 2000లో 153 సిమెంట్ ఇండస్ట్రీస్‌కు ఎక్స్‌టెండ్ చేశామని చెప్పాము. కన్‌జంప్షన్ అనేది జి.ఒ. నెం . 540 అనేది ఒక ఇండియా సిమెంట్ లిమిటెడ్ అని ఎందుకు క్లారిఫై చేశారని చెప్పారు. కారణం there are clear precedents. కాంగ్రెస్ పార్టీఅధికారంలో వున్నప్పు నాగార్జున ఫెర్టిలైజర్స్‌కు 5 సంవత్సరాలు ఇచ్చారు. ఆల్విన్‌కు ఇచ్చారు. తరువాత మా ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రాయలసీమ పేపర్ మిల్స్‌కు, బిఐఎఫ్ఆర్ యూనిట్‌కుఇచ్చాము. ఇంతవరకు దానిని రీ ఓపెన్ చేసుకోలేక పోయాము. ఇటీవలి కాలంలో అక్కడ సిమెంట్స్‌కు ఇచ్చాము. ఈ విలువైన ప్రిసీడెంట్స్ వున్నప్పుడు ఇక్కడ ఒక కంపెనీ బిఐఎఫ్ఆర్ కంపెనీ నుంచి యూనిట్ కొనుగోలు చేసింది. నేను ఇప్పుడు I never said. My submission is very clear. బిఐఎఫ్ఆర్ రూట్‌లో ఇండియా సిమెంట్స్ లిమిటెడ్ ఎక్వయర్ చేసిందని ఎక్కడా నా జవాబులో చెప్పలేదు.

శ్రీ వై. ఎస్. రాజశేఖర రెడ్డి:– బ్రహ్మయ్య గారు చెప్పారు.

శ్రీ కె. విద్యాధరరావు:– బ్రహ్మయ్యగారు చెప్పారని వారు ఒక చెత్త జర్నలిస్ట్ వ్రాసారని అన్నారు. మరల ఒక జర్నలిస్ట్ వ్రాసింది ఎందుకు కాంట్రడిక్ట్ చేయలేదన్నారు. మరి ప్రతిపక్షాలు ఏది మాట్లాడిన చెలామణి అవుతుందని చెప్పి ఇష్టం వచ్చినట్లు మాట్లాడి ఇవాళ మరల నా మీద ఆరోపణలు చేయడం సమంజసం కాదు. ఈ ఇండియా సిమెంట్ లిమిటెడ్ కంపెనీ, బిఐఎఫ్ఆర్, సిసిఐ వారు 1996వ సంవత్సరంలో

(INTERRUPTIONS)

You have to come to my rescue. Let me complete my reply.

MADAM SPEAKER: Don't comment on Press.

SRI K. VIDHYADHARA RAO: I have not commented. I have the greatest respect for the Press. మా యూనిట్స్ అన్నీ కూడా ఫైనాన్షియల్‌గా వారు పెట్టినదే. మేము రివైజ్ చేసుకునే పరిస్థితి లేదని బిఐఎఫ్ఆర్ ముందుకు వెళ్లారు. In 1996 CCI went before BIFR. ఆ పర్మిషన్ కోసం వారు పెడితే ఇవాళ మరి they again made a proposal seeking permission to sell the Yerraguntla unit for utilisation of those funds to revive other units. When

they went for permission, BIFR gave that permission to sell that unit. బిఐఎఫ్ఆర్ యూనిట్‌లో కూడా స్పష్టంగా చెప్పడం జరిగింది. వాళ్ల ఎసెస్‌మెంట్ వయబులిటీ కోసం స్టడీ చేశాము. బిఐఎఫ్ఆర్‌తో పాటు దిస్ కాపి ఆల్‌సో అటాచ్డ్. వయబులిటీ స్టడీ రిపోర్ట్ ఆల్‌సో అటాచ్డ్. ఇప్పుడు సిసిఐ ఎర్రగుంట్ల దానికి నాలుగు లక్షల ఎగ్జిస్టింగ్ కెపాసిటీ నుంచి ఒక మిలియన్ టన్స్‌కి ఎక్స్‌పాండ్ చేసుకోడానికి కావలసిన మెటీరియల్ వున్నది. But they have not done it. That machine is available, but because of lack of finance availability. Why will they go before BIFR? Do they not know why they go before BIFR? Becuase it is a sick project, they went before BIFR. ఫైనాన్షియల్ ఇంపుట్ చేసుకునే అవకాశం లేక. He is not contradicting it. But he is contradicting BIFR Report. We want to send BIFR report to my friend and also to those who contradicts. In this it is clearly there.

Dr. Y.S.RAJASEKHAR REDDY: Clearly what?

SRI K.VIDHYADHARA RAO: Under BIFR Report it is clearly there saying, 'that permission is granted to CCI to sell it to India Cements Limited.' మిత్రులు పార్థసారదిగారుఅడిగారు. 900 మందిని వాళ్లుప్రొటెక్ట్ చేస్తూ ఏమైనా చర్యలు తీసుకున్నారా అని. It is a conditional sale that there will be no break in service. Their services will continue. అని చెప్పి స్పష్టమైన కండిషన్స్‌తో అమ్మ డం జరిగింది.

మ. 2.20

అదే విధంగా వారు చెప్పారు. Relief concession with respect to sales tax has to be verified from the State policy and guidelines of the State Government. స్టేట్ గవర్నమెంట్ కావాలంటే యివ్వవచ్చునని చెప్పి, వారు యిచ్చినట్లయితే యిది సర్వయివ్ అవుతుందని స్పష్టంగా రిపోర్టులో చెప్పడం జరిగింది. ~~ఈ~~రకంగా ~~ఈ~~నాడు వారు అమ్మిన దానిమీద , వీరు రు. 200 కోట్లు తెచ్చి when at the time of closure it was running 27% capacity. రాష్ట్ర ప్రభుత్వానికి, కేంద్ర ప్రభుత్వానికి రు. 30 కోట్లు బాకీపడిపోయారు. ఎలక్ట్రిసిటీ డ్యూస్ కానీయండి, సేల్స్ ట్యాక్స్, ఎక్సయిజ్ డ్యూటీ, రాయల్టీ, వీటన్నింటికీ కలిపి రు. 30 కోట్లు బాకీలు వున్నాయి. They were not able to run the unit with full capacity. అధ్యక్షా, ఇందాక నేను మనవి చేశాను. కడప జిల్లాలో 19 సిమెంట్ యూనిట్స్ పెట్టే స్కోప్ వుంటే, మూడే యూనిట్స్ వున్నాయి. ఏమయినా అంటే రాజకీయం అంటారు. కోరమాండల్ ఫెర్టిలైజర్ యూనిట్ why they were forced to sell that unit? అనేది అందరికీ తెలుసు. అదే విధంగా కడపలో వుండే మూడవ మెషినరీని సిసిఐకి ఎందుకు అమ్మవలసి వచ్చిందో అందరికీ తెలుసు. నేను ప్రత్యేకంగా చెప్పనక్కరలేదు. ఏమన్నా అంటే నేను ఆరోపణ చేశానంటారు. ఎవరి అనుమతితో రన్ కావాలని కోరుకున్నారో, ఎందుకు యిబ్బంది ఏర్పడి అమ్ముకున్నారో నేను చెప్పనక్కరలేదు. అటువంటి యూనిట్‌ను బ్యాక్‌వార్డ్ ఏరియాలో ఎంకరేజ్ చేయాలని ఆ విధంగా చేశాము. కడపలో నాగార్జున ఫెర్టిలైజర్స్, రాయలసీమ పేపర్స్, ఆంధ్ర సిమెంట్స్, వీటికి కూడా యిచ్చారు. గతంలో ఆల్విన్ నిస్సాన్‌కు యిచ్చారు. ఇటువంటి ప్రిసిడెంట్స్ వున్నాయి. మనం అనుకున్న ప్రకారం రు. 200 కోట్లు పెట్టారు కాబట్టి వన్ మిలియన్ టన్స్ ఎన్‌హ్యాన్స్డ్ కెపాసిటీ ఎక్స్‌పాన్షన్‌కు అవకాశం వుందనే, టార్గెట్ 2000 ప్రకారం వారు గనుక ఎరెక్ట్ చేసి వుంటే we would have to give 135% to promote. But we have limited only to Rs.200.00 crores.

సిక్ ఇండస్ట్రీస్‌కు ఎందుకు రాయితీలు యివ్వడం లేదని రాజశేఖరరెడ్డిగారు అడిగారు. I would like to bring to his notice. We have also issued a GO to revive sick industries in the State. GO.Ms.No.319 where we have also given financial and non-financial facility to revive the 28% small scale and major industries which are sick in the State. Reviving sick industries is as goo as getting a new industry. We have not neglected sick industries. We have got an uniform policy. There is nothing hidden. Even in the cement industry, now they are telling India Cements కార్టిల్ అని చెప్పి వారు చెబుతున్నారు. దాన్ని ప్రోత్సహించడానికి ప్రభుత్వం యిచ్చిందని చెబుతున్నారు. మిత్రులు రాజశేఖరరెడ్డి చెప్పారు అధ్యక్షా. మిత్రులు నర్సింహయ్య

గారు చెప్పినట్లు రు. 115 కోట్లు పెట్టి విష్ణు సిమెంట్స్ కొన్నారు. రు. 400 కోట్లకు దాన్ని అమ్మారు. కార్టిల్ ఫార్మ్ చేశారు అని అన్నారు. కార్టిల్ ఫార్మ్ చేసేవారు ఎవరయినా అమ్ముకుంటారా అధ్యక్షా? ఇండియా సిమెంట్స్‌కు సంబంధించి కార్టిల్ ఫార్మ్ చేయాలనే ఆలోచన వుంటే వారు అమ్ముకుంటారా అని అడుగుతున్నాను. ఇందులో గుర్తించవలసిన విషయం ఒకటి వుంది. Yes. This Government is very much concerned about not allowing cement cartil in the State. ఈనాడు మన దేశంలో 129 మిలియన్ టన్స్ కెపాసిటీ వుంటే , ఈనాడు గుజరాత్ అంబుజా గ్రూప్, ఆదిత్య బిర్లా గ్రూప్ , వీరి అధీనంలో 50 పర్సెంట్ ఆఫ్ ది కెపాసిటీ వుంది. వారు యిక్కడి యూనిట్స్ కొని, వారి సిమెంట్ యూనిట్స్ పెడుతున్నారు. వారేకాకుండా లఫాస్ అనే ఫ్రెంచ్ కంపెనీ they have already acquired three major units in the Eastern sector. అదే విధంగా ఇటారీ అనే యిటాలియన్ కంపెనీ కెకె బిర్లా యొక్క జువారీ గ్రూప్‌తో కలిసి విష్ణు సిమెంట్స్‌ను కొనుగోలు చేసిన విషయం అందరికీ తెలుసు. It is in the process of finalisation. ఈనాలుగు కంపెనీలు కలిసి డామినేట్ చేస్తూ కార్టిల్ ఫార్మ్‌చేస్తే వుయ్ విల్ నాట్ బి యిన్ ఎ పొజిషన్ టు కంట్రోల్ ది ప్రైసెస్. అందుకని మినీ సిమెంట్ ప్లాంట్స్, మెగా సిమెంట్ ప్లాంట్స్‌కు సంబంధించి , ఈ నాలుగు గ్రూప్స్‌కు పోకుండా, with a view to extend support viz., to protect rural employment, to protect the cement industry, for maximum utilisation of our 36 million tons of lime-stone that is available in Andhra Pradesh, we have taken this decision. ఈ రకంగా చేశాము తప్ప, కేవలం ఇండియా సిమెంట్స్ ఒక్క దానికి ప్రత్యేకంగా జీవో యివ్వలేదు. కానీ వారు ఆ విధంగా ప్రత్యేకంగా జీవో యిచ్చినట్లుగా చెబుతున్నారు. మిత్రులు శ్రీనివాస్ గారు ఒక మాట చెప్పారు. ఆ మాట చెప్పకపోతే నేను కంప్లీట్‌గా రిప్లయ్ యిచ్చినట్లు కాదు. 1991లో మినీ సిమెంట్ ప్లాంట్స్‌కు యిచ్చినప్పుడు చంద్రబాబునాయుడు గారు లేచి గొర్రెలు తినే వారు పోతే, బర్రెలు తినే వారు వచ్చారు అని అన్నారు. ఆ మాట వారికే వర్తిస్తుంది అని అన్నారు. ఈ సందర్భంగా మిత్రులు శ్రీనివాస్ గారు ఒక విషయం గుర్తు చేసుకోవాలి. నేను అంటే బాగుండదు అధ్యక్షా. 1989లో డాక్టర్ మర్రి చెన్నారెడ్డిగారు ముఖ్యమంత్రిగా వున్నారు. 1993లో జనార్దనరెడ్డిగారు ముఖ్యమంత్రిగా వున్నారు. 1992 చివరలో విజయభాస్కరరెడ్డి గారు ముఖ్యమంత్రిగా వున్నారు. మేకలు తిన్న వాడు పోతే బర్రెలు తిన్న వాడు వచ్చాడు. బర్రెలు తిన్నవాడు పోతే ఏనుగులు తిన్న వాడు వచ్చాడు అని స్టేట్‌మెంట్ యిచ్చింది ఎవరో అందరికీ తెలుసు. ఇక్కడ కూర్చున్న ప్రతి ఒక్కరికి తెలుసు, పత్రికల వారికి తెలుసు. చంద్రబాబునాయుడు మాట్లాడింది, విద్యాధరరావు మాట్లాడింది, అశోకగజపతి రాజు గారు మాట్లాడింది, తమ్మినేని సీతారాం గారు మాట్లాడింది వారు చెబుతున్నారు. మీరు మీ హయాంలో ఏడు జీవోలు దేనికి యిచ్చారు? జీవోయంయస్ నం . 376 ఎందుకు యిచ్చారు? సారా సీసాలను ప్రొటెక్ట్ చేయడానికి, సారాయి వ్యాపారస్థులను ప్రొటెక్ట్ చేయడానికి , మీ జేబులను నింపుకోవడానికి, ఆ రోజు అనుమతులు యిచ్చారు. పరిశ్రమలను ప్రోత్సహించడానికి యిచ్చారా? రిట్రాస్పెక్టివ్ ఎఫెక్ట్‌తో యిచ్చారు. రు. 178 కోట్ల రూపాయలకు సంబంధించి యిచ్చారు. మైసూరారెడ్డిగారు చెబుతున్నారు. శ్రీనివాస్ గారు చెబుతున్నారు. ప్రొసీడింగ్స్ వున్నాయి. కావాలంటే తమ ద్వారా వారికి పంపడానికి నాకు అభ్యంతరం లేదు. అంతే కాదు అధ్యక్షా, 416 జీవో ఒకటి యిచ్చారు. ఇప్పుడు చెబుతున్నారు. మీరు కొన్ని రాయితీలు యిస్తే, నిరుద్యోగ సమస్య పరిష్కారం కావడమో, మరేదన్నా ప్రయోజనం చేకూరుతే ఎవరూ కాదనరు. మిత్రులు నర్సింహయ్యగారు చెబుతున్నారు. 416 జీవో దేనికి యిచ్చారు? ITC ఆగ్రోటెక్‌కు పర్‌ఛేజ్ ట్యాక్స్‌లో 4 శాతం రాయితీ యిచ్చారు. దానివల్ల జరిగిన పరిణామం ఏమిటి? రాయలసీమలోని వెనుకబడిన కర్నూల్ జిల్లాలో 278 ఇండిజీనియస్ ఎక్స్‌పెల్లర్ యూనిట్స్ మూతపడ్డాయి. కుటీరపరిశ్రమలు సొంతం మూతపడ్డాయి. అన్‌ఎంప్లాయ్‌మెంట్ ఉత్పన్నం అయింది. ఈనాడు ఏమి అయింది? ITC ఆగ్రోటెక్‌ను కాన్ ఆగ్రోస్‌కు అమ్మారు. ఆగ్రో వారు కూడా దుకాణం మూసుకోవలసి వచ్చింది. అక్కడి రైతుల పరిస్థితి ఏమిటి? వారు పండించిన నూనెగింజలకు ప్రాసెసింగ్ యూనిట్స్ లేక అల్లాడుతున్నారు. దీనికి ఎవరు బాధ్యులు? మినీ సిమెంట్ ప్లాంట్స్‌కు మీరు యిచ్చామని అన్నారు. దేనికి యిచ్చారు? మీరు బాగా వున్న యూనిట్స్‌కు, బాగా లేని యూనిట్స్‌కు అన్నింటికి యిచ్చారు. మీరు అన్న దానికే అన్నాము శ్రీనివాస్ గారూ. సిమెంట్ పరిశ్రమ ఖాయిలా పడుతున్నదని, మినీ సిమెంట్ ప్లాంట్స్ మూతపడుతున్నందున యిచ్చామని మీరన్నారు. ఒసిటికి యిచ్చారు. బాపిరాజు గారి

స్టేట్‌మెంట్‌ను మా మిత్రులు బ్రహ్మయ్య గారు చదివి వినిపించారు. To protect thousand employment అన్నారు. మేము యిస్తే తప్పు, వారు యిస్తే రైట్.

(అంతరాయం)

డా. యం . వి. మైసూరారెడ్డి: అధ్యక్షా, పాయింట్ ఆఫ్ ఆర్డర్. వారు మా మీద ఎలిగేషన్స్ చేశారు. ఆరోజు ప్రొసీడింగ్స్‌లోనే విద్యాధరరావుగారు ఈ రాయితీలు యివ్వడం వల్ల బడ్జెట్ లోటు వస్తుందని, లోటు బడ్జెట్‌తో ఎట్లా నడుపుతారని అడిగారు. ఈ విద్యాధరరావుగారే ప్రతిపక్షంలో కూర్చున్నప్పుడు రాయితీలు యివ్వడం తప్పు అని అన్నారు. రాయితీలు యిస్తూ పోతే సిమెంట్ యిండస్ట్రీ సిక్ అయి నష్టం వస్తుందని వారన్నారు. రాయితీలు యిస్తూ పోతే యిండస్ట్రీస్‌కు సంబంధించిన వారు బ్రహ్మాండమైన ఇళ్లు కట్టించుకున్నారని అన్నారు. ఇది సిమెంట్ యిండస్ట్రీకి మంచి బూమ్ పీరియడ్, రాయితీలు ఎందుకు యిచ్చినట్లు అన్నారు. ఇండియా సిమెంట్స్‌కు సంబంధించి ఆయనకు వుండడానికి యిల్లు, కట్టడానికి బట్ట లేకుండా వున్నారా? వారు ఎందుకు ఫ్యాక్టరీస్ కొన్నారో తెలుసు. కోరమాండల్ సిమెంట్ ఫ్యాక్టరీ, ఐసియల్ సిమెంట్ ఫ్యాక్టరీలను ఎందుకు కొన్నదీ తెలుసు. జువారీ సిమెంట్స్ లిమిటెడ్ వారు వారే ప్రభుత్వానికి కట్టవలసిన పన్ను ఎగ్గొట్టడానికి ఈ రకంగా ట్రాన్స్‌ఫర్ చేసుకున్నారు. వారి వారే ట్రాన్స్‌ఫర్ చేసుకొని ప్రభుత్వానికి పన్నులు ఎగ్గొట్టడానికి ఈ రకంగా చేసి మూడు నెలలకు ఒకసారి రు. 50 లక్షలు ట్యాక్స్‌మాకో సిమెంట్‌లో అప్పనంగా ఎత్తుకుపోయారు. ఆరోజు దాన్ని సిక్ యిండస్ట్రీ చేసి బిఐయఫ్‌ఆర్‌కు పంపించి రాయితీలు కొట్టేసి మళ్లీ జువారీ సిమెంట్స్ తీసుకొని, జువారీలో లాపోర్ట్ తీసుకొని, పారిశ్రామికవేత్తలకు వత్తాసు పలుకుతూ, దాన్నొక సిద్ధాంతం లాగా చెబుతున్నారా? కోట్ల రూపాయలు ఆర్జించారు.

శ్రీ కె. విద్యాధరరావు: మా మిత్రుడు సగం మాత్రమే చదువుతారు. మినీ సిమెంట్ ప్లాంట్స్‌కు సంబంధించి ఆనాడు ఏడు జీవోలకు సంబంధించి డిస్కస్ చేయడం జరిగింది. జీవో నం . 374, 376, 377, 416, 378 మొదలైన ఏడు జీవోల మీద ఆనాడు చర్చ జరిగింది. He made his point. On that day the discussion was on seven GOs. ఆఏడు జీవోలలో ఒక జీవో, 376 జీవోలో ఏమి వుందంటే, కేవలం వారి పార్టీలోని ఒకరికి సహాయం చేయడానికి మాత్రమే ఆ జీవో తీసుకురావడం జరిగింది. 1983లో తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత కంటెయినర్స్ మీద , కార్టన్స్ మీద సేల్స్ ట్యాక్స్ ఎగేస్తున్నందున స్పష్టంగా ఎమెండ్‌మెంట్ తీసుకువచ్చాము. ఆ రకంగా వసూలు చేస్తున్నాము. మహానుభావులు 1991లో పెద్దలకు సహాయం చేయడానికో లేక పరిశ్రమలను ప్రోత్సహించడానికో, లేక ఉద్యోగాలు కల్పించడానికో, ఎందుకు తెచ్చారో ? ఆ విషయం సభే నిర్ణయించాలి. ఆనాడు లిక్కర్ బాటిల్స్‌కు సంబంధించి బాటిల్ విలువ మూడు రూపాయలు వుంటే, ఆల్‌రెడీ ట్యాక్స్ చేశారు కాబట్టి, వన్స్ ట్యాక్స్డ్ కెనాట్ బీ ట్యాక్స్డ్ ఎగైన్ అన్నప్పుడు, మరలా ఛార్జెస్ వేసి డ్యూయల్ బిల్లింగ్ చేస్తూ వుంటే , ట్యాక్స్‌కు ఎగనామం పెడుతూ వుంటే, రిట్రాస్పెక్టివ్‌గా వీరు యిచ్చారు. సుప్రీంకోర్టు యాక్ట్‌ను ఎమెండ్ చేయవలసిందిగా స్పష్టంగా చెప్పింది. అయినా ఎమెండ్‌మెంట్ చేయకుండా రిట్రాస్పెక్టివ్ ఎఫెక్ట్‌తో నాలుగు కంపెనీలకు యివ్వడం, అంటే లిక్కర్ కంపెనీలకు యివ్వడం జరిగింది. వీరు పేద వారికి యిచ్చారా అధ్యక్షా. ఎందుకోసం యిచ్చారు అధ్యక్షా? రు. 178 కోట్ల రాయితీలు యిచ్చారు. అంతే కాదు, మరొక వింతైన పని కూడా చేశారు అధ్యక్షా. తిరుపతిలో ఎఐసిసి సెషన్ జరుగుతూ వుంటే, దానికయ్యే ఖర్చు రికవర్ చేయడం కోసం , అంతకుముందు ఒక కార్టన్‌కు ఎక్సయిజ్ డ్యూటీ రు. 45 వుంటే, తమకు కావలసిన వారితో మాట్లాడి, " మీరు కార్టన్స్ ఉత్పత్తి చేసుకోండి. కార్టన్‌కు రు. 70 చొప్పున మీరు అమ్ముకునే వరకు రేటు పెంచుతాము. ఆ తరువాత మరలా రు. 45కి తగ్గిస్తాము" అని చెప్పి ఆ రకంగా తగ్గించారు అధ్యక్షా. ఇది ప్రజాస్వామ్యమా, ఇది అభివృద్ధా అధ్యక్షా. తిరుపతి ఎఐసిసి కోసం తీసుకున్న కిక్‌బ్యాక్స్ కాదా అని అడుగుతున్నాను. జీవో నంబర్ 278 ద్వారా ఇండిజీనస్ ఎక్స్‌పెల్లర్ ఆయిల్ మిల్స్ కర్నూల్ జిల్లాలో మూతపడలేదా? అవునో, కాదో కర్నూల్ ఎంఎల్‌ఏలను లేచి చెప్పమనండి. ఈ విధంగా

వారు చేసిన దాన్ని తప్పుపట్టాము. మినీ సిమెంట్ ప్లాంట్స్‌కు సంబంధించి బాగున్న వాటికి ఎందుకు యిస్తున్నారని అడుగుతున్నారు.

మ. 2.30

సిమెంట్ యిండస్ట్రీ కార్టిల్ కాకుండా చూడవలసిందిగా కోరారు. మరొకవైపు సిమెంట్ యిండస్ట్రీకి రాయితీలు ఎందుకు యిచ్చారని అడుగుతున్నారు. 1995 – 96 నుండి నేటివరకు చూసినట్లయితే , ఈనాడు ఢిల్లీ, కలకత్తా , బొంబాయి, చెన్నయ్, హైదరాబాదు, వైజాగ్ నగరాలను చూసినట్లయితే హైదరాబాదు, వైజాగ్‌లలో తక్కువ ప్రైసెస్ అధ్యక్షా. కాదంటారా? లెట్ దెమ్ వెరిఫై అధ్యక్షా. ఈనాడు మొత్తం భారతదేశంలో మన రాష్ట్రంలోనే సిమెంట్ తక్కువ ధరకు అమ్ముతున్నాము . అంతే కాకుండా క్రిసిల్ రిపోర్టులో, the cost of manufacturing for the new units రు. 191 అవుతుంది. పాత యూనిట్స్‌కు రు. 56 అవుతుందని రిపోర్టు యిచ్చారు. ఈనాడు ఆ ధరలో సీలింగ్ వుంది కనుక నష్టపోతున్నారని, కొంతమంది దురుద్దేశంతో తగ్గించి అమ్ముతున్నారని, కట్ త్రోట్ కాంపిటీషన్‌తో రు. 100 కి రు. 90 కి అమ్ముతే, మన సిమెంట్ యిండస్ట్రీని టేకోవర్ చేసుకోవచ్చుననే దుర్బుద్ధితో తగ్గించి అమ్మారని అన్నారు. మినీ సిమెంట్ ప్లాంట్స్‌కు మార్కెట్ షేర్‌ను కాపాడడం కోసం వారు తగ్గించి అమ్మడంవల్ల ఈనాడు సిమెంట్ ప్రైస్ ఆవిధంగా పడిపోయింది. చాలా సిమెంట్ ఫ్యాక్టరీస్, 20% of the cement units in the state have been closed down already. చివరకు లఫాటో అనే యిటాలియన్ కంపెనీ, గుజరాత్ అంబుజ, ఆదిత్య బిర్లా గ్రూప్ , వీరిలో ఎవరో ఒకరు టేకోవర్ చేస్తారనే భయంతో, ఈనాడు రీజనబుల్ ప్రైస్‌కు అమ్మడం కోసం క్రిసిల్ రిపోర్ట్ ప్రకారం ప్రయత్నం చేస్తూ వుంటే కార్టిల్ ఫార్మ్ చేస్తున్నారని అన్నారు. మరలా వీరే ఏమి చేస్తున్నారని అడుగుతారు. ఈ రాష్ట్రంలో పరిశ్రమలను ప్రోత్సహించడానికి మా ముఖ్యమంత్రిగారు అన్ని చర్యలు తీసుకున్నారు. ఈనాడు ఎక్కడికి పోయినా, భారతదేశంలోనే కాదు, ప్రపంచవ్యాప్తంగా ఆంధ్రప్రదేశ్‌కు ఒక యిన్వెస్టర్ పర్‌సెప్షన్ ఏర్పడింది. ''Most favoured destination in the country". ఆంధ్రప్రదేశ్ టాప్ లోకి పోయింది. వారు ' ఆహా, ఓహో' అంటున్నారు. This is not saying by Vidydhar Rao or by the Telugu Desham Party Government, it is the statement of the Secretariat Industrial Appraisal which is printed by the Industries Department. సియంఐ అనే ప్రైవేట్ సంస్థ వారు రిపోర్టు చేస్తే we are ranking in the second and third. ఈ సంవత్సరం చూసినట్లయితే ఫ్రం జనవరిటు టిల్ నౌ దాదాపు రు. 48 వేలకోట్లు ఇండస్ట్రీ పెట్టడానికి రిజిస్టర్ అయింది ఒక్క ఆంధ్ర రాష్ట్రంలోనే. ఇతర రాష్ట్రాలతో మనకు సంబంధం లేదు. కావాలంటే రికార్డులు తెప్పించుకోవచ్చు. అసలు యిండస్ట్రీస్ మన రాష్ట్రంలో వచ్చాయా అని రాజశేఖరరెడ్డిగారు అడిగారు. లిస్ట్ చదవాలంటే చాలా టైమ్ పడుతుంది. అందుకని వారికి లిస్ట్ పంపుతాను. ఈ రాష్ట్రంలో యిండస్ట్రీస్ వచ్చాయా, లేదా అనేది వారినే నిర్ణయించుకోమనండి. 1996 నుండి ఈ రాష్ట్రానికి యిండస్ట్రియల్‌గా గుర్తింపు వచ్చిందా, లేదా అనేది వారి నిర్ణయానికే వదలివేస్తున్నాను. ప్రతిపక్ష నాయకులు తప్పుపడతారు, విమర్శిస్తారు అనే భయం నాకు లేదు. ఐ విల్ సెండ్ యిట్.

డా. వై.యస్ . రాజశేఖరరెడ్డి: పంపించమ్మా, తప్పక పంపించు.

శ్రీ కె. విద్యాధరరావు: ఇండియా సిమెంట్స్ లిమిటెడ్‌కి యిచ్చి, దాన్ని బట్టి ప్రత్యేకంగా ఒక కంపెనీకి యిచ్చినట్లు యిచ్చి యిలా చేయడం వల్ల కిక్ బ్యాక్స్ తీసుకున్న ట్లు అనుమానం రాదా అని మైసూరారెడ్డి గారు అడిగారు. శ్రీనివాస్‌కి ఆవేశం తప్ప, ఏమీ అనరు అనుకుంటే వారు కూడా అన్నారు. రాజశేఖరరెడ్డిగారు కూడా అన్నారు. నేను ఒక్క మాట అడగదలచుకున్నాను. ఇదే శాసనసభలో కృషి బ్యాంక్ కుంభకోణం అని గొడవ చేసి, లిస్ట్ అవుట్ అయినాక చర్చించకుండా వదిలివేసింది ఎవరు అధ్యక్షా? అదే విధంగా బిపియల్ గురించి, పవర్ ప్రాజెక్ట్ గురించి 304 క్రింద లిస్ట్ అయినా చర్చించకుండా వదలివేశారు. దాన్ని వదిలివేసి ఇండియా సిమెంట్స్ లిమిటెడ్ అన్నారు. వారికి ముట్టిందనాలా? బ్రహ్మయ్య గారు జిల్లావాసులు కనుక అన్నారు. వారిపైన వచ్చిన ఆరోపణలను తుడిచివేసుకోవడానికి దీన్ని తెచ్చారని, వారికేదో ముట్టిందని అనాలా? ఇవన్నీ

ప్రజలే నిర్ణయిస్తారు. బిపియల్ తీసివేశారని నేనంటే తప్పు ఏమిటి అధ్యక్షా? బిపియల్, కృషి బ్యాంక్ యిన్స్యూరెన్స్‌ను డిస్కషన్ నుండి తీసివేశారంటే కారణం ఏమి అనుకోవాలి? మీకు ముట్టిందనాలా? ఇవన్నీ ప్రజలే నిర్ణయించుకుంటారు.

// అధికార పార్టీ సభ్యుల నుండి చప్పట్లు //

లిస్ట్ అయిన దాన్ని తీసివేయడానికి కారణం ఏమిటనేది శ్రీనివాస్ గారే చెప్పాలి. నిజంగా వారికి చిత్తశుద్ధి వుంటే , ఆమ్యామ్యా ముట్టి వుండకపోతే ఎందుకు లిస్ట్ నుండి తీసివేశారని అడుగుతున్నాను. కానీ నేను అంత నీచకానికి దిగజారదలచుకోలేదు. నేను ఒకటే అడుగుతున్నాను. మీరు కూడా మంత్రులుగా చేశారు. ఇండస్ట్రీస్ డిపార్ట్‌మెంట్ వారు రికమండ్ చేస్తే బ్యూరోక్రసీ లోని ఐఎయస్ అధికారులు వ్రాస్తే, కేవలం అనుమతించడానికే మనలను ప్రజా ప్రతినిధులుగా ఎన్నుకున్నారా? మనం చూస్తూ కూర్చుంటామా? Yes, I have over-ruled the judgment for the sake of promotion of industries in the backward areas especially in Cuddapah where you have got lime-stone which is not being utilised hitherto. రు. 200 కోట్లు ఏదయితే యిన్వెస్ట్‌మెంట్ చేశారో, అది పర్‌ఛేజ్ కెపాసిటీ పెంచడం కోసం, ఎక్స్‌పాన్షన్ కోసం చేశారు. ఎక్స్‌పాన్షన్ చేయలేదని మైసూరారెడ్డిగారు అన్నారు. వారికి అనుభవం వుంది. నేను ఏమన్నా అంటే బాధపడతారు. వారి తమ్ముడు హ్యాండ్‌లింగ్ చేస్తున్నారు. ట్రాన్స్‌పోర్ట్ వారే, కాంట్రాక్ట్ వారే. అందరికీ అన్ని వివరాలు తెలుసు. వాస్తవాలు వెరిఫై చేసుకోవాలి. మీరు మోసపోతున్నారేమో, గుర్తు చేసుకోండి. 4 లక్షల టన్నుల నుండి 5 లక్షల టన్నులకు ఎక్స్‌పాన్షన్ జరిగింది. అందుకే వెరిఫై చేసుకోండి. మోసపోతున్నారు. మీకు వచ్చే ఆమ్యామ్యాలు తగ్గుతున్నాయేమో వెరిఫై చేసుకోండి. I will send the list to him. ఇవన్నీ దృష్టిలో పెట్టుకొని, ఒక మూతపడ్డ సిక్ యూనిట్‌ను రివైవ్ చేయడం కోసం కొన్ని చర్యలు తీసుకోవడం జరిగింది. సిసిఐ సిక్ యూనిట్ కాదంటారా? అదిలాబాదులో సిసిఐ ఈనాటికీ రివైవ్ అయిందా, చెప్పమనండి. అదిలాబాదు శాసనసభ్యులు యిక్కడ వున్నారు. ఈ రోజుకు మూతపడి వున్న మాట వాస్తవమా, కాదా అని అడుగుతున్నాను. తాండూరులోని ఫ్యాక్టరీ మొన్న ఈ మధ్య మూతపడితే ముఖ్యమంత్రిగారు శ్రద్ధ తీసుకొని , వర్కర్స్ రిప్రజెంట్ చేస్తే, కేంద్రప్రభుత్వం మీద ఒత్తిడి తెచ్చిన మూలాన, మరలా కొంత ఆక్సిజెన్ యిచ్చి వర్క్ మొదలు పెట్టడం జరిగింది. They are on the verge of taking-over all the units. So, there is a danger that if we don't protect these mini units and other local units, foreign companies are going to take whole cement industries and then there is going to be a real cartyle. .వారన్నట్లుగా అప్పుడు బస్తా రు. 200 అయ్యే ప్రమాదం వుంది. దానినుండి కాపాడడం కోసం ఇటువంటి చర్యలు కొన్ని తీసుకోవలసి వచ్చిందని గౌరవసభ్యులకు తమ ద్వారా మనవి చేస్తున్నాను. ఈ ప్రభుత్వానికి ఎటువంటి దాపరికం లేదు. నా మిత్రులు రాజశేఖరరెడ్డి గారికి నా మీద అభిమానం వుంది. విద్యాధరరావు దీని మీద సంతకం పెట్టను అన్నాడు అని చెప్పారు వారు. నేను నిర్ణయం తీసుకోలేని అసమర్థుడినట. ముఖ్యమంత్రి పేషీ నుండి మనిషి వస్తే బలవంతంగా సంతకం పెట్టానట. నేను ఎందుకు రెఫ్యూజ్ చేయలేదు అని వారు అడిగారు. మీరు క్వశ్చన్ వేశాక వచ్చింది. అసెంబ్లీ కన్వీన్ అయినాక పేపర్‌లో ఐటం వచ్చింది. దానికి అసెంబ్లీలో సమాధానం చెబితే అందరికీ సమాధానం తెలుస్తుందని చెప్పాను. Application for this file, as is rightly pointed out, has been made on 23-12-1998 and after going throuh the Department of Commissioner of Industries, the same file was hanging fire in Revenue Department for eight months from the date of 11-08-2000 to 04-04-2001. It was not that I have taken a decision over-night or that the Hon'ble Chief Minister has brought pressure over me to sign on the file. Vidyadhar Rao is not so incapable or to be carried over by the Chief Minister or somebody as per their will and wish. I have taken independent decision. I have been openly taking decisions, wherever I go, to promote industries in the State. In this connection, nobody can question my credibility.

మ.2.40

డా.ఎం.వి. మైసూరారెడ్డి :- స్పీకర్ మేడమ్, సిసిఐ కెపాసిటీ పెంచారని అన్నారు. ఎక్స్‌పాన్షన్‌లో ఉందన్నారు. నేను అడిగేది, సూటిగా మంత్రి గారిని చెప్పమనండి. ఈ దినం వాళ్లకున్న సామర్థ్యం మేరకు సిమెంటు ఉత్పత్తి చేస్తున్నారా? దానిలో అర్థం చేస్తున్నారా? అమ్మకాలుంటే ఫ్యాక్టరీని ఎవరూ మూత పెట్టుకోరు. ఫుల్ కెపాసిటీ పెంచుకుంటారు కదా? లేక, అమ్మకాలు లేక ధర పెరగడానికి సగం సేల్సు చేస్తున్నారా? టార్గెట్ 2000 లో వుండి ఇచ్చి వుంటే మేము ఏమీ అనం. అది పోలసీ. టార్గెట్ 2000 లోకి రాదు, ఎక్స్‌ట్రెన్యువస్‌గా అవుటాఫ్ ద వే ఇచ్చారు. ఆ జిఓను విత్ డ్రా చేసుకుంటారా లేకపోతే అందరికీ యిస్తారా? ఆ దినం ఒక మాట ఈ దినం ఒక మాటా మాట్లాడలేదు. ఆరోజు ఇటు ప్రక్కన వుండి ఒకలాగా ఈ రోజు ఒకలాగా మీరే మాట్లాడుతున్నారు. ఆ దినం బాపిరాజు గారి స్టేట్‌మెంట్ వుంది. ప్రభుత్వ రికార్డులలో గానీ, పత్రికలలో గానీ మీరు చూసుకోవచ్చు.

కర్నూలులో ఇండస్ట్రీస్ మూతపడుతున్నాయన్నారు. మీ శాసనసభ్యులే ముఖ్యమంత్రి గారికి ఒక రిప్రజెంటేషను యిచ్చారు. Registration of issue of 'G' Form under Andhra Pradesh General Concessional Sales Tax. మరి ఈ జిఓ యిచ్చారు. నడుస్తూ వుండే వాళ్లకు యిబ్బందులు పెడుతూ జిఓ యిచ్చారని, దీనిని విత్ డ్రా చేసుకోమని మీ తెలుగుదేశం శాసన సభ్యులే ముఖ్యమంత్రి గారిని కోరారు. దీని వల్ల కర్నూలు జిల్లాలో ఈ ఇండస్ట్రీస్ కొన్ని మూత పడుతున్నాయని , డబుల్ టాక్సెస్ అనీ అన్నారు.

ట్రాన్స్‌పోర్టేషనులో నాకేదో ఉందని మీరన్నారు. ప్రూవ్ చేస్తే నేను రాజీనామా యిస్తాను. లేకపోతే నీవు యిస్తావా?

శ్రీ కె. విద్యాధర రావు :- అధ్యక్షా, నేను పంతాలకూ పట్టింపులకూ పోయే మనిషిని కాను. ' నేను గాని చేస్తే ' అన్నారు. తోటి కడప శాసన సభ్యులు చెప్పారు. వారి తమ్ముడు గారు ట్రాన్స్‌పోర్ట్‌కి, బొగ్గుకీ అన్నిటికీ వారికి సంబంధాలున్నాయని చెప్పారు . వారు యూనియన్ లీడరు. ' నేను ఒక్కడినా ' అని యిందాక అన్నారు. ఇతరుల పేర్లు చెబితే మరి బాగోదు. Madam Speaker, in my reply, I have quoted from the BIFR. "To consider granting permission of sale of Yerraguntla unit with expansion to M/s. India Cements Ltd. I said that in accordance with the approval of the Government of India as contained in the letter dated 24-10-1997 and I have also read out the decision that the permission is accorded. ఈ బిఐఎఫ్ఆర్‌ది కూడా వారికి పంపించాను. ' విత్ ఎక్స్‌పాన్షన్ ' అని వుంటే కాదని అంటే , వయబిలిటీ రిపోర్ట్‌లో స్పష్టంగా చదివి వినిపించాను. .It is very clear in this. Why it has collapsed? It is because they have not expanded the production to one million tonnes in time and that the machinery is lying idle. ఆ మెషినరీ ఐడిల్ అని చెప్పి స్టడీ రిపోర్ట్ It is also part of the BIFR అని చెప్పాను. I am not quoting from my own words and I have also told him that if you want you go and verify whether the machinery is there or not, if you were mislead 4 లక్షలు కాదు, 5 లక్షలని చెప్పాను. You can go and verify it. వారు మళ్లీ కెపాసిటీ గురించి అడుగుతున్నారు. తరువాత చెప్పవచ్చని చెప్పలేదు. మిత్రులు పార్థసారధి గారు ఈ కన్సెషన్స్‌కి టైము బౌండు వుందా అని అడిగారు. రిప్లైలో చెప్పవచ్చని అప్పుడు చెప్పలేదు. We give deferment. Thank God for the first time they have agreed that it is not an exemption but deferment. 14 సంవత్సరాల తర్వాత కట్టేదని రాజశేఖర రెడ్డిగారు చెప్పారు. సీలింగు కాబట్టి 4-5 సంవత్సరాలలో మొత్తం రూ. 200 కోట్లు రికవరీ అయిపోతుంది, ఇది బ్యాంకులో డిపాజిట్ చేస్తే రెండుమూడు రెట్లు అవుతుందని.

సింపుల్ మేథమెటిక్స్ . మన రాష్ట్రంలో 16 శాతం టాక్సెస్ ఉన్నాయి . దాని కెపాసిటీ వారు చెప్పినట్లు కాదు, నేను చెప్పినట్లు తీసుకుంటే 4 లక్షలు లేదా 5 లక్షల టన్నులు. వారు చెబుతున్నారు . Cartel forms they are not manufacturing into maximum. ఎంత పర్సెంటేజ్ యుటిలైజ్ చేస్తున్నారని అడిగారు. .They are utilising 70% of the production. 70% of 5 lakh is 3.50 crores. టోటల్‌గా ఆంధ్రలోనే సిమెంటు అమ్మితే సుమారు రూ.11.2 కోట్లు టాక్స్ వసూలు అవుతుంది. 14 సంవత్సరాలకు ఎంతవుతుంది? లెట్‌దెమ్ కాలిక్యులేట్ 5 సంవత్సరాలకు రూ.55 కోట్లు. రాజశేఖర రెడ్డిగారికి ,

మిత్రులు మైసూరారెడ్డి గారికి తెలుసు, లాజిస్టిక్ ప్రకారం మొత్తం ఒక యూనిట్‌లో తయారయిన సిమెంటు ఒక ఆంధ్రలోనే అమ్మరు. They also cater to the markets in Karnataka, Tamil Nadu and other states in the country and part of it also goes outside the country. వారికి తెలుసు. Even if the total quantity is sold in Andhra Pradesh, it is only Rs. 11.2 crores per annum. 14 సంవత్సరాలకు ఎంతవుతుందో కాలిక్యులేట్ చేసుకోండి. 5 సంవత్సరాకు ఎంతవుతుందో కాలిక్యులేట్ చేసుకోండి ఈవాళ టాక్సులు వాళ్లు కడుతున్నారు. Hardly they are paying Rs. 3.00 crores, because total quantity is not marketed in Andhra Pradesh as part of it also goes to stock transfer. They will also take it out to other states because major companies are catering to various other markets in the country. So that they don't loose their market share. They have to supply market share if they want to be in business. ఆంధ్ర రాష్ట్రంలో అమ్మిన దానికి మనం సేల్స్ టాక్స్ వసూలు చేస్తాము. ఆ రకంగా 5 సంవత్సరాలని చెబితే , పత్రికలు రాస్తే ప్రజలు నమ్ముతారని ప్రభుత్వం మీద బురద జల్లడం సమంజసం కాదు. దయచేసి లెక్కలు మరొకసారి వెరిఫై చేసుకోవలసిందని విజ్ఞప్తి చేస్తున్నాను.

డా. ఎమ్.వి. మైసూరా రెడ్డి :- స్పీకర్ మేడం, సామర్థ్యం కాదు. ఆ ఫ్యాక్టరీని మద్రాసు తీసుకుపోతున్నారని అందరికీ తెలుసు. మరి కెపాసిటీ ఎందుకు పెంచకుండా వుండాలి? మూడేళ్లు అయినప్పటికీ ఒక్క రూపాయికూడా కెపాసిటీ పెంచలేదు. జిఓ ఇట్లానా యిచ్చేది? ఎర్రగుంట్లలో 'విత్ ఎక్స్‌పాన్షన్' యిచ్చామని అంటున్నారు. మెటీరియల్ ఉందని అంటున్నారు. అంటే అది ఎప్పుడో సిసిఐ వాళ్లు కొన్న మెటీరియల్. అప్పటికి మీ టార్గెట్ 2000 లేదు. మెటీరియల్ రూ. 10 కోట్లు ఉండవచ్చు. మరి మూడు సంవత్సరాలు కెపాసిటీ ఎందుకు పెంచలేదు?

ఇంతకు ముందు ఒక మాటన్నావు. ఎర్రగుంట్లలో ట్రాన్స్‌పోర్ట్ మీ తెలుగు దేశం ఎంపిటిసి మెంబరుదే. బిల్లులతో సహా ఉంది. అక్కడ యూనియన్ ప్రెసిడెంట్‌గా నేనూ ఉన్నాను, వరదరాజులు రెడ్డి గారూ ఉన్నారు, సిపిఐ ఉంది, టిడిపి వాళ్లు కూడా ప్రెసిడెంట్లుగా ఉన్నారు. అందరి యూనియన్ ప్రెసిడెంట్లూ వున్నారు. ట్రాన్స్‌పోర్ట్‌లో నాది ఉందని నువ్వు ప్రూవ్ చేస్తావా? లేక పోతే రాజీనామా చేయాలి. యూనియన్ ప్రెసిడెంట్‌గా ఉండటం తప్పా అని అడుగుతున్నాను.

అక్కడ సామర్థ్యం ఒక్క టన్ను కూడా ఈ మూడు సంవత్సరాలుగా పెరగలేదు. టార్గెట్ 2000 లోకి అది రాదు. పైపులైను లోకి రాదు. అవుట్ ఆఫ్ ది వే జిఓ యిచ్చారు. ఆ జిఓను విత్ డ్రా చేసుకోవాలి లేదా ఆ పరిధిలోకి వచ్చే ఇతరులకు కూడా కన్సెషన్ యివ్వాలి.

మీ జిఓలోనే పేరా 2 లో చూడండి , కెపాసిటీ పెంచిన 2000 ప్రోగ్రాము. ఎలిజిబుల్ అని ఇస్తున్నారా?
మ .2 . 50

The Vice-Chairman and Managing Director of India Cements Limited has therefore requested the Government to consider grant of suitable industrial incentive for the investment of Rs.200 Crores made by them in Yerraguntla Unit purchased from the Cement Corporation of India and also requested for grant of sales tax deferment for a period of 14 years and a rebate in the electricity charges and such other benefits as are applicable for new investment under 2000 Target Scheme. మీ జివోలో ఉంది . న్యూ ఇన్వెస్ట్‌మెంట్ క్రింద ట్రీట్ చేయమని వాళ్లు అడిగారు . మీ జి వో మీరు డీవియేట్ చేసి సమస్య పక్కదారి పట్టించాలని వైల్డ్ ఎలిగేషన్ పెట్టారు తప్ప, మీరు కోర్టుకు వెళ్లి ఫీల్డ్ కూడా తెచ్చుకున్నారు . మీరు కవచకుండలాల మాదిరిగా జడ్జిమెంట్ ను మేనేజ్ చేసుకుని మాట్లాడుతున్నారు . ఎందుకంటే ఈ జివో అవుటాఫ్ వే పోయి ఇచ్చారని చెబుతున్నారు . I said now, I am restrained to comment on the judgment because of that case. Otherwise, I might have commented on the judgment.

శ్రీ కె విద్యాధర రావు ః ఈ విధంగా చెప్పడం హౌస్‌ను మిస్‌లీడ్ చేయడం అవుతుంది . I strongly object for this. I should not comment more than this. He is a diabetic patient.

డా ఎం వి మైసూరా రెడ్డి ః మీరు కూడా డయాబెటిక్ పేషెంటే .

శ్రీ కె విద్యాధర రావు ః ఈరోజు హైకోర్టు ఇచ్చిన జడ్జిమెంటును కామెంట్ చేస్తుంటే, దీనికి లిమిట్ లేదు . I leave it to you. తమరు ఒకసారి ఆలోచించండి . మైసూరా రెడ్డిగారు స్పష్టంగా చెబుతున్నారు . మద్రాసు వెళుతుందని మా అందరికీ తెలుసు అన్నారు . ఒక ప్రక్క ఫ్యాక్టరీకి ప్రొడక్షన్ రావడంలేదని చెబుతున్నారు . వచ్చినదానికి మార్కెట్‌చేసి కాపాడడం కోసం మద్రాసు పంపాలని వారే చెబుతున్నారు . మరొకవైపు 4 సంవత్సరాలలో రు 400 కోట్లు రికవరీ చేయండి అని రాజశేఖర రెడ్డిగారు చెబుతున్నారు . వారిద్దరి మధ్య అండర్‌స్టాండింగ్ ఏమిటోగానీ, వారిద్దరూ కూర్చుని మ్యాథమ్యాటిక్స్ తెలుసుకోవలసిన అవసరం ఉంది . The fact remains. We have given Rs.200 Crores deferment for 14 years. The capacity of the Unit which was functioning at 27% when India Cements Limited tookover has gone up to 70%. 30 కోట్లు బాకీ తెలిపారు . ఈరోజు రాయితీ, ఇతర బెనిఫిట్స్ రాష్ట్రానికి అదనంగా వస్తున్నాయి . రాష్ట్రప్రభుత్వం రు 200 కోట్లు ఇచ్చింది గానీ ఇది నోషనల్‌గా ఇవ్వడం జరిగింది . It is notional.

డా ఎం వి మైసూరా రెడ్డి ః అందరికీ నోషనల్‌గా ఇస్తారా ?

శ్రీ కె విద్యాధర రావు ః తీసుకుంటే అందరికీ ఇస్తాను . తొందర పడితే ఎట్లా ? It is a promotional decision taken. I am coming to that. Please wait. It is a promotional activity. We are giving 135% capacity. They are forgetting one thing. It is limited only to 14 years. ప్రమోషన్ యాక్టివిటీ 135 శాతం మీకు చెబుతున్నారు కదా . ఇండో రమా అని చెప్పారు . రు 1400 కోట్లు అని జివో ఇచ్చాము . మరి 1400 కోట్లు ఖజానా లూటీ చేశామా అధ్యక్షా, ఇండస్ట్రీస్ నుండి ఒక్క రూపాయి రాలేదు . కాగితం ఖర్చు కూడా వారికి కలిసిరాలేదు . ఈ విధంగా ఈ ప్రభుత్వం ఇండస్ట్రీస్‌ను ఆకట్టుకోడానికి ప్రయత్నం చేస్తుంటే, 200 కోట్లు, 400 కోట్లు అని ప్రభుత్వాన్ని పక్కదారి పట్టించే ప్రయత్నం మానుకోండి . 4 రోజుల నుండి హౌస్‌ను స్టాల్ చేస్తున్నారు . ఈరోజు మై సూరా రెడ్డిగారు, రాజశేఖర రెడ్డిగారు చెప్పిన ప్రకారం ప్రూవ్ అయింది . ప్రభుత్వాన్ని అడిగితే 99 నుండి ట్యాక్స్ లేదు . 14 సంవత్సరాల తరువాత ఇది లేదు . This Government is committed to extend uniform benefits to all industries to promote industries in the State. There shall be no discrimination as long as they fall into our guidelines. If it is a mega project, and they have applied, definitely, we will consider and extend all the benefits. There is no discrimination here. Please understand that. ఈ విధంగా బెదిరించి కడపలో గుత్తాధిపత్యంగా పరిశ్రమలను చేతులో పెట్టుకోడానికి , ఆ ప్రాంతాలను ఈ విధంగా భయభ్రాంతం చేసినంతమాత్రాన ఈ ప్రభుత్వం తలవంచేది లేదని పదే పదే చెబుతూ వెనక్కుపోయే ప్రశ్న లేదని పదే పదే చెబుతున్నాను . Once again, I assert that we will not hesitate, however you people try to blackmail, to promote industries in the State. The Hon'ble Chief Minister has gone on record again and again stating that we are committed to promoting industry in the State.

డా వై ఎస్ రాజశేఖర రెడ్డి ః మేడమ్ స్పీకర్, ఈ ఇష్యూకు సంబంధించి ....

మేడమ్ స్పీకర్ ః రాజశేఖర రెడ్డిగారూ, మూడు గంటల నుండి డిస్కస్ చేస్తున్నారు .

డా వై ఎస్ రాజశేఖర రెడ్డి ః  ఆయనగారు గంటలు గంటలు మాట్లాడితే ఇబ్బంది లేదు . ఇక్కడ నేను క్లారిఫికేషన్ అడగడానికి ఏమిటి ? Let me seek clarifications. అధ్యక్షా, రెండున్నర సంవత్సరాల నుండి ఫైలు కదలడంలేదు . మంత్రిగారే చెబుతున్నారు ఫైలు కదలలేదని . 8 మాసాలకు పైగా రెవిన్యూ డిపార్ట్‌మెంట్‌లో ఆగిపోయింది . ఇది స్మార్ట్ గవర్నమెంట్, వారంరోజుల కంటె ఫైలు ఎక్కడా ఉండకూడదు . ఇండస్ట్రీస్ డిపార్ట్‌మెంట్‌లో గానీ, రెవిన్యూ డిపార్ట్‌మెంట్‌లో గానీ, మరొక డిపార్ట్‌మెంటులో గానీ దాదాపు రెండున్నర సంవత్సరాలుగా ఆగిపోయిన ఫైలు ఏమయిందంటే, మూతపడిన కంపెనీకి రు 200 కోట్లు రాయితీ ఇప్పించడానికి కారణం ఏమిటి ? రెండున్నర సంవత్సరాల నుండి కారణాలు తెలియలేదా తమకు ? ఈ విధంగా ప్రభుత్వం దోపిడీ చేయడానికి ప్రయత్నం చేస్తుంది తప్ప నిజంగా రెండున్నర సంవత్సరాల క్రితం ఇండస్ట్రీ మీదగ్గరకు వచ్చినపుడు ఆ రోజు వున్న ఇండస్ట్రీ పాలసీ మీద కూడా ఇది పైపుల ఇండస్ట్రీ క్రిందకు వస్తుంది అని, దీని కెపాసిటీని 25 శాతం పెంచుకుంటే, పెంచుకున్న మేరకు క్యాపిటల్ 135 పర్సంట్ తీసుకోవచ్చు అని చెబితే సమస్య లేదు . ఆ రోజు వాళ్లు డీల్ మాట్లాడుకోడానికి రాలేదు . రొటీన్‌గా ఏదో పెట్టారు . నిజానికి రాష్ట్రానికి సంబంధించిన సిక్ ఇండస్ట్రీస్ రివైవ్ చేయాలంటే సిసి ఐ చేసేది ఆపివేస్తే, అది పూర్తిచేయకుండా రాసి సిమెంట్స్, విష్ణు సిమెంట్స్ కొనాల్సిన అవసరం ఏమిటి ? దానికి మంత్రిగారు ఏమి చెబుతారు ? వాళ్ల ఆర్థిక పరిస్థితి ఇబ్బంది ఉంది అంటారు . ఈ రు 200 కోట్లు మీరు ఇస్తున్నారు కదా ? వాళ్ల ఆర్థికపరిస్థితి బాగుంటుంది . ఎపిజిఎస్‌టి 70 శాతం వాడుకుంటూ కేవలం రు 11 కోట్లు వస్తుంది అని మంత్రిగారు వక్కాణిస్తున్నారు . మిగతా ఇండస్ట్రీస్ వాళ్లకు సంబంధించినవి ఇంకా 3, 4 వరకు ఉన్నాయి . కానీ మీరు ఈ ఇండస్ట్రీకి మటుకు 100 శాతం ప్రొడక్షన్ చేసుకుని దీనిని ఆంధ్రప్రదేశ్‌లో మటుకు వాడుకుని మొత్తం ఎపిజిఎస్‌టికి సంబంధించిన బెనిఫిట్స్ తీసుకునే ప్రయత్నం చేస్తున్నారు . ఆయనకు అర్థం అవుతోందో లేదో నాకు తెలియదు గానీ నూటికి నూరు పాళ్లు ఆయన చెప్పిన లెక్కల ప్రకారం 70 శాతం కెపాసిటీ 11 కోట్లు ఉన్నప్పుడు 100 శాతం కెపాసిటీ 15 కోట్లు అవుతుంది . ఆ లెక్కప్రకారం 7 సంవత్సరాలకు 105 కోట్లు అవుతుంది . 7 సంవత్సరాలకు 105 ప్రకారం మరొక 7 సంవత్సరాలకు ఎంతవుతుందయ్యా మహానుభావా ? పోనీ, రు 210 కోట్లయినా రాయితీ ఉందా ? అంటే రు 400 కోట్లు రాయితీ ఇవ్వాలి . రు 200 కోట్లయినా రాయితీ ఇస్తామని కదా మీరు అంటారు . మేము ఏ ఒక్కదానికి డిస్‌క్రిమినేటరీ కాదు . 319 జివో ఇచ్చాము చాలా ఇండస్ట్రీలను రివైవ్ చేయడానికి సిద్ధంగా వున్నామని నిర్ద్వందంగా చెప్పగలుగుతుందా ఈ రాష్ట్రప్రభుత్వం ? ఇండియా సిమెంట్‌కు ఇచ్చిన రాయితీలు రాష్ట్రంలో 39 వేల సిక్ ఇండస్ట్రీలకు కల్పించగలుగుతారా చెప్పండి . మాకు అభ్యంతరం లేదు . చెప్పలేరు . ఎన్ని రకాలుగా మాట్లాడినా కూడా మీరు ఇంకొకటి చెబుతున్నారు . ఇచ్చిన రాయితీలు తీసివేయము . కొత్తవాటికి ఇవ్వము అంటున్నారు ఎందుకు ? క్యాష్ కొట్టారు, తీసుకున్నారు . ఇది ఎట్లా ఉందంటే, ఇంతకుముందు 92 లో కాంగ్రెస్‌పార్టీ జివో ఇష్యూ చేసింది కాబట్టి మేము ఇప్పుడు ఇష్యూ చేశామని అంటారు . 92 లో కాంగ్రెస్ ప్రభుత్వం జివో ఇష్యూ చేసినప్పుడు ఆరోజు డిస్‌క్రిమినేటరీ పవర్ అట్లాగే ఉంది . ఆ విధమైన కార్యక్రమం 97 వరకు వచ్చింది . 99 చివరలో కేంద్రప్రభుత్వం అధికారంలో ఉన్న అన్ని రాష్ట్రాలకు సంబంధించిన ముఖ్యమంత్రులు, ఫైనాన్స్ మంత్రులు కలిపి తీసుకున్న నిర్ణయం ప్రకారం ఏ విధమైన డిస్‌క్రిమినేషన్ ఇవ్వకూడదనే నిర్ణయం మీరు తుంగలో తొక్కారు .

మ.3.00

ఈవాళ ప్రత్యేకంగా ఈ ఒక్క ఇండస్ట్రీకి ఇస్తున్నారు. కడప జిల్లాకు సంబంధించిన ఇండస్ట్రీస్‌పై చాలా ఎక్కువ ప్రేమ వుంటే, కడపలో కోపరేటివ్ షుగర్ మిల్ ఒకటుంటే, మరొక మిల్క్ ఫుడ్స్ ఫ్యాక్టరీ డైరీ డవలప్‌మెంట్‌కు సంబంధించింది వుంటే, ఆ రెండింటినీ రివైవ్ చేయండయ్యా, ఒక దానికి రు.2.00 కోట్లు, మరొక దానికి రు.3.00 కోట్లు, ఈ రెండింటికీ సంబంధించి మొత్తం 1000 మంది ఉద్యోగులు బజార్న పడ్డారు, కొంతమంది సూయిసైడ్స్ చేసుకున్నారు, కొంతమంది రకరకాలైన ఇబ్బందులు పడుతున్నారు అని ఇదే అసెంబ్లీలో ఒక సారి కాదు, రెండు సార్లు కాదు అనేక సార్లు చెప్పడం జరిగింది.

ఈ ముఖ్యమంత్రిగారు వచ్చిన శుభ సందర్భంలోనే, 5, 6 సంవత్సరాల క్రితం ఇవి సిక్ అయితే, ఇంతకు ముందు గవర్నమెంట్ వున్నపుడు రెండు సార్లు అసెంబ్లీలో ప్రొద్దుటూరు శాసన సభ్యులు చాలా గట్టిగా అడిగితే, రు.2.00 కోట్లు, రు.3.00 కోట్లు ఇవ్వమంటే ఇవ్వరు కాని, ఇక్కడేమో రు.200.00 కోట్లు అప్పనంగా దోచిపెడుతున్నారు. ఇది దోపిడీ కాదా అని అడుగుతున్నాను. రైతులకు సంబంధించి ఫ్రీ కరెంటు ఇవ్వమంటే, రు.150.00 కోట్లు వెయివ్ చేయమంటే, రైతులకు ఫ్రీ కరెంటు ఇచ్చే సమస్యే లేదని అంటున్నారు. ఒక ఇండస్ట్రియలిస్ట్‌కైతే ఇస్తారు. రు.200.00 కోట్లు ఎవడబ్బ సొత్తని దోచిపెడుతున్నారు విద్యాధర రావు గారూ అని అడుగుతున్నాను.

శ్రీ ఎన్.చంద్రబాబు నాయుడు ః అధ్యక్షా, మినిస్టర్‌గారు ఇన్‌ఫర్మేషన్ చాలా క్లియర్‌గా ఇచ్చారు. కాంగ్రెస్ హయాంలో, 5 సంవత్సరాల కాలంలో ఇన్‌వెస్ట్‌మెంట్ చూస్తే, రు.35,221 కోట్లు అయితే, తెలుగుదేశం ప్రభుత్వం యొక్క 6 సంవత్సరాల కాలంలో రు.1,25,241 కోట్ల ఇన్‌వెస్ట్‌మెంట్ వచ్చింది. అంటే, రు.35,221 కోట్లు ఎక్కడో, రు.1.25 లక్షలు ఎక్కడో మీరు ఒకసారి ఆలోచించుకోవాలని తెలియజేసుకుంటున్నాను. దానికి కారణం, 22వ ప్లేస్‌లో వుండే ఆంధ్ర ప్రదేశ్ రెండవ స్థానంలోకి వచ్చింది. ఇది గర్వకారణం. ఒకప్పుడు ఆంధ్ర ప్రదేశ్ గురించి మాట్లాడే పరిస్థితే లేకపోతే, ఈ రోజు దేశమంతటా, మహారాష్ట్ర, గుజరాత్, ఆంధ్ర, తమిళనాడు, కర్ణాటక – ఈ 4, 5 రాష్ట్రాలలో మనం మొదటి స్థానంలో వున్నాము.

ఇప్పుడే మైసూరా రెడ్డిగారు చెప్పారు. భీమశంకర్ కమిటీ ఏప్రిల్, 1984లో ఒక రిపోర్ట్ ఇచ్చింది to have a close examination on the possibilities of mineral based industry and submit proposals for the consideration of the Government. ఆ విధంగా కమిటీ వేస్తే, ఆ రోజు కమిటీ ఇచ్చిన రిపోర్ట్ ప్రకారం కడపలో మొత్తం 5 మేజర్ ఇండస్ట్రీస్, 14 స్మాల్ ఇండస్ట్రీస్ వస్తాయని అనుకున్నాము. లైమ్‌స్టోన్ 2,960 మి.ట.(25%), బెరైటిస్ 74 మి.ట.(90%), అస్బెస్టాస్ 2.5 మి.ట.(98%), క్లే 2.09 మి.ట. వున్నాయి. ఆ రోజున ఆ రిపోర్ట్ చూస్తే, 1985 నుంచి ఇప్పటికి ఒకే ఒక ఇండస్ట్రీ వచ్చింది. అది టెక్స్‌మాకో. అది తప్ప ఏమీ రాలేదు. దానికి కూడా కారణాలు ఏమిటి? ఇక్కడ మాట్లాడిన నాయకులను చూస్తే, కడపలో ఇండస్ట్రీ పెట్టాలంటే ఎవరూ పోయే పరిస్థితి లేదు. ఇది వాస్తవం.

ఈ రోజున ఇన్ని మాట్లాడుతున్నారు. 14 ఇండస్ట్రీస్‌కు ఎగ్జెంప్షన్స్ ఇచ్చాము, సిమెంట్ ఇండస్ట్రీకి ఇచ్చాము. అంబుజ ఇండస్ట్రీస్, గుజరాత్ వారికి ఇచ్చాము. సిమెంట్ ఇండస్ట్రీస్, నడికుడిలో రు.520.00 కోట్లు ఇచ్చాము. ఒకటి అర్థం చేసుకోవాలి. ఈ రోజు రు.200.00 కోట్లు ఇచ్చారని అంటున్నారు. ఇండస్ట్రీ రన్ అయితే దానికి సేల్స్ టాక్స్ వస్తుంది. డెఫర్‌మెంట్ కూడా చేసాము. ఈ రోజు ఇండస్ట్రీ రన్ కాకపోతే ఒక్క పైసా కూడా రాదు. రాని దానిని పట్టుకుని రు.200.00 కోట్లు ఇచ్చారు, రు.2.00 కోట్లు ఇవ్వలేదని మాట్లాడుతున్నారు. ఇండస్ట్రీ రన్ కాకపోతే డబ్బులు రావని చెబుతున్నాను.

నేను ఇంతకు ముందే చెప్పాను, అంబుజా వారికి రు.520.00 కోట్లు ఇచ్చాము, గుజరాత్ అంబుజా వారికి కాకినాడ దగ్గర రు.123.00 కోట్లు, రామలింగేశ్వర సిమెంట్ ఫాక్టరీ, కోన ఉప్పలపాడు– అనంతపురం వారికి రు.175.00 కోట్లు, ఎల్ అండ్ టి ఎక్స్‌పాన్షన్ అండ్ గ్రోత్ కొరకు తాడిపత్రిలో రు.480.00, ప్రిజం సిమెంట్స్ ఆఫ్ ఇండియా, కొత్తపాడు, కర్నూలులో రు.452.00 కోట్లు, లోక్ సిమెంట్స్, ఎర్రగుంట్ల, కడపలో రు.500.00 కోట్లు, గుంటూరులోని సంఘి సిమెంట్ వారికి రు.1300 కోట్లు, అసోసియేట్ సిమెంట్, గుంతకల్ వారికి రు.100.00 కోట్లు ఇచ్చాము. ఏ ఇండస్ట్రీస్ కూడా టార్గెట్స్ .......

డా. వై.ఎస్.రాజశేఖర రెడ్డి ః అధ్యక్షా, ఒక్క నిమిషం, మేము అడిగేది .....

శ్రీ ఎన్.చంద్రబాబు నాయుడు : ఐ యామ్ నాట్ ఈల్డింగ్. నేను మాట్లాడాక చెప్పండి. ఇన్ని ఫ్యాక్టరీలకు ఇచ్చాము. 14 సిమెంట్ ఫ్యాక్టరీలకు ఇస్తే, వయబిలిటీ వుంటే వీరందరూ రావాలి. ఆరుగురు వచ్చారు, ఇంకా ఎనిమిది మంది రావాలి, రాలేదు. ఇది కాక ఇన్‌డోర్‌లో రు.1400 కోట్లు 3 ఫేజెస్‌లో ఇచ్చాము. ఫస్ట్ ఫేజ్‌కు రు.450.00 కోట్లు ఇచ్చాము. ఇంతవరకు కాగితం మీదనే వున్నాయి. ఇఫ్‌కో, గవర్నమెంట్ ఆఫ్ ఇండియా వారికి రు.1200 కోట్లు ఫెర్టిలైజర్స్‌కు ఇచ్చాము. నేను 100 సార్లు తిరిగాను.

ప్రీవియస్ గవర్నమెంట్‌లో నెల్లూరులో పెడదామని ల్యాండ్ కూడా కొన్నాము, హాండోవర్ చేసాము. ఈ గవర్నమెంట్ వచ్చిన తరువాత జరిగింది. ఫెర్టిలైజర్స్‌కు చాలా కష్టంగా వుంది, మీరు ఇన్‌సెంటివ్స్ ఇచ్చినా రాలేమని వెనుకకు పోయారు. జిందాల్ స్టీల్స్‌కు రు.350.00 కోట్లు, కిట్టు స్టీల్స్‌కు రు.250.00 కోట్లు, అల్యూమినియం ప్రాజక్ట్‌కు రు.250.00 కోట్లు ఇచ్చాము కాని ఏ ప్రాజక్ట్ కూడా రాలేదని తెలియజేసుకుంటున్నాను. ఇవన్నీ నోషనల్ మాత్రమే. ఇండస్ట్రీస్ రావాలి, ఇండస్ట్రీస్ సర్వైవ్ కావాలి, సేల్స్ టాక్స్ కట్టాలి. 14 సంవత్సరాల తరువాత, మనం ఏదైతే డెఫర్‌మెంట్ చేసామో దానికి వారు మళ్లీ రీ–పే చేస్తారు. ఇండస్ట్రీ క్లోజ్ అయిపోతుందని అనుకుంటుంటే, ఎట్లా ఇచ్చారని అంటున్నారు. పాలసీ చాలా స్పష్టంగా వుంది. For Mega Projects, with investment exceeding Rs.100 Crores Government may consider Special Package of Incentives, on a case to case basis, based on the gestation period of projects, pioneer nature of projects, locational aspects, state of the art technology, profitability, scope for ancillaries, etc." అని చాలా స్పష్టంగా పెట్టాము. దీని మీద పాత వాటికి ఇచ్చారా అని అన్నారు. ఆల్విన్ నిస్సాన్‌కు ఇచ్చాము, ఎన్.ఎఫ్.సి.ఎల్.కు, ఓల్టాస్‌కు, రాయలసీమ పేపర్‌మిల్స్‌కు ఇచ్చాము. రాయలసీమ పేపర్ మిల్స్ ను గురించి ఎన్నో సార్లు రెవ్యూ చేసాము. ఏదీ కూడా రాలేదు. అదే విధంగా ఆంధ్ర సిమెంట్స్, ఇంకా అనేక ఇండస్ట్రీస్‌కు కూడా ఇచ్చాము. మీరు ఈ రోజు మాట్లాడుతున్నారు, మేము స్టేట్ ఇన్‌వెస్ట్‌మెంట్ బోర్డ్ పెట్టాము. మినిస్టర్స్ అందరమూ వున్నాము. అధికారులందరూ వున్నారు. వారు వ్రాసినవి చెబుతున్నారు, మేము వింటున్నాము. విన్న తరువాత, రాష్ట్ర ప్రయోజనాల కోసం, ఈ రాష్ట్రంలో ఇండస్ట్రీస్ రావడం కోసం మేము నిర్ణయాలు తీసుకుంటున్నాము, అధికారులు వాటిని ఫాలో అవుతున్నారు.

ఈ రోజు ఫైనాన్స్ మినిస్టర్‌గారు, రెవిన్యూ మినిస్టర్‌గారు, ఇండస్ట్రీస్ మినిస్టర్ గారు వున్నారు. This is the highest Body.They are having all powers. బ్యూరోక్రసీ, రెడ్ టేపిజమ్ పోవాలని, ఒకసారి నిర్ణయం తీసుకుంటే, దాని ప్రకారం ఆర్డర్స్ ఇవ్వమని అన్నాము. ఆ కాన్ఫిడెన్స్ ఈ రోజున భారతదేశం అంతా వచ్చింది. ఎస్.ఐ.పి.బి. ఎందుకు ఇచ్చిందని అడుగుతున్నారు. మీకు కోర్టులంటే గౌరవం లేదు, అసెంబ్లీ అంటే గౌరవం లేదు, ప్రజలంటే గౌరవం లేదు. ఎం.ఎల్.ఎ. అంటే గౌరవం లేదు. ''కూర్చో, కూర్చో'' అంటారు. మనం డెమాక్రసీలో వున్నాము. డెమాక్రసీలో మీరు చెప్పిందే జరగదు. ప్రజలకు ఆమోదయోగ్యంగా ఉండేవే ప్రభుత్వం ఆలోచిస్తుంది. ఒక ప్రక్క జుడిషియరీ, ఒక ప్రక్క లెజిస్లేచర్, ఒక ప్రక్క ప్రెస్, ఇంకొక ప్రక్క ఎగ్జిక్యూటివ్ వున్నాయి. మీరు మీ ఒపీనియన్స్ చెప్పండి. వారికి కోర్ట్ అంటే గౌరవం లేదు. కాని రాష్ట్ర ప్రజలకు గౌరవం వుంది కాబట్టి వారు వింటారని చెబుతున్నాను.
మ. 3.10

In our opinion the decision taken by the Government is perfectly in order. వారికి నమ్మకం లేకపోతే వారి ఇష్టం. దయచేసి వారిని కూర్చోమనండి. You hear me. వినకపోతే వారి ఇష్టం. నమ్మకం లేకుంటే వారి ఇష్టం.

శ్రీ డి. శ్రీనివాస్: మొత్తం జడ్జిమెంట్‌ని చదవమనండి.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడుః వారు వినకపోతే వారి ఇష్టం. ఇది లాస్ట్ ఆపరేషన్ పోర్షన్. In our opinion the decision taken by the Government is perfectly in order. The reading of G.O Ms. No.540 dated 30.10.2001 would go to show that in extending the incentives of Sales Tax to the Third Respondent ie., India Cements the Government has protected the livelihood of 900 workmen who were jobless because of the closure of the industry by the previous owner ie., CCI. The decision taken by the Government, in our considered opinion, is on the lines of socio-economic development of the State. No mala fides can be attributed to the Government in passing the order. The impugned G.O.Ms. No.540 dated 30.10.2001, in our opinion, has been passed in the interests of the workmen and the development of industries in the State and also with a view to earning further revenue to the State. ఎందుకంటే ఈ రోజు డిఫర్‌మెంట్ వస్తుంది. అదీకాకుండా డబ్బులు వస్తాయి. In our opinion the Government is always at liberty to extend tax-based incentives or tax deferment incentives in the backward areas in the public interest and in the interest of the industries in the State. In matters of nature where policy decisions of the Government are involved ....

(Interruptions)

The Writ Petition filed is dismissed.

ఈ విధంగా స్పష్టంగా జడ్జిమెంట్ ఇచ్చారు. నేను చాలా స్పష్టంగా చెప్పాను. ఈ హౌజ్‌లో చూశాము. బ్రహ్మయ్య లేచి మాట్లాడుతూ ఉంటే కూర్చో కూర్చో అంటారు. ముఖ్యమంత్రిగాని, మంత్రులు గానీ మాట్లాడకూడదు అంటారు. ఈ హౌజ్‌లో నేను ఒక్కడినే ఉన్నాను నేనే మాట్లాడతాను. నేను చెప్పిందే జరగాలి. నేను చెప్పినట్లు హౌజ్ కమిటి వేయాలని అంటున్నారు. మేము ఎకనామిక్ రిఫార్మ్స్ పెట్టాము. చాలా స్పష్టంగా పెట్టాము. ఇవన్నీ నోషనల్. ఈనాడు వారికి ప్రెస్ అంటే గౌరవం లేదు. ఛెయిర్, అసెంబ్లీ స్పీకర్ అంటె గౌరవం లేదు. ఎలక్టెడ్ గవర్నమెంట్ అంటే గౌరవం లేదు. ప్రజలంటే అభిమానం లేదు. మొసలి కన్నీరు తప్ప ఇంకొకటి కాదని చెబుతున్నాను. ఈ హౌజ్‌లో మొన్న జరిగింది. జెకె ట్రస్ట్ ఒక నోలాస్ నో ప్రాఫిట్ ట్రస్ట్‌ని పెట్టి ఈ రాష్ట్రంలో చేస్తే దానికీ ఏదో ఒకటని చెబుతున్నారు. కాకినాడ పోర్ట్ గురించి అన్నారు. ప్రతి ఒక ఇష్యూలో కూడా అంటున్నారు. ఈ రోజు హైటెక్ సిటి వస్తే దానిని కూడా అప్పుడు అపోజ్ చేశారు. ఏపి వాల్యూ ఆడెడ్ నెట్‌వర్క్‌ని అపోజ్ చేశారు. ఇండియన్ స్కూల్ ఆఫ్ బిజినెస్‌ని అపోజ్ చేశారు. మెడికల్, ఇంజనీరింగ్ కాలేజీలను అపోజ్ చేశారు. కాకినాడ పోర్ట్ విషయంలో అది రాకూడదని వెంట బడుతున్నారు. పవర్ ప్రాజెక్ట్స్‌ని అపోజ్ చేశారు. ఫుడ్ ఫర్ వర్క్ ప్రోగ్రామ్‌ని అపోజ్ చేశారు. వీరు ఒక్కటే ఆలోచిస్తున్నారు. ఎవరయినా ఎంఎల్‌ఏలు తమ జిల్లాలో ప్రాజెక్ట్ రావాలని, ఎట్టి పరిస్థితిలో అయినా ఆ ప్రాజెక్ట్ సర్‌వైవ్ కావడం కోసం పోరాడతారు. ఆ ప్రాజెక్ట్‌ని ఎగొట్టడానికి చూడరు. కాని నేను మొదటిసారి కడపజిల్లాలో ఉన్న అపోజిషన్ పార్టీ ఎంఎల్‌ఏలను ఈ రోజు చూస్తున్నాను. ఆ జిల్లాలో ఈనాడు ఇండియన్ సిమెంట్ రాకూడదని చూస్తున్నారు. ఈనాడు రాష్ట్రంలో కడప జిల్లాలో ఉండే మినరల్ వాల్యూ ఎక్కడా లేదు. రాష్ట్రంలో మాగ్జిమం మినరల్ వెల్త్ ఉండేది ఒక్క కడప జిల్లాలో మాత్రమే. ఈ నాయకుల పుణ్యమాఅని కడపజిల్లాలో ఎవ్వరూ ఇండస్ట్రీ పెట్టే పరిస్థితిలో లేరు. భయపడుతున్నారు. ఇదేమాదిరి అయితే, ఆంధ్ర రాష్ట్రంలో ఇండస్ట్రీ రాకుండా చేయాలని అంటున్నారు. వారు ఎన్ని చెప్పినా, మేము చేసి తీరుతాము. ప్రజల కోసం చేస్తాము. అనవసరంగా ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నం చేయవద్దని తమద్వారా వారిని కోరుతున్నాను. నోషనల్ ఇన్‌కమ్ చూసి మొత్తం మీద ఆదాయం పోతుందని అడిగారు. కడప జిల్లాలో షుగర్, డెయిరీ ఫ్యాక్టరీలు ఉన్నాయి. 14 సంవత్సరాలు కాదు. 18 సంవత్సరాల డిఫర్‌మెంట్ ఆఫ్ సేల్స్ ట్యాక్స్ ఇస్తాను. అనవసరంగా రాజకీయాలు చేయవద్దని, ప్రాజెక్టులు రానివ్వకుండా చేయవద్దని తమద్వారా వారిని కోరుతున్నాను.

శ్రీనివాస్‌గారికి ఒక్క మాట తమ ద్వారా చెబుతున్నాను. 18 నెలలకు ఒక ముఖ్యమంత్రి వారి పాలనలో మారారు. మంత్రులు మారారు. ఎవరుమటుకు వారు దోచుకున్నారు. ఈనాడు మా మంత్రులను చూస్తే, 10 సంవత్సరాలు, 12

సంవత్సరాల నుండి మంత్రులుగా ఉంటున్నారు. ఆ విధంగా ప్రజలు మాకు అవకాశం ఇచ్చారు. కక్కుర్తిపడే అవసరం రాదు. నేను ఒక్కటే చెబుతున్నాను. మా ప్రభుత్వం నీతి, నిజాయితీతో ముందుకు పోతుంది. ఎక్కడా అవినీతి జరిగే పరిస్థితి లేదు. జరిగితే వదిలిపెట్టే పరిస్థితి లేదు. వారు ఏమి చేయాలన్నా డెస్‌పరేట్‌గా ఉన్నారు. ఎందుకంటే, ఏది జరిగినా, ఈ ప్రభుత్వం పనులు చేస్తుంది. దీనిని ఆపితేతప్ప మాకు భవిష్యత్తు లేదని అడ్డుకట్ట వేస్తున్నారు. కావాలనే మోకాలు అడ్డుపెడుతున్నారు. ఏది చేసినా వారి వల్ల కాదు. తప్పకుండా అన్నీ చేసి తీరుతాము. ప్రజల కోసం చేస్తాము. నీతి, నిజాయితీతో ఉంటామని మరొకసారి తమ ద్వారా వారికి తెలుపుతూ, దయచేసి సహకరించవలసిందిగా కోరుతూ, అనవసరంగా అడ్డుపడకుండా ఇప్పటికయినా సహకరించాలని, అనవసరంగా అడ్డుపడకూడదని, ప్రజలకు అన్యాయం చేయవద్దని, ఏ విధంగా ముందుకు పోవాలో ఆలోచించాలని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

డా. వై.ఎస్. రాజశేఖరరెడ్డిః ప్రజలందరూ చూస్తున్నారు. ముఖ్యమంత్రిగారి ఆవేశభరిత ఉపన్యాసం విన్నాము. చూసాము. ప్రజలకు అర్థమయింది ఒక్కటే. ప్రతీ సంవత్సరం దాదాపు 300 , 400 ఆత్మహత్యలు రైతులు చేసుకుంటూ ఉంటే, మమ్ములను రాష్ట్ర ప్రభుత్వం ఎందుకు పట్టించుకోవడం లేదని రైతులంతా అర్థంకాక దిక్కుతోచని పరిస్థితిలో ఉన్నారు. మాకు ఉచితంగాం కరెంటు ఇవ్వమంటే, కాదు కూడదని రాష్ట్ర ప్రభుత్వం ఎందుకు వ్యతిరేకంగా ఉందని చూస్తున్నారు. కడప జిల్లా పైన వారికి విపరీతమయిన వల్లమాలిన ప్రేమ. గడచిన ఐదారు సంవత్సరాలు అక్కడ మూతపడ్డ ప్రభుత్వ కంపెనీలు, ఇక్కడేమో 900 ఉద్యోగస్థుల కోసం ఈ ఫ్యాక్టరీలో రాయితీలు ఇచ్చారు. గడచిన ఆరు సంవత్సరాలుగా ప్రభుత్వానికి సంబంధించి రెండు ఫ్యాక్టరీల కోసం వారు అడుగుతున్నది కేవలం రు.5 కోట్లు మాత్రమే. ఈ రు.5 కోట్లు మాకు ఎందుకు ఇవ్వలేదని అంటున్నారు. తన సొంత జిలాల్లో చిత్తూరు డెయిరి మూత పడితే చిత్తూరు డెయిరీని తెరిపించడానికి ఈ రాష్ట్రప్రభుత్వం ఎందుకు పని చేయడం లేదు. హెరిటేజ్ ఫుడ్స్ పెరగడానికి మాత్రం ఎందుకు దోహద పడుతోంది. కోర్టుకి సంబంధించిన కారణాలు చెబుతాను. కోర్టులో అఫడవిట్‌లో డిస్క్రిమినేషన్‌అనే పాయింట్‌పైన ఆజిటేషన్ చేయలేదు. పిక్ అండ్ చూజ్‌అనే పాలసీ మీద కోర్టుకి వెళ్లిన పిటీషనర్ తన అఫడవిట్‌లో డిస్క్రిమినేషన్ అనే పాలసీ మీద చేయలేదు. కాబట్టి ఆ మేరకు కోర్టు జడ్జిమెంట్ ఇచ్చిందితప్ప ఇప్పటికయినా మేము కోరేదేమిటంటే, ఇండియా సిమెంట్‌కి ఇచ్చిన రాయితీ Are you willing to give the same incentives which you have given to India Cements Ltd., to all the 39,000 industries which are sick in the State today? ఈ ఒక్క విషయం వారిని చెప్పమనండి. ఈ 39,000 సిక్ ఇండస్ట్రీస్‌కి ఇచ్చే కార్యక్రమం చేస్తారా?

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడుః చాలా స్పష్టంగా చెప్పాము. It is only a deferment. డిఫర్‌మెంట్ ఇచ్చేది, సేల్స్ ట్యాక్స్ ఆ ఇండస్ట్రీ వస్తే వస్తుంది. వారి మాదిరిగా నేను మాట్లాడలేను. వారు మాట్లాడేటప్పుడు వింటూ కూర్చున్నాను. కానీ నేను మాట్లాడేటప్పుడు డిస్టర్బ్ చేస్తున్నారు. ఆల్ అపోజిషన్ పార్టీస్ ఎలా ఉన్నాయో, వారు ఎలా ఉన్నారో తెలుసు. వారు ఏదో ఒక అక్కసుతో ఉన్నారు ఏదో ఒకటి చేయాలి. ఈ ప్రభుత్వం పని చేసే పనులు చేయరాదు. నిజంగా ఇక్కడ చూసినట్లయితే, స్పెషల్ ఇన్సెంటివ్స్ for mega projects. For mega projects and for projects expansion- All these, the Government may consider special package of industries on case to case basis. అవి ఏమయినా ఉంటే చెప్పమనండి. అది కూడా పరిశీలిస్తాము. డిఫరెంట్ పాలసీ పెట్టి చేస్తాము. వారు చెప్పినట్లు ఏదంటే అది చూపిస్తే యూనిఫార్మ్‌గా ఇచ్చివేయడం కాదు. రాష్ట్రంలో ఇండస్ట్రీస్ కోసం, రాష్ట్ర అభివృద్ధి కోసం ఎక్కడయినా, ఇటువంటి కేసులు వస్తే తప్పకుండా కన్సిడర్ చేస్తామని మరొకసారి ఈ సభ ద్వారా మనవి చేస్తున్నాను.

(Interruptions)

MADAM SPEKER: I have given you ample time.

Dr. Y.S. RAJASEKHARA REDDY: Madam,

MADAM SPEAKER: I have given ample time to you. It is over. Please co-operate with the Chair.
మ.3.20

( అంతరాయం )

డా.వై.ఎస్.రాజశేఖరరెడ్డి :- అధ్యక్షా, మేమల్లా గడచిన మూడు, నాలుగు గంటలుగా అడిగింది వేరు. కేసు టు కేసు కార్యక్రమాలు వద్దు. కేసు టు కేసు కార్యక్రమాలంటే అవి సూట్‌కేస్ కార్యక్రమాలే తప్ప మరొకటి కాదు. కేసు టు కేసు కాకుండా, యూనిఫామ్ పాలసీలో పెట్టమంటే మీరు ముందుకు రావడంలేదు. ఇప్పటికైనా, ఇండియా సిమెంట్‌కి ఇచ్చింది, మిగిలిన 39వేల సిక్ ఇండస్ట్రీలకు, యూనిఫామ్ పాలసిగా ఇస్తారా? లేదా ? చెప్పండి.

శ్రీ కె. విద్యాధరరావు :- అధ్యక్షా, వారు ప్రొటెస్ట్ అని చెప్పి మళ్లీ ప్రశ్న వేశారు. పాపం రాజశేఖరరెడ్డి గారి వాదం ఎట్లా ఉందంటే, surgeon is successful but patient died కేసు లేదు. కేసు టు కేసు ఏమి ఉందని, we have clearly said that any investment with Rs.100 crores and above will be given this. మా పాలసీలో క్లియర్‌గా ఉంది. We have not hidden facts. 39 వేల ఇండస్ట్రీస్ అన్నారు. అధ్యక్షా, స్మాల్‌స్కేల్ ఇండస్ట్రీస్ రివైవల్ కోసం జి.ఓ. రివైజ్ చేశాము. both financial and non-finncial కూడా ఎక్స్‌టెండ్ చేస్తాము. ఎక్స్‌టెండ్ రివైవల్‌ని గుజరాత్ చేసింది. చేసి, ఫేలైతే, ఆ అనుభవాలు తీసుకొని, ఇంప్రూవ్ చేసి సిక్ ఇండస్ట్రీస్‌ని రివైవల్ కోసం we are the only State in the country that have issued G.O for revival of sick industries for both financial and non-financial issues. We have come out with a uniform policy. కడపలో ఉన్న, ప్రొద్దుటూరు డెయిరీ విషయం వరదరాజుల రెడ్డి గార్కి తెలుసు. ఎన్నో సార్లు ఇక్కడ చర్చించాము. వారు కూడా రివైవల్ కాదని చేతులెత్తేశారు. అందులో పనిచేస్తున్న ఉద్యోగులను ఆదుకొడానికి తెలుగుదేశం ప్రభుత్వం ఫైనాన్షియల్ అసిస్టెన్స్ ఇచ్చింది. 1989 -94 మధ్య కాలములో మీ ప్రభుత్వమే అధికారంలో ఉంది. మీరేమి చేశారని అడుగుతున్నాను. Yes we have 28శాతం సిక్ ఇండస్ట్రీస్ రివైవల్‌కి ఒక జీ.ఓ. 319ని ఇచ్చాము. మేగా ఇండస్ట్రీస్ గురించి కూడా ఇచ్చాము. it is not case to case basis.

డా. వై.ఎస్. రాజశేఖరరెడ్డి :- అధ్యక్షా, మొత్తం మీద పాలసీలైతే పిక్ అండ్ ఛూజ్, కేస్ టు కేస్. ఇప్పుడు కూడా, ఆఖరు నిమిషం వరకు విద్యాధరరావు గారు ఎన్నో సత్యదూరమైన మాటలు మాట్లాడారు. అంటే 1989 -94 వరకు ప్రొద్దుటూరు మిల్క్ ఫ్యాక్టరీ సిక్ అయితే మీరేమి చేశారని అడిగారు. అది 1996వ సంవత్సరం వరకు బాగానే ఉంది. ఆ తరువాత తమరి దయార్ద్ర హృదయం వల్లే అట్లా జరిగింది. మొత్తం మీద, ఇండియా సిమెంట్స్‌కి ఇప్పటి వరకు ఇప్పించిన రాయితీలు మిగిలిన సిక్ ఇండస్ట్రీలకు ఇవ్వం అనే పద్ధతిలో మీరు చెపుతున్న పద్ధతికి నిరశనగా మా కాంగ్రేస్ పార్టీ వాకౌట్ చేస్తోంది.

( కాంగ్రేస్ పార్టీకి చెందిన సభ్యులు సభ నుండి వాకౌట్ చేసారు.)

శ్రీ నోముల నర్సింహయ్య :- అధ్యక్షా, ఇప్పటికైనా ముఖ్యమంత్రి గారు ఆలోచించాలి. సిక్ ఇండస్ట్రీస్‌కి ఇచ్చామంటున్నారు సరే. మీరేదైతె ఇండస్ట్రీకి ఇచ్చారో, అది గ్రీన్ బెల్ట్ పేరుతో మరొక యూనిట్‌ని పెట్టింది. దానికి సబంధించి చెపుతుంటే, ప్రతిదీ రాజకీయం చేస్తున్నామని అంటున్నారు. వారు అడిగిన విషయాల గురించి చెప్పడం లేదు. అన్ని ఇస్తామని చెపుతున్నారు. అన్నిటికీ రాయతీలు ఇవ్వడం లేదు. ఒక్క ఇండియా సిమెంటుకి మాత్రమే ఇచ్చారని అంటున్నారు. మీరు ఎన్ని చెప్పినా, కేవలం ఒక్క ఇండియా సిమెంట్స్ పై మాత్రమే ప్రేమని చూపించారు. మిగిలిన వాటికి ఇచ్చినట్లు చెప్పడం లేదు. తాటి చెట్టు ఎందుకు ఎక్కావురా అంటే బర్రె దూడ మేతకని చెపితే ఎట్లా ? అందువల్ల ఇది తప్పుద్రోవ పట్టేట్టు ఉంది. కాబట్టి, మా సి.పి.ఐ.(ఎమ్) పార్టీ వాకౌట్ చేస్తోంది.

( సి.పి.ఐ. శాసన సభ్యులు సభ నుండి వాకౌట్ చేశారు.)

MADAM SPEAKER: The Calling Attention matters are over.

## సభాపతి రూలింగ్

MADAM SPEAKER: On 26.12.2001 the Minister for Finance & Legislative Affairs raised a Point of Order objecting to the display of placards by some Opposition Members. He also stated that under the guise of Adjournment Motion, precious Question Hour is being wasted every day and requested for ruling. Sri P. Ashok Gajapathi Raju, Minister for Revenue by raising another Point of Order alleged that the rules are being violated every day by certain Members and requested for a ruling.

The Rules of Procedure and Conduct of Business provide for various opportunities to the Members to raise issues of public importance.

Rule 38 stipulates "Unless the Speaker otherwise directs, the first hour of every sitting shall be available for asking and answering of Questions". It is the bounden duty of each and every Member of this House to make use of the Question Hour as effectively as he can and to enhance the prestige of this House. I, therefore, rule that hereafter all the Members should make use of the first hour of each sitting every day only for asking and answering of Questions and not to raise any other issue.

Adjournment Motion is a very exceptional provision which has to be invoked to raise a matter of grave and urgent public importance which is of very recent occurrence.

An issue which can be raised under other procedural devices cannot be raised by way of an adjournment motion. Frequent and repeated resort to this exceptional provision would not only undermine its graviy but also result in injustice to the already listed business. I, therefore, rule that the Members should make use of the extraordinary provision of Adjournment Motion only in grave and exceptional circumstances and seek the consent of the Chair only after the Question Hour as laid down clearly in Rule 67 of the Rules of Procedure.

While the House is sitting a Member shall not display flags, emblems or any exhibits in the House. In order to enhance the prestige of the House the Members are expected to observe certain standards of behaviour on the floor of the House. Raising of slogans and display of placards will not be in keeping with the dignity and prestige of the House. I, therefore, rule that hereafter all the Members should desisit from any activity like raising of slogans, display of placards etc., which would lower the prestige and honour of this august body.

## ఆరవ సమావేశపు గణాంక వివరాలు

MADAM SPEAKER:

| | |
|---|---|
| 1. No. of days for which the Assembly sat | : 11 |
| 2. No. of hours for which the Assembly worked | : 66 hrs. & 12 mts. |
| 3. No. of Starred Questions answered orally | : 75 |
| 4. No. of answers to Un-Starred Questions included in the lists and circulated to Members (Printed List) | : 60 |
| 5. No. of Short Notice Questions answered | : 17 |
| 6. No. of Calling Attention matters admitted and Statements made by the Ministers | : 13 |
| 7. No. of Notices under Rule 304 admitted and Statements made by the Ministers | : 5 |
| 8. No. of answers to the Un-Starred Questions placed on the Table of the House on 31.12.2001 | : 15 |
| 9. No. of answers to Starred Questions placed on the Table of the House on 31.12.2001 | : 157 |
| 10.No. of Supplementaries answered | : 276 |

| | | |
|---|---|---|
| 11.No. of Speeches made by the Members | : | 170 |
| 12.No. of Statements made by the Ministers | : | 37 |
| 13.No. of Bills introduced | : | 4 |
| 14.No. of Bills passed | : | 6 |
| 15.No. of Short Discussions discussed | : | 2 |

PARTY POSITION IN THE ASSEMBLY AS ON 31.12.2001

| | | |
|---|---|---|
| 1. Telugu Desam Party | : | 179 |
| 2. Indian National Congress | : | 90 |
| 3. Bharatiya Janata Party | : | 12 |
| 4. A.I.M.I.M | : | 4 |
| 5. Communist Party of India (Marxists) | : | 2 |
| 6. Telangana Rashtra Samithi | : | 1 |
| 7. Independents | : | 5 |
| 8. Nominated | : | 1 |
| 9. Vacant | : | 1 |
| | TOTAL: | 295 |

MADAM SPEAKER:The House is adjourned sine die with the consent of the House.

(The House then adjourned sine die at 3.30 P.M)

- - -